ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam , Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

26-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 55 పేజీలు: 16 వెల: 6.50



బిజెపిలో చేరిన గాలి జనార్దన రెడ్డి
మహువాపై రాజమాత పోటీ
5లో




సోమవారం కుప్పం బస్టాండు వద్ద జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

## రాష్ట్రాన్ని కాపాడడమే మా అజెండా

నేను బతికేది రాష్ట్ర ప్రజల కోసమే
మళ్లీ కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వమే
మహిళల కోసం ప్రత్యేక చట్టం చేస్తాం
జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం 'సిద్ధం'
కుప్పం 'ప్రజాగళం'లో చంద్రబాబు

**కుప్పం, మార్చి 25 ప్రభాతవార్త:** నలభై ఐదేళ్ల రాజకీయాల్లో ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నా.. చేయని తప్పుకు శిక్ష వేశారు. నాభార్యను అవమానించారు..నేను బాధపడ్డా.. నాపైనే దాడులు చేసి కేసులు పెట్టారు.. అయినా తాను బతికేది రాష్ట్ర ప్రజల కోసమేనని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సోమవారం కుప్పం బస్టాండులో జరిగిన ప్రజాగళం బహిరంగసభ, టిడిపి కార్యాలయం వద్ద జరిగిన మహిళా సారధుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడుకునేందుకే టిడిపి, జనసేన, బిజెపిల కలయిక జరిగిందని అదే తమ అజెండా అని పేర్కొన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యంకాదని రాష్ట్రం తనకు ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ధర్మాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మరలా కే ంద్రంలో ఎన్డీయే ప్రభుత్వమే అధి >>2

# మెరుగైన పాలనే లక్ష్యం



ఇచ్చిన హామీల్లో 99% అమలు చేశాం
పేదలకు నివేశన స్థలాలు, ఇళ్ల ద్వారా రూ.10 లక్షల ఆస్తిని అందిస్తున్నాం
ఐదేళ్లలో 87% కుటుంబాలకు రూ. 4.49 లక్షల కోట్ల ప్రయోజనం: సిఎం జగన్
27న ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి పేదవాడికి ఆస్తి హక్కును కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతర కార్యచరణ కొనసాగిస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.,ఆ దిశలో సాధించిన విజయాల స్ఫూర్తితో ఉత్సాహంగా ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు.పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చేందుకు,మరో పర్యాయం చారిత్రత్మాక విజయాన్ని సాధిస్తున్నామన్నారు.మరో పర్యాయం సునాయాసంగా అధికారాన్ని అదిష్టిస్తున్నామన్నారు.పేదలందరి నివేశనస్థలాలు,ఇళ్ళు ఇవ్వడం ద్వారా వారికి దాదాపు రూ.10లక్షల ఆస్తిని అందజేస్తున్నామన్నారు.వీటిపై పూర్తి హక్కులు వారికే కల్పిస్తున్నారు. ప్రజలకు రాబోయే అయిదేళ్ళలో మరిన్ని ప్రయోజనాలను కల్పిస్తామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 21 రోజులకుపైగా ప్రజలతో మమైకమై. వారి అభిప్రాయాలను, అవసరతలను తెలుసుకుని,వారి సూచనలకు అనుగుణంగా వచ్చే ఎన్నికలల్లో విజయం లక్ష్యంగా ఏపీ సీఎం జగన్" మేమంతా సిద్ధం" పేరిట బస్సు యాత్రను సీఎం జగన్ నిర్వహిస్తున్నారు.21 బహిరంగ సభల్లో ఆయన పాల్గొంటున్నారు.మరో రెండు రోజుల్లో కడప జిల్లా ఇడుపులపాయ నుంచి ఈ బస్సు యాత్రను సీఎం జగన్ ప్రారంభిస్తున్నారు.ఉత్తరాంధ్రలోని ఇచ్ఛాపురంలో ఈ యాత్ర ముగుస్తుంది. యాత్ర పూర్వకరంగ కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా సోమవారం తన కార్యాలయం నుంచి సీఎం జగన్ పార్టీలోని అన్ని స్థాయిలకు కీలక సూచనలు జారీ చేస్తూ ప్రజలందరితోను ఈ సందర్భంగా నేరుగా మాట్లాడతామన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేసామన్నారు. ప్రతి ఇంటికి మేలు చేసామన్నారు.గత 58నెలల్లో డీబీటీ రూపంల 2.70లక్షల కోట్లు.నాన్ డీబీటీ రూపంలో 1.79 లక్షల కోట్లు వెరసి రూ.4.49లక్షల కోట్లు ప్రయోజనాన్ని 87శాతం కుటుంబాలకు చేకూర్చారు. విద్య,వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరరణల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపామన్నారు.ప్రజారోగ్యం కోసం మనం ఎన్నో కీలక చర్యలు తీసుకున్నామన్నారు.ఇవన్ని ప్రజలకు నేరుగా వివరిద్దా మన్నారు.క్లీన్ ఆంధ్రప్రదేశ్ జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రంలో భాగంగా గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ, లిటర్‌ఫ్రీ, గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధిపర్చాలని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపైఅధికారులు దృష్టి పెట్టాలన్నారు. పబ్లిక్ >>2

# ముదురుతున్న ఎండలు

## వచ్చే ఐదు రోజులు ఉష్ణోగ్రత మరింత పెరిగే అవకాశం

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి ఎండలు మండుతున్నాయి. ఎండల దెబ్బకు తెలుగురాష్ట్రాలల్లో ప్రధానంగా జనం అల్లాడుతున్నారు. రాబోయే అయిదు రోజుల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.వృద్దులు ఎండల వేడిమిని తట్టుకునే పరిస్థితి లేదు.ఆంధ్రాల లభించిన సమాచారాన్ని అనుసరించి ఎండ తాకిడి తట్టుకోలేక గత వారం రోజుల వ్యవధిలో 11మంది వృద్దులు మరణించినట్లు సమాచారం.ఇందుకు సంబంధించి ఆయా ప్రాంతాల స్థానిక సంస్థల అధికారులు ధృవీకరించాల్సి ఉంది.సాధారణంగా మార్చిలో ఉండే పరిస్థితులకు భిన్నంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంది. వేసవి తాకిడి జనం ఇండ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులున్నాయి. పలు ప్రాంతాల్లో ఉదయం 7గంటల నుంచి సూర్యప్రతాపంతో వెచ్చటిగాలులు, ఉక్కపోత అధికంగా ఉంటున్నాయి.ఉదయం 10గంటలు దాటితే ఇక ఎండ వేడిమిని తటుకోలేని పరిస్థితి. ఏసీలో కూర్చున్న, శీతల పానీయాలు తీసుకున్న ఉపశమనం లభించని పరిస్థితులు అధికంగా ఉన్నాయి.ఎండల తీవ్రత కారణంగా దాహర్తి ప్రజలు అల్లాడుతున్నారు.పంచాయతీలు.నగర పంచాయతీలు, పుర, నగర పాలక సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికి అవి పరిమితంగా ఉన్నాయి.ఎన్నికల నియామవళి పేరిట స్వచ్ఛంధ సేవా సంఘాలను సైతం, మజ్జిగ, మంచినీటి పంపిణీ కార్యక్రమాలకు అధికారులు అనుమతించడం లేదు.ఉక్కపోతతో కార్మికులు, ఇతరపనివారులు, చిరువ్యాపాలు అందిన కాడికి నీటితో ముఖాన్ని, శరీరాన్ని తడుముకుని వేసవి తాపం >>2



## సజ్జలపై ఇసికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్ననాయుడు ఎన్నికల సం ఘానికి ఫిర్యాదు చేసారు. >>2

# వచ్చే 5 నుంచి బిజెపి రంగంలోకి

ఉధృతంగా ప్రచారానికి వ్యూహం: పార్టీ రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి
నేడు బిజెపి అసెంబ్లీ అభ్యర్థుల జాబితా



**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ప్రచారాన్ని ఏప్రిల్5 నుంచి ప్రారంభించనున్నట్లు ఏపీ బిజెపి చీఫ్ దగ్గుబాటు పురందేశ్వరి తెలిపారు. ప్రచారాన్ని రాజమండ్రి నుంచి మొదలు పెడుతున్నామన్నారు.ఈ ప్రచారంలో జాతీయపార్టీ నాయకులు,కేంద్ర మంత్రులు పాల్గొంటారన్నారు.రాష్ట్రంలో మనం పోటీ చేసే ప్రతి నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నుంచి ఒకప్రణాళికతో పకడ్బంది ప్రచారం చేయాలన్నారు.ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్య పక్షాలన్నింటిని కలుపుకుని ప్రచారం సాగాలన్నారు.సోమవారం విజయవాడలోని బిజెపి రాష్ట్రకార్యాలయం పురందేశ్వరి పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి బలీయంగా ఉందన్నారు.వచ్చే ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధిస్తోందన్నారు.మనం రాష్ట్రంలో కూటమిలో అంతర్భాగంగా 10 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్నా మన్నారు. ఆరు పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్నామన్నారు.ఈ సీట్లన్నింటిలోను మపం విజయం సాధిస్తామన్నారు.ఈ దిశలో మన ఎన్నికల ప్రచారంపై మనం దృష్టిపెట్టాలన్నారు.వచ్చే ఎన్నికల 5వ తేది నుంచి బిజెపి ఎన్నికల ప్రచారం ప్రారంభం చేపడదామన్నారు. ఈ ప్రచార సభలకు కేంద్ర మంత్రులు, జాతీయనాయకులు హాజరయ్యేలా కార్యచరణప్రణాళిక >>2



## 30న పిఠాపురం నుంచి పవన్ ప్రచారం

ఉగాది వేడుకలు అక్కడే: పవన్

**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి రెడీ అవుతున్నారు. ఈనెల 30వ తేదీ నుంచి ఆయన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. పవన్ పోటీ చేస్తున్న పిఠాపురం నుంచేఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఈమేరకు సోమవారం పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. పిఠాపురం కేంద్రంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి వెళ్తానని, అందుకు అనుగుణంగానే పర్యటన షెడ్యూల్స్ రూపొందించాలని స్పష్టం చేశారు. మూడు విడతలుగా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ప్రతివిడతతో జనసేన పోటీ చేసే నియోజకవర్గాలకు వెళ్లేలా షెడ్యూల్ ఉండాలని పవన్ స్పష్టంచేశారు.పిఠాపురం వెళ్లిన తొలిరోజు శక్తిపీఠమైన శ్రీపురుహూతిక అమ్మవారి దర్శనం చేసుకుంటారు. అక్కడ వారాహి వాహానానికి పూజలు చేయిస్తారు. అనంతరం దత్తపీఠాన్నిదర్శిస్తారు.కాగా సోమవారం >>2

# 'టిక్కెట్' కోసం నిరసన దీక్ష



విజయవాడ వెస్ట్‌సీటు డిమాండ్ చేస్తూ జనసేన నేత పోతిన మహేష్ నిరాహారదీక్ష
పొత్తు కింద బిజెపికి కేటాయించడానికి అంగీకరించిన జనసేన

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా నిలబెట్టాలంటూ జనసేన నగర పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ నిరసన దీక్షను చేపట్టారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేన టిక్కెట్లుపై ఆయన పూర్తి ఆశలు పెట్టుకున్నారు.2019 జనసేన అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలైన మహేష్ ఆ ఎన్నికల్లో గెలవకున్నా,గుర్తింపు పొందగిన ఓట్లు ఆయనకు లభించాయి.జనసేన నేత పవన్‌కు సన్నిహితుడుగా ఉన్న పోతిన మహేష్ నియోజకవర్గంలో గట్టి క్యాడర్‌నే తయారు చేసుకున్నారు.పోత్తులో భాగంగా జనసేన విజయవాడ పశ్చిమను బిజెపికి వదిలిపెట్టింది. ఈ పరిణామాన్ని ఆయన అనుచరులు వ్యతిరేకిస్తున్నారు.పశ్చిమ తనకేటాయించాలంటూ మహేశ్ ఆందోళన ప్రారంభించారు.ఏకంగా నిరాహర దీక్షకు దిగారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమలో నేను లోకల్,ఈ సీటు నాకే కేటాయించాలన్నారు.ఈ విషయంలో పవన్ కల్యాణ్ స్పష్టత నివ్వాలన్నారు.పశ్చిమ నియోజకవర్గంలో కొండ ప్రాంతాల అభివృద్ధికి జనసేన పార్టీ పాటుపడిందన్నారు. నియోజకవర్గం అణువణువు తనకు తెలుసునన్నారు.జనసేన పార్టీ తప్ప ఎవరికి సీటుఇచ్చినా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పోటీ పడలేరన్నారు.ఇక్కడ ఉన్న వెల్లంపల్లి శ్రీనివాస్ వేరే నియోజకవర్గానికి పంపించింది తమ పోరాటం వల్లే అన్నారు.తనకు పవన్ కల్యాణ్ మీద నమ్మకం ఉందన్నారు.పవన్‌కల్యాణ్ విడుదల చేసే అభ్యర్థుల జాబితాలో తన పేరు ఉంటుందని చెప్పారన్నారు. ఆయన చెప్పడంవల్లే నా దూకుడు పెంచానన్నారు.పశ్చిమ నియోజకవర్గం >>2






సోమవారం కుప్పం బస్టాండు వద్ద జరిగిన ప్రజాగళం బహిరంగ సభకు హాజరైన ప్రజలు

# కుప్పం మునిగిపోయింది.. హెలికాప్టర్ పంపు

## సిఎం జగన్‌పై ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు

**కుప్పం, మార్చి 25 ప్రభాతవార్త:** కుప్పంలో జరిగిన బహిరంగసభలో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. గత నెల 26వతేది సిఎం జగన్ రామకుప్పం మండలం రాజుపేటవద్ద హంద్రీ- నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు ప్రారంభించిన విషయం విదితమే. అయితే ఇప్పుడు సిఎం జగన్ ప్రారంభించిన చోటే కృష్ణాజలాలు ఎండిపోయాయి. దీనిపై ప్రతిపక్షనేత చంద్రబాబు వ్యంగ్యాస్త్రాలు వదిలారు. కుప్పంలో సైకో సిఎం హంద్రీ-నీవా జలాలంటూ హంగామా చేశారని సిఎం ప్రారంభించిన నీటితో కుప్పం మునిగిపోయింది, ప్రజలు, పంటలు మునిగిపోయాయి.. హెలికాప్టర్ పంపు అంటూ వ్యాఖ్యలు చేశారు. డ్రామాలు, సినిమా సెట్టింగ్‌లు చేసి నీటిని ప్రారంభించారు సిగ్గుందా జగన్ అంటూ విమర్శించారు. తన హయాంలోనే తొంభైశాతం పనులు పూర్తి చేసి వి.కోటవరకు నీటిని వదిలానని చంద్రబాబు పేర్కొన్నారు. తాను పులివెందులకు సైతం నీళ్లిచ్చానని కుప్పానికి నీరు తేలేని దద్దమ్మలు అంటూ విమర్శించారు. మరలా అధికారంలో రాగానే కుప్పానికి వచ్చే సీజన్‌లో నీళ్లు తెచ్చి ప్రతి ఎకరాకు నీరు అందిస్తానని పేర్కొన్నారు.

# ముదురుతున్న ఎండలు

>> నుంచి ఉపశమనం కోసం పాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఇతర పనుల కోసం బయటకు వచ్చే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ తరుణంలో సాధారణ రోజు వారి ఉష్ణోగ్రతల కన్నా అధికంగా 5 నుంచి 7 డిగ్రీల వేడిమి ఉంటుందంటున్నారు. విజయవాడ నగరంలో ఎండ తీవ్రతఅధికంగా ఉంది. గరిష్టంగా రోజు వారి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు ఉన్నాయి. గుంటూరు, మచిలీపట్టణం. శ్రీకాకుళం, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, ఒంగోలు, తిరుపతి, భీమవరం, నర్సాపురం, నెల్లూలరు, విజయనగరం, విశాఖల్లో ఎండల తీవ్రత అధికంగానే ఉంటుంది. ఏపీలో ప్రస్తుతం సగటు ఉష్ణోగ్రతలు 37డిగ్రీలనుంచి 40డిగ్రీలు వరకు ఉంటున్నాయి,. రాబోయే రోజుల్లో ఇవి మరింత ఎక్కువగా పెరిగే ఉందని వాతావరణ శాఖ చెబుతుంది. ఉభయ రాష్ట్రాల్లోను రానున్న అయిదురోజుల్లో కీలకంగా ఈ నెల 28,29,30తేదీల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు.

## 30న పిఠాపురం నుంచి పవన్ ప్రచారం

>> నుంచి మూడు రోజులపాటు పిఠాపురం నియోజకవర్గంలోనే ఉంటారు. ఈ క్రమంలో పార్టీ నాయకులతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తారు. కూటమి భాగస్వాములైన టిడిపి, బిజెపి నాయకులతో భేటీలుకూడా నిర్వహించనున్నారు. పిఠాపురం నుంచే రాష్ట్రంలోని ఇతర నియోజక వర్గాలకు వెళ్లాలని పవన్ నిర్ణయం తీసుకోవటంతో అందుకు తగ్గ ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పిఠాపురం నియోజకవర్గంలోని బంగారు పాప దర్గాసందర్శన, క్రైస్తవ మత పెద్దలతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఉగాది వేడుకలను కూడా పిఠాపురంలోనే పవన్ నిర్వహించుకోబోతున్నారు.

# రాష్ట్రాన్ని కాపాడడమే మా అజెండా

>> కారంలోకి వస్తుందన్నారు. కేంద్ర ం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తమ కూటమి అధికారంలో వస్తే దోపిడీ, క క్ష రాజకీయాలు ఉండవన్నారు. అధికారంలో రాగానే మహిళలకు ప్రత్యేక చట్టం తేవడంతో పాటు రాష్ట్రంలో మద్యం ధరలను తగ్గిస్తామని చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలోని న్యాయవాదులు, జర్నలిస్టులు, చిన్నతరగతి ఉద్యోగులకు సరసమైన ధరలకే ఇళ్ల స్థలాలు అందిస్తామని ప్రకటించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు న్యాయం చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలు గెలవాలని, రాష్ట్రం నిలబడాలని ఇందుకు ప్రజలు, మేధావులు, వ్యాపారులు, ఉద్యోగులు, పెన్షనర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ముస్లింలను కొంతమంది రెచ్చగొడుతున్నారని వక్ఫ్‌బోర్డు ఆస్తులు, నాలుగుశాతం రిజర్వేషన్లను తెదేపా గతంనుంచే కాపాడుతోందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తన లక్ష్యం 160అసెంబ్లీ సీట్లు, 24ఎంపి స్థానాలు అని పేర్కొన్నారు.

**రావణకాష్టం చేసినందుకు ఓట్లేయాలా:** రాష్ట్రాన్ని రావణకాష్టం చేసినందుకు, బాబాయ్‌ను గొడ్డలిపోటుతో వేసినందుకా మీకు మరలా ఓట్లేయాలా జగన్ అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో సామాన్యులు మొదలు అందరూ నష్టపోయారన్నారు. నిత్యావసరాలు మొదలు పెట్రోల్, డీజీల్, పప్పు, ఉప్పు, గ్యాస్ అన్నింటి ధరలు పెంచేశారన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపజిల్లా ఒంటిమిట్టలో సుబ్బారావు భూమి వేరేవారిపేరిట చేస్తే ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకుందన్నారు. వైజాగ్‌లో గన్ పెట్టి ఓ ఎంపీతో దగ్గ ర పేపర్లు లాక్కు న్నారన్నారు. తిరుపతిలో ఎన్‌ఆర్‌ఐ డా॥ సునీత భూమిని వైఎస్సార్సీపీ దొంగలు ఆక్రమించారన్నారు. పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ ఓ వ్యక్తి ఫ్యాక్టరీని లాక్కున్నాడన్నారు. ఇలా ఎందరో ప్రజలు, రైతులు తమ భూములపై ఆశలు వదులుకుని ఆత్మహత్యలు చేసుకునే స్థితి వచ్చిందన్నారు. కొత్త భూముల చట్టాన్ని తెచ్చి పేదల భూములను లాక్కుంటున్నారని నిప్పులు చెరిగారు. వైఎస్సార్సీపీ పాలనలో గంజాయిని చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గంజాయి స్మగ్లింగ్‌తో వైఎస్సార్సీపీ నేతలకు లింక్ ఉందని చెబితే తమ పార్టీ కార్యాలయంపై దాడులు చేశారని పేర్కొన్నారు. గతంలోనే సిఎం జగన్ వీటిని నియంత్రించలేదన్నారు. రాష్ట్రాన్ని దుర్మార్గుడు నాశనం చేశాడని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రం ముప్పై ఏళ్ల వెనుకబడిందన్నారు. కొంతమంది వైనాట్ కుప్పం, 175 అంటూ కుప్పిగంతులు వేశారని ఇప్పుడు తాను వైనాట్ పులివెందుల అంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. సిఎం జగన్ను ఇంటికిపంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు.

**నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంచుతారా:** రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్ముకుంటూ సిఎం జగన్ మహిళల తాళిబొట్లు తెంచుతున్నారని చంద్రబాబు విమర్శించారు. ఐదేళ్ళ పాలనలో మహిళలకు ఏం చేశావ్ జగన్ అని ప్రశ్నించారు. గత తెదేపా పాలనలో అన్న అమృతహస్తం, బేబీకిట్లు, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, గర్భిణులకు రూ.5500లు అందించామన్నారు. అలాగే పెళ్లికానుక, సామూహిక శ్రీమంతాలు నిర్వహించామన్నారు. పదివేల కోట్ల డ్వాక్రా సంఘాల రుణమాఫీ చేశామన్నారు. వీటిలో ఏ ఒక్కటైనా ఇప్పుడు జగన్ అమలు చేస్తున్నారా?అని ప్రశ్నించారు. తెదేపా అధికారంలో రాగానే ప్రతి మహిళకు నెలకు రూ 1500లు ఆడబిడ్డ నిధిగా ఇస్తామన్నారు. తల్లికివందనం పేరిట చదివే ప్రతి పిల్లాడికి రూ 15వేలు అందిస్తామన్నారు. సిఎం జగన్ పది రూపాయలు ఇచ్చి వంద దోస్తున్నాడు జలగన్న అని విమర్శించారు. మహిళలు తెదేపా పక్షమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మంది మహిళలకు తాను అండగా ఉంటానని వచ్చే ఎన్నికలు ఏకపక్షం కావాలని మహిళలకు పిలుపునిచ్చారు. కుటుంబాలను బాగు చేసి ఆదాయం మూడు రెట్లు పెంచిచూపుతానని, సంపద సృష్టించి వచ్చే ఆదాయాన్ని పేదలకు పంచుతానన్నారు. పేదరికం లేని సమాజమే తన జీవిత ఆశయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ క ంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా తెదేపా అధ్యక్షుడు సీఆర్ రాజన్, కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్యే గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేతలు డా॥ విజిల్ సురేష్‌బాబు, గోపినాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, రూరల్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, జనసేన నరేష్, బిజెపి శివశంకర్, తులసినాథ్, తెలుగుమహిళ నేతలు అరుణ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## 'టిక్కెట్' కోసం నిరసన దీక్ష

>> ప్రజలు అందరు కోరుకుంటున్నారు. నాకు సీటు ఇవ్వడమే న్యాయం అన్నారు. పవన్‌కు అదే గుర్తించడానికి తాను దీక్ష చేస్తానన్నారు. విజయవాడ వెస్ట్ సీటును పొత్తులో ఇప్పటికే బిజెపికి కేటాయించడానికి జనసేన అంగీకరించింది. ఇక్కడ నుంచి బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ యలమంచిలి సత్యనారాయణ(సుజనాచౌదరి) అభ్యర్థిగా రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వాన్ని బిజెపి అధిష్టానం ఖరారు చేసిందంటున్నారు. అందుకు అనుగుణంగా యలమంచిలి సత్యనారాయణ ఇప్పటికే మార్గం సుగమం చేసుకునేందుకు కార్యచరణ చేపట్టారంటున్నారు.



సోమవారం న్యూఢిల్లీలో హోలీ సంబరాల్లో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా, గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్

# మెరుగైన పాలనే లక్ష్యం

>> టాయిలెట్స్‌నును నిర్మించడం ఎంత ముఖ్యమో, వాటిని పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. విలేజీ క్లినిక్‌ల ద్వారా నీరు, గాలిలో కాలుష్యంపై పరీక్షలు చేయించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యంపైనా నివేదికలు తెప్పించుకుని ఎప్పటికప్పుడు చర్యలను తీసుకోవాలని తెలిపారు. మంచినీటి ట్యాంక్‌లనుపరిశుభ్రం చేయించాలన్నారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, చర్యలపై నిరంతరం దృష్టిపెట్టాలన్నారు. ఎక్కడా కుడా మురుగునీరు నిల్వ లేకుండా తగి చర్యలు తీసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధికేంద్రాలను ఏర్పాటు చేసుకోవాల నా న్నరు. మురుగునీటి శుద్ధిప్లాంట్లలో అత్యాధునిక విధానాలను పాటించాలన్నారు. క్లాప్ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తున్న కమాండ్ కంట్రోల్ రూపంలో సమర్ధలైన అధికారులను పెట్టాలన్నారు. జగనన్నస్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగాగ్రామాలు, నగరాలు పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ. లిటర్‌ఫ్రీ, గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పరా ్చలన్నారు. గ్రామాల్లో డస్ట్‌బిన్ ్స లేని వాళ్ళకు డస్ట్‌బిన్స్ ఇవా ్వ లన్నారు. ప్రతి ఇంటికి నీలం, ఆకుపచ్చ, ఎరుపురంగు చెత్త బుట్టలను పంపిణీ చేసి చెత్తను సేకరిస్తారు, దీనితో పాటుగా ఇంటి వద్దనే కంపోస్టు చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రజలను ప్రోత్సహిస్తోంద న్నారు. ప్రతి ఇంటి నుండి సేకరించిన తడి చెత్త. పొడి చెత్త, ప్రమాదకర వ్యర్థాలను గారే ్బజ్ టిప్పర్ల ద్వారా గారె ్బజ్ ట్రాన్స్‌ఫర్ సెంటర్లు తరలిస్తారు. తిరిగి అక్కడ నుంచి తడి, పొడి చెత్తలను వేర్వేరు వాహనాలో ట్రీట్‌మెంట్ ప్రాజెక్టుల వద్దకు చేర్చుతారు. అనంతర చర్యల్లో భాగంగా తడి చెత్తనుంచి కంపోస్టు ఎరువు, బయోగ్యాస్‌లను తయారుచేస్తారు. పొడి చెత్తలో ఉన్న హానికర వ్యర్థాలను నిర్మూలించడంతో పాటుగా, వాటిలో ఉపయోగించిన వస్తువులను వినియోగంలోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తారు. తద్వారా రాష్ట్రంలోని గ్రామాలు, నగరాలు నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సంపూర్ణంగా శుద్ధి చేయాలనే సంకల్పంతోనే క్లాప్‌పనిచేస్తుందని వివరించారు. గుంటూరులో వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారం సిద్ధమైన నేపథ్యంలో ఇతక ప్రతిపాదిత నగరాల్లోను ఈ ప్లాంట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. కొత్తగా వస్తున్న ఆధునీక సాంకేతిక పరిజా ్ఞనాలను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. గత 58 నెలల పాలనలో వచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామం, ప్రతిఇంటా కనిపిస్తున్నప్పుడు 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించడం సుసాధ్యమేనని సీఎం జగన్ క్యాడరుకు స్పష్టం చేస్తున్నారు. మేమంతా సిద్ధం కార్యక్రమం బస్సు యాత్ర ఈనెల27నఇడుపుల పాయలో సీఎం జగన్ ప్రారంభిస్తారు. వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల మీదుగా సీఎంజగన్ ప్రొద్దుటూరుకు చేరుకుంటారు. ఎర్రగుంట రోడ్డులోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద సీఎం విడిది చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీకన్యకాపరమేశ్వర సర్కిల్, సినీ హబ్, ఆర్టీసీ బస్టాండ్., శివాలయం వీధి, రాజీవ్ సర్కిల్, కొర్రపాడు రోడ్డు మీదుగా బస్సు యాత్ర జరుగనుంది. ఐదు గంటలకు పొట్టిపాడు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించ నున్నారు. జనంలోకి జగన్ కార్యక్రమానికి అధికార వైకాంగ్రెస్ పార్టీ సర్వసన్నద్ధం చేసింది.

# వచ్చే 5 నుంచి బిజెపి రంగంలోకి

>> సిద్ధం చేస్తున్నారు. కేంద్ర మంత్రులు, జాతీయ నేతలు ఇచ్చే సమయానికి అనుగుణగా ,వారు ఎక్కడ పాల్గొంటే బాగుంటందన్నారు. ఇదే సందర్భంలో మనం టీడీపీ, జనసేనతో కలిసి ఉమ్మడి నిర్వహించే సభలపైన మనం దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటికి మనం పార్లమెంటు సభ్యుల జాబితాను విడుదల చేసామన్నారు. పార్లమెంటు అభ్యర్థులంతా గెలవాలన్నారు. దేశంలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ 400లకుపైగా ఎంపీ సీట్లుతో విజయం సాధిస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి విశేష ప్రజాదరణ ఉందన్నారు. రాష్ట్రంలో పోటీ చేసే 10 మంది అభ్యర్థుల జాబితా ఈ రోజు లేదా రేపు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసామన్నారు. జాబితా ప్రకటన సమయానికి కొద్ది మార్పులు జరిగే అవకాశం ఉందన్నారు. ఇక మంగళవారం ఎన్డీఏ కూటమి పక్షాలతో ఎన్నికల ప్రచారంపై అవగాహన సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

# రేపటి నుంచి సిఎం, చంద్రబాబు విస్తృత ప్రచారం

**కడప ప్రభాతవార్త బ్యూరో,మార్చి25:** అధికార, ప్రతిపక్ష పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారిన సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి ఇరు పార్టీల నేతలు సీమను వేధిక చేసుకోనున్నారు. ఇప్పటికే వైసిపి ఒకే సారి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించగా టిడిపి పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటించలేదు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమదైన శైలిలో అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఎన్నికల సంగ్రామానికి శంఖారావం పూరించేందుకు వస్తున్న అధినేతల పర్యటనలకు ఆ పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 23న ప్రచార పర్వానికి ముహూర్తం ఖరారు చేసుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బయలు దేరి ఇడుపుల పాయకు చేరుకుంటారు. అక్కడ తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద శ్రద్ధాంజలలి ఘటించి అక్కడి నుంచి ప్రొద్దుటూరు వెళ్లి అక్కడి నుంచి బస్సు యాత్ర ప్రారంభిస్తారు, గత ఎన్నికల్లో సొంత జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలను వైసిపి గెలుచుకుంది. ఈ సారి కూడా అదే ఫలితాలు సాధించి మరోసారి సత్తా చాటాలని సీయం భావిస్తున్నారు. సోమవవారం నుండి చంద్రబాబు కుప్పంలో పర్యటిస్తున్నారు. రెండు రోజులు అక్కడే ఉండి 27న అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగే ప్రజా సంకల్పయాత్ర బహిరంగ సభలో పాల్గొంటారు.

## వారం - వర్జ్యం

**తేది: 26-03-2024,మంగళవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
పాడ్యమి మ 2:57 , హస్త మ 1:33
వ,రా 10:27 -12:13,
దు:ఉ 08:42 -09:31,2)రా11:19-12:08
శుభసమయం ఉ.7:00-8:00,
రాహుకాలం - సా . 03:00-4:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సంఘంలో ఆదరణ కలిగి ఉంటారు.

**వృషభ:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయం . తాత్కాలిక వ్యాపారాలు కలిసి వస్తాయి.

**మిథునం:** అనుకోని అతిథులు నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వీసా ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కర్కాటకం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. ధన లాభం.

**సింహం:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. పిల్లల గురించి తాపత్రయ పడతారు.

**కన్య:** సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ఋణ తీసుకుంటారు.

**తుల :** నూతన విద్యపై ఆసక్తి చూపుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** ఊహించని ప్రయాణాలు లాభిస్తాయి. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**ధనుస్సు:** పాత మిత్రుల నుంచి శుభవార్తలు అందుతాయి. సంఘంలో ఆదరణ కలిగి ఉంటారు.

**మకరం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**కుంభం:** భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం:** స్థిరాస్తి వివాదాలు పరిష్కారం దశకు చేరుకున్నాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సజ్జలపై ఇసికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

>> ప్రభుత్వ పదవిలో ఉంటూ. వేతనం తీసుకుంటూ రాజకీయ నాయకుడిలా మాట్లాడుతున్నారని అచ్చెన్న తన ఫిర్యాదులో ఆరోపించారు. ఆయన ప్రభుత్వ పరిధిలో ఉన్నారనే విషయాన్ని విస్మరించి వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై వ్యవహరిస్తున్నారు. విపక్షాలపై పలు కువిమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ సలహాదారు అంటే రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని ఉందన్నారు. సజ్జల మాత్రం ఇందుకు భిన్నంగా ఆయన వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పదవిని దుర్వినియోగం చేస్తూ సజ్జల పలు వ్యవహారాలు నడిపిస్తున్నారన్నారు. ఆయనను ప్రభుత్వ పదవినుంచి తప్పించాలన్నారు. లేని పక్షంలో విపక్షాలకు ఆయన వలన ఇబ్బందులు ఏర్పడుతుందన్నారు. గత అయిదేళ్ళగా ప్రభుత్వ సలహాదారుడిలా కాకుండా వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్త మాదిరిగా ఆయన ప్రతిపక్షాలపై పని కట్టుకుని మీడియా సమావేశాలు పెట్టి పలు అసత్యాలు చెబుతున్నారన్నారు. ప్రభుత్వ వేతనం తీసుకుంటూ ఎన్నికల కోడ్ ప్రవర్తనావళిని ఉల్లంఘిస్తున్నారన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకుగాను ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే వెంటనే ఆయన్ని ఆ పదవి నుంచి తొలిగించాలన్నా అచ్చె న్ననాయుడు విజ్ఞప్తి చేసారు, అచ్చెన్ననాయుడు అందించిన ఫిర్యాదుపై స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమీషనర్ వెల్లడించారని ఈ సందర్భంగా ఆయన మీడియాకు తెలిపారు. సజ్జలను ప్రభుత్వ సలహాదారు బాధ్యతనుంచి ఈసీ తొలిగించడం అనివార్య మన్నారు.



బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురం దేశ్వరితో భేటీ అయిన మంద కృష్ణ

# పురందేశ్వరితో మంద కృష్ణ భేటీ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో సోమవారం ఏపీ భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ కలుసుకున్నారు. ఎస్సీ వర్గీకరణతో సహా 35డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఆమెకు అందజేసారు. అనంతరం కొద్దిసేపు పురందేశ్వరితో కృష్ణ బేటీ అయ్యారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకుంటారనే నమ్మకం తమకు ఉందని కృష్ణ పురందేశ్వరితో వ్యాఖ్యానించారు. పురందేశ్వరి ఆయనతో తమ పార్టీ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని స్పష్టం చేసారు. ఏపీలో ఎన్డీఏకు పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటామని కృష్ణ ఆమెకు తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోడీ ఎంతో కృషి చేస్తున్నారని కృష్ణ ప్రశంసించారు. కృష్ణ నిన్న టీడీపీ అధినేత చంద్రబాబును కలిసి ఎమ్మార్పీఎస్ ఎన్డీఏకు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. 14 మంది మాదిగలకు అసెంబ్లీకి పోటీ చేసేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మళ్ళీ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వస్తేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని కృష్ణ పై పరిణామాల నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రాష్ట్రంలో గత అయిదేళ్ళ కాలంలో సీఎం జగన్ ఎస్సీలకు చేసిందేమీ లేదన్నారు. ఎంతో తెలివిగా ఎస్సీలను ఆయన మోసం చేసారని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో ఎస్సీలు ఆయనకు గట్టి గుణపాఠం చెబుతారన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:25/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 293948
2nd Prize Rs.7000/- 03199
3rd Prize Rs.3500/-
08117 37436 45838 46675 47748
60642 68656 82462 89345 96008
4th Prize Rs.200/-
0503 0706 0997 2812 3113 3444 7677
8024 8310 9781
5th Prize Rs.100/-
1472 1680 2648 5864 6700 6796 6928
6962 7572 7900
6th Prize Rs.50/-
0060 1475 3017 4558 5890 7429 9444
0164 1605 3271 4657 5938 7430 9542
0166 1638 3274 4804 6179 7561 9544
0218 1850 3322 4822 6238 7567 9591
0338 1965 3407 4830 6366 8047 9740
0464 2078 3439 4914 6485 8089 9767
0480 2097 3450 4920 6616 8115 9801
0530 2194 3463 5003 6662 8153 9829
0607 2436 3706 5138 6672 8416 9910
0622 2539 3805 5270 6701 8466 9926
0701 2553 4183 5318 6805 8504
0792 2636 4196 5367 7005 8545
0797 2715 4223 5431 7135 8592
0966 2824 4501 5521 7387 8803
1113 2903 4505 5730 7408 8953

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 442121
2nd Prize Rs.7000/- 20245
3rd Prize Rs.3500/-
10881 21628 31556 44645 52114
67087 71336 71913 91599 95666
4th Prize Rs.200/-
0070 2053 2873 3854 3865 5727 6162
8106 8144 9192
5th Prize Rs.100/-
0889 1066 1154 1624 1679 4893 5935
6639 7117 7794
6th Prize Rs.50/-
0157 2044 3387 4630 5827 7585 9521
0270 2108 3408 4910 5830 7716 9544
0469 2224 3474 4990 5850 7777 9552
0612 2363 3537 5020 5858 8026 9573
0866 2431 3584 5032 5915 8095 9585
0898 2596 3649 5055 5916 8242 9614
1157 2600 3692 5086 5926 8329 9623
1174 2692 3752 5141 5989 8446 9663
1215 2730 3757 5208 6271 8576 9750
1529 2764 3932 5455 6439 8862 9932
1616 2877 3958 5481 6594 8878
1739 2963 4077 5602 6770 8948
1764 2982 4184 5622 7031 8974
1837 3160 4218 5711 7107 8992
1932 3163 4453 5809 7165 9361

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:25/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 176371
2nd Prize Rs.7000/- 29943
3rd Prize Rs.3500/-
07438 18181 31508 63618 70309
79786 81180 86636 89132 96389
4th Prize Rs.200/-
0474 0561 1844 6617 7008 7380 7728
7864 8851 9649
5th Prize Rs.100/-
2082 2925 3352 4370 5501 7615 8234
8295 8491 8566
6th Prize Rs.50/-
0073 1073 3264 4515 6152 8093 9311
0157 1116 3385 4675 6174 8200 9329
0213 1211 3461 4920 6254 8277 9415
0232 1291 3467 4934 6463 8288 9445
0401 1390 3520 5054 6682 8307 9488
0413 1582 3678 5084 6723 8401 9578
0433 1756 3770 5206 6982 8446 9768
0683 2154 3801 5230 7161 8749 9822
0776 2204 3843 5425 7458 8803 9962
0778 2248 3929 5602 7598 8835 9979
0855 2288 4062 5603 7797 8873
0903 2757 4063 5629 7834 9014
0991 2947 4222 5841 7877 9119
1019 3021 4237 6105 7914 9247
1061 3070 4385 6116 7932 9293

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 683286
2nd Prize Rs.7000/- 90775
3rd Prize Rs.3500/-
04794 14740 23464 26523 47937
55430 66815 73075 91847 99673
4th Prize Rs.200/-
1105 1466 1493 3497 6468 6705 7131
7644 8609 9898
5th Prize Rs.100/-
0851 1684 2046 2348 2862 5605 5825
6191 7992 8188
6th Prize Rs.50/-
0027 1551 3446 4589 5711 7325 8841
0086 1560 3457 4606 5713 7329 9061
0351 1607 3494 4636 5764 7344 9267
0466 1654 3624 4860 5767 7668 9389
0607 1899 3638 4935 6158 7685 9405
0770 2239 3645 5076 6360 7758 9408
0833 2556 3774 5094 6390 7925 9579
0845 2662 3940 5134 6501 8007 9769
1207 2704 3984 5246 6600 8185 9925
1323 2796 4244 5251 6689 8212 9929
1373 2823 4334 5386 6764 8443
1410 2852 4373 5387 6820 8668
1434 3200 4465 5405 6841 8669
1453 3337 4512 5662 7124 8697
1497 3426 4583 5683 7169 8776

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:25/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 456997
2nd Prize Rs.7000/- 75783
3rd Prize Rs.3500/-
24526 30727 40325 47420 61680
72428 80204 88748 95249 95688
4th Prize Rs.200/-
0068 0734 2404 3246 4217 7104 7212
8904 9279 9862
5th Prize Rs.100/-
1190 2492 3065 3489 3710 3837 4185
4966 7040 8714
6th Prize Rs.50/-
0229 1304 2680 3633 5094 6585 8548
0301 1354 2747 3792 5169 6662 8552
0364 1464 2832 3832 5178 6719 8746
0396 1548 2859 3888 5313 6848 8818
0488 1608 2892 3984 5368 6984 9064
0626 1611 3130 4083 5374 7045 9124
0672 1724 3161 4144 5492 7071 9168
0744 2035 3163 4279 5604 7328 9241
0769 2154 3228 4325 5881 7369 9398
0800 2239 3241 4357 6129 7472 9885
0804 2388 3300 4436 6231 7666
0946 2495 3364 4882 6245 7676
1033 2522 3440 4905 6264 8045
1117 2571 3537 4927 6285 8319
1296 2622 3541 5077 6380 8392

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 728410
2nd Prize Rs.7000/- 64104
3rd Prize Rs.3500/-
04770 04911 15374 24717 25662
25961 38381 87798 92114 96813
4th Prize Rs.200/-
0654 1471 2747 3190 4405 5285 6091
9136 9153 9689
5th Prize Rs.100/-
0077 0315 0583 0802 3109 3161 5878
6138 8187 9003
6th Prize Rs.50/-
0154 2521 3391 4945 6483 7800 9219
0227 2660 3523 5290 6691 7843 9291
0351 2690 3624 5334 6786 7918 9327
0573 2708 3816 5422 6796 7977 9345
0590 2806 3952 5701 7002 8032 9598
0764 2909 4050 5731 7093 8064 9637
1005 2967 4124 6018 7121 8126 9794
1094 3003 4163 6026 7171 8136 9840
1186 3014 4226 6053 7205 8313 9928
1512 3022 4462 6095 7290 8319 9952
1603 3060 4470 6144 7345 8794
1624 3241 4521 6146 7346 8838
2155 3252 4539 6231 7382 8949
2218 3259 4545 6243 7452 8993
2395 3360 4907 6403 7555 9129

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:25/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 866158
2nd Prize Rs.7000/- 41728
3rd Prize Rs.3500/-
00471 03552 05524 34266 37628
39787 43141 62897 92404 95871
4th Prize Rs.200/-
1090 3142 4460 5105 6616 7400 7427
8232 9299 9333
5th Prize Rs.100/-
1535 2448 2743 4298 4955 5169 7146
7262 7641 7744
6th Prize Rs.50/-
0023 1739 3041 4790 5879 7739 9055
0039 1813 3291 4884 6007 7834 9113
0092 1922 3319 4968 6086 7937 9234
0155 2132 3353 4978 6089 7962 9320
0337 2375 3505 4982 6188 8037 9420
0482 2456 3562 4983 6360 8044 9460
0591 2605 3608 5019 6450 8180 9633
0782 2621 3822 5155 6571 8225 9723
0793 2786 3934 5211 6848 8405 9913
0836 2876 3952 5279 6940 8464 9980
1092 2901 4135 5413 6990 8520
1120 2937 4284 5454 6992 8831
1620 2992 4336 5565 7236 8865
1656 3010 4692 5629 7273 8949
1675 3018 4784 5699 7716 9005

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 396191
2nd Prize Rs.7000/- 44547
3rd Prize Rs.3500/-
17252 27379 33139 51000 58514
71380 72495 77582 82967 99153
4th Prize Rs.200/-
0784 1512 2730 3001 3115 4933 5577
7376 8114 9031
5th Prize Rs.100/-
0395 2097 2184 3860 4424 5705 5988
6311 6457 9448
6th Prize Rs.50/-
0069 1232 2939 4065 5837 7734 8827
0145 1347 2947 4164 6227 7739 9092
0282 1508 2963 4344 6409 7756 9415
0367 1603 3016 4454 6559 7852 9450
0793 1646 3057 4687 6578 7872 9632
0827 1682 3084 4715 6718 7922 9651
0880 1737 3177 4813 6737 8066 9735
0904 1768 3293 4901 6859 8089 9780
0935 1855 3332 5005 6914 8110 9844
0952 1904 3468 5169 7147 8301 9845
1065 2161 3608 5186 7270 8435
1174 2228 3644 5215 7298 8495
1184 2313 3745 5680 7340 8612
1186 2652 3837 5747 7637 8633
1209 2936 3930 5800 7642 8731

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:25/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 556349
2nd Prize Rs.7000/- 34249
3rd Prize Rs.3500/-
01845 10243 23415 25642 35921
37490 41219 86867 87819 90872
4th Prize Rs.200/-
0282 0288 1027 2157 2607 3125 3366
5296 8667 9489
5th Prize Rs.100/-
0128 0312 0761 1144 2680 2955 3855
4664 6103 6602
6th Prize Rs.50/-
0082 1285 2759 4394 6188 7295 8901
0102 1308 2912 4407 6224 7301 9010
0209 1328 3043 4542 6266 7313 9250
0371 1392 3083 4663 6268 7523 9455
0381 1398 3245 4926 6307 7620 9548
0468 1453 3309 4946 6481 7655 9554
0481 1504 3451 5071 6624 7679 9615
0492 1613 3455 5264 6685 7732 9796
0525 1731 3483 5279 6758 7763 9879
0625 2168 3516 5319 6765 7920 9940
0635 2175 3555 5646 6869 7923
0991 2307 3660 5755 6877 8264
1117 2522 3792 5889 6900 8558
1212 2593 4108 5906 7224 8750
1235 2743 4321 6025 7225 8789

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 962995
2nd Prize Rs.7000/- 43535
3rd Prize Rs.3500/-
04801 10736 21264 33668 47159
56280 62035 62500 82871 84750
4th Prize Rs.200/-
0460 0932 1216 4174 4610 4866 7300
7354 9291 9560
5th Prize Rs.100/-
0536 0870 2132 4106 5286 5618 5854
6696 8576 8931
6th Prize Rs.50/-
0052 1123 3104 4367 6179 7248 8571
0098 1134 3196 4424 6182 7522 8652
0146 1177 3375 4479 6399 7600 8750
0247 1224 3466 4607 6495 7632 8845
0334 1435 3610 4655 6503 7687 9055
0337 1659 3665 4860 6738 7704 9280
0455 1663 3666 4977 6747 7741 9519
0472 1885 3820 5106 6754 7756 9754
0627 2067 3853 5213 6763 7920 9805
0672 2242 3882 5319 6781 7938 9853
0703 2737 3936 5320 6832 8114
0771 2873 3981 5441 6908 8203
0866 2998 3986 5696 7001 8413
1013 3040 4004 6071 7066 8421
1019 3043 4137 6143 7214 8514

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:25/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 564875
2nd Prize Rs.7000/- 97194
3rd Prize Rs.3500/-
18321 29325 29741 31521 42220
42511 53334 64221 75636 86622
4th Prize Rs.200/-
1105 1894 2730 4260 5870 6714 7380
7542 7731 9791
5th Prize Rs.100/-
0998 2841 3415 4282 4290 5046 5116
6951 7662 9237
6th Prize Rs.50/-
0022 1443 2731 4578 6144 7142 8954
0119 1533 2740 4590 6181 7280 9017
0124 1592 2810 4616 6193 7529 9130
0241 1779 2979 4780 6271 7641 9169
0441 1910 2993 4827 6364 7692 9245
0453 1982 3120 4853 6429 7880 9492
0531 2109 3293 4907 6544 7920 9529
0552 2174 3518 5213 6552 7953 9818
0623 2259 3886 5431 6578 8341 9838
0798 2378 3929 5567 6580 8392 9916
0916 2386 4009 5646 6601 8514
1041 2457 4160 5836 6659 8567
1190 2462 4176 5940 6883 8619
1197 2561 4306 6002 7100 8746
1207 2589 4411 6088 7128 8894

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 728948
2nd Prize Rs.7000/- 85917
3rd Prize Rs.3500/-
17348 28399 39165 41134 41893
52278 63485 74355 85192 96366
4th Prize Rs.200/-
1086 1373 2801 3858 3995 4322 6789
6900 7254 8994
5th Prize Rs.100/-
1087 1185 1597 2476 2564 3113 4350
7004 7402 7998
6th Prize Rs.50/-
0044 1918 2915 5188 6770 8041 9011
0276 1931 3138 5214 6796 8125 9293
0360 1993 3157 5241 6817 8147 9297
0730 2036 3289 5276 6832 8185 9439
0737 2139 3491 5470 6842 8309 9463
0770 2164 3605 5554 6859 8356 9537
0857 2199 3932 5683 7056 8461 9608
0923 2342 4032 5701 7623 8462 9853
1186 2349 4377 5760 7658 8464 9929
1228 2380 4496 5862 7739 8510 9943
1229 2383 4550 5962 7795 8617
1259 2404 4629 6064 7907 8766
1333 2634 4653 6218 7916 8992
1355 2776 4814 6309 7937 8998
1689 2897 4971 6739 7979 9009

26-3Pg3exHMNWJQE.qxd:26-3Pg3exHMNWJQE.qxd 1/1/02 5:44 AM Page 1





## రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హోలీ శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హోలీ శుభాకాంక్షలను "ఎక్స్" వేదికగా తెలియజేసారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ,ప్రజల జీవితాల్లో ఈ పండుగ సుఖ సంతోషాలను నింపాలని కోరుకుంటున్నానన్నారు.అందరికి హోలీ శుభాకాంక్షలు అంటూ ఆయన "ఎక్స్"ట్వీట్ చేసారు.మన జీవితాల్లో సంతోషాన్ని వికసించే వసంత రుతువుకు స్వాగతం పలుకుతూ రంగుల హోలీ అందరికి ఆనంద పంచాలని కోరుకుంటున్నానంటూ మరో ప్రకటనలో సీఎం జగన్ ప్రజలకు సందేశాన్ని పంపించారు.క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మన ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. ప్రతి పేద ,సామాన్య, మధ్య తరగతి కుటుంబాల్లో సుఖసంతోషాలు ఆనందం వెల్లవిరియాలనే ఆకాంక్షతో మనం ఎన్నో పథకాలు అమలు చేసామన్నారు. విద్య.వైద్యం,ఉపాధి,వ్యవసాయం,మహిళా సంక్షేమం,పారిశ్రామీక రంగాలతో పాటు మిగిలిన అన్ని రంగాల్లో సమాంతర అభివృద్ధి చేయాలని భావించామన్నారు.ఒక మనస్సును మంచిచేయడం ద్వారానే గెలవగలమన్నారు. పేదరికం అనే సమస్య నిర్మూలన దిశలో మన ప్రభుత్వం విరామం ఎరుగక అడుగులు ముందుకు వేస్తోందన్నారు.ప్రతి కుటుంబంలోను నిత్యవసంతం వెల్లి విరియాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. హోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు.అందరు క్షేమంగా ఉంటేనే మన లక్ష్యం నేరవేరుతుందన్నారు. హోలీ ప్రతి మనిషిలోను తనపై నమ్మకం పెంచడంతో పాటు,తన తోటి వారి పట్ల ప్రేమను పెంచుతుందన్నారు.

# ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం

## ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, టిటిడి జెఇఒ

**రాజంపేట అర్బన్, మార్చి 25, ప్రభాతవార్త:** ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్ట శ్రీ కోదండరామసాకవమి వారి ఆలయంలో ఏప్రిల్ 17నుంచి 25వ తేది వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు. ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి 8.30గంటల వరకు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం చెప్పారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా యంత్రాంగంతో సోమవారం ఒంటిమిట్టలో జేఈఓ సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జేఈఓ మాట్లాడుతూ టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జేఈఓ అధికారులను కోరారు.



ఒంటిమిట్ట కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ విజయరామరాజు, టిటిడి జెఈఓ వీరబ్రహ్మం ఇతర అధికారులు

గతంలో జరిగిన లోటుపాట్లను సవరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకొని బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

బ్రహ్మోత్స వాలలో ఏప్రిల్ 16వ తేది అంకురార్పణం, ఏప్రిల్ 17న శ్రీరామనవమితో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 20వ తేది హనుమంత వాహణం, ఏప్రిల్ 21 గరుడవాహణం, ఏప్రిల్ 22వ తేది సీతారాముల కళ్యాణాన్ని అత్యంత అధ్బుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఏప్రిల్ 23న రథోత్సవము, ఏప్రిల్ 25న చక్రస్నానం, ఏప్రిల్ 26న పుష్పయాగము జరుగుతాయని తెలిపారు.

# 'బస్సుయాత్ర' కాదు.. 'క్షమాపణ యాత్ర' చేయండి



### - హామీలు అమలుచేయకుండా 99శాతం చేశానంటూ మోసం చేయటంపై క్షమాపణలు చెప్పాలి

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, మార్చి 24, ప్రభతవార్త ప్రతినిధి:** ఐదేళ్లుగా గడప దాటి బయటకు రాని సిఎం జగన్‌రెడ్డి ఇపుడు బస్సు యాత్ర అంటూ ప్రజల్లోకి వెళ్లే కనీస అర్హత లేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. సిఎం బస్సు యాత్రపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదని అయితే ముందుగా ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పాలని అన్నారు. సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో వర్ల రామయ్యమీడియాతో మాట్లాడారు. ప్రజల అనుమానాలు, సందేహాలను సిఎంజగన్‌రెడ్డి నివృత్తిచేయాలని అడుగుతున్నామని అన్నారు. పాదయాత్రలో, ఎన్నికల మేనిఫెస్టోలో దాదాపు 730కి పైగా హామీలిచ్చారని, ఆ హామీల్లో ఎన్ని నెరవేర్చాలో సమాధానం చెప్పమని మేం అడుగుతున్నామని అన్నారు.. 730 హామీలిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అందులో 85శాతం అంటే 631కి పైగా హామీలను అమలు చేయలేదని తెలిపారు. దీనిపై బాధ్యతగల ప్రతిపక్షంగా ఇప్పటికే పుస్తకాన్ని కూడ ఆవిష్కరించినట్లు వర్ల రామయ్య గుర్తుచేశారు.. ప్రజలకుసమాధానం చెప్పకుండా 99శాతం హామీలు అమలు చేశామంటూ సిఎం హోదాలో అబద్ధాలు చెప్పటం బాధాకరమని అన్నారు. ఏ ఊరికి ఏ హామీనిచ్చారో వాటిని ఎందుకు అమలు చేయలేదో. ఎందుకు తుంగలో తొక్కారో ఆయా ప్రాంత ప్రజలకు సమాధానంచెప్పాలని డిమాండ్ చేశారు.. 'మేమంతా సిద్ధం' అంటున్న వారు ఎలా మీరు సిద్ధమో సమాధానం చెప్పాలని అన్నారు. ఈమేరకు పాదయాత్ర, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సంబంధించిన వీడియోను వర్ల రామయ్య మీడియా సమక్షంలో ప్రదర్శించారు.. మద్యనిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానని చెప్పింది మీరుకాదా? మద్యనిషేధం చేయకపోగా నాసిరకమైన మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది లక్షల మంది ఆరోగ్యం పాడుచేసింది మీరు కాదా? అంటూ నిలదీశారు..వారి భార్యల మాంగల్యాలు తెగి మంటల్లో కాలిపోయింది నిజం కాదా? అని పేర్కొంటూ అందుకే రాష్ట్రంలోని ప్రతి మహిళకు ముందుగా క్షమాపణ చెప్పి బస్సుయాత్రను ప్రారంభించాలని అన్నారు.

# ఎన్నికల్లో అధికారులు సమర్ధవంతంగా వ్యవహరించాలి

### బిఎల్ఒలు మాక్ పోలింగ్‌పై అవగాహన కలిగిఉండాలి: కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**శ్రీకాళహస్తి,మార్చి 25 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో అధికారులు సమర్ధవంతంగా పని చేయాలని బిఎల్‌వోలు మాక్ పోలింగ్‌పై ప్రత్యేక అవగాహన కల్గి ఉండాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.లక్ష్మీశ అన్నారు.సోమవారం ఆయన రెవెన్యూ అధికారులతో కలసి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని స్ట్రాంగ్‌రూం, పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదికారులకు దిశ దెశ నిర్దేశం చేసారు.కీలకమైన ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహారించాలన్నారు. ఎక్కడా వివాదాలు, విమర్శలు, ఆరోపణలకు అవకాశం లేకుండా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. ఇక బిఎల్‌వోలు మాక్‌పోలింగ్‌పై ప్రత్యేక అవగాహన కల్గి ఉండాలని సూచించారు.

**స్ట్రాంగ్ రూం పరిసరాల పరిశీలన:**

శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు 269 పోలింగ్ కేంద్రాల్లో వేసిన ఓట్ల బ్యాలెట్ బాక్సులను భద్రపరచు స్కిట్ కళాశాల ఆవరణ పరిసరాలను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించిన పుడు ఆయనకు ఆర్‌డిఓ రవి శంకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబులు వివరించారు. శాంతి భద్రతలకు సంబంధించి కలెక్టర్ ఆరాతీశారు.ఈ సందర్బంగా స్ధానిక అధికారులకు సూచనలు చేస్తూ స్ట్రాంగ్ రూం, పంపిణి కేంద్రాలు ఏర్పాట్లును త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు తరలించే ఈవి ఎంలు, వివి ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూ ములు, అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు తరలి వెళ్ల రూట్‌మ్యాప్‌లతో పాటు భద్రతా అంశాలను కలెక్టర్ పరిశీలించారు.

**పోలింగ్ కేంద్రాల పరిశీలన:**

జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ శ్రీకాళహస్తి మున్సిపాలిటీలోని భాస్కరపేటలోని 96,97,98 పోలింగ్ బూత్‌లను వ్యక్తిగతంగా పరిశీలించారు. అలాగే శ్రీకాళహస్తి మండలంలోని తెలుగుదేశం అభ్యర్ధి స్వగ్రామమైన ఊరందూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 45వ నెంబర్ పోలింగ్ బూత్‌ను పరిశీలించారు.ఈ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు పదే పదే ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి వసతి,మరుగుదొడ్లు తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని సూచించారు.

కలెక్టర్‌తో పాటు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి, తహాసిల్దార్లు జనార్ధన్‌రాజు, సర్వేయర్ హరి, డిఎస్పీ ఉమామహేశ్వర్‌రెడ్డి, సిఐ అజయ్‌కుమార్, బిఎల్‌ఓలు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పలు కీలక పోటీ పరీక్షల నిర్వహణ తేదీల్లో మార్పులు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏప్రిల్ ,మే .జూన్ నెలల్లో జరగాల్సిన పలు కీలక పోటీ, ప్రవేశ పరీక్షల తేదిలో మార్పులు చోటు చేసుకున్నాయి.దేశ వ్యాప్తంగా ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి,రాష్ట్రంలో నాలుగవ దశలో అసెంబ్లీ,పార్లమెంటుకు ఎన్నికలు మే నెలల్లో జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఏపీ,తెలంగాణాలో జరిగే ఈఏపీ సెట్‌తో పాటు నీట్‌పీజీ,అఖిల భారత సర్వీసుల్లో (యుపీఎస్సీ)ఎంపిక కోసం జరిగే సివిల్ ప్రిలిమనరీ పరీక్షను సైతం రీషెడ్యూల్ చేసారు. ఈ మార్పులను అభ్యర్ధులు గమనించాల్సి ఉంది.ఆయా పరీక్షల తేదిలను చూస్తే యుపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ,పారెస్ట్ సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్షలు తేదీలు మారాయి.గతంలో ప్రకటించిన తేదీలను అనుసరించి ఈ పరీక్షలు మే 26న జరగాల్సి ఉంది.ఎన్నికల కారణంగా జూన్ 15కు మార్పు చేసారు.ఏపీ ఈఏపీ సెట్ 2024 ఇంజినీరింగ్, వ్యవసాయ,పార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 13 నుంచి 19 వరకు జరగాల్సి ఉంది.వీటిని మే 16 నుంచి 22 వరకు మార్పు చేసారు.ఏపీ పీజీ సెట్ 2024 పరీక్షల్లోను మార్పు చోటు చేసుకుంది. గతంలో ప్రకటించిన షెడ్యూల్‌ను అనుసరించి ఈ పరీక్షలు జూన్ 3 నుంచి 7 వరకు జరగాల్సి వుంది. అయితే జూన్ 10 నుంచి 14 వరకు మార్పు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నారు. నీట్ పీజీ 2024(వైద్య విద్య ప్రవేశ పరీక్ష) జాతీయ వైద్య కమీషన్‌ను జూన్ 23కు మార్చింది. ఎన్నికలో సంబంధం లేకపోయి నప్పటికీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూలై 7న జరగాల్సిన ఈ పరీక్ష తేదిని రెండు వారాల పాటు ముందుకు జరుపుతూ నిర్ణయం తీసుకుంది.

# నేటి నుంచి 'నిజం గెలవాలి' పర్యటన



**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం నుంచి పర్యటించనున్నారు.. చంద్రబాబు అరెస్టు సమయంలో మనస్థాపానికి గురై మృతిచెందిన పార్టీ కార్యకర్తలకుటుంబాలను ఆమె పరామర్శించనున్నారు. 26న తేదీనఉదయం రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకుంటారు.. నరసాపురం, ఏలూరు, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటన ఖరారైంది.. 26 నుంచి 29వ తేదీ వరకు 4 రోజులపాటు పర్యటిస్తారు. 26న పోలవరం,చింతలపూడి నియోజకవర్గాల్లోనూ, 27న పోలవరం, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, గన్నవరం నియోజకవర్గాల్లో భువనేశ్వరి పాల్గొంటారు. 28న నూజివీడు, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాలు, 29న మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల్లో పర్యటన సాగనుంది.

# పోక్సో కేసులో ముద్దాయికి పదేళ్లు జైలు!


**రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త** మహిళలు, చిన్నారులపై వేదింపులకు పాల్పడితే కఠినశిక్షలు తప్పవని అల్లూరిజిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోక్సో కేసులో ముద్ధాయికి ఆరేళ్ళ విచారణ తదుపరి పదేళ్ళు జైలు శిక్షను విధిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ స్పెషల్ కోర్టు జడ్జి ఎల్.వెంకటేశ్వరరావు సోమవారం వాదనలు తరువాత ముద్దాయి, మారేడుబాక గ్రామానికి చెందిన చిట్టోజి లోవరాజు(26)సం. పదేళ్ళు జైలుశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చారని జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు అన్నారు. ఈకేసుపైప్రస్తుత జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మారేడుబాక గ్రామానికి చెందిన ముద్ధాయి చిట్టోజి లోవరాజు (26)సం. అదే గ్రామానికి చెంది ఇంట్లో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి ప్రయత్నించగా ప్రతిఘటించడంతో కత్తితో దాడి చేసి పరారయ్యాడు. అగష్టు మూడో తేదీ 2018సం. జడ్డంగి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు ఇవ్వడంతో అప్పటి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ క్రైమ్ నెంబరు 30/18 అండర్ సెక్షన్ 307,376 రెడ్‌విత్ 511, ఐపిసి అండ్ సెక్షన్ 7 రెడ్‌విత్ 8 ఆఫ్ పోక్సో యాక్టు 2012 ప్రకారం కేసుగా నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేసి కోర్టుకు చార్జ్ షీట్ దాఖలు చేసారు. అప్పటి నుండి విచారణ కొనసాగింది. కాకినాడ పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రోసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు బలమైన వాధనలను వినిపించగా స్పెషల్ కోర్టు జడ్జి ఎల్.వెంకటేశ్వరరావు 10 సం.శిక్ష విదిస్తూ తీర్పునిచ్చారు.

కేసులో పోక్సో కోర్టు పబ్లిక్ ప్రోసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు, కేసును ఎప్పటికప్పుడు ముందుకు వెళ్ళేందుకు పనిచేసిన రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, పోక్సో హెడ్‌కానిస్టేబుల్ కె.కోటేశ్వరరావులకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా ప్రత్యేకంగా అభినందించారు.

# జగన్‌రెడ్డిని వెంటాడుతున్న ఓటమి భయం

### టిడిపి కార్యకర్తలపై భౌతికదాడులు దుర్మార్గం

### - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** హింసా రాజకీయాల్లో జగన్‌రెడ్డిని వైసిపి మూకలు మించిపోయారని, పెదకూరపాడు టిడిపి కార్యకర్తలపై వైసిపి మూకల దాడి దుర్మార్గమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.. వైసిపి ఆగడాలు నచ్చక ఆ పార్టీ మారితే తప్పెలా అవుతుందని నిలదీశారు.. ఓటమి భయంతో వైసిపి మూకలు హింసా రాజకీయాలు చేస్తూ పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు.. అధికర మదంతో టిడిపి కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారని అన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు వైసిపికార్యాలయం తగలబడిన ఘటనలో టిడిపి కార్యకర్తలు కంచేటి సాయి, దండ నాగేంద్ర జానీలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. కంచేటి సాయిని అన్యాయంగా అరెస్టు చేశారని తెలిపారు. వైసిపి నేతలే కార్యాలయాన్ని తగలబెట్టి ఆ నెపాన్ని టిడిపిపై మోపటం దుర్మార్గం అని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధికోసం ఎంతకైనా దిగజారడంలో వైసిపి నేత లు, జగన్‌రెడ్డిని మించి పోయా రన టానికి ఈ ఘటనే నిదర్శనమని వ్యాఖ్యానించారు.. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నుంచి కంచేటి సాయికి ప్రాణహాని ఉందని అన్నారు.. గతంలో ఎమ్మెల్యే అనుచరుడిగా పనిచేసినసాయి, వైసిపి ఆగడాలు, వేధింపులు తట్టుకోలేక టిడిపి కండువా కప్పుకున్నాడని తెలిపారు.. అప్పటి నుంచి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సాయిపై కక్షకట్టారని అన్నారు. సాయి ఇంటిపైన ఎమ్మెల్యే కుమారుడు కళ్యాణ్ దాడి కూడ చేశారన్నారు. అయినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం దేనిక సంకేతం? అని ప్రశ్నించారు..జగన్‌రెడ్డిని ఓటమి భయం వెంటాడుతోందని అన్నారు. 'ప్రజాగళం' సభకు వచ్చాడన్న కారణంగా గిద్దలూరుకుచెందిన మునయ్యను వైసిపి రౌడీలు నరికి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డలో ఇమాన్ అనే యువకుడిని బలితీసుకున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల ఆలయం ముందు హోలీ ఆనందకేళి



**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం పౌర్ణమివేళ హోలీ పండుగను కలియుగవైకుంఠం తిరుమలలో పిల్లలు ఉల్లాసంగా జరుపుకున్నారు. తిరుమల స్థానిక చిన్నారులేగాక భక్త కుటుంబాల్లోని చిన్నారులు కొందరు దేవదేవుని ఆలయం ముందు రంగులు చల్లుకుని హోలీ ఆనందకేళి ఆడారు. ఒకరినొకరు మొఖాలకు రంగులు వేసుకుని ఉల్లాసంగా గడిపారు.

## వేడుకగా పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామికి సోమవారం రాత్రి మాఘమాసం పౌర్ణమి ఘడియల్లో అత్యంత వైభవంగా గరుడసేవ జరిగింది. 108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలివచ్చారు. సోమవారం సాయంత్రంనిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత మలయప్పస్వామిని విశేషాభరణాలంకృతుడ్ని చేసి వాహనమండపం వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ గరుడ వాహనంపై ఆలయ అర్చకులు వేదమంత్రో చ్ఛరణల నడుమ కొలువుదీర్చారు.కర్పూర హారతు లిచ్చిన అనంతరం స్వామివారిని ఆలయ మాఢవీధుల్లో ఊరేగించారు. భక్తులు గోవింద నామస్మరణల మధ్య గరుడునిపై మలయప్పస్వామి మాఢవీధుల్లో వేచివున్న భక్తులను కటాక్షించారు.



ఈ వాహనసేవలో టిటిడి పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, విఎస్ఒ నందకిశోర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన తుంబురుతీర్థ ముక్కోటి వేడుకలు

### - తీర్థస్నానం పాల్గొన్న 24వేలమంది భక్తులు



**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅటవీప్రాంతంలోని సప్తగిరుల్లో ప్రముఖ తీర్థమైన తుంబురుతీర్థముక్కోటి వేడుకలు సోమవారం మధ్యాహ్నం ప్రశాంతంగా ముగిశాయి. పవిత్రమైన ముక్కోటి పర్వదినాన 24వేలమంది భక్తులు పౌర్ణమి ఘడియల్లో తీర్థస్నానం ఆచరించారు. తుంబురుతీర్థముక్కోటి పర్వదినం సందర్భంగా ఆది,సోమవారాలు రెండురోజులు టిటిడి అధికారులు భక్తులను అనుమతించి ,భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టింది. ఆదివారం ఉదయం నుండి నిరంతరాయంగా ఉదయం,సాయంత్రం పొంగలి,ఉప్మా, పాలు,మజ్జిగ అందించారు. మధ్యాహ్నం, రాత్రి సాంబారన్నం, పెరుగన్నం, పులిహోరా శ్రీవారి సేవకులు భక్తులకు పంపిణీ చేశారు. ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులు భోజనం చేసేందుకు వీలుగా అవసరమైనషెడ్లు, మార్గ మధ్యలో నిచ్చెనలు,త్రాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్తమా,స్థూలకాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని తీర్థానికి అనుమతించలేదు. పాపవినాశనం వద్ద పార్కింగ్ సమస్య కారణంగా భక్తులను ఆర్టీసి బస్సులలో మాత్రమే అనుమతించారు. తుంబురుతీర్థానికి అటవీమార్గంలో వెళ్ళే సమయంలో భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టిటిడి విజిలెన్స్ విఎస్ఒ నందకిశోర్, ఏవిఎస్ఓ సాయిగిరిధర్, విజిలెన్స్,పోలీసులు తరచూ ప్రకటనలు చేశారు. పారిశుధ్యానికి పెద్ద పీటవేస్తూ అదనపు సిబ్బందిని నియమించారు. టిటిడి కల్పించిన అన్నప్రసాదాలు, సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# అవనిగడ్డ టిడిపిలో చిచ్చు, నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థినే నిలపాలని డిమాండ్

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్త ప్రతినిధి:**కృష్ణాజిల్లా అవనిగడ్డ టీడీపీలో చిచ్చు రేగింది. టీడీపీ నియోజకవర్గంలో బలీయంగా ఉన్న నేపథ్యంలో జనసేనకు కేటాయించడాన్ని టీడీపీ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. టీడీపీకే అవనిగడ్డకే కేటాయించి అభ్యర్థిగా మండలి బుద్దప్రసాద్‌ను నిలిపాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారు.వారంత బుద్దప్రసాద్ ఇంటి వద్ద సమావేశమై నియోజకవర్గం విషయంలో అధిష్టానం పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేసారు.అవనిగడ్డను జనసేనకు కేటాయించడాన్ని టీడీపీ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి, ఇదే విషయాన్ని ఇప్పటికే అవనిగడ్డ టీడీపీ వర్గాలు అధిష్టానానికి స్పష్టం చేసి చెప్పారు.2014లో ఈ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి,శాసనసభ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్దప్రసాద్ టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు.2019లో ఆయన టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి, ఇప్పటికే ఎంఎల్ఏ ఆయన సమీప బంధువు సింహాద్రి రమేష్ చేతిలో ఓటమి పాలయ్యారు. మాతృ భాషాద్యోమంలో కీలకంగా వ్యవహరిస్తునే, ప్రజా సమస్యలపై ఆయన పోరాటం సాగిస్తున్నారు.,టీడీపీ క్యాడరు ఆయనను నమ్ముకునే ఉంది.ఈ క్రమంలో టీడీపీ పొత్తులో ఈ సీటును జనసేనకు కేటాయించింది.జనసేన ఈ సీటుకు ఇంత వరకు అధికారికంగా అభ్యర్దిని ప్రకటించలేదు.ఈ సీటును టీడీపీకే కేటాయించాలని మండలి బుద్ద ప్రసాద్ నేతృత్వంలో తెలుగుదేశం వర్గాలు ఆందోళన చేపట్టాయి.కచ్చితంగా సీటు మండలికి ఇవ్వాలని దీనిపై సోమవారం సాయంత్రం లోపు నిర్ణయం తీసుకోవాలని టీడీపీ అధిష్టానానికి ఆల్టిమేటమ్ జారీ చేసింది.లేని పక్షంలో సున్నిత నిర్ణయమే తీసుకుంటామని టీడీపీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.అవనిగడ్డను టీడీపీకి కేటాయించకపోతే రాజీనామా చేసే దిశలో అవనిగడ్డ టీడీపీలోని మండలి బుద్దప్రసాద్ వర్గానికి చేందిన కీలక నేతలు ఉన్నట్లు కీలక సమాచారం.అవనిగడ్డలో అసెంబ్లీని తమ పార్టీకి కేటాయించి,కార్యకర్తలతో టీడీపీ లొల్లి పెట్టించడం సరికాదని జనసేన నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ వ్యవహారాన్ని తమ పార్టీ దృష్టికి తీసుకుని వెళ్తామని వారంటున్నారు. మరో పక్క అవనిగడ్డలో జనసేన ముందు ప్రతిపాదించిన అభ్యర్దిని కాకుండా మచిలీపట్టణం పార్లమెంటు అభ్యర్ధిగా ప్రకటించిన వల్లభనేని బాలశౌరిని అవనిగడ్డ అసెంబ్లీకి నిలపాలని భావిస్తోందంటున్నారు. పార్లమెంటుకు మరో అభ్యర్దిని నిలిపే ఆలోచన చేస్తోందంటున్నారు.

# మీకు రోజులు దగ్గరపడ్డాయి: లోకేష్ వ్యాఖ్య

### వేటకొడవళ్లతో జనాల్ని వేటాడుతున్న వైఎస్సార్సీ మూకలు

### - పోలీసులు ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం



**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఐదేళ్లుగా జగన్ సాగించిన ఆటవిక పాలన, ఎన్నికల కోడ్ వచ్చాక కూడా కొనసాగటం తీవ్ర ఆందోళన కల్గిస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. వైసిపి అధినేత జగన్ గొడ్డలితో తెగబడితే, ఆ పార్టీ కార్యకర్తలు వేటకొడవళ్లతో జనాల్ని వేటాడుతున్నారని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఏంచేస్తున్నారు? అంటూ నిలదీశారు. శ్రీసత్యసాయి జిల్లా నల్లమాడ మండలం కుటాలపల్లిలో టిడిపి కార్యకర్త అమర్నాథరెడ్డి హత్యని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.. ఇది ముమ్మాటికీ వైసిపి సైకోల పనే అని పేర్కొన్నారు. ఓటమి భయంతో టిడిపిలో క్రియాశీలక కార్యకర్తల్ని అంతమొందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు..అధికారం అండతో చెలరేగుతున్న వైసిపి కాలకేయులకు ఇదే నా హెచ్చరిక..' మీకు రోజులు దగ్గరపడ్డాయి..జగన్‌రెడ్డి ముఠాని నమ్ముకుని హత్యలకు పాల్పడితే.. మిమ్మల్ని ఎవ్వరూ కాపాడలేరు' అంటే లోకేష్ వ్యాఖ్యానించారు.

వార్త


వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.

-రామకృష్ణ పరమహంస

# రాజకీయ అవినీతే అసలు సమస్య!

అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లుపడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి ఏదో ఒకరూపంలో ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు, నిర్మాణాత్మక అభివృద్ధి చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. అలాగని సంక్షేమ ప్రభుత్వాలు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం ఉండదు. అభివృద్ధికి రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు లాంటి నిర్మాణాత్మక పనులు సోపానాలు అంటారు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం పక్కదారి పట్టకుండా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఇటు పాలకులపైన, అటు అధికార గణంపైన ఉన్నది. అన్నింటికంటే దేశంలో రాజకీయ అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. కంచె చేను మేసినట్లు ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరు పాలకులే అవినీతి బకాసురుల అవతారం ఎత్తుతున్నారు. కింది స్థాయి నుండి కొందరు రాజకీయ నాయకులు అవినీతి విషయంలో బరితెగించిపోతున్నారు. హద్దుఆపు లేకుండా పోతున్నది. తమ పార్టీ అధికారంలో ఉన్నంతకాలం తాము ఎంత దోచుకున్నా పట్టించుకోరనే ధోరణి రానురాను పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా ఎంతోమంది ప్రజాప్రతినిధులపై అవినీతి ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. కొన్నింటిలో విచారణ కూడా చేయిస్తున్నారు. ఇక రాజకీయపార్టీల నేతలు మీరు అవినీతిపరులు అంటే కాదు మీరే అవినీతిపరులు అంటూ వేదికలెక్కి పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. కేంద్ర మంత్రులుగా పనిచేసిన వారు, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు సైతం ఈ అవినీతి ఆరోపణల్లో ఇరుక్కుపోతున్నారు. అయితే అధికారంలో ఉన్నవారిపై వస్తున్న ఆరోపణలు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఏనాటి నుంచో వినిపిస్తున్నాయి. అధికారం పోయి ప్రత్యర్థి పార్టీ అధికారంలోకి రాగానే అప్పటి వరకు అధికారంలో ఉన్న నేతలపై అవినీతి ఆరోపణలు రావడం విచారణలకు ఆదేశించడం చకచకగా జరిగిపోతున్నాయి. అరెస్టులు కూడా జరుగుతున్నాయి. ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కాంకు సంబంధించి ఇప్పటికే ఎంతో మందిని అరెస్టు చేశారు. తాజాగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను జైలుకు పంపారు. అయితే కేసులు, దర్యాప్తుల పేరుతో దశాబ్దాల కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాల్లో చాలీచాలని సిబ్బంది, న్యాయమూర్తుల కొరత, ఇలాంటి కారణాలు ఎన్నో ఈ కేసులు యేళ్లతరబడి కొనసాగడానికి కారణాలవుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించిన అక్రమ ఆస్తుల విషయంలో ఎన్నాళ్లు విచారణ జరిగిందో తెలియందికాదు. ఆమెతోపాటు ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె నెచ్చెలి శశికళ నాలుగేళ్ల పాటు జైలుశిక్ష అనుభవించి బయటకు వచ్చింది. ఆమెకు అప్పట్లో ఘనమైన స్వాగతం లభించింది. తమిళనాడులోనే కాదు ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నవారు మరెందరో ఉన్నారు. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రిత్వంతో పాటు రాజకీయ ప్రాబల్యం, ప్రజాభిమానం కోల్పోయిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ ఇప్పటికీ ఆ కేసు నుంచి పూర్తిగా బయటపడలేకపోతున్నారు. బహుశా ఆయన శేషజీవితం అలాగే ముగిసిపోతుందేమో. హర్యానాలో రెండువేల ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల్లో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్‌చౌతాల విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. న్యాయం స్థానం ఆదేశాల మేరకు సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. 2013లో ఆయన్ను, ఆయన కుమారుడితోపాటు మరికొందరిని దోషులుగా నిర్ధారించింది. అలాగే కాంగ్రెస్‌పార్టీకి చెందిన అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నారనే ఆరోపణలతో సిబిఐ విచారణ ఎదుర్కొన్నారు. ఇక జార్ఖండ్ రాష్ట్రంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రుల పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఎందరు నేతలో ఈ అవినీతి ఆరోపణల ఊబిలో చిక్కుకొని ఉజ్వలమైన తమ రాజకీయ భవిష్యత్తుకు మంగళం పాడుకుంటున్నారు. అవినీతి సహించేది లేదని అది ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకిలించి వేస్తామని ఇటు రాష్ట్రాల పాలకులు, అటు కేంద్ర పాలకులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు, ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడం లేదు. అవినీతిపరుల్లో భయభక్తులు లేకుండాపోతున్నాయి. చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కొందరు అవినీతిపరులు కేసుల నుంచి బయటపడగలుగుతున్నారు. అభివృద్ధిచెందుతున్న దేశాల్లో ఈ అవినీతే మోకాలొడ్డుతున్నదని ప్రపంచబ్యాంకు ఎన్నోసార్లు హెచ్చరించింది. అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లో అవినీతి కేసులపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. హంగేరీ, దక్షిణకొరియాల్లో లంచగొండితనం నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేస్తున్నారు. కానీ మనదేశానికి సంబంధించి చట్టాలెన్నిఉన్నా అమల్లో జరుగుతున్న అవకతవకలతో అవినీతిపరుల్లో భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతి నియంత్రించకుండా అభివృద్ధిని సాధించడం సాధ్యంకాదనే విషయం పాలకులు గుర్తించాలి.

రాజకీయం ముఖ్యమైన అంశం. దాన్ని పూర్తిగా పార్టీలకీ, రాజకీయులకీ వదిలివేయడం ప్రమాదకరం.



చార్లెస్ డీగాల్

జీవితంలో కొన్నిసార్లు విఫలమైనా సఫలం కావడానికి మరొక అవకాశం కలుగుతుంది.



డావిన్సి

# ప్రజావాక్కు



## ఉపాధి కల్పించాలి

జాతీయ గ్రామీణ ఉపాధిపథకం ద్వారా దేశంలో గ్రామాలో నైపుణ్యం లేని పేదవారికి సంవత్సరంలో కనీసం 100రోజుల పాటు ఉపాధికల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టినమహాత్మాగాంధీ, జాతీయ ఉపాధిపథకం ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి పథకంగా పేరు గాంచింది. అయితే ఈ పథకం ప్రవేశపెట్టి 18సంవత్సరాలు పూర్తవున్నా, అనుకున్న లక్ష్యలను సాధించడంలో విఫలమయింది. ఈ పథకం కిందయేటా పదివేలకోట్ల రూపాయలు ఖర్చవుతున్నా దళారుల వ్యవస్థ, అధికారుల అవినీతి కారణంగా అంతిమంగా పేద ప్రజలకు దొరికేది నామమాత్రపు రుసుము మాత్రమే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనికి తగిన కూలీ రేట్లు లేకా, సకాలంలో సకాలంలో కూలీ డబ్బులు అందక, డబ్బులకోసం బ్యాంకుల చుట్టూ తిరగలేక, పేద ప్రజలు పథకానికి ఒక నమస్కారం పెట్టి దూర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## తలెత్తుతున్న నీటి సమస్య

ఇప్పటికే చాలాజిల్లాల్లో సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని జిల్లాల్లో చెలిమలు తోడుకొని నీటిని తీసుకొనిపోతున్న పరిస్థితులు చూస్తున్నాం. అంతమాత్రమే కాదు కొన్ని జిల్లాల్లోపంటలకు నీరుఅందించలేక పంటను తగలబెట్టుతున్న పరిస్థితి ఉంది. నీటిని ఎత్తిపోసి పంటలకు నీరు అందించాలి. అంతేకాదు ఉపాధి హామీలో యాక్షన్‌ప్లాన్ తయారు చేసేటప్పుడు ఎంఇట్యాంక్‌లు ఫారంపాండ్ పనులు కచ్చితంగా చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలి. ఫారం పాండ్‌లు నీటి మట్టం పెంచడానికి తోడ్పాటుగా ఉంటాయి. మరోవైపు ఎంఇట్యాంకులలో మట్టిని పూడిక తీయడం వల్ల కూడా రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ

## టెట్ ఫీజు తగ్గించాలి

తెలంగాణ ప్రభుత్వం టెట్ డిఎస్సీలను నిర్వహించడం సంతోషకరమే. కానీ టెట్‌అప్లై చేసేందుకు ఫీజును వెయ్యికి పెంచడంపై అభ్యర్థులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గతంలో రెండు వందలు ఉన్న ఫీజుఇప్పుడు వెయ్యికి పెంచడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. అభ్యర్థులందరిని దృష్టిలో ఉంచుకొని టెట్ ఫీజు విషయంలో స్పందించి ఫీజు తగ్గించాలని కోరుతున్నారు.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

## కఠిన చర్యలు తీసుకోవాలి

ఇటీవలి కాలంలో అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఢిల్లీ మెట్రోరైళ్లు నిలుస్తున్నాయి. నిత్యం ఏదోఒక విచిత్రకరమైన సంఘటనలు అందులో చోటు చేసుకుంటున్నాయి. మెట్రో రైళ్లో ప్రయాణికులు ఉన్నారనే విషయాన్ని మరచిపోయి ఇష్టం వచ్చినట్లు ప్రవరిస్తూ ప్రయాణికులందర్నీ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రేమించుకున్న యువతి యువకులు కొంత మంది వారు ఇంట్లో ఉన్నట్టు, లేదా ఏదో పబ్లిక్ పార్క్‌లకో వెళ్లినట్లు కొన్ని చేయరాని పనులు చేస్తున్నారు. ముందస్తు హోలీ పండుగ సందర్భంగా రెండు రోజుల క్రితం ఇద్దరు యువతులు మెట్రో రైల్లోనే రంగులు పూసుకుంటూ రీల్స్ చేసి గుర్తింపు కోసం వాటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఇలాంటి పనులు చేయడం తప్పు అని తెలిసినా ఆ పొరపాట్లని మళ్లీ పునరావృతం చేస్తూనే ఉన్నారు. కావునా ఇటువంటి ఘటనలు చేసేవారిని హెచ్చరించి చేయకుండా ఆపే ప్రయత్నం చేసి రైల్వే పోలీసు అధికారులకు వెంటనే సమాచారాన్ని అందించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## అంతా అవినీతి మయం

మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించేవారిని, లైంగికంగా వేధించే వారిని తీవ్రమైన నేరాలు చేసిన వారిని ఆదరించి అక్కున చేర్చుకోవడం, వారికి శిక్షలుపడకుండా కాపాడటం, ప్రజాప్రభుత్వాలను కూలగొట్టడం, తమను వ్యతిరేకించే వారిని దర్యాప్తు సంస్థలతో ఉక్కిరిబిక్కిరి చేయడం, ధరలను పెంచి పేద వారిని ఇక్కట్లుపెట్టడం, ఒకవంక ప్రతిపక్షపార్టీల్లో ఉన్న నాయకులంతా అవినీతి పరులని విమర్శిస్తూ మరో వంక వారిని తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు ఇవ్వడం, ఇవ్వన్నీ ఏంటి? స్కాంలు చేసి కోట్ల రూపాయలు సంపాదించడం ఒక్కటే అవినీతి కాదు. ఇలాంటివి కూడా అవినీతి పనులే.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## వృధా నీటిని అరికట్టాలి

ప్రతిరోజు ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరుపది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. పండుగలు, పబ్బుల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది. గత కొన్ని సంవత్సరాలుగా అతివృష్టి వర్షాలకు చుట్టుపక్కల ఉన్న చెరువులు, రిజర్వాయర్లోకి నీరు పోతుంది.

-డి. రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'నలుపు' తుడిపేయడం సాధ్యమా?

**కనీసం ఈ ఎన్నికల తర్వాత అయినా రాజకీయ పక్షాలూ, మేధావులూ, ప్రజాపక్షాలూ నిశితంగా మీడియాతోసహా సమీక్ష చేసి, ఎన్నికలలో బ్లాక్‌మనీని నియంత్రించటానికి కొన్ని సంస్కరణలు తేక తప్పదు. వచ్చే ప్రభుత్వం ఈ చర్యలు మొదలుపెట్టే చిత్తశుద్ధి రోడ్‌మాప్ రూపొందడానికి మార్గం ఏర్పడుతుంది. అంతేగాని ఎలక్టొ రల్ బాండ్ స్కీమ్స్ లాంటివి ఎంత మంచి ఉద్దేశ్యంతో తలపెట్టినా సరే 'నల్లధనం మాట అటుంచి నల్లబడుతున్న ఎన్నికల ముఖచిత్రాన్ని తుడిపేయలేవు. నలుపురంగును సమాజంలోని ఎక్కువ మంది ప్రేమిస్తున్నప్పుడు ఆ నలుపు తుడిపేయాలని ఎవరు ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడుతుందా? కనీసం ఈ బాండ్స్ ద్వారా లబ్ధిపొందే వారిని నియంత్రించగలిగితే అదే మొదటి అడుగు అవుతుంది లక్ష్యాన్ని చేరుకోవటానికి.**



రావులపాటి సీతారాంరావు

బ్లాక్‌మనీ' బెడద తొలగించటానికి ఫైనాన్స్ మినిస్టర్ 2017–16 బడ్జెట్ ప్రసంగంలోనే ప్రణాళికను ప్రకటించారు. ఎన్నికల్లో 'బ్లాక్‌మనీ' విరివిగా ఉపయోగించటానికి కారణం రాజకీయపార్టీలకు ఎలక్షన్ 'ఫండ్'ను పారదర్శకంగా ఉండే రీతిలో సమకూర్చగలిగితే ఎలక్షన్లు 'ఫ్రీ అండ్ ఫెయిర్'గా జరుగుతాయని చెప్పటం విశేషం. అంతకు పూర్వమే 'రిప్రంజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్'ను సవరించి ఇన్‌కంటాక్స్ బెనిఫిట్స్ ఇవ్వడం ఎగ్జంప్షన్స్ ద్వారా పార్టీలకు ఫండ్ సమకూర్చే పద్ధతిని ప్రవేశపెట్టినా ఫలితాలు ఆశించిన రీతిలో లేకపోవడంతో పొలిటికల్ ఫండింగ్ పారదర్శకంగా ఉండటానికి ఎలక్టొరల్ బాండ్ స్కీమ్ సరైనదని భావించారు. 'బ్లాక్‌మనీ' రంగు ఆ విధంగా తొలగించవచ్చని ప్రభుత్వం భావించడంతో ఈ స్కీమ్ రంగప్రవేశం చేసి రాజకీయ పార్టీలకు పెద్దఊరటనే కలిగించింది. అయితే ఈ స్కీమ్ ఆశించిన విధంగా ఎలక్షన్ ప్రచారాలలో అపరిమితంగా వాడే డబ్బును నియంత్రించకపోగా రాజకీయ పార్టీల కోశాగారాలను నిండేటట్లు చేసింది. ఎన్నికలలో ఇలాంటి స్కీమ్‌లు రాజకీయ పార్టీలకూ, తద్వారా వ్యాపార ప్రయోజనాలు పొందే వ్యాపారస్తులు, ఇండస్ట్రిలియస్టులకే కార్పొరేట్ స్థలాలు ఉపయోగపడతాయి కానీ ప్రజలకూ, ప్రజాస్వామ్య పరిరక్షణకూ పారదర్శకతనూ 'ఫ్రీ అండ్ ఫెయిర్' ఎలక్షన్ల నిర్వహణకు ఉపయోగపడే అవకాశాలే లేవు. పైగా ఓటర్లకు తాయిలాల మీద ఆశలు పెంచటమేకాకుండా, ఓట్లు సద్వినియోగపర్చుకోవటంలో ఏమాత్రం సహాయపడవు. స్వేచ్ఛగా, వేటికి లొంగని రాజకీయ వాతావరణాన్ని ఎలక్షన్ల సందర్భంగా ఏమాత్రం ఏర్పరచలేవు. భారతీయ సగటు ఓటర్‌తో రాజకీయ పార్టీలు ఆటాడుకుంటున్నాయి. ఎజెండాలు ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించి అందులోని ప్రతి అంశమూ ఎన్నికల సందర్భంగా మాత్రమే ప్రజలను, ఓటర్లనూ నమ్మబలికేందుకే ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటున్నాయి. 'సంపూర్ణ మద్యనిషేధం' నిజానికి ఎవరూ అడగలేదు. బహుళ సంఖ్యలో ప్రజలు అడిగింది నియంత్రణమాత్రమే! మద్యనిషేధం పేరుతో మహిళలకు ఒక ఆశల పల్లకీని సృష్టించి మద్యానికి బానిసలైన తమ భర్తలు ఆజోలికి ప్రభుత్వ కఠిన వైఖరి, దండనవల్ల పోరనే భ్రాంతిని కలిగించడానికి మాత్రమే అని తమ ఓట్లు ఆ హామీతో దండుకుంటున్నారని, ఎన్నికల తర్వాత తెలిసిన తర్వాత వారేమీ చేయగల్గుతారు? సంక్షేమ పథకాలు కొంతవరకే ప్రభుత్వాలు చేయగలవు. విద్య, వైద్యం, పేదవారికి ఇంటివసతి, నిరుద్యోగ నిర్మూలన లాంటి మెరుగైన ప్రణాళికలను సరైన దృక్పథంతో ప్రజల మధ్యకు తెచ్చి, అర్హులైన వారికి వినియోగించగలిగితే నిజమైన అభివృద్ధికి తెరలేపినవారవుతారు. కూడూ, గుడ్డా, నీడా అన్న ఏకైక సూత్రం పేదవారికి నిజంగా ప్రభుత్వాలు ఆచరణలో సమకూర్చగలిగితే




పెన్నిధిగా మారుతుంది. ఆ పని చేసే పాలకులు కనుమరుగయ్యారు. అధికారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనైనా దక్కించుకోవాలనుకునే తాపత్రయపరులే అన్ని పార్టీలలో రాజకీయ నాయకులుగా అవతారం ఎత్తిన ఈ రోజుల్లో ప్రజాస్వామ్యం పలచబడుతున్నది. చదువుకొనే రోజుల్లో పిల్లలకు తమ తమ కులాలను గురించి తెలిసినా, తెలియ చెప్పినా, అప్పటి నుంచే అంతరాలు మొదలవుతాయి. పేద, పెద్దా కలిమి లేముల ప్రస్థావన అహంకారాలను కొందరిలో, తక్కువతనాన్ని ఇంకొందరిలో ఏర్పడే అవకాశాలను కల్పిస్తుంది. ఒక విధంగా డ్రెస్ కోడ్ పదవ తరగతి వరకు ఉండటమే మేలు అనిపిస్తుంది. దానితో కొన్ని భావనలు వారిలో కలగవు. దురదృష్టవశాత్తు ఎన్నికలు ప్రస్తుతం కులాల, మతాల మీదనే ఆధారపడి ఉన్నాయి. పేదవాళ్లు అట్టడుగున ఉన్నవారు ఎన్నికలలో పాల్గొని విజయాన్ని పొందే అవకాశాలు మృగ్యమవుతున్నాయి. అందరికీ సమాన హక్కులు రాజ్యాంగం ప్రసాదించింది అని చెప్పుకోవటమే కానీ, రిజర్వ్‌డ్ స్థానాల్లో ధనికుల అండదండలు లేకుండా పార్టీల ఆసరా లేకుండా ప్రతిభావంతులైన పేదవారు శాసనసభలలో అడుగుపెట్టే అవకాశం ఉందా? క్విడ్‌ప్రొక్వో మీద ఆధారపడ్డ ఎలక్టొరల్ బాండ్ స్కీం బీదాబిక్కిని ఎన్నికల బరిలోకి దిగకుండా ప్రమేయం లేకుండానే చేయగలుగుతుంది. సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టబడిన స్కీం ఆచరణలో లక్ష్యాలకు ఆమడదూరంలో ఉండే పరిస్థితులలో ఏ విధంగా బ్లాక్‌మనీని దేశంలో అరికట్టగలదో, ఆ స్కీంను అభిలషించిన వారు కూడా చెప్పలేకపోతున్నారు. సుప్రీంకోర్టు కఠిన వైఖరితో ఈ స్కీం ప్రజల దృష్టికి వచ్చినా లోతైన చర్చకు ఇంతవరకూ దేశంలో నోచుకోనేలేదు. ఎలక్షన్ల కంటే మంచి సమయం ఇలాంటి వాటికి ఇంకోటి ఉండదు. ప్రతిపక్షాలు కూడా ఈ స్కీం ద్వారా లబ్ధిదారులు కావడంతో వారు విమర్శించినా పట్టించుకొనే స్థితిలేదు. ఇలాంటి స్కీంల కంటే మంచి సంస్కరణలు బహుశా నల్లధనం అరికట్టడానికి తేకతప్పదు. ఎలక్షన్‌కోడ్ ఎన్నికల షెడ్యూల్ కొంచెం ముందు నుంచీ, ఫలితాల లెక్కింపు తర్వాత ఒకటి, రెండు రోజుల వరకూ ఉంటుంది కాబట్టి డబ్బు ప్రభావం తక్కువగా ఉంటుందని పాలకులూ రాష్ట్రాలలో అధికారంలో ఉన్నవారు చెప్పినా ప్రభుత్వాల మెషనరీ మీద సహాయసహకారాల మీద ఆధారపడ్డ ఎలక్షన్ కమీషన్లు ఏం చేయగలవు. శేషన్ లాంటి వాళ్లు ఎప్పుడోగాని తారసిల్లరు. ఆ రోజుల్లో ఆయన దబాయింపులు, హూంకారాలతో ఎన్నికలను ఒడుపుగా నిర్వహించగల్గారు. ఇప్పుడు అది సంభవమా? అవినీతి, డబ్బు మీద ఆధారపడ్డ ఎన్నికలను ఎన్నాళ్లు జరుపుకోగలమో ఎవరికీ జవాబులేని మిలియన్ డాలర్ల ప్రశ్న! కనీసం ఈ ఎన్నికల తర్వాత అయినా రాజకీయ పక్షాలూ, మేధావులూ, ప్రజాపక్షాలూ నిశితంగా మీడియాతోసహా సమీక్ష చేసి, ఎన్నికలలో బ్లాక్‌మనీని నియంత్రించటానికి కొన్ని సంస్కరణలు తేక తప్పదు. వచ్చే ప్రభుత్వం ఈ చర్యలు మొదలుపెట్టే చిత్తశుద్ధి రోడ్‌మాప్ రూపొందడానికి మార్గం ఏర్పడుతుంది. అంతేగాని ఎలక్టొరల్ బాండ్ స్కీమ్స్ లాంటివి ఎంత మంచి ఉద్దేశ్యంతో తలపెట్టినా సరే 'నల్లధనం మాట అటుంచి నల్లబడుతున్న ఎన్నికల ముఖచిత్రాన్ని తుడిపేయలేవు. నలుపురంగును సమాజంలోని ఎక్కువ మంది ప్రేమిస్తున్నప్పుడు ఆ నలుపు తుడిపేయాలని ఎవరు ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడుతుందా? కనీసం ఈ బాండ్స్ ద్వారా లబ్ధిపొందే వారిని నియంత్రించగలిగితే అదే మొదటి అడుగు అవుతుంది లక్ష్యాన్ని చేరుకోవటానికి. •

# ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక


సిద్ధగౌని సుదర్శన్

జీవన స్థితిగతులను మార్చుకునే శక్తిఓటు హక్కుకు ఉంది. ప్రపంచ స్థితిగతులను మార్చేశక్తి కూడా ఓటుకు ఉంది. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండటమే కాదు. ఓటు ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిస్థితి, స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటేచాలు ఎన్నికలలో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. నోటును ప్రజలకు పంచి బలహీనపరిచి, గెలుపును పటిష్టం చేసుకుంటున్నాయి కొన్ని పార్టీలు. ఏ ప్రజలైతే తమ లక్ష్యాన్ని నిర్ణయించుకోలేరో వారు ఎటువంటి విజయాన్ని పొందలేరు. వారు చరిత్రపై ఎటువంటి ప్రభావాన్ని చూపలేరు. జీవన విధానం కూడా అనుకున్నట్టు సాఫీగా సాగదు. ప్రజాస్వామ్యంవైపు అడుగుపడాలంటే ఓటు ద్వారా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు పాటించాలన్నదే మన రాజ్యాంగం లక్ష్యం. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ఓటేయకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినదిస్తే సరిపోదు. తమ ఓటు హక్కును వినియోగించుకుని పౌరుడిగా తమ పాత్ర తప్పక నిర్వహించాలి. ఒక్క ఓటుతో ప్రభుత్వాలు కూలిపోయిన సందర్భాలు ఎన్నో. ప్రతి ఓటు ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరూ గ్రహించాల్సిన సమయమిది. అందుకు నవ, అర్హత ఉన్న ప్రతి ఓటరు బాధ్యతగా ఓటేయాలి. ప్రస్తుత ఎన్నికల్లో కూడా ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి. ఓటింగ్ శాతం తగ్గుతున్న పరిస్థితులను పునరావృతం చేయరాదు. గతంలో చూసుకుంటే ముఖ్యంగా నగరాల్లో ఓటింగ్ శాతం తగ్గిన పరిస్థితులు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా 49 నుంచి 60 శాతంలోపే ఓటింగ్ నమోదవుతోంది. నియోజకవర్గాల్లో అభ్యర్థులు కేవలం 60 శాతం ఓట్లు వచ్చినా ఎమ్మెల్యేలు అయి శాసనసభలో అడుగుపెడుతున్నారు. ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో 40 శాతం నగరవాసులు ఏమాత్రం ఆసక్తిచూపడం లేదు. పూర్తిస్థాయి ఓటింగ్‌కోసం వివిధ దేశాల్లో అవలంబిస్తున్ననిర్బంధ ఓటింగ్ విధానం ఇక్కడా అమలు చేయాలని స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఆస్ట్రేలియాలో నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అర్హత వయసు వచ్చాక ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదవ్వాలి. ఓటు వేయకపోతే జరిమానా విధించేలా నిబంధనలు ఉన్నాయి. ఎన్నికలు జరిగిన వారంలోగా విచారణ జరిపి ఓటు వేయని వారు ఎంత జరిమానా చెల్లించాలన్నది నిర్ణయిస్తారు. బెల్జియంలో ఓటువేయని వారికి భారీగా జరిమానా విధిస్తున్నారు. ఓటరు జాబితాలో పేరుండి వరుసగా నాలుగుసార్లు ఓటేయకపోతే పదేళ్ల వరకూ ఓటు హక్కును తొలగిస్తారు. మొదటిసారి ఓటువేయకపోతే రెండువేల నుంచి నాలుగు వేల యూరోలు, రెండోసారి అయితే రూ.10వేల యూరోల వరకు జరిమానా విధిస్తారు. సర్కారు ఉద్యోగ అవకాశాలు, పథకాలు సదుపాయాల్లో ప్రాధాన్యం తగ్గిస్తారు. ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం, బ్రెజిల్, ఉక్రెయిన్, మెక్సికో, ఫిలిప్పీన్స్‌తో కలిపి 33 దేశాల్లో ఓటు వేయకపోతే తదుపరి చర్యలుంటున్నాయి. ప్రభుత్వ సదుపాయాలను రద్దు చేస్తున్నారు. ఉద్యోగులు ఓటు వేయకపోతే వేతనాల్లో కోత విధిస్తున్నారు. పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేస్తున్నారు. ఇటలీలో ఎప్పుడూ పోలింగ్ జరిగినా ఓటేయని వారి జాబితాను సేకరిస్తారు. పోలింగ్ ప్రదేశాల్లో ఆ పేర్లను ప్రదర్శిస్తారు. పోలీసులు జారీ చేసే ధ్రువపత్రాల్లోనూ ఈ వివరాలుండడంతో పౌరులు ఓటింగ్ విషయంలో అలసత్వం ప్రదర్శించరు. బొలివియా దేశంలో ఓటేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు జారీ చేస్తారు. విద్యుత్, రేషన్, తాగునీరు ఇతర సదుపాయాలు పొందాలంటే ఈ కార్డు తప్పనిసరి. ఏ కారణంతోనైనా ఓటింగ్‌లో పాల్గొనకపోతే బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరణను మూడు నెలలు నిషేధిస్తారు. ఓటు రాజ్యాంగం కల్పించినహక్కు. ప్రతిఒక్కరు తన ఓటును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనది దానికి ఎంతో సార్థకత ఉంటుంది. •

# అసమానతల దేశంలో ఆవిరైన ఆనందం

జి.వెంకటేశ్వరరావు

భారత రాజ్యాంగంలో భాగమైన ప్రవేశికలో భారత దేశాన్ని సామ్యవాద దేశంగా ప్రకటించుకున్నాం. ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 39 సి సంపద కేంద్రీకరణ కాకుండా చూడాలని సూచించింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75వ సంవత్సరంలో అడుగుపెట్టిన ఈ తరుణంలో సంపద కేంద్రీకరణపై ప్రపంచ అసమానతల ల్యాబ్, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన నివేదికలోని అంశాలు రాజ్యాంగ లక్ష్యాలకు వ్యతిరేకదిశలో దేశం ఎంత వేగంగా పయనిస్తుందో తెలియచేస్తుంది. దిగువ 50 శాతం మంది తలసరి ఆదాయం మొదటి పది శాతం మంది తలసరి ఆదాయం కన్నా 20రెట్లు తక్కువగా ఉంది. మొత్తం జాతీయాదాయంలో మొదటి పదిశాతం మందిదగ్గర 57 శాతం, మొదటి ఒక శాతంమంది దగ్గర 22 శాతం సంపద పోగుబడింది. ప్రపంచంలోనే అత్యంత అసమానతల దేశంగా పేదలు (22.89 కోట్లు) ఎక్కువగా ఉన్న దేశంగా భారతదేశం మారిపోయింది. ప్రపంచంలో ఐదోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, 2030 నాటికి ఏడు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థకు మారుస్తాం అని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు పెరిగిన సంపద దేశ ప్రజలకు పంపిణీ చేయడంలో శ్రద్ధ వహించడం లేదు. మొదటి 10 శాతం మంది వద్ద మూడింట రెండువంతుల సంపద చేరితే అది దేశ అభివృద్ధి అవుతుందా? సంపదను సృష్టిస్తున్న అధిక శాతం మంది ప్రజల వద్దకు ఈ సంపద చేరకుండా దేశ అభివృద్ధి సాధ్యమా? దేశమంటే మట్టికాదు దేశమంటే మనుషులు అని గురజాడ అంటే నేటి ఈ పాలకులు దేశమంటే ఆ పదిశాతం మందే అంటారా? వారికోసమేనా సంస్కరణలన్నీ? బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో మొదటి పది శాతం మంది వద్ద దాదాపుగా 50 శాతం సంపద కేంద్రీకరించబడింది. స్వాతంత్ర్యానంతరం సామ్యవాద స్ఫూర్తితో అమలు చేసిన పంచవర్ష ప్రణాళికలు ఈ సంపద కేంద్రీకరణను 35 శాతానికి తగ్గించాయి. కానీ 1990నుండి ప్రారంభించిన నూతన ఆర్థిక సంస్కరణలు ఈ 34 సంవత్సరాల అమలులో అసమానతలు తీవ్రంగా పెంచాయి. ఈ సంస్కరణల వలన లబ్ధిపొందింది మొదటి ఒక శాతం బిలియనీర్లు మాత్రమే. దిగువ, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి చాలా మందకొడిగా ఉంది అని నివేదికలు తెలియచేస్తున్నాయి. దిగువ 50 శాతం మంది వద్ద ఆరు శాతం సంపద ఉంటే మొదటి పది శాతం దగ్గర 65 శాతం, మొదటి ఒక శాతం దగ్గర 33 శాతం సంపద పోగుబడింది. అంటే ఈ సంస్కరణలు సంపన్నులకు ఏ విధంగా ఉపయోగపడ్డాయో అర్థం చేసుకోవచ్చు. 2023లో విడుదల చేసిన ఆక్సాఫామ్ నివేదిక కూడా మొదటి 30 శాతం మంది వద్ద 90 శాతం సంపద చేరింది అని తెలియచేస్తుంది. ఇదే కాలంలో బిలియనీర్ల సంఖ్య 2020లో 102 నుండి 2022 నాటికి 166కి చేరింది. మొదటి వందమంది ధనవంతుల మొత్తం సంపద 54.12 లక్షలకోట్లు. మొదటి పదిమంది ధనవంతుల27.52 లక్షల కోట్లకు చేరింది. వీరి సంపద 2021 నుండి 32.8



శాతం పెరిగింది. ఈ సంపద కేంద్రీకరణను తగ్గించడం కోసం పన్నుల విధానంలో మార్పులు చేయవలసిన అవసరం ఉంది. కానీ ప్రస్తుత పాలకుల పన్నుల విధానం అసమానతలు తగ్గించకపోగా మరింత పెంచేలా ఉన్నాయి. సంపన్నులపై పన్నులు వేయడం ద్వారా వచ్చిన ఆదాయం విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రజ అవసరాలపై ఖర్చు చేయడం ద్వారా ప్రజల ఆదాయాన్ని పెంచవచ్చు. కానీ పాలకులు ఒకవైపు పేదలపై పన్నులు ఎక్కువగా వేయడం, ప్రజా అవసరాలపై ఖర్చును తగ్గించడం, మరోవైపు కార్పొరేట్లకు రాయితీలు, రుణమాఫీలు చేయడం, ప్రభుత్వ ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టడం వంటి విధానాల ద్వారా కార్పోరెట్ల వైపు నిలబడుతున్నారు. ఈ విధానాలు ప్రజల జీవితాలలో వెలుగులు నింపకపోగా కారు చీకట్లను అలముకునేలా చేశాయి. ప్రజలు వాడుకునే నిత్యవసరాలపై పన్నులు పెంచడం అనేది అసమానతలకు దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ఎక్సైజ్ డ్యూటీని పెంచడం ద్వారా 2014–15లో 99వేలకోట్ల నుండి 2021 నాటికి 3.73లక్షల కోట్ల రూపాయలను ప్రజల నుండి వసూలు చేశారు. పెట్రోలు 79శాతం, డీజిల్ 101 శాతం, వంట గ్యాస్ 300శాతం ధరలు పెంచడం అనేది ఒక ఉదాహరణ మాత్రమే. పేదలు వారి సంపాదనలో అధికభాగం పన్నులకు చెల్లించవలసి వస్తుంటే వారి జీవన ప్రమాణాలు ఏ రకంగా మెరగవుతాయి? దిగువ 50 శాతం వంద మొదటి 10 శాతం మంది కంటే ఆరురెట్లు ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నారు. ఆహార, ఆహారేతర ఉత్పత్తులపై పన్నులలో 64.3 శాతం పన్నులు దిగువ 50 శాతం మంది ప్రజలు నుండే వసూలు చేస్తున్నారు. మొత్తం జిఎస్టీలో మూడింట రెండు వంతుల పన్నును దిగువ 50శాతం మంది నుండి మొదటి పది శాతం మంది నుండి మూడు శాతం నుండి నాలుగు శాతం పన్నులు మాత్రమే రాబట్టేలా పన్ను విధానాన్ని రూపొందించారు. పేదరిక స్థాయిని తగ్గించి చూపడం ద్వారా పేదలు తగ్గినట్లు చెబుతున్న లెక్కలలో బూటకాన్ని పోషక ఆహారంపై, విద్యా, వైద్యంపై వినియోగస్థాయిలు బట్టబయలు చేస్తున్నాయి. పోషకాహారంలో లోపంతో కూడిన వ్యాధులతో ప్రతిసంవత్సరం 1.7మిలియన్ల ప్రజలు చనిపోతున్నారంటేనే దేశంలోని పేదలపరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. భారతదేశంలోని బిలియనీర్లపై మూడుశాతం పన్నులద్వారా దేశం మొత్తం జాతీయ ఆరోగ్య పథకానికి మూడు సంవత్సరాలకు అవసరమైన నిధులను సేకరించవచ్చు. మొదటి పది శాతం మందిపై కేవలం ఐదు శాతం పన్ను ద్వారా ఐదు సంవత్సరాల పాటు దేశంలోని గిరిజనులందరికి ఆరోగ్యాన్ని అందించవచ్చు. దేశంలోని బిలియనీర్లపై కేవలం రెండు శాతం పన్ను ద్వారా మూడు సంవత్సరాల పాటు ఒక్కరు కూడా పోషకాహార లోపం లేకుండా చేయవచ్చు. మొదటి వంద మందిపై రెండు శాతం పన్ను ద్వారా జిడిపిలో ఆరోగ్యరంగంపై మూడుశాతం నిధులను ఖర్చుపెట్టవచ్చు. మొదటి పది మందిపై కేవలం ఐదు శాతం పన్నుల ద్వారా దేశంలో బడిబయట పిల్లలందరినీ పాఠశాలలో చేర్చి విద్య అందించవచ్చు. మొదటి పది మందిపై కేవలం ఒకశాతం పన్ను ద్వారా 13 సంవత్సరాల పాటు ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీచేసి నాణ్యమైన విద్య అందించవచ్చు. కానీ దీనికి విరుద్ధంగా కార్పొరేట్ పన్నును 30 శాతం నుండి 22 శాతానికి తగ్గించారు. 14.5 లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలను నిరర్థక ఆస్తుల పేరుతో రద్దు చేశారు. దేశ సంపదను సృష్టించే వారికి చేర్చకుండా ప్రజల జీవన ప్రమాణాలను, ఆనందాన్ని ఎలా పెంచగలం. ఈ అసమానతలతో దేశంలో ఆనందం ఆవిరై పోయింది. సంపదలో మా వాటా మాకే అని ఈ అసమానతలకు కారణమైన నూతన ఆర్థిక సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలపై ప్రజలు పోరాడుతున్నారు. •

26-3pg5.qxd:26-3pg5.qxd 1/1/02 5:37 AM Page 1



# బిజెపిలో చేరిన గాలి జనార్దన రెడ్డి

## కుటుంబసభ్యులతో కలిసి యెడియూరప్ప సమక్షంలో పార్టీలో చేరిక, కెఆర్‌పిపిని బిజెపిలో విలీనం



**బెంగళూరు, మార్చి 25:** మైనింగ్ దిగ్గజంగా పేరు పడిన మాజీ బిజెపినేత మళ్లీ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి తన కుటుంబసభ్యులు స్నేహితులతో సహా బిజెపిలో చేరారు. మాజీ సీఎం బివై యెడియూరప్ప సమక్షంలో ఆయన స్థాపించిన కల్యాణ రాజ్యప్రగతిపక్ష (కెఆర్‌పిపి) పార్టీని బిజెపిలో విలీనంచేస్తున్నట్లు ప్రకటించారు. రెండు దశాబ్దాలపాటు బిజెపిలో తనకు సంబంధాలున్నాయని, మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందన్నారు. ఆయన భార్య అరుణా లక్ష్మి, కుటుంబసభ్యులు మొత్తం బిఎస్ యెడియూరప్ప సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బివై విజయేంద్ర ఇతర నేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవలే కేంద్రహోం మంత్రి అమిత్‌షాను కూడా కలిసిన రెడ్డి తన ప్రాంతీయ పార్టీని బిజెపిలో విలీనంచేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఫిబ్రవరిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆయన మాత్రం కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలికారు. ప్రధానిగా నరేంద్రమోడీని మూడోసారి చూడాలన్న లక్ష్యంతోనే తాను బిజెపిలో చేరుతున్నానన్నారు. ఎలాంటి బయటి నుంచి మద్దతు వంటివి కాకుండా తాను నేరుగా బిజెపిలో చేరి పనిచేయాలనుకున్నట్లు తెలిపారు. తాను బిజెపిలోనే రాజకీయ జన్మఎత్తానని, అందువల్లనే అదేపార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. తన రాజకీయ ప్రగతికి యెడియూరప్ప పునాదులు వేసారన్నారు. అలాంటి నేత కుమారుడు విజయేంద్రతో కలిసి ఇపుడు పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఒక సామాన్య కార్యకర్తగా సేవలందిస్తానని ఎలాంటి షరతులు తనకు లేవని, ఎలాంటి అంచనాలుకూడా లేవని, పార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా పనిచేస్తానన్నారు. నా రక్తంలో ఎప్పుడూ బిజెపి ఉందని, కొన్ని కారణాలరీత్యా తాను బయటికి వెళ్లానని, ఇపుడు మళ్లీ తన తల్లి ఒడిలోకి వస్తున్నట్లుగా ఉందన్నారు. 13 ఏళ్ల తర్వాత బిజెపి కార్యాలయానికి రావడం వల్ల ఎలాంటి బాధలేదని ఎంతో సంతోషంగా ఉందన్నారు. కల్యాణ కర్ణాటక ప్రాంతంలో బిజెపిని మరింత పటిష్టంచేసేందుకు గాలిజనార్ధన్ సేవలు వినియోగించుకుంటామని బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర చెప్పారు. నరేంద్ర మోడీ నాయకత్వం, బిజెపి సిద్ధాంతాలు నచ్చి రెడ్డి మళ్లీ పార్టీలో చేరారని, ప్రధానిగా మళ్లీ మోడీనే ఎన్నుకునేందుకు కర్ణాటక కృషికూడా ఎంతో కీలకమని అన్నారు. మొత్తం 28 లోక్‌సభ స్థానాలను గెలిపించి మోడీని మూడోసారి ప్రధానిగా చూస్తామన్నారు. మైనింగ్ కుంభకోణంలో జనార్ధన్‌ను సిబిఐ అరెస్టు చేసిన తర్వాత 12 ఏళ్లపాటు క్రియాశీలక రాజకీయాలకు జనార్ధన్ దూరంగా ఉంటూ వచ్చారు. 20189 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన సన్నిహితుడు మిత్రుడు బి.శ్రీరాములు కోసం మొలకల్మూరు నియోజకవర్గంలో ప్రచారం చేసారు. 2015లో బెయిల్‌పై వచ్చిన తర్వాత జనార్ధన్‌రెడ్డిన బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని కడప, అనంతపూర్‌జిల్లాలకు వెళ్లకూడదని సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది. ఈ షరతుల వల్లనే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కొప్పల్ జిల్లాలోని గంగావతినుంచి పోటీచేసారు. బిజెపి తనపట్ల అనుసరించిన వైఖరికి అసంతృప్తి చెందిన జనార్ధన్ కొత్తపార్టీని స్థాపించారు. కరుణాకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, శ్రీరాములు వంటివారు మాత్రం బిజెపిలోనే ఉండిపోయారు.



## హోలీ పర్వదినాన విషాదం

# ఉజ్జయిని ఆలయంలో చెలరేగిన మంటలు

### 13 మంది అర్చకులకు గాయాలు

**భోపాల్, మార్చి 25:** హోలీ పర్వదినాన మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని మహాకాళేశ్వరాలయంలో విషాదం జరిగింది. గర్భగుడిలో భస్మహారతి సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పదుల సంఖ్యలో పూజారులు, ఆలయ సిబ్బంది, భక్తులు గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం హోలీ సందర్భంగా మహాకాళేశ్వర్ ఆలయంలో భక్తులు రంగులతో మహాకాళుడి సమక్షంలో పండుగ సంబరాలు జరుపుకున్నారు. భస్మహారతి సందర్భంగా గులాల్ విసిరే సమయంలో మంటలు చెలరేగాయి. గర్భగుడి గుహ రూపంలో ఉండటంతో పూజారులు ఎటూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనలో 13మంది అర్చకులు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు క్షతగాత్రులను వెంటనే ఉజ్జయిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈఘటనలో భస్మ హారతి ప్రధాన పూజారి సైతం గాయపడ్డారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు వెల్లడించారు. ఘటనపై విచారణకు మెజిస్టియల్ విచారణకు ఆదేశించారు. హోలీ సందర్భంగా భక్తులు ఉత్సాహంతో పండుగ సంబరాలు జరుపుకుంటున్నారు. పాండే, అర్చకులు, భక్తులు కూడా స్వామిపై పూలు, రంగులు జల్లి భస్మ హారతి నిర్వహించి హోలీ ఆడారు. ఆదివారం సాయంత్రం నుంచే హారతి సందర్భంగా భక్తులు తమ భక్తిని చాటుకుని ఆలయ ప్రాంగణంలో హోలికా దహనం నిర్వహించారు. అర్చకులు వేద మంత్రాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ నేపథ్యంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవుడి నామస్మరణతో నృత్యాలు చేస్తున్నారు. పూజారులు 51 క్వింటాళ్ల పూలతో మహాకాళ స్వామికి హోలీ నిర్వహించారు. భస్మ హారతిలో పాల్గొనేందుకు భారతదేశం సహ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రాత్రి నుంచి మహాకాల్ ఆలయానికి చేరుకున్నారు. దీంతోహోలీ సందర్భంగా జ్యోతిర్లింగ మహాకాల్ ఆలయంలో ఉత్సవాలు సందడిగా మారాయి. ఈ పండుగను ఆస్వాదించచడానికి ఉత్సాహభరితమైన భక్తులు ఆలయం వద్ద భారీగా గుమిగూడారు. దీంతో ఆలయ పరిసరాలు కీర్తనలు, నృత్యాలతో కోలాహలంగా మారాయి.

ఈ క్రమంలో భక్తులు ఒకరి నొకరు గులాల్‌తో రంగులు చల్లుకుంటున్నారు. దేశంలోనే మొదటగా ఈ ఆలయ ప్రాంగణంలో హోలీ పండుగ జరుపుకోవడం విశేషం. ఈ క్రమంలో మంటలు చెలరేగి పండుగ రోజు విషాదం చోటు చేసుకుంది.



## లోక్‌సభ స్పీకర్‌పై వసుంధరరాజే

# విధేయుడి పోటీ

### కాంగ్రెస్ అభ్యర్థుల ఆరో జాబితా వెల్లడి

### రసవత్తరంగా రాజస్థాన్ ఎన్నికల రంగం

**న్యూఢిల్లీ, మార్చి 25:** కాంగ్రెస్‌పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఆరో జాబితాను విడుదలచేసింది. ఈసారి కీలక స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది. రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ప్రస్తుత లోక్‌సభ సభ్యుడు ఓంబిర్లాపై ప్రహ్లాద్ గుంజాల్‌ను పోటీకి దించింది. అలాగే అజ్మేర్ స్థానంలో రామచంద్రచౌదరి, రాజ్‌షమండ్ స్థానంలో సుదర్శన్‌రావత్; భిల్వారానుంచి దామోదర్ గుర్జార్, తిరునల్వేలినుంచి సి రాబర్ట్‌బ్రూస్‌లకు పార్టీ టికెట్లు ఇచ్చింది. రెండు రోజులక్రితమే గుంజాల్ జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సీఎం అశోక్ గెహ్లోత్; పార్టీ రాజస్థాన్ చీఫ్ గోవింద్ సింగ్ దోతాస్రాలసమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. రెండురోజులకే అయనకు కీలకమైన లోక్‌సభ స్పీకర్‌పోటీచేసే కోట స్థానం దక్కింది. మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజేకు అత్యంత విధేయుడిగా కొనసాగిన గుంజాల్ కోటా ఉత్తర స్థానంనుంచి రెండుసార్లు గెలిచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గుంజాల్ రాకతో హాదోతి ప్రాంతంలో పార్టీకి ఎంతోప్రయోజనం కలుగుతుందని పార్టీ నేతలు చెపుతున్నారు. ఈ జాబితాతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకూ మొత్తం 190 మంది అభ్యర్థులను ప్రకటించింది.

# మహువాపై రాజమాత పోటీ!

## బెంగాల్ కృష్ణనగర్‌పై బిజెపి నజర్



**కోల్‌కత్తా, మార్చి 25:** పార్లమెంటులో బహిష్కరణ వేటు పడిన ఎంపి మహువా మొయిత్రాపై ఇపుడు రాజకుటుంబీకురాలిని పోటీకి దించి బిజెపి తన పతాకస్థాయి రాజకీయాలను ప్రారంభించింది. కృష్ణనగర్ రాజమాత కుటుంబీకురాలు అమృతారాయ్‌ను బిజెపి ఎన్నికల్లో కృష్ణనగర్ లోక్‌సభ స్థానంనుంచి పోటీకి దించింది. ఈ స్థానంనుంచేప్రాతినిధ్యం వహిస్తున్న మహువా అవినీతి ఆరోపణల వివాదాలపై గత ఏడాది బహిష్కరణకు గురయానయరు. ఆదివారం రాజ్‌మాతా అమృతారాయ్‌ను బిజెపి ఐదోజాబితాలోప్రకటించింది. ఓపక్క సిబిఐ అధికారులు తమ కోల్‌కత్తా నివాసాల్లో సోదాలుచేయడం, మరోపక్క కృష్ణనగర్ టిఎంసి అభ్యర్థిగా ఆమె పోటీలోకి రావడం అటు టిఎంసి, ఇటు బిజెపి వర్గాల్లో అనూహ్యపరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 49 ఏళ మొయిత్రా 2019 లోక్‌సభ ఎన్నికల్లో సులువుగా గెలిచారు. 60 వేల ఓట్ల తేడాతో ఆమె బిజెపి చెందిన కల్యాన్ చౌబేను ఓడించారు. ఈమాజీ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ ఎంపిగానే కాకుండా నియోజకవర్గంలోను, పార్లమెంటులో కూడా తన ఆవేశపూరితమైన ప్రసంగాలతో అందరినీ ఆకర్షించారు. వాడివేడి పదజాలం వినియోగిస్తూ సోషల్‌మీడియాలోకూడా చురుకుగా ఎదిగారు. 2009 నుంచి కృష్ణనగర్ టిఎంసి ఖాతాలోనే ఉంది. తపస్‌పాల్ సిపిఎంఅభ్యర్థిగా 1971 నుంచి 1999వరకూ కొనసాగారు. టిఎంసి తపస్ నుంచి తన ఖాతాలో వేసుకుంది. ఈసారి ఎన్నికల్లో గట్టిపోటీ ఉంటుందని అంచనా. రాజరిక కుటుంబం రాజ్‌మాతకు ఉన్న పలుకుబడి పరపతి వంటివి తమ అభ్యర్థి విజయానికి దోహదంచేస్తాయని అంచనావేసి బిజెపి అమృతారాయ్‌ను దించింది. పార్లమెంటులో ప్రశ్నించేందుకు వ్యాపార వేత్త దర్శన్ హీరా నందాని నుంచి రెండుకోట్ల నగదు, విలాసవంతమైన బహుమతులు లగ్జరీ కార్లు తీసుకున్నారన్న ఆరోపణలపై పార్లమెంటు నైతిక విలువల కమిటీ విచారణచేసి ఆమెపై క్రమశిక్షణకు సిఫారసులు చేసింది. బెంగాల్‌లో టిఎంసి ఇపుడు సొంతంగా పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. సిపిఐఎం, కాంగ్రెస్ అభ్యర్థులతో డీల్ లేకపోవడంతో టిఎంసి సొంతంగానే నడుస్తోంది. 42 లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకుంటామని చెపుతోంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల తర్వాత అత్యంత కీలకంగా బెంగాల్ కొనసాగుతోంది. బిజెపికి కూడా ఇపుడు బెంగాల్ అత్యంత కీలకంగా మారుతోంది. గత ఎన్నికల్లో 17 స్థానాలు సాధించిన బిజెపి ఈసారి మొత్తం లాగేసుకోవాలని చేస్తున్న బిజెపి యత్నాలను టిఎంసి ఎలా తిప్పికొడుతుందో చూడాల్సిందే.

## క్రిమిసంహారక మందు తాగి తమిళనాడు ఎంపి ఆసుపత్రిపాలు



**చెన్నై, మార్చి 25:** ఎండిఎంకె పార్టీ నేత, ఈరోడ్ లోక్‌సభ ఎంపి ఎ.గణేశమూర్తి అనారోగ్యంతో ఆసు పత్రిలో చేరారు. క్రిమిసంహారక మందు తాగిన ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. క్రిమిసంహారక మందు తాగినట్లు ఆయన స్వయంగా కుటుంబసభ్యులకు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఆ తరువాత తీవ్ర అస్వస్థతకు లోనై, వాంతులు చేసుకున్న ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారని అన్నారు. అనంతరం అక్కడి నుంచి కోయంబత్తూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎ. గణేశమూర్తిని ఎండిఎంకె నేత దురైవైకో పరామర్శించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని, వైద్యులు ఎక్మో ట్రీట్‌మెంట్ ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రఅర్బన్ డెవలప్‌మెంట్, హౌసింగ్, ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి ఎస్.ముత్తుస్వామి, మొదకురచి బిజెపి ఎమ్మెల్యేయ డా.సి. సరస్వతి, ఎఐఎడిఎంకెకు చెందిన కె.విరామలింగం కూడా ఆసుపత్రికి వెళ్లి గణేశమూర్తి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

# అభ్యర్థి, ప్రత్యర్థులు కుటుంబసభ్యులే!

### బారామతిలో అజిత్, శరద్

### ఎన్సీపీ అభ్యర్థుల పోటాపోటీ



**బారామతి, మార్చి 25:** మహారాష్ట్రలోని బారామతి రాజకీయాలు రానురాను తారస్థాయికి వెళ్లాయి. మహారాష్ట్రకు చక్కెరపాత్రగా అభివర్ణించే బారామతి స్థానంలో ఇపుడు కుటుంబ రాజకీయ పోరు కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంనుంచే ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ ఆరుపర్యాయాలు గెలిచారు. ఈ నియోజకవర్గంలో పవార్ కుటుంబీకులకే మంచి పట్టు ఉంది. చక్కెర ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉండే ఈ నియోజకవర్గంలో ప్రస్తుత ఎంపి సుప్రియా సూలే గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ఓపక్క అజిత్‌వర్గం, శరద్ వర్గం అంటూ వచ్చిన చీలికలు ఇపుడు సుప్రీం కోర్టు తలుపుతట్టిన సంగతి తెలిసిందే. మరోపక్క రాజకీయాలు కూడా ఈ చీలికలను మరింత పెంచుతున్నాయి. సుప్రియా సూలేపై మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ సతీమణి సునేత్ర పోటీచేస్తున్నారు. 1996 నుంచి 2004వరకూ నిరాఘాటంగా ఎన్నికయిన శరద్‌పవార్‌కు ఇపుడు ఈ నియోజకవర్గంలో అభ్యర్థిని గెలిపించుకోవడం ప్రతిష్టాత్మకంగా మారుతోంది. కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి ఎన్సీపీని స్థాపించిన తర్వాత కూడా 1999 నుంచి 2004వరకూ శరద్‌పవారే ఎన్నికవుతూ వచ్చారు. పార్టీ రహితంగా పవార్ వెంటనే బారామతి ప్రజలు నడుస్తూ వచ్చారు. 2009 నుంచి బారామతి నుంచి ఇప్పటివరకూ పార్టీయేతర అంటే బిజెపికానీ, శివసేన అభ్యర్థికానీ గెలిచిందిలేదు. సుప్రియా సూలే ఈసారి నాలుగోసారి ఎన్నికయ్యేందుకు నియోజకవర్గంలో కష్టపడుతున్నారు. బిజెపికి చెందిన కంచన్ రాహుల్‌కుల్‌ను 2019 ఎన్నికల్లో ఆమె 1.5 లక్షల ఆధిక్యంతో ఓడించారు.చ అయితేనాలుగోసారి ఆమెకు గెలుపు అంత సులువుకాదని తెలుస్తోంది. బాబాయి అజిత్‌పవార్ చీలిక వర్గంగా ఏర్పడి బిజెపితో జట్టుకట్టి డిప్యూటి సిఎం పదవిని పొందడంతో ఇపుడు ఎన్నికల్లో తన అభ్యర్థులను గెలిపించుకోవడంకోసం కృషిచేస్తున్నారు. బారామతి స్థానంనుంచే ఈసారి తన సతీమణి సునేత్రను పోటీకి దించారు. వాస్తవానికి అజిత్ పవార్ పోటీచేయాల్సి ఉన్నా డిప్యూటి సిఎం పదవి వదులుకోవాల్సి ఉంటుంది. అందువల్ల ఇపుడు బారామతితోపాటు తన బాధ్యతగా ఎన్సీపీ అభ్యర్థులను గెలిపించి బిజెపికి మద్దతును పెంచాల్సిన అవసరం ఉంది. మొత్తం 48 స్థానాల్లో 45స్థానాలను ఎన్సీపీ, షిండే శివసేన, బిజెపి అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. అభ్యర్థులందరూ కూడా బారామతిలోని హనుమాన్ మందిరం వద్ద ఎదురుపడ్డారు. వీరిలో సుప్రియాసూలే, సునేత్రలు కూడా ఎదురుపడటంతో ఒకరినొకరు హత్తుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎన్నికల ప్రచారానికి ముందు ఈ హనుమాన్ మందిరానికి రావడం పవార్ కుటుంబీకులకు రివాజుగా వస్తోంది. తన తండ్రి శరద్‌పవారత్‌తోపాటు ఆమె మేనల్లుడు రోహిత్ పవార్ కూడా ఆమె తరపున ప్రచారంచేస్తున్నారు. రోహిత్‌ను ఇటీవలే ఈడీ అధికారులు ప్రశ్నించారు. అయినా కూడా వెనక్కి తగ్గని శరద్ పవార్ వర్గం ఎన్నికల్లో తమ బలాబలాలను పరీక్షించుకోనున్నారు. ప్రచారంలో కూడా సుప్రియా సూలే తన ప్రత్యర్థి సునేత్రపై ఎక్కడా ఆరోపణలుచేయకుండా కేవలం అజిత్ పవార్ ఎన్సీపీ, షిండే శివసేన, బిజెపిలపైనే ధ్వజమెత్తుతున్నారు.

ఇదిలా ఉంటే శివసేన నాయకుడు విజయ్ శివ్‌తారే తాను కూడా బారామతినుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఎన్నికల్లో పురందర్‌నుంచి పోటీచేసి ఓటమి పాలయిన శివ్‌తారే ఈసారి బారామతిలో పోటీ చేస్తానని ప్రకటించడంతో ఎంవిఎ కూటమికి బ్రేకులు పడుతున్నట్లు తెలుస్తోంది. అయితే తన నిర్ణయంలో ఎలాంటి ప్రతీకారేచ్ఛలేదని ప్రకటించారు. మే ఏడవ తేదీ జరిగే ఎన్నికల్లో బారామతి పోలింగ్ జరుగుతుంది.

## లండన్‌లో రోడ్డు ప్రమాదం.. భారతీయ పిహెచ్‌డి విద్యార్థిని మృతి



**లండన్, మార్చి 25:** లండన్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో భారత్‌కు చెందిన చేష్ఠా కొచ్చర్ దుర్మరణం చెందారు. 'లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్'లో ఆమె పిహెచ్‌డి చేస్తున్నారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ మాజీ సిఇఒ అమితాబ్ కాంత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గతంలో ఆమె నీతి ఆయోగ్‌కు సంబంధించిన ఓ ప్రాజెక్ట్ కోసం పనిచేశారు. చేష్ఠా కొచ్చర్ నీతి ఆయోగ్‌లో 'లైఫ్' ప్రోగ్రాంపై పనిచేశారు. బిహేవియరల్ సైన్స్‌లో పిహెచ్‌డి చేయడానికి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు వెళ్లారు. సైక్లింగ్‌చేస్తుండగా, జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. చాలా తెలివైనది. ధైర్యవంతురాలు. చాలా త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను' అని అమితాబ్ కాంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మార్చి 19న ఎల్ఎస్ఇ నుంచి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా, ఓ ట్రక్కు ఢీకొన్నట్లు కుటుంభసభ్యులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమె భర్త ప్రశాంత్ కొంత దూరంలోనే ఉన్నారు. వెంటనే వచ్చి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా, అప్పటికే మృతి చెందారు. ఆమె తండ్రి లెఫ్టినెంట్ జనరల్ ఎస్‌పి కొచ్చర్ మృతదేహాన్ని తీసుకురావడానికి లండన్‌కు చేరుకున్నారు. గురుగావ్‌లో నివాసముండే చేష్ఠా, సెప్టెంబరులోనే పిహెచ్‌డి కోసం అక్కడికి వెళ్లారు. గతంలో ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయం, అశోక యూనివర్సిటీ, పెన్సిల్వేనియా, షికాగో విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించారు. 2021-23 మధ్య నీతి ఆయోగ్‌లోని నేషనల్ బహేవియరల్ ఇన్‌సైట్స్ యూనిట్‌లో సీనియర్ సలహాదారుగా సేవలందించారు.

## 'ఖేలా హోబే' సృష్టికర్తపై

# కోల్‌కతా హైకోర్టు

# మాజీ జడ్జి పోటీ

**కోల్‌కతా, మార్చి 25:** లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల ఐదో జాబితాలో భాగంగా బిజెపి ప్రకటించిన పశ్చిమబెంగాల్ అభ్యర్థుల పేర్లు ఆసక్తి రేపుతున్నాయి. ఇటీవల జడ్జి పదవికి రాజీనామా చేసిన కోల్‌కత్తా హైకోర్టు మాజీ జడ్జి అభిజత్ గంగోపాధ్యాయ్ మేదినీపూర్ జిల్లా టమ్లుక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి టిక్కెట్ ఇచ్చింది. ఈయన మీద తృణమూల్ కాంగ్రెస్ తరపున స్టూడెంట్ నేత, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో టిఎంసి గెలుపునకు కారణమైన 'ఖేలాహోబే' క్యాంపెయిన్ సృష్టికర్త



దేబాన్షు భట్టాచార్య పోటీచేస్తున్నారు. బెంగాల్‌లో 2021లో జరిగిన టీచర్ల నియామకంలో పెద్ద కుంభకోణం జరిగిందని పేర్కొంటూ అప్పట్లో హైకోర్టు జడ్జిగా ఉన్న గంగోపాధ్యాయ్ సిబిఐ విచారణకు ఆదేశించారు. ఈ ఆదేశాలపై టిఎంసి అధినేత మమతాబెనర్జీ గంగోపాధ్యాయ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి తరపున ఆ జడ్జి ఎక్కడి నుంచి పోటీ చేసినా ఓడిస్తానని, ఇందుకోసం ఉద్యోగాలు కోల్పోయిన విద్యార్థులనే అక్కడికి పంపుతానని ప్రకటించారు. తాజాగా గంగోపాధ్యాయ్‌కి బిజెపి టిక్కెట్ ఇవ్వడంతో టిఎంపి ఆరోపణలకు బలంగా చేకూరింది. రానున్న ఎన్నికల్లో టిఎంసి స్టూడెంట్ నేతపై మాజీ జడ్జ్ గెలుస్తారా లేదా అన్నది తెలియాలంటే ఫలితాల దాకా వేచి చూడాల్సిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఖేలాహోబే పాట జనాల్లో నాని టిఎంసి గెలుపులో కీలక పాత్ర పోషించింది.

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు..

# తమిళనాడు మంత్రిపై కేసు



**చెన్నై, మార్చి 25:** ప్రధానమంత్రి నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ తమిళనాడు మంత్రిపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి అనితా ఆర్.రాధాకృష్ణన్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఏప్రిల్ 19న అక్కడ 39 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. మార్చి 22న తండుపాతులో జరిగిన డిఎంకె కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి రాధాకృష్ణన్, ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దివంగత ముఖ్యమంత్రి కామరాజ్‌ను ప్రధాని మోడీ ప్రశంసించడంపైనా ఆయన విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో అసభ్య పదజాలాన్ని ఉపయోగించారు. ఇదే విషయాన్ని రాష్ట్ర బిజెపి నేతలు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి రాధాకృష్ణన్ ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఈసీతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన పోలీసులు సదరు మంత్రిపై కేసు నమోదు చేశారు.

## ఐర్లాండ్ ప్రధానిగా భారత సంతతి వ్యక్తి ఎంపిక



**డుబ్లిన్, మార్చి 25:** భారత సంతతికి చెందిన మరో వ్యక్తి ఇప్పుడు ఐర్లాండ్ దేశానికి ప్రధానిగా ఎంపికయ్యారు. ఇప్పటికే బ్రిటన్ సహా పలు దేశాల్లో కీలక పదవుల్లో ఉన్న భారతీయులు ఇప్పుడు ఐర్లాండ్‌లో కూడా కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో సైమన్ హారిస్ ప్రధానమంత్రిగా నియమితులయ్యారు. లియో వరద్కర్ రాజీనామా తర్వాత, 37 యేళ్ల యువ నేతకు బాధ్యతలు అప్పగించారు. పాలించే ఫెన్‌గేల్ పార్టీకి కొత్త నాయకుడిగా ఎన్నికైన తర్వాత హారిస్ ఇప్పుడు దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానిగా అవతరించారు. 37 యేళ్ల సైమన్ హారిస్, లియో వరద్కర్ స్థానంలో ఆదివారం పార్టీ నాయకుడిగా నియమితులవడం తన జీవితంలో గొప్ప గౌరవమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో తనను ఎన్నుకున్న వారికి హారిస్ కృతజ్ఞతలు తెలియజేశారు. మీ నమ్మకాన్ని తిరిగి చెల్లిస్తానని అన్నారు. నిజానికి లియో వరద్కర్ అనూహ్యంగా బుధవారం రాజీనామా చేశారు. పార్టీ మరొక నాయకుడి ఆధ్వర్యంలో నడుస్తుందని చెప్పారు. ఆ క్రమంలో ఫైన్ గేల్ సంకీర్ణ భాగస్వాముల మద్దతు కారణంగా, హారిస్ రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ అతి పిన్న వయస్కుడైన ప్రధానిగా ఎంపికయ్యారు. ఇక సైమన్ హారిస్ పార్టీ యువజన విభాగం నుంచి పట్టభద్రుడయ్యాడు. చిన్న వయసు నుంచి రాజకీయాల్లో చురుకుగా ఉన్నాడు. తన గ్రాడుయేషన్ డిగ్రీని పూర్తి చేయనప్పటికీ, అతను అంకితమైన రాజకీయ నాయకుడిగా స్థిరపడ్డాడు. పార్టీలో వివిధ పాత్రలు పోషించారు. హారిస్ 2016 నుంచి 2020 మధ్యకాలం వరకు కీలకమైన కాలంలో ఐర్లాండ్ ఆరోగ్యమంత్రిగా పనిచేశారు. కరోనా మహమ్మారి సమయంలో కీలక పాత్రం పోషించారు. ఆ తర్వాత ఉన్నత విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి ప్రశంసలు దక్కించుకున్నారు.

## ఒకే రోజు రెండు రష్యా నౌకలను ధ్వంసం చేసిన ఉక్రెయిన్!



**మాస్కో, మార్చి 25:** ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నల్లసముద్ర దళంలోని రెండు కీలక నౌకలను కీవ్ దళాలు ఒకే రోజు ధ్వంసం చేశాయి. ఈ విషయాన్ని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ విభాగం ప్రకటించింది. యమాల్, ఆజోవ్ ల్యాండింగ్ షిప్స్‌ను పేల్చివేసినట్లు తెలిపింది. మరోవైపు యూకే రక్షణ మంత్రి గ్రాంట్ షాంప్స్‌ను మాట్లాడుతూ ఉక్రెయిన్ చర్య చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. 'పుతిన్ నల్ల సముద్రం నుంచి సురక్షితంగా పోరాడే అవకాశం లేదు 1783 నుంచి రష్యా బ్లాక్ సీ దళం నిర్వహిస్తున్నా ప్రయోజనం లేదు' అని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో ఉక్రెయిన్ ఓటమిని ప్రపంచం తట్టుకోలేదని షాంప్స్ పేర్కొన్నారు. రష్యా దాడులను తట్టుకొనేలా కీవ్‌కు తాము అండగా ఉంటామన్నారు. తాజా దాడితో రష్యాకు ఇక కేవలం మూడు ల్యాండింగ్ షిప్‌లు మాత్రమే నల్ల సముద్రంలో మిగిలినట్లైంది. యుద్ధం మొదలు సమయంలో మాస్కో వద్ద ఇటువంటివి 13 నౌకలు ఉండేవి. మరోవైపు రష్యా నియమించిన సెవస్టపోల్ గవర్నర్ మాట్లాడుతూ ఉక్రెయిన్ దాడిలో స్థానిక నివాస భవనాలు, రవాణా వ్యవస్థలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించవద్దని ప్రజలను కోరారు. 17 బస్సులు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఇక కీవ్ ప్రయోగించిన 10 క్షిపణులను కూల్చివేశామని చెప్పారు. యుద్ధం మొదలైన నాటి నుంచి దాదాపు 20 రష్యా యుద్ధ నౌకలను ఉక్రెయిన్ ధ్వంసం చేసింది.

# జెపినడ్డా సతీమణి టయోటా ఫార్చ్యూనర్‌కారు చోరీ

**న్యూఢిల్లీ, మార్చి 25:** బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా భార్య మల్లికా నడ్డా కారును దుండగులు ఎత్తుకుపోయారు. ఈ కారుదొంగతనం ఈనెల 19వ తేదీజరిగింది. ఢిల్లీలోని గోవిందపురి ప్రాంతంలో ఈకారు దొంగతనానికి గురైనట్లు కారుడ్రైవర్ తెలిపాడు. కారుచోరీ అయిన తర్వాత వెతికిన డ్రైవర్ ఎంతకూ కనిపించకపోవడంతో నడ్డా భార్యకు చెప్పాడు. దీనితో వారు పోలీసులకు ఫిర్యాదుచేసారు. రంగంలోకి దిగిన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసి కారును వెతికే పనిలోపడ్డారు. ఈ క్రమంలోనే ఆ కారు చోరీకి గురైన ప్రాంతంలో సిసిటివి ఫుటేజిలను పరిశీలిస్తున్నారు. మల్లికానడ్డాకు చెందిన టయోటా ఫార్చునర్ కారునుడ్రైవర్ జోగిందర్ సర్వీసింగ్‌కు తీసుకెళ్లాడు. సర్వీసింగ్ పూర్తి చేసుకుని కారును నడ్డా ఇంటికి చేరుకునే సమయంలో దారిమధ్యలో తన ఇల్లు ఉండటంతో అక్కడ కారును నిలిపి ఇంట్లోకి వెళ్లాడు. భోజనంచేసి బయటికవచ్చి చూసేసరికి ఆకారు కనిపించలేదు. కారుకోసం తిరిగినా ఎక్కడా కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు.

# తిరుపతి రైల్వే స్టేషన్ తనిఖీ చేసిన జిఎం

## - ఆధునీకరణ పనుల పురోగతిపై సమీక్ష



తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను తనిఖీలు చేస్తున్న జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, మార్చి 25 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనులను తనిఖీలు నిర్వహించారు. రైల్వే జోనల్ ప్రిన్సిపాల్ చీఫ్ ఇంజినీర్ రామకృష్ణ, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, గుంతకల్లు డిఆర్ఎం వినీత్‌సింగ్ సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి స్టేషన్‌లో జరుగుతున్న అప్‌గ్రేడేషన్ పనులను తనిఖీలు నిర్వహించిన అనంతరం పనులపై సమీక్షించారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. తిరుపతి దక్షిణ ప్రాంతంలో నిర్మిస్తున్న నూతన స్టేషన్ భవనంతోపాటు,ప్రస్తుతం ఉన్న స్టేషన్‌ఉత్తరం వైపు జరుగుతునన మార్పుల రెండింటి పురోగతి పనులను ఆయ విశ్లేషణాత్మక సమీక్షను నిర్వహించారు. ప్రీపెయిడ్ ఏసీ లాంజ్, ఇటీవల ప్రారంభజంచిన జన్ ఔషధి స్టోర్ (ఫార్మసీ), బుకింగ్ కౌంటర్లు, ఏటివిఎంలు (ఆటోమేటిక్ టికెట్ పెండింగ్ మెషీన్లు), వెయిటింగ్ హాళ్లు, క్లాక్ రూమ్ వంటి పలు ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పన, సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న స్టేషన్‌భవనం యొక్క మొత్తం ప్రాంగణాన్ని, సర్క్యులేటింగ్ ప్రాంతాలను తదితరపనులను పరిశీలించారు. అనంతరం కంబైన్డ్ క్రూ బుకింగ్ లాబిని పరిశీలించారు. లోకో పైలట్లు, సహాయలోకో పైలట్‌లతో వారి ఫిర్యాదులపై సంభాషించారు. వారి పనితీరును, పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని, రైలు కార్యకలాపాలలో సురక్షితంగా పన ఇచేయడానికి రోజువారి పనిలో షార్ట్ కట్ పద్దతులను నివారించాలని వారికి సూచించారు. లాబిలో పొగమంచు భద్రతా పరికరం, ఇతర భద్రతా పరికరాల లక్షణాలను ఆయన పరిశీలించారు. రికార్డులు/రిజిస్టర్‌లను పరిశీలించారు. లాబిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గుంతకల్లు రైల్వే డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన నేతలకు టిక్కెట్లు ఇవ్వడం భావ్యమా?

## - తిరుపతి జనసేన అభ్యర్థి విషయంలో పునరాలోచన చేయాలి - సుగుణమ్మ విలాపం



**తిరుపతి,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీని నమ్ముకుని ఉన్నందుకు ఈ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కోల్పోయానని, అసలు తనకు ఎందుకు టిక్కెట్ ఇవ్వలేదో అధిష్టానం చెప్పాలని తిరుపతి తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కష్టకాలంలోనూ తెలుగుదేశంపార్టీకి అండగా నిలబడ్డానని, తన కుటుంబమేగాక పార్టీ కేడర్ మొత్తం ఒకతాటిపై పనిచేశారని ,ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి తనకు టిక్కెట్ ఇవ్వలేదని కన్నీటి పర్యంతమయ్యారు. తిరుపతిలోపోటీపై అన్ని సర్వేలు తనకు అనుకూలంగా వున్నాయని, టిడిపి అధినేత చంద్రబాబు తనకు టిక్కెట్ ఇవ్వకుండా పొత్తుల్లో భాగంగా జనసేనపార్టీకి కేటాయించామని చెప్పడం కలచివేసిందని ఆమె బోరున విలపించారు. వైసిపి నేతల ఒత్తిళ్ళు, బెదిరింపులకు తలొగ్గక టిడిపిలోనే కొనసాగామన్నారు. అయినా చంద్రబాబు నాయుడు తనకు ఎందుకు టిక్కెట్ ఇవ్వలేదంటూ విలపించారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతిలోని తన నివాసంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తిరుపతి నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలని, దీనిపై పునరాలోచన చేయాలని కోరారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన తనకు లేదని స్పష్టం చేశారు. వైసిపి నేతల అరాచకాలు, అవినీతిని ఎండగట్టడంలో తమకు అనేక అడ్డంకులు ఎదురయ్యాయని, బెదరకుండా పార్టీకోసం పనిచేశామన్నారు.

# ఉన్నత స్థాయి అధికారులతో గామాన్ వంతెన పరిశీలన

## బేరింగ్ మరమ్మతుల వల్ల వైబ్రేషన్స్ గుర్తింపు - ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 25, ప్రభాతవార్త :** గామన్ బ్రిడ్జిపై మరమ్మతులకు గురైన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని రాష్ట్ర రవాణా, రోడ్లు భవనాలు ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్పి పి.జగదీష్, ఆర్‌అండ్‌బి చీఫ్ ఇంజనీర్ మరియు రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.శ్రీనివాసరెడ్డి, సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, ఈఈ ఏ.శ్రీకాంత్, ఆర్‌అండ్‌బి ఈఈ ఎస్బివి రెడ్డి, డిఈ బివివి మధుసూదన్‌రావు, డిఎస్పి కేసిహెచ్ రామారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న మాట్లాడుతూ గామన్ బ్రిడ్జికి చెందిన సాధారణ తనిఖీల్లో భాగంగా నిర్వహణ సంస్థ 56-57 మధ్య స్పాన్ వద్ద సాంకేతిక పరమైన లోపం గుర్తించడం జరిగిందన్నారు. వాహనాలు వెళ్తున్న క్రమంలో వైబ్రేషన్స్ అధిక స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. ఆ నేపథ్యంలో తక్షణ మరమ్మత్తులకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలియజేశారు. కేవలం బేరింగ్‌లు మాత్రమే దెబ్బతినడం జరిగిందని, వంతెన భద్రతకు ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. బేరింగ్ అందుబాటులో ఉంటే నాలుగైదు రోజుల్లో పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఒకవేళ అందుబాటులో లేని ఎడల ఈ వంతెనకు అనుగుణంగా బేరింగ్ తయారు చేయాల్సి ఉంటుందని, అవి కలకత్తాలో వాటిని తయారు చేసే కంపెనీలు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం, ఆ మేరకు ఇంజనీరింగ్ అధికారుల సూచనల మేరకు తదుపరి కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ఒక వైపు నుంచే రాను పోను వాహనాలను అనుమతించ నున్నట్లు తెలిపారు. సాధ్యమైనంత తొందరగా మరమ్మత్తులు పూర్తి చేసి యదావిధిగా ట్రాఫిక్ రెండూ వైపులా అనుమతించనున్నట్లు మాధవీలత పేర్కొన్నారు. వాహనదారులు అధికా రులకి, పోలీసులకు సహకారం అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎస్పి పి.జగదీష్, ఆర్డీసి ఎండి ఎల్ శ్రీనివాసరెడ్డి, తదితరులు గామన్ బ్రిడ్జిపై చెయ్యాల్సిన పనులు ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందని అన్నారు, తదుపరి ట్రాఫిక్ మళ్లింపు చర్యలుపై పోలీసు, రహదారుల, టోల్‌గేట్ అధికారులతో సమీక్షించారు.

# తుంబురుతీర్థం మార్గంలో భక్తుడు మృతి

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** తుంబురు తీర్థ ముక్కోటి వేడుకల్లో పాల్గొని స్నానాలా చరించి తిరిగి వస్తుండగా ఓ భక్తుడు గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. తమిళనాడు కాంచీపురం శ్రీనివాసనగర్‌కు చెందిన రామకృష్ణన్ దక్షిణామూర్తి(47) కుటుంబంతో తిరుమలకు వచ్చాడు. సోమవారం ఉదయం తుంబురుతీర్థం వెళ్ళి తిరిగి వస్తుండగా ఉన్నఫళంగా గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని అశ్వనీకి తరలించారు. తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు.

# ముస్లింల భద్రతకు నాదే బాధ్యత

## - ప్రతిఒక్కరికీ న్యాయం చేయాలనేదే నా తపన - కుప్పం ఇఫ్తార్ విందులోచంద్రబాబు



కుప్పంలో సోమవారం రాత్రి ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేస్తున్న చంద్రబాబు

**అమరావతి, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రంజాన్ మాసం అంతా సూర్యాస్తమయం వరకూ నీరు, ఆహారం తీసుకోకుండా కఠోరమైన దీక్షను ముస్లిం సోదరులు చేపడతారని, ముస్లింలకు న్యాయం చేసిన ఏకైక పారీన టిడిపి అని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అనానన‌రు.. 40 ఏళ్లుగా ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సోమవారం సాయంత్రం కుప్పంలోని కెవిఆర్ మండపంలో ముస్లిం సోదారులతో కలిసి ప్రత్యేక ప్రార్తనలు అనంతరం ఇఫ్తార్ విందులో చంద్రబాబు పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉర్దూను రెండో భాషగా చేసింది టిడిపియే అని అన్నారు.. సమైక్యాంధ్రలో 13 జిల్లాల్లో ఉర్దూను రెండో భాషగా చేశానని ఆయన తెలిపారు. ముస్లింలో చాలా మంది పేదలు ఉన్నారని గుర్తించిన ఎన్టీఆర్ 1985లోనే దేశంలోనే తొలిసారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించారని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని, హైదరాబాద్‌లో హజ్ హౌస్ కట్టి విమాన సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. రాష్ట్రం విడిపోయాక కడప, విజయవాడలో హజ్ హౌస్‌ల నిర్మాణం చేపట్టి 90శాతం పూర్తిచేశామని తెలిపూఆరు. కానీ వాటిని ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదన్నారు.. సమైక్య రాష్ట్రంలో ఉర్దూ యూనివర్సిటీని హైదరాబాద్‌కు తెచ్చామన్నారు.. విభజన తర్వాత కర్నూలుకూ తెచ్చామని అన్నారు.. ఖురాన్ స్ఫూర్తితో పేద ముస్లింలైన 10 లక్షల మందికి రంజాన్ తోఫా ఇచ్చామని లోకేష్ గుర్తుచేశారు.. దుకాన్ మాకాన్, దుల్హన్ పథకాలను ప్రవేశ పెట్టినట్టు తెలిపారు.. 33 వేల మందికి దుల్హన్ పథకం ద్వారా రూ.165 కోట్ల ఆర్థిక సాయం ఇచ్చిన ఏకైక పార్టీ టిడిపి అని తెలిపారు. విదేశా విద్య కింద 527 మంది విదానయర్థులను విదేశాలకు పంపించామని చంద్రబాబు తెలిపారు.. కానీ ఈ ప్రభుత్వం ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని, ఒక్క మైనారిటీ సోదరుడికైనా ఆర్థికసాయం అందించిందా? అని ప్రశ్నించారు. ఒక్క మసీదైనా కట్టారా? అని చంద్రబాబు నిలదీశారు.. ఆఖరికి మరమ్మతులకు కూడా డబ్బులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.. నాడు నేను.. నేను రూ.3లక్షల రుణం ఇచ్చి రూ.లక్ష సబ్సిడీ ఇచ్చానని అన్నారు.. ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం ఇవ్వటం లేదన్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించటంతో ఆత్మహత్యచేసుకుందన్నారు. ఎమ్మిగనూరులో హాజీరాబీ అనే ముస్లింయువతిని కొందరు వైసిపి గూండాలు అత్యాచారం చేసి చంపేస్తే పట్టించుకోలేదన్నారు. వి.కోటలో చదవుల తల్లి మిస్బా బాగా చదువుతుందని, కానీ వైసిపి నేత కూతురు సెకండ్ వస్తోందని మిస్బాకు టీసి ఇవ్వటంతో ప్రాణాలు వదిలిపెట్టిందన్నారు. ముస్లిం ఆడబిడ్డ బాగా చదువుకుంటే మనసు ఒప్పుకోని , దుర్మార్గులు వీళ్ల అని పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలో చాపిరి గ్రామంలో యువతిని మోసం చేసి చంపి నదిలో పడేశారని తెలిపారు.. దాచేపల్లిలో ఆలీషా మద్యం అమ్ముతున్నాడని నింద వేసి కొట్టి చంపేశారని అన్నారు. పార్లమెంట్‌లో అన్ని చట్టాలకు వైసిపి ముందుండి మద్దతు నిచ్చిందని, ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కేంద్ర ప్రభుత్వ సాయం కావాలన్నారు. 3 పార్టీలు రాష్ట్రభవిష్యత్ కోసమే పొత్తు కట్టబెట్టుకున్నాయని తెలిపారు. దుర్మార్గ ప్రభుత్వం వస్తే భవిష్యత్ ఉండదన్నారు.

# అంగరంగవైభవంగా గిరిప్రదక్షిణ



**ఇంద్రకీలాద్రి, మార్చి 25, ప్రభాత'వార్త' :** ప్రతి మాసంలోను పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరప్రదక్షిణను సోమవారం పాల్గుణమాసం పౌర్ణమి సందర్భంగా నిర్వహించారు. శ్రీ కామధేనుమాత వద్ద కొబ్బరికాయలు కొట్టి వేదోక్తంగా ఈ గిరప్రదక్షణను ప్రారంభించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ అమ్మవారి పాత గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి వద్దనుండి ఉదయం 5.55గంటలకు ప్రారంభించిన ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తుల కోలాట ప్రదర్శనలు, జయ జయ నాదాలతో భక్తులను అనుగ్రహిస్తూ ప్రచారరథంలో కొలువైవున్న శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా స్థానికులు మంగళహారతులర్పించి, టెంకాయలు సమర్పించుకుని మొక్కులు మ్రొక్కుకున్నారు. కర్పూర నీరాజనాలు సమర్పించారు. గిరిప్రదక్షిణ మార్గమంతా జయ దుర్గా, జయజయ దుర్గా అంటూ దుర్గమ్మను కీర్తిస్తూ భక్తిశ్రద్దలతో గిరి ప్రదక్షణను పూర్తిగావించారు.

**- దుర్గమ్మఆలయంలో భక్తుల రద్దీ:** దుర్గమ్మను దర్శించుకోటానికి సోమవారం మాఘమాస పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయంలో నిత్యఅర్చనలైన శాంతికళ్యాణం, శ్రీచక్రనవణార్చన, ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, చండీహోమం, తదితర సేవలను నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అహోబిలంలో రథోత్సవం రమణీయం

## ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్న స్వామి అమ్మవార్లు



**ఆళ్లగడ్డ, మార్చి 25, ప్రభాతవార్త**:ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలంలో సోమవారం రథోత్సవం రమణీయంగా జరిగింది. ఉదయానే ఉత్సవ మూర్తులు శ్రీప్రహ్లాద వరదస్వామి శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి రథంలో ఆశీనులను చేశారు. వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా శ్రీఅహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాధయతీంద్ర మహాదేశికన్ పూజలు నిర్వహించారు. ఈరథోత్సవ కార్యక్రమం రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, శ్రీరామతీర్థం పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, నాయకులు గంగుల సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ గజ్జెల రాఘవేంద్రారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి తదితరులు రథంలాగి ప్రారంభించారు. అహోబిలం ఆలయ మాఢవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతూ కళ్యాణం రోజు స్వామి అమ్మవార్లను నేరుగా దర్శించుకోలేని భక్తులకు దర్శనం ఇచ్చేందుకు రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రథోత్సవం వెంటన భక్తులు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు చేస్తున్న తీరు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. జిపిఎ సంపత్, ఓఎస్‌డి శివప్రసాద్, కమ్యూనికేషన్ అఫీసరు సేతురామన్‌ల అధ్వర్యంలో రథోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అలాగే ఎగువ అహోబిలంలో ద్వాదశ అరాధనం, పుష్పయాగం, రాత్రి గరుడోత్సవం, ధ్వజావరోహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

# ధర్మవరం రాజకీయం హాట్.. హాట్..

## - ధర్మవరం బిజెపి అభ్యర్థిగా సత్యకుమార్ - మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఢిల్లీలో మకాం - టికెట్‌ను అడ్డుకుంటున్న పరిటాల శ్రీరామ్ వర్గం



శ్రీరామ్

**అనంతపురం, మార్చి 25 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శాసనసభ స్థానానికి రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్‌కు దక్కే అవకాశం కనిపిస్తోంది. తాజాగా సత్యకుమార్ పేరు అనూహ్యంగా దర్మ వరం స్థానానికి తెరపైకి రావడం చర్చనీయాం శంగా మారింది. ధర్మవరం అర్బన్ స్థానానికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి యువనాయకుడు పరిటాల శ్రీరామ్ నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడ్డారు. బల ప్రదర్శనలకు కూడా దిగారు. కొన్ని సందర్భాల్లో ఇరు వర్గాలు గొడవ పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. టికెట్ కోసం వీరిద్దరు ప్రతిష్టకు పోయి తీవ్రంగా ప్రయత్నించారు. గోనుగుంట్ల సూర్యనారాయణకు టికెట్ ఇస్తే ఓడిస్తామని అవసరమైతే ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగుతామని పరిటాల శ్రీరామ్ వివిధ రూపాల్లో టిడిపి అధిష్టాన వర్గంపైన పరోక్షంగా బిజెపి అధిష్టాన వర్గంపైన ఒత్తిళ్లు తీసుకొచ్చినట్లు తెలియవచ్చింది. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ద్వారా, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై కూడా ఒత్తిడి చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జనసేన తరుపున చిలకం మధుసూధన్‌రెడ్డిని కూడా తనకు టికెట్ కావాలని ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ విధంగా అన్ని కోణాల్లో పరిస్థితులు పరిశీలించిన తర్వాత బిజెపి తరుపున సత్యకుమార్ పేరును తెరపైకి తీసుకొచ్చినట్లు తెలియవచ్చింది. ఒకానొక సమయంలో సత్యకుమార్ గుంతకల్లుశాసనసభ స్థానానికి కూడా కోరుతున్నప్పటికీ ధర్మవరం శాసనసభ టికెట్‌ను ఖరారు చేసినట్లు, త్వరలో అధికారికంగా ప్రకటిస్తారని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. అయితే మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారులు ఈ అనూహ్య పరిణామంపై భగ్గు మంటున్నారు. ఇన్నాళ్లు.. గోఓనుకుంట్ల సూర్యనారాయణకే టికెట్ వస్తుందని అంగబలం, ఆర్థిక బలం మెండుగా ఉన్న గోనుగుంట్ల సూర్యనారాయణ, ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గట్టిగా ఢీ కొంటాడని చెబుతున్నారు. గోనుగుంట్ల సూర్యనారాయణకే టికెట్ ఇవ్వాలని ఆయన మద్దతు దారులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఢిల్లీలో మకాం వేసి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది. గోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారులు మాత్రం టికెట్ తమకే వస్తుందని బలంగా చెబుతున్నారు.

**రాయలసీమలో నాలుగు ఎమ్మెల్యే స్థానాలు బిజెపికి :** రాయలసీమలో ధర్మవరం, బద్వేల్, జమ్మల మడుగు, ఆధోని శాసనసభ స్థానాలు టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడం అధికారికంగా ఓకే అయిందని సమాచారం. ధర్మవరం స్థానానికి సత్యకుమార్, జమ్మల మడుగు శాసనసభ స్థానానికి దేవగుడి ఆదినారాయణరెడ్డి, ఆధోని శాసనసభ స్థానానికి పార్థడెంటల్ అధినేత పార్థసారధి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. బద్వేల్ శాసన సభ స్థానానికి గట్టి అభ్యర్థి కోసం బిజెపి అన్వేషిస్తోంది. రెండు దశాబ్దాలుగా బేద్వేల్ ఎస్సీ నియోజవర్గంలో కాంగ్రెస్, వైసీపీ అభ్యర్థులే వరుసగా గెలుస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ స్థానాన్ని పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ బిజెపికి కేటాయించడం చర్చనీయాంశమైంది.

# హోలీలో విషాదం.. యువకుల మధ్య ఘర్షణ

## కత్తులతో దాడి

### ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** హోలీ వేడుకలో విషాదం చోటు చేసుకుంది. చిన్న విషయానికి ఘర్షణకు దిగిన యువకులు ఒకరిపై మరొకరు కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ యువకుడు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి ఎటపాక ఎస్సై పార్థసారధి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం వెంకటరెడ్డిపేటలో హోలీ రోజున విషాదం చోటు చేసుకుంది. వెంకటరెడ్డిపేటలో జరుగుతున్న శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భద్రాచలం పట్టణానికి చెందిన ఆరుగురు యువకులు వెళ్ళారు.అక్కడ అందిస్తున్న ఉచిత అన్నప్రసాదాన్ని ప్లేట్‌లో పెట్టుకుని సమీపంలోని జామాయిల్ చెట్ల తోటలో ఆ యువకులు వెళ్ళారు. భోజనం చేస్తుండగా వెంకటరెడ్డిపేటకు చెందిన అజ్మీరా సాయికుమార్ అనే వ్యక్తి మలవిసర్జన నిమిత్తం ఆ ప్రదేశానికి వచ్చాడు. అన్నం తింటున్న దగ్గర మలవిసర్జనకు రావడం ఏంటని భోజనం చేస్తున్న యువకులు ప్రశ్నించి గొడవకు దిగడంతో సాయికుమార్ సమీపంలోని తన స్నేహితులను తీసుకుని వచ్చి వాగ్వివాదానికి దిగినట్లు తెలిసింది. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం తీవ్రమై కొట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# న్యాయమూర్తి మణికంఠకు తెలంగాణ న్యాయమూర్తుల సంఘం నివాళులు



**హైదరాబాద్, మార్చి 25,ప్రభాత వార్త:** రెండురోజుల క్రితం అకాల మరణం పొందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ కోర్టు ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఏ.మణికంఠకు తెలంగాణ న్యాయమూర్తుల సోమవారం నివాళ్లు అర్పించింది. ఈ సందర్భంగా బాగ్అంబర్ పేట్ లోని మణికంఠ నివాసాన్ని సందర్శించిన పలువురు న్యాయమూర్తులు, సంఘం ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అతిపిన్న వయస్సులో న్యాయ మూర్తిగా ఎన్నిక కాబడి మంచి భవిష్యత్ కలిగిన న్యాయమూర్తి మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఈసందర్భంగా మనికంఠ తల్లిదండ్రులను పరామర్శించి న్యాయమూర్తుల సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం అధ్యక్షులు కె.ప్రభాకర్‌రావు, మాజీ అధ్యక్షులు జస్టిస్ సంతోష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జీవన్‌కుమార్, సహాయ కార్యదర్శి కె.దశరథ రామయ్య,సభ్యులు మండా వెంకటేశ్వర్‌రావు, ఎం.రాజు, సంపత్, ఫరాన్‌కౌసర్ జోనైల్ జస్టిస్ న్యాయస్థానం న్యాయమూర్తి రాధిక, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌యులో వామపక్ష విద్యార్థి సంఘ అభ్యర్థుల విజయం

## ఈ విజయం మనువాదులకు చెంపపెట్టు

### గెలిపించిన విద్యార్థులకు ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్ ధన్యవాదాలు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాల యంలో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష విద్యార్థి సంఘం విద్యార్థులు విజయం సాధించారు. జేఎన్‌యూలో మతోన్మాద ఏబీవీపీని ప్రధాన పోస్టులో ఓడించి క్లీన్‌స్వీప్ చేసిన వామపక్ష విద్యార్థి సంఘాలకు, జేఎన్‌యూ విద్యార్థి లోకానికి భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ), అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీలు నద్యవాదాలు తెలిపాయి. దేశంలో కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేలా అమెరికా, ప్రపంచ బ్యాంకు విధానాలు మన దేశ విద్యారంగంలో అమలు పరిచే కుట్రలో భాగంగా నూతన విద్యా విధానం-2020 తీసుకొచ్చి విద్యారంగంలో ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను అమలు చేయాలని చూస్తోందని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మండి పడ్డారు. దేశంలోని ప్రభుత్వ యూనివర్సిటీలను ఒకే గొడుకు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో సీయూఈటీని తీసుకువచ్చారని.. పరీక్షలు నిర్వహణ కోసం ఎన్‌నటీఏను ఏర్పాటు చేసి ఫీజులు దండుకుం టున్నారని విమర్శించారు. యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తూ కావాలనే నిధులను కేటాయించకుండా ఫీజులను భారీగా పెంచి.. క్రిందవర్గాల నుంచి ఉన్నత చదువులకు వస్తున్న పేదలను యూనివర్సిటీ చదువులకు దూరం చేస్తోందని విమర్శించారు. జేఎన్‌యూలో మతోన్మాదులను ఎలాగైనా గెలిపించాలని ఈ సారి ఏబీవీపీతో పాటు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కూడా ఏబీవీపీకి అనుకూలంగా పనిచేసిందని మండిపడ్డారు.

# చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వనపర్తి నేతలు

**.హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం బిఆర్ఎస్, బిజెపి,బిఎస్‌పి నుంచి పలువురు నేతలు భారీ ఎత్తున కాంగ్రెస్‌లో సోమవారంచేరారు. మాజీ మంత్రి ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి వారిని పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు. గాంధీభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రేవల్లి మండలం చెన్నారం గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటిసి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి ఒల్లమ్మ,శాంతన్న తదితరులు వారి వందలాదికార్యకర్తలతో చేరినారు. వారికి పార్టీ కండువా కప్పి చిన్నారెడ్డి సత్కరించారు.

# ఎన్నికల ప్రచారంలో ఆడారికి అడుగడుగునా నీరాజనాలు





ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

8లో

## కూటమి నాయకులతో శ్రీభరత్ ఆత్మీయ సమావేశం



## కూటమి అభ్యర్థితో బూడి ఢీ?



అనకాపల్లి వైసీపీ ఎంపీ అభ్యర్థి పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి -అనకాపల్లి పార్లమెంట్ స్థానంపై తీవ్రంగా కసరత్తు -ముగింపు దశకు వచ్చిన ఐప్యాక్ టీం సర్వే

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి ఎంపిక పై అధికార పార్టీ తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తుంది. చాలా పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. ప్రతి పక్ష కూటమి అభ్యర్థి ఖరారు అయిన వరకూ వేచి ఉన్న వైసీపీ అధినేత ఇపుడు తన తరపున బూడిని వెలుగులోకి తీసుకు వచ్చినట్లు తెలుస్తోంది. అనకాపల్లి జిల్లాలో పెద్ద సంఖ్యలో వెలమ సామాజిక వర్గం ఉండడం, ఇదే సామాజిక వర్గానికి చెందిన బూడిని ఎంపిక చేసినట్లు సమాచారం. ఎంపీ అభ్యర్థి ఎంపికపై ఇప్పటికే ఐప్యాక్ సర్వే కూడా ముగింపు దశకు చేరుకున్నట్లు సమాచారం. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన అజాత శత్రువు బూడి. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మాడుగుల అభివృద్ధికి బూడి ఎంతగానో కృషి చేశారు. నిత్యం పేద ప్రజలకు చేరువు అవుతూ మిగతా 8లో

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గంలో మేము సిద్ధం మా బూత్లు సిద్ధం సభ కార్యక్రమం స్థానిక జీవీఎంసీ 13వ వార్డు శ్రీకృష్ణాపురంలో సోమవారం జరిగింది. ఈకార్యక్రమానికి విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ ఈసందర్భంగా సభను ఉద్దేశించి ఎంవివి మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం స్థానిక శ్రీకృష్ణపురంలోఎన్నో ఏళ్ల నుంచి ఉన్న మౌలిక సమస్యలను పక్కా గృహకల్పనకు రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మరలా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పక్క గృహ నిర్మాణానికి దోహదపడుతునన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. డ్వాక్రా మిగతా 8లో

## మరోసారి రాష్ట్రంలో ఎగరేద్దాం జెండాని..

# గెలిపించుకుందాం వైసీపీని..

8వ రోజు కూడా ఎన్నికల ప్రచారంలో అలుపెరగని బాటసారి ముత్తంశెట్టి



8లో

## బీచ్‌లలో ఆలివ్‌రిడ్లే తాబేళ్ళ సంతానవృద్ధికి సంరక్షణ, పరిశుభ్రతా చర్యలు

నగర జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

అంతరించిపోతున్న అరుదైన ఆలివ్‌రిడ్లే తాబేళ్ల సంరక్షణకు మహా విశాఖ నగర పరిధిలోగల బీచ్‌లలో ఆలివ్ రిడ్లే తాబేళ్ళ సంతానోత్పత్తికిసంరక్షణ పరిశుభ్రతా చర్యలు చేపడుతున్నట్లు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో గల అన్ని బీచ్‌ల నందు ఎకో వైజాగ్ నేపథ్యంలో ఎకోబ్లూ కార్యక్రమాలలో భాగంగా నిత్యం అన్ని బీచ్ లలో మెకానికల్ బీచ్ క్లినింగ్ యాంత్రాలతో పరిశుభ్రంగా సుందరమైన బీచ్‌లుగా జీవీఎంసీ తీర్చిదిద్దడం జరుగుతుంద న్నారు.అరుదైన అలివ్ రిడ్లే తాబేళ్లు సముద్ర తీర ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం అక్టోబర్ నవంబర్ నెలల్లో మిగతా 8లో

## గ్రామ దేవతల సాక్షిగా అండగా ఉంటా.. ఆశీర్వదించండి

శ్రీకృష్ణాపురంలో పక్కా గృహాల కల్పనకు కృషి చేస్తా -13వ వార్డు సిద్ధం సభలో పాల్గొన్న ఎంవీవీ



9లో

## చేనేత కుటుంబ బలవన్మరణానికి

# ఏం సమాధానం చెప్తావ్ జగన్‌రెడ్డి..?

టీడీపీ పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిన విజయకుమార్, అనూరి మధుసూధనరావు



8లో

## అరకు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపి అభ్యర్థిగా కొత్తపల్లి గీత



పేరు ఖరారుతో బిజెపి శ్రేణుల్లో నూతనోత్సాహం -గీత ఎంపిగా ఉన్న సమయంలో పార్లమెంట్‌లో-ఎక్కువ ప్రశ్నలు అడిన ఎంపిగా ప్రశంసలు అందుకున్న గీత -ఉత్తమ పార్లమెంటరీయ న్‌గా అవార్డు అందుకున్న కొత్తపల్లి గీత -ఎంపి అభ్యర్థిగా గీత పేరు ఖరారుతో -ఎమ్మెల్యే అభ్యర్థుల్లో గెలుపుపై ధీమా -గీత సేవా కార్యక్రమాలపై ప్రధాని మోడీ సైతం ప్రశంసలు

8లో

## అల్లా ఆశీస్సులు అందరికీ ఉండాలి : అవంతి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముత్తంశెట్టి



9లో

## ఘనంగా హోలీ వేడుకలు

బీచ్‌రోడ్డులో యువత కేరింతలు



8లో

# అంగరంగ వైభవంగా అప్పన్న డోలోత్సవం

బుగ్గన పెళ్లిచుక్కతో సింహాద్రినాథుడు -పరవశించిన భక్తకోటి -అడవివరంలో శోభాయాత్ర




8లో

## హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఎంవివి



8లో

## ఇద్దరు లారీ డ్రైవర్స్ మధ్య ఘర్షణ

ఒకరికి కత్తి పోట్లు -పరారీలో నిందితుడు



10లో

## వేడుకగా స్వామివారి చక్రస్నానం

పోటెత్తిన భక్తులతో కళకళలాడిన సముద్రతీరం



8లో

## జనసేన పార్టీలో భారీగా వైసీపీ కార్యకర్తలు చేరిక



8లో

## జూపార్కులో జిరాఫీ మృతి

వరుస మరణాలతో జంతు ప్రేమికులు ఆందోళన

9లో

## ఎన్నికల ప్రచారంలో ఆడారికి అడుగడుగునా నీరాజనాలు పలికిన ప్రజలు



విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కి అడుగడుగునా నీరాజనాలు ప్రజలు పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సాయంత్రం 92వ వార్డు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్‌రావు ఆధ్వర్యంలో విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీతో కలిసి వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు స్థానికంగా ఉన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారా న్ని ప్రారంభించి వెంటాపురం నుంచి పద్మనాభ నగర్ వరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా ఝాన్సీకి ఆనంద్ కుమార్‌కి వైసీపీ కార్యకర్తలు అభిమానులు, ఆపిల్ పళ్ళు పూలతో తయారుచేసిన భారీ గజమాలను క్లేన్ సాయంతో వేసి సత్కరించి స్వాగతం పలికారు. అడుగడుగునా హారతులు పట్టి బొట్టులు పెట్టి పూలమాలలు వేసి నీరాజనాలు పలికి ఎన్నికల్లో విజయం సాధించాలని దీవించారు. అనంతరం వీరు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మో హన్‌రెడ్డిని మనం గెలిపించుకోవాని పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బొత్స ఝాన్సీని గెలిపించాలని ఈసందర్భంగా ప్రజలను కోరారు. ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడుతూ పథకాలు అన్ని వస్తున్నాయా లేవా అని ఆరా తీశారు. వీరితో పాటుగా ఈప్రచారంలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షు లు కోలా గురువులు ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి పరిశీలకులు ఎస్ ఏ రెహమాన్ పశ్చిమ నియోజవర్గం కోఆబ్జర్వర్ పేడాడ రమణికుమారి పీలా ఉమారాణి బొత్స ఝాన్సికి ఆడారి ఆనంద్‌కుమార్‌కి గెలుపుకు మద్దతుగా ప్రచారంలో పాల్గొని కరపత్రాలు ఇంటింటికి పంచి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరల ఎందుకు ముఖ్యమంత్రి చేసుకోవాలన్న దాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ఇన్చార్జులు మండల పార్టీ అధ్యక్షులు జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు వైఎస్సార్సీపీ కార్యకర్తలు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మరోసారి రాష్ట్రంలో ఎగరేద్దాం మన జెండాని..

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

ఎన్నికలఅ ప్రచారంలో భాగంగా 8వ రోజు భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా వైస్ యంపిపి పాండ్రంగి శ్రీను ఆధ్వర్యంలో గిడిజాల పంచాయితీలో ఎన్నికల ప్రచారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. 8వ రోజు ప్రచారంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి వైస్ యంపిపి పాండ్రంగి శ్రీను పాల్గొని పంచాయితీ ప్రజలు అడుగడుగునా పూల వర్షంతో సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలతో డీజే మోతలతో గజమాలతో సన్మానించి ఘన స్వాగతం పలకడం జరిగింది. ప్రచారంలో భాగంగా ఈ 5ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం పాలనపై మీ అభిప్రాయం తెలపమని ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రజలను అడగగా గత ప్రభుత్వాల పాలనలో మేమంతా లంచాలతో దళారీ వ్యవస్థతో నరకం చూసామని వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా వద్దకే ప్రతీ పథకం ప్రతీ సేవలు అందుతున్నాయని మా పంచాయితీలో మీరు మున్నెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసారని మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్న మా భీమిలి మీరే రావాలని కోరుకుంటున్నామని ముక్త కంఠంతో అవంతి పాలనా నాయకత్వంని బలపరచడం జరిగింది. వైస్ యంపిపి పాండ్రంగి శ్రీను మాట్లాడుతూ పదవి అంటే అధికారం కాకుండా ప్రజలకు మంచి సేవలు అందించే విధంగా ఉండాలన్నదే ముత్తంశెట్టి రాజకీయ ప్రస్థానం అని ఆలోచన తోనే ఆయన నిరంతరం ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ పరిష్కారం చేయాల్సినది చేసి మిగిలిన పనులు అధికారులకు అప్పగించి త్వరితగతిన చేపట్టాలని చెప్పే గొప్ప నాయకుడు అని మాకంటే అవంతి కోసం మీ అందరికి బాగా తెలుసునని ఏదైనా మంచి చెప్పాలి అని మాటిచ్చే తప్పనిసరిగా విశాఖ జిల్లా రాజధానిగా అయితే ఉత్తరాంధ్ర బాగుపడుతుంది. కనుక జగనన్న పాలనపై లబ్ధిపొందిన మీకే బాగా తెలుసు కనుక రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి యంపి గా బొత్స ఝాన్సీని ఎమ్మెల్యేగా అవంతి శ్రీనివాసరావుని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. అనంతరం ప్రజలతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన తండ్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనను తన ఊపిరిగా చేసుకొని పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి శ్రేయస్సే ధ్యేయంగా ప్రజలు పక్షాన ఓ సైనికుడులా పాలనతో పని చేస్తున్న ఏకైక ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డికే అని వివక్ష చూపకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా అర్హత ఉండి కూడా ఏ ఒక్కరు ఏ కారణం చేతనైనా వివిధ సంక్షేమ పథకాలు పొందని అర్హులను జల్లెడ పట్టి మరీ ఏటా రెండు దఫాలుగా ఎలాంటి అవినీతి లంచం లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకే జమ చేసే విధానం రాజకీయ చరిత్రలో ఒక్క వైసీపీ పాలనలోనే చూస్తున్నాం అని ప్రజలకు ఉచిత మెరుగైన వైద్యం కార్పొరేట్ స్కూల్‌కి దీటుగా ఉండే విద్య లంచం లేని వాలంటీర్లు ద్వారా నేరుగా అందే పాలన, మెండుగా పండే రైతన్నల పంట పండాలన్నా ఇలా ప్రతి సంక్షేమంతో కూడిన పాలన కావాలంటే ఏపీకి మళ్ళీ జగన్‌నే రావాలి అంటూ ఈరోజుల్లో రాజకీయ పాలనలో వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టడంతో పాటు మాట ఇచ్చి మాట తప్పని నాయకత్వం ఒక్క జగనన్న లోనే చూసామని ఓట్లు కోసం పని చేసే మనసు జగనన్నది కాదని ప్రజలు కుమంచి సేవలు అందించడమే ఆయననాయ కత్వంకి నిదర్శనం అని మానవత్వం ఆయన కులం ప్రజాసేవా నాయకత్వం ఆయన పాలన ప్రస్థానం అని నేను మీకు మంచి చేసాను అని మీకు అనిపిస్తే నాకు ఓటు వేసి గెలిపించడండి అనే నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆయన పాలనలో ప్రతీ ఒక్కరు సంతోషంగా ఉన్నారని ఇది మరువకుండా రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీనా గెలిపించేలా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భీమిలిలోనన్ను గెలిపించాలని అలాగే గెలుపుకై నాయ కులు కార్యకర్తలు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిస్తూ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వినర్‌లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబ బలవన్మరణానికి ఏం సమాధానం చెప్తావ్ జగన్‌రెడ్డి..?

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

రాజంపేట పార్లమెంట్ ఒంటిమెట్ట మండలం కొత్త మాధవరానికి చెందిన పాల సుబ్బారావు, పాల పద్మావతి, వీరి కుమార్తె వినయ మీర చేనేతకు చెందిన చేతి మగ్గం ఆధారంగా కుటుంబాన్ని పోషించే వారు వీరికి ఒంటిమిట్ట పరిధిలోని హైవే పక్కన 3.10 ఎకరాల భూమిపై వైసీపీ పెద్దలు కన్ను పడి రెవిన్యూ వారితో కొమ్మక్కై అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నారని తెలుసుకుని మా భూమి ఎట్లా అన్యాక్రాం తం చేస్తారని పలుమార్లు రెవిన్యూ వారిని సంప్రదించిన పేదవాడైన పాల సుబ్బారావు మాటను పట్టించుకోనందున వారి కుటుంబం బలి కావలసి వచ్చింది, ఈసంఘటనకు కారణమైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం ఈకార్యక్రమంలో తెదెపా రాష్ట్ర బి సి సెల్ ఉపాధ్యక్షులు కొయలాడ వెంకటేష్, తెదెపా రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అంగటి రాము, తెదెపా రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి బుద్ధ త్రినాథ్, విశాఖ పార్లమెంటు రెడ్డికి సాధికారత కన్వీనర్ బుచ్చ రామరెడ్డి, విశాఖ పార్లమెంటు రజక సాధికారత అధ్యక్షులు గురనాదరావు విశాఖ పార్లమెంటు నగరాల అధ్యక్షులు పద్మావతి విశాఖ పార్లమెంటరీ నగరాల సాధించిన సెక్రటరీ సతీష్, దక్షిణ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు మైలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభోగం అప్పన్న డోలోత్సవం...

సింహాచలం, మార్చి 25, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరమాలక్ష్మి నృశింహ స్వామి డోలోత్సవం (పెళ్ళి చూపులు) సోమవారం అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ప్రతి ఏటా పాల్గొణి పౌర్ణమి రోజు సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది కూడా ఆలయ ఈవో ఎస్ శ్రీనివాస్‌మూర్తి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిపించారు. తెల్లవారుజామున సింహాద్రినాథుడు ఉత్సవమూర్తి ప్రతినిధి గోవిందరాజు స్వామిని సర్వాభరణాలతో అందంగా అలంకరించారు. అనంతరం మెట్లు మార్గం ద్వారా కొండదిగువకు తీసుకు రాగా తొలిపావంచ వద్ద ఆలయ ఈవో ఎస్ శ్రీనివాసమూర్తి ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు పెద్దలు స్వామికి సాష్టాంగ నమస్కారం చేసి సాధరంగా గ్రామములోకి స్వాగతం పలికారు. అక్కడ నుంచి నేరుగా స్వామి తన సోదరి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు అమ్మవారిని దర్శించుకుని అనంతరం తన కుమార్తెను వివాహం చేసుకోవాల ని కోరగా అందుకు స్వామి ఆలోచించి నిర్ణయం చెబుతానని తిరిగి పుష్కరణి సత్రంకు చేరుకున్నారు. అక్కడ విశ్వక్సేన, ఆరాధన ఇతర పూజాది కార్యక్రమాలు పూర్తిచేశారు. స్థానాచార్యులు టీపీ రాజగోపాలాచార్యులు ఉత్సవ సారాంశం వివరించారు. భక్తులకు వడపప్పు పానకం పంపిణీ చేశారు. స్వామి వివాహం ఖరారు కాడంతో ఒకరిపై ఒకరు ఆనందంగా రంగులు చల్లుకున్నారు. బుగ్గన పెళ్లి బొట్టు తోస్వామి దర్శనం భక్తులుకు లభించగా భక్తులు పరవశించి పోయారుఅనంతరం గ్రామంలో స్వామి తిరువీధి, శోభాయాత్ర కార్యక్రమాలు వైభవంగా జరిపించారు తిరువీధి పూర్తికాగానే మరోసారి స్వామి తన సోదరి వద్దకు వెళ్లి వివాహానికి అంగీకరిస్తారు. ఈ ఉత్సవాన్ని ఆయల అర్చక వర్గాలు కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. తిరిగి స్వామి సింహగిరికి చేరుకున్నారు. ఉత్సవంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, దినేష్‌రాజు, ఎస్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఆలయ ఏఈవోలు ఆనంద కుమార్ పాలూరు నర్సింగరావు సిబ్బంది ఏర్పాట్లు చేసారు.

## కూటమి నాయకులతో శ్రీభరత్ ఆత్మీయ సమావేశం

7వ పేజీ తరువాయి..

రుణమాఫీల విషయంలో మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు అన్యాయం చేశారని కానీ ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనతికాలంలోనే డ్వాక్రా రుణమాఫీ చేశారనానరు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో వందశాతం హామీలు నెరవేర్చారన్నారు. వార్డులో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసకువస్తే తానే స్వయంగా మరలా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిష్కారిస్తానని ఎంవివి సూచించారు. తూర్పు నియోజకవర్గంలో ఏ విధమయిన అభివృద్ధి చేయలేదన్నారు. కార్యక్రమనంతరం కాలనీ వాసులు, గ్రామస్తులు ఎంవివికి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పూలమాలతో అభినందించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ అల్లంపల్లి రాజబాబు, నగర మహిళా అధ్యక్షురాలు కృప జ్యోతి ఇన్చార్జిలు డైరెక్టర్లు చైర్మన్లు మండల అధ్యక్షులు మండల ఇన్చార్జిలు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## హోళీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఎంవివి

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

హోళీ వేడుకల్లో భాగంగా సోమవారం విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ ఆడిపాడారు. యువతలో కలిసి చిందులేసి హోళీ అందరిజీవితాల్లోనూ వెలుగులు నింపాలని ఆకాంక్షించరు. ఎంవివి చేపట్టిన పాదయాత్ర సోమవారానికి 71వ రోజుకు చేరుకోగా జీవీఎంసీ 18వ వార్డులోని ఆయన ఇంటింటికీ తిరిగారు ఎంపీపీ కాలనీలోని గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ద్వారా జరిగిన మేలుతో పాటు జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలంతూ ప్రజలంతా వైసీపీకు మద్దతు తెలియజేసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారుకుల మతాలకతీతంగా సీఎం జగన్ అర్హులందరికీ సంక్షేమ పథకాలం దచేస్తున్నారని ఈ సారి కూడా అయన్నే సంక్షేమ పథకాలందజేస్తున్నారని ఈసారి కూడా ఆయన్నే ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలన్నారు. ఈకార్యక్రమంలో అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బీచ్‌లలో ఆలివ్‌రిడ్లే తాబేళ్ళ సంతానవృద్ధికి సంరక్షణ, పరిశుభ్రతా చర్యలు

7వ పేజీ తరువాయి..

వలస వచ్చి గుడ్లు పెట్టి వాటి సంతానాన్ని వృద్ధి చేసుకొని మరలా మే నెలలో వాటి పిల్లలతో సముద్రంలో చేరుకునే ప్రక్రియ ప్రతి సంవత్సరం విశాఖ బీచ్‌ల నందు జరుగుతుందని కమిషనర్ తెలిపారు. అంతరించిపోతున్న అరుదైన ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణకు జీవీఎంసీ రామకృష్ణ బీచ్ సాగర్‌నగర్ చేపల ఉప్పాడ పెదనాగయ్యపాలెం బీచ్‌ల నందు మెకానికల్ బీచ్ క్లీనింగ్ నకు బదులు మే నెల చివరి వరకు మాన్యువల్ పద్ధతిలో ఆయా బీచ్‌లను పారిశుధ్య కార్మికులచే పరిశుభ్రతా చర్యలు చేపడుతూ తాబేళ్ళ సంతాన ఉత్పత్తికి సంరక్షణ చర్యలను జీవీఎంసీ చేపట్టడం జరిగిందని కమిషనర్ తెలిపారు. కావున బీచ్ లలో సందర్శించే సందర్శకులు విహారయాత్రికులు వ్యర్థాలను బీచ్‌లలో పడవేయకుండా సమీపంలో గల డస్ట్ బిన్ లను ఉపయోగించాలని తాబేళ్ళ సంతాన ఉత్పత్తికి ఆటంక పరచరాదని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా హోలీ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 25 ప్రభాతవార్త

హోలీవేడుకలు సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. రంగులను చల్లుకుంటూ సందడి చేశారు మహిళలు, చిన్నారులు, యువతీ యు వకులు డాన్సు లు చేశారు. యువకులు ద్విచక్రవాహనాలపై వీధిలో కేరింతలు కొడుతూ రంగులు చల్లుతూ హోలీ శుభాకాంక్షలు తెలిపా రు. కొన్ని సంఘాలు, స్టార్ హోటల్స్ ఆధ్వర్య ంలో హోలీ నిర్వహించేందుకు అనువుగా ఏర్పా ట్లు చేశారు. విశాఖ బీచ్ రోడ్డులో యువతీ యువకులు తమ ఆనందంకు ఆకాశమే హద్దు అన్నాట్లు హోలీ ఆడారు. కోడి గుడ్లు సైతం హోలీ రంగులతో కలిపి ఒకరిపై ఒకరు విసురుకుంటూ ఆనందంగా గడిపారు. హోలీ ఆడిన తరువాత కొంతమంది యువత సముద్రస్నానంలు చేశారు. చెదురు మెదురు సంఘటనలు తప్పా హోలీ అంతా ఆనందంగా గడిపారు.

## కూటమి అభ్యర్థితో బూడి ఢీ?

7వ పేజీ తరువాయి..

వారికి అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేయడం, ప్రభుత్వం ఆదేశించిన గడప గడపకు కార్యక్రమం విజయవంతం చేయడంతో జగన్‌కు మరింత చేరువ అయ్యారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ఖరారుతోన్న తరుణంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్‌ను ప్రకటించడం విధితమే. ఆయనకి ధీటైన అభ్యర్థిని బరిలోకి దింపాలని వైసీపీ భావించి బూడి ముత్యాల నాయుడు సరైన అభ్యర్థిగా నమ్మి ఆయనను పిలిపించి వైసీపీ అధిష్టానం ఒప్పించినట్లు తెలుస్తుంది. అదే విధంగా తండ్రి బాటలో నడుస్తూ ప్రజా సేవలో అనునిత్యం శ్రమిస్తున్న బూడి తనయురాలు ఈర్లి అనురాధను మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం ఖరారు అయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా టీడీపీ వర్గ పోరు, కూటమి అభ్యర్థులుగా స్థానికేతరులకు సీట్లు కేటాయించడంతో అనకాపల్లి ఎంపీ, మాడుగుల ఎమ్మెల్యే స్థానాలు వైసీపీ సునాయాసంగా గెలవడం ఖాయంగానే కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విషయాన్ని పార్టీ వర్గాలు ఈ సారి, రెండు రోజుల్లో వైసీపీ అధిష్టానం ప్రకటించనుంది. తమ నాయకుడు బూడి పార్లమెంట్‌కు వెళ్లడం తమకు మరింత ఆనందం అని వైసీపీ వర్గాలో సరికొత్త జోష్ మొదలయ్యింది. కార్యకర్తలలో మరింత ఉత్సాహం పెరిగింది. మరో సారి అనకాపల్లి గడ్డ వైఎస్సార్‌సీపీ అడ్డాగా మారనుందని, వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థిగా బూడి గెలుపు తథ్యం అంటూ వైసీపీ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జనసేన పార్టీలో భారీగా చేరిన వైసీపీ కార్యకర్తలు

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

జనసేన పార్టీలో సోమవారం వైసీపీ కార్యకర్తలు భారీగా చేరారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ యాదవ్ క్యాంప్ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం 29వ, 30 వార్డుల నుంచి సారిపిల్లి దుర్గ ఎస్ హరికృష్ణ ఆధ్వర్యంలో సుమారు వంద మంది వైసీపీ కార్యకర్తలు ఉమ్మడి పార్టీల అభ్యర్థి జనసేన నేత వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారికి వంశీకృష్ణ యాదవ్ జనసేన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## అరకు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపి అభ్యర్థిగా కొత్తపల్లి గీత

**పేరు ఖరారుతోబిజెపి శ్రేణుల్లో నూతనోత్సాహం:గీత ఎంపిగా ఉన్న సమయంలో పార్లమెంట్‌లో ఎక్కువ ప్రశ్నలు అడిన ఎంపిగా ప్రశంసలు అందుకున్న గీత:ఉత్తమ పార్లమెంటరీయన్‌గా అవార్డు అందుకున్న కొత్తపల్లి గీత:ఎంపి అభ్యర్థిగా గీత పేరు ఖరారుతో ఎమ్మెల్యే అభ్యర్థుల్లో గెలుపుపై ధీమా:గీత సేవా కార్యక్రమాలపై ప్రధాని మోడీ సైతం ప్రశంసలు:**

పాడేరు, మార్చి25, ప్రభాతవార్త:

అరకు పార్లమెంట్ భారతీయజనతాపార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి(ఎన్డీఎ) అభ్యర్థిగా అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీత పేరు బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా పేరు ఖరారు చేస్తూ గీత పేరు ఖరారుచేయడంతో బిజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొనడమే కాకుండా బిజెపి అధిష్టాణం తీసుకున్న నిర్ణయంపై అరకు పార్లమెంట్ నియోకవర్గ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో మాజీ ఎంపి గీతకు తెలియని నాయకులు, ప్రజా ప్రతినిధులంటూ ఎవరూ లేరు. అన్ని పార్టీల నాయకులతో సత్సంబందాలు కలిగి ఉన్న గీతకు అరకు ఎన్డీఒ ఎంపి అభ్యర్థిగా టిక్కెట్ ఖరారు కావడంతో ప్రత్యర్థుల్లో సైతం కొంత గుబులు పుట్టింది. ఆర్థిక బలం, ప్రజా బలం ఉన్న గీతను ఏ పార్టీ కూడా తక్కువ అంచనా వేయడానికి వీలులేదంటూ పలువురు గుసగుసలాడుకుంటున్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగు దేశం పార్టీకి అరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా సివేరి దొన్నుదొర, రంపచోడవరం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మిరియాలశిరీష, పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా బోనెల విజయ్, సాలూరు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థిగా తొయ్యాకజగదీశ్వరి కేటాయించగా పాడేరు బిజెపికి, పాలకొండ జనసేన పార్టీలకు కేటాయించనున్నారు. అధికారికంగా ఈ రెండు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అయితే అరకు పార్లమెంట్ ఎన్డీఎ అభ్యర్థిగా కొత్తపల్లి గీత పేరు ఖరారు చేయడంతో ఈమె పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులు కొత్తపల్లి గీత సారధ్యంతో విజయం సాధిస్తామంటూ ధీమాతో ఉన్నారు.

### సేవా కార్యక్రమాల్లో అందరి ప్రశంసలు అందుకున్న కొత్తపల్లి గీత:-

కొత్తపల్లి గీత చేపట్టిన పలు సేవాకార్యక్రమాలు పలువురితో అందరి ప్రశంపలు పొందుతూ వచ్చారు. ట్రైబల్ హెల్త్ యాక్షన్ సొసైటీ, గీతాస్ జనరల్ ఎన్వీల్‌మెంట్ ఎడ్యూకేషన్, బ్యాంక్ మేనేజర్, తూర్పుగోదావరి, విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో గిరిజనులకు విద్యాప్రమాణాలు కోసం పలు కార్యక్రమాలు, ఉచిత వైద్యశిబిరాలు, మందులు ఉచితంగా పంపిణీ కార్యక్రమాలు, అరకు ఎంపిగా పలు కేంద్ర ప్రభుత్వ కమిటీల్లో నియామకాలతో ఆయా కమిటీల్లో యాక్టీవ్‌గా ఉండటం, 2014 నుంచి 2017 వరకూఅరకుకాఫీ ప్రమోటింగ్ చేస్తూ ఆర్గానిక్ కాఫీ సాగులో అరకు కాఫీకి గోల్డ్ మెడల్ సాదించడం, ప్రస్తుతం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కొత్తపల్లి గీత పదవిలో కొనసాగుతున్నారు. వికసిత్, సంకల్ప యాత్ర అవగాహన సదస్సులు నిర్వహించారు. స్వచ్ఛభారత్ చైతన్య కార్యక్రమాలు, దీంతో ప్రధాని మోడీ సైతం గీత సేవలను ప్రశంసించడం ఇలా పలు కార్యక్రమాలు చేస్తూ మాజీ ఎంపి గీత బిజెపి అగ్ర నాయకులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఈ సార్వత్రిక ఎన్నికలను బిజెపి ఎన్డీఎ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో అరకు ఎన్డీఎ అభ్యర్థిగా కొత్తపల్లి గీతను ఎంపిక చేసినట్టు తెలుసో ్తంది. అరకు ఎంపి అభ్యర్థిగా గీత పేరు ఖరారు కావడంతో ఈమె అభ్యర్థిత్వాన్ని బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నారు.


### ఉత్తమ పార్లమెంటీయన్‌గా అవార్డు ప్రశంసలు అందుకున్న కొత్తపల్లి గీత:-

2014 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి సుమారు 92 వేల మెజార్టీతో అరకు ఎంపిగా కొత్తపల్లి గీత విజయం సాధించారు. ఎంపిగా గెలిచిన తర్వాత 16వ లోకసభలో గీత అడుగుపెట్టి గిరిజన ప్రాంతాల్లో నెలకొని ఉన్నసమస్యలపై తరుచూ పార్లమెంట్‌లో ప్రశ్నలు అడుగుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి పరిష్కార మార్గం చూపారు. అలాగే కొత్తపల్లి గీ పార్లమెంట్‌లో రాష్ట్ర ఎంపిలతో పోల్చుకుంటే 76 శాతం, దేశంలో ఉన్నఎంపిలతో పోల్చుకుంటే 80 శాతం పార్లమెంట్ సమావేశాల్లో హాజరై అందరినీ ఆకర్షించారు. ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్‌లో ఎంపి గీత 252 ప్రశ్నలు, జాతీయ స్థాయిలో 293 ప్రశ్నలు పార్లమెంట్‌లో అడిగి అందరి మన్ననలు పొందటమే కాకుండా సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ దృష్టిలో ఎంపి గీత పడ్డారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయిలో 39.3, దేశస్థాయిలో 67.1 శాతం డిబేట్‌లలో ఎంపి గీత పాల్గొని అందరినీ ఆకర్షంచారు. పార్లమెంట్ సమావేశాలకు గైర్హాజరుకాకుండా తరుచూ గిరిజన ప్రాంతంలో నెలకొని ఉన్న మేజర్ సమస్యలపై ప్రస్తావిస్తూ కమిట్ మెంట్ ఉన్న మహిళా ఎంపిగా పేరు తెచ్చుకున్నారు. గిరిజన ప్రాంత సమస్యలుపై చర్చిస్తూ వచ్చారు. దీంతో ఉత్తమ పార్లమెంట్ సభ్యురాలుగా అవార్డును కూడా ఎంపి గీత అందుకున్నారు. అంతేకాకుండా మాజీ ఎంపి కొత్తపల్లి గీత పనితనాన్ని ఆమె చేపడుతున్న సేవా కార్యక్రమాలను స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసిస్తూ గీత డిల్లీలో ఏ సందర్భంగా కనిపించినా ప్రధానిని కలవడానికి గీత వెళ్లినా మోడీ గీత పేరుతోనే పిలుస్తారు. గీతకు బిజెపి అగ్ర నేతలతో ఉన్న సత్సంబాలు ఉండటంతో కొత్తపల్లి గీతకు ఈ సార్వత్రిక ఎన్నికల్లో అరకు పార్లమెంట్ ఎన్డీఎ అభ్యర్థిగా పేరు ఖరారు చేయడంతో ప్రధాని మోడీ మొగ్గు చూపారు. అరకు పార్లమెంట్ ఎన్నికల్లో కొత్తపల్లి గీత విజయం సాదిస్తే మళ్లీ కేంద్రంలో ఎన్డీఎ ప్రభుత్వం ఏర్పాడితే అరకు ఎంపిగా కొత్తపల్లి గీత విజయంసాదిస్తే ఖచ్చితంగా కొత్తపల్లి గీతను కేంద్ర మంత్రి వర్గంలో తీసుకోవడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే చెప్పాలి. ఏదిఏమైనా అరకు పార్లమెంట్ ఎన్డీఎ అభ్యర్థిగా కొత్తపల్లి గీత బరిలోదిగటంతో బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం..

## సంక్షేమ పాలనకు నాంది పలుకుదాం

**దారకొండ, సీలేరు, పంచాయితీలలో పర్యటించినా పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవిఆర్ -ముఖ్యఅతిథులుగా హాజరైన పాడేరు నియోజకవర్గ పరిశీలకులు కాకర్ల శ్రీకాంత్ రాజు, పీలా వెంకటలక్ష్మి**



గూడెంకొత్తవీధి, మార్చి, 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో అమూల్యమైన పాలన సాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సి న అవసరం ఉందని పాడేరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. సోమవారం దారకొండ, సీలేరు పంచాయితీ సీలేరు చింతపల్లి క్యాంప్, పార్వతి నగర్, దుర్గావీధి, ధుప్పుల వాడ, పేట్రాయి, పెద గంగవరం, చినగంగావరం, ధారకొండ, గంగవరం కోలనీ, గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాడేరు నియోజకవర్గ పరిశీలకులు కాకర్ల శ్రీకాంత్ రాజు, పీల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మంచి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పూర్తిస్థాయిలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మన మారుమూల గ్రామాలు సైతం ఎన్నో ఏళ్లుగా నోచుకొని అభివృద్ధి ఈ మూడేళ్లలో రోడ్డు మంచినీటి సౌకర్యం కల్పించిన ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే రాష్ట్రం అభివృద్ధి పథం లో ముందుకు నడవాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసే బాధ్యత మనమందరం తీసు కోవాలని ప్రజలకు కోరారు. ప్రజల ఆశీర్వాదం నిండుగా అందించి అమూల్యమైన పాలనకు నాంది పలికే దిశగా సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అఖండ విజయం దిశగా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు, జీకేవీధి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు లోత దేముడు, సప్పగెడ్డ ఆనంద్, ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, స్థానిక సర్పంచ్ పాంగి దుర్గో, నడిగట్ల రాజు, రాములమ్మలి ఎంపీటీసీలు మాడి రామన్న, పసుపులేటి నాగమణి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పి.బుజ్జీ, పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్, లి సర్పంచుల పోరం అధ్యక్షులు కుందేరి రామక్రిష్ణ, ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి కూడ సురేశ్ కుమార్, జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ వి.త్రిమూర్తులు, పెదవలసా సర్పంచ్ వంశీ క్రిష్ణ, సీనియర్ నాయకులు కొర్ర చిన్నారావు, కంకిపాటి నారాయణ, చిట్టపులి గోపాల రావు, నాయకులు కొర్ర బలరాం, జికెవీధి మండల సోషల్ మీడియా కన్వీనర్ అరికట్ల అంజీ, బుజ్జీ, సచివాలయం కన్వీనర్లు కంకి పాటి ప్రసాద్, స్వర్ణలత, క్రిష్ణ మూర్తి, నాయకులు చందు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ప్రసాదం పంపిణీ..



నక్కపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

మండలంలోని విద్యుత్ కార్మికులు ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా సోమవారం జరిగిన పౌర్ణమి సందర్భంగా వచ్చే భక్తుల కోసం పెద్దఎత్తున ప్రసాదం పంపిణీ చేశారు. కార్మికులు ఎవరికి వారే ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## వేడుకగా స్వామివారి చక్రస్నానం





నక్కపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామివారి చక్రస్నానం కన్నుల పండువగా జరిగింది. ముందుగా ఉభయదేవేరులతో కూడిన కళ్యాణ వేంకటేశ్వరుడిని రాజాధిరాజ వాహనంపై అలంకరించి మాడవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఇక్కడికి నాలుగు కిలోమీటర్లు దూరంలో వున్న రాజయ్యపేట సముద్రతీరానికి స్వామివారిని తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాజయ్య పేట తీరంలో సుదర్శన పెరుమాళ్ ఉత్సవమూర్తికి సముద్రజలాలతో చక్రస్నానం చేయించారు. ఈ సమయంలో భక్తులు ఎంతో భక్తి పారవశ్యంతో మునిగిపోయారు.

## వేంపాడులో శంఖారావం..



నక్కపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో శంఖారావం కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు అయి నంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, ఎంపీటీసీ కుంచే మధు, పల్ల నాగరాజు తదితరులు ఆధ్వర్యంలో బూత్ 178,179,180, 181 కళ్లేపల్లి వరహాలరాజు (బుజ్జి) కంద్రకోట చిన్నప్పన్న (చిన్ని) దారాబాల నరసింహమూర్తి. సబ్బు రాజు, కమీడి, వెంకటరమణ, పల్ల చిన్ననాగరాజు, కొల్లి అప్పారావు జనసేన నాయకులు మిరియాలు అప్పారావు (శివాజీ) కొనా సాయి, మామిడి అప్పారావు, దేవర శ్రీను, కొర్ర నాగేశ్వరావు శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించి టిడిపి మేనిఫెస్టోను ఇంటింటికి వివరించారు.

## జగనన్నను మళ్ళీ సీఎమ్ చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే అభ్యర్థి భరత్



అనకాపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

వైసీపీ అధినేత జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష్యం అని వైసీపీ అభ్యర్థి మలసాల భరత్ అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా అనకాపల్లి మండలంలో గల కొండుపాలెం, చేనుల అగ్రహారం గ్రామాలలో ఆయన గడపగడపకు వెల్లి రానున్న రోజుల్లో జరగబోయే ఎలక్షన్లలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రానున్న రోజుల్లో ఇంకా మంచి జరగాలనుకుంటే ఆయనను సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి పలక రవి, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద్, సింహాచలం బోర్డ్ డైరెక్టర్ పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు మర్రిపల్లి శోభ, నీలకంఠ సంతోషి లక్ష్మి, కో-ఆప్షన్ సభ్యులు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులతో ఆటలాడుతున్న రైల్వే శాఖ

### లోక్ సత్తాపార్టీ రాష్ట అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి



అనకాపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ప్రధాన కేంద్రం నుండి ప్రతిరోజూ ఉదయం విశాఖపట్నం వెల్లి వచ్చే సుమారు ఐదు వేల మంది రైల్వే ప్రయాణికులకు సమయానికి రైళ్ళు లేక తగిన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవ డానికి రైల్వే అధికారులకు సమయం లేదని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆరోపించారు. సోమవారం అనకాపల్లి పార్టీ కార్యాలయంలో రైల్వే డిఆర్ఎమ్, జీఎంకి రాసిన లేఖను విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రోజు అనకాపల్లి నుండి ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, చిల్లర వర్తకులు, సాధారణ ప్రయాణికులు విశాఖపట్నం వెళ్ళి రావడానికి పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ రైల్వే డిఆర్ఎమ్, జీఎంలకు లేఖ రాసానని తెలిపారు. గడచిన రెండు నెలలుగా గుంటూరు, రాయగడ, మచిలీపట్నం, ఎక్స్ప్రెస్ లు, విశాఖపట్నం కాకినాడ పోర్ట్ ఎక్స్ప్రెస్ క్యాన్సిల్ చేసారని, నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌ని అనకాపల్లిలో ఆపరని, కాచిగూడ ట్రైన్‌లో ఎవ్వరిని ఎక్కనివ్వరని, విశాఖపట్నం -రాజమండ్రి ఎప్పుడూ లేటేనని చాలా ట్రైన్లకు ఉన్న జనరల్ బోగీలు తగ్గించేసారని, రైల్వే ప్రయాణికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని భీశెట్టి అన్నార. పేరుకే అనకాపల్లిని జిల్లాగా ప్రకటించినా జిల్లా కి సరిపోయే మౌలిక సదుపాయాలు లేవని, రైల్వే స్టేషన్ పరిస్థితి మరీ దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. రైల్వే అధికారులు వెంటనే ప్రయాణికుల సమస్యలపై స్పందించకపోతే సమస్య ను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు. కొలసాని రమణ, అన్నం వెంకటరావు, కనుబుడ్డి నరసింగరావు పాల్గొన్నారు.

## పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ



గాజువాక, మార్చి 25, ప్రభాతవార్త

గాజువాక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 316ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.అధికారి గోపాలరావు గాజువాక క్లబ్‌ను అధికారిక పర్యటన సందర్భంగా ఆదివారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.ఎ.గోపాలరావుకు క్లబ్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన సమక్షంలో గాజువాక అమరావతి పార్క్‌లో మొక్కలు నాటడం, పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. డిజైర్ సొసైటీలో పిల్లలకు పండ్లు, ట్రూత్ చారిటబుల్ ట్రస్ట్‌లో అనాధ పిల్లలకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. లయన్ మెంబర్లు ఆలపాటి సుబ్బారావు, నాగభూషణరావు, అచ్యుతరావు, నున్నా శ్రీనువాసరావు జె.వీరయ్య చిక్కా సత్యనారాయణ, సత్యాల కోటేశ్వర రావు, చదలవాడ జగదీష్, బలివాడ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా..

**విశాఖ పోర్టు స్టేడియంలో వాకర్స్‌తో కెకె రాజు**

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో నన్ను ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు. సోమవారం ఈమేరకు అక్కయ్యపాలెం లో గలపోర్టు స్టేడియంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్ రాజు తో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కర్ని ఆప్యాయంగా పలకరించి వచ్చే ఎన్నికల్లో నన్ను ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఇప్పటికే విశాఖ ఉత్తర నియోజకవర్గం లో సీతమ్మధార నుండియాదవవాడ వరకు గల గెడ్డపక్షణ రోడ్డును విస్తరణ అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్డు కూడా విస్తరణ పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. పోర్టు సిఎస్‌ఆర్ నిధులు సుమారు 34కోట్ల 75లక్షలు రూపాయలు రాబట్టి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో ఇప్పటికే ఇనార్బిట్ మాల్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అక్కడే ఐటి టవర్ కూడా తద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేటి కాశీ విశ్వనాథ్ ఆనంద్ సింగ్ దేవుడు బాబు మాస్టర్ బులుసు జగదీష్ 14నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఇతర పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## 3వ వార్డులో అవంతి ప్రచారం



విశాఖపట్నం, మార్చి 25 ప్రభాతవార్త

ఓ నాయక కార్యకర్త జగనన్నకు తోడుగా - జనహితమే మనదని భీమిలిలో గెలిపించి మళ్ళీ జెండా ఎగరేద్దాం అని అవంతి శ్రీనివాస్ అన్నారు. భీమిలి నియోజకవర్గంలో 3వ వార్డులో గల ఎగువ పేటలో సోమవారం విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతూ ఫ్యాన్ గుర్తు పై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 8వ రోజు ఎన్నికల ప్రచారం సభ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో అనంతవరం 3వ వార్డు ఎగువ పేటలో ఘనంగా నిర్వహించారు. 8వ రోజు ఎన్నికల ప్రచార కార్యక్రమం కి వచ్చిన అవంతి అడుగడుగునా 3 వార్డు ఎగువ పేట ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తీన్‌మార్ మోతలతో జై జగన్ జైఅవంతి రావాల జగన్ కావాలి అవంతి అంటూ నినాదాలతో హోరెత్తిస్తూ మంగళహారతులతో సాదరస్వాగతం పలికారు. ప్రచారం లో భాగంగా అవంతి 3వ వార్డు ఎగువపేట దారిపొడుగునా ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఫ్యాన్ గుర్తు పై ఓటేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని అవంతి అభ్యర్థించారు. అనంతరం అవంతి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనకు వైసీపీ ప్రభుత్వంలో జగనన్న అందించిన పాలనకు మధ్య వ్యత్యాసం ప్రజలైన మీకేజాగా తెలుసునని గత ప్రభుత్వాల పాలన మాదిరిగా వైసీపీ పాలనలో లంచాలు లేవని దళారీ వ్యవస్థలేదని ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లేదని నాయకులు పథకాలు అమలు కానీ యకుండా అడ్డుకునే పరిస్థితి లేదని అర్హత ఉంటేచాలు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అక్కడ కూర్చొని బటన్‌నొక్కితే నేరుగా ప్రజలఖాతాలలో కే డబ్బులు జమ అవుతున్నాయని చెప్పారు. తెల్ల కోడి కూయక ముందే మీ గడప దగ్గర కు వాలంటీర్లు వచ్చి తలుపు తట్టి అందించిన సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి తిరిగి జగనన్న వస్తేనే మీకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనతోపాటు మరింత సుపరిపాలన అందించడం జరుగుతుందని తెలియజేశారు. లేదంటే గతంలో మాదిరిగా కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లంచాలు ఇవ్వడం ఇలా ప్రతిది నరకం చూడటమే కనుక మీకు అన్నం పెట్టే వారు కావాలో సున్నం పెట్టేవారు కావాలో మీకు మీరుగా ఆలోచింకుకొని భీమిలీ లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను మూడసారి ముచ్చటగా గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారం సభలో 2,3 వార్డు వైసీపీ శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ కార్యాలయంలో హోలీ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ కార్యాలయంలో యువజన విభాగం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొని ఒకరికొకరు రంగులు చల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్ రాజు వైసీపీ నాయకులు కిరణ్ రాజు నీలి రవి, అంబటి శైలేష్, బొట్టా రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబికా అమ్మవారి వార్షిక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కెకె రాజు

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

సోమవారం శుద్ధ పౌర్ణమి సందర్భంగా జై భారత్ నగర్ బర్మా క్యాంప్ శ్రీ నూకాంభికా అమ్మవారి వార్షిక మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని వారి చేతుల మీదుగా శ్రీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకం చేసి ప్రత్యేక పూజలు, అమ్మవారిని దర్శించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, జై భరత్ నగర్ గ్రామ అధ్యక్షులు బొగ్గు శ్రీను, వసంతల అప్పారావు, కర్రి రామారెడ్డి అబంటి శైలేష్, కళ్యాణశ్రీను, రాజాన గంగరాజు, హేమంత్ పద్మా అప్పారావు, సబ్బవరపు శ్రీను, చిన్న, గణేష్ ముక్క రమణ, శంకర్ కంటిపిల్లి శ్రీను, ఈశ్వరరావు, రామారెడ్డి, శ్రీరామ్ జాగర పు అప్పారావు, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.







## సమిష్టిగా పనిచేసి ఘన విజయం సాధిద్దాం..

**టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జి పిలుపు**

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

సమిష్టిగా పోరాడుదాం విజయం సాధింద్దాం అని తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి గండి బాబ్జి అన్నారు సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన వంశీతో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బాబ్జి మాట్లాడుతూ మనం సమిష్టిగా సమన్వయంతో పని చేసి ఘన విజయం సాధించడానికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసి జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంవివి

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

జీవీఎంసీ 13వ వార్డు పరిధి శివాజీనగర్ స్థానిక నూర్ భాష ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పార్లమెంటు సభ్యులు తూర్పు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈమేరకు సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్లో ముస్లిం లకు వివిధ రకాల ఆహార పదార్ధాలను వారి చేతుల మీదుగా అందజేశారురంజాన్ ఉపవాస దీక్షలు పురస్కరించుకొని ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇఫ్టార్ విందులో చుట్టూ ప్రక్కల మస్జీద్‌ల నుండి పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కెల్లా సత్యనారాయణ 13వ వార్డు సీనియర్ నాయకులు, మహిళలు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.







## అల్లా ఆశీస్సులు అందరికి ఉండాలన్న అవంతి

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముత్తంశెట్టి**

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం చినబజార్‌లో సోమవారం రాష్ట్ర మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొనా ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా ఆశీస్సులు అందరికి మెండుగా వుండాలని కోరారు. ఈకార్యక్రమంలో స్టేట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాదీర్ భాషా స్టేట్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఫరూఖ్, 53వ వార్డు కార్పొరేటర్ వరఖత్ అలీ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ముస్తఫా బషీర్ సైనూ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరి సంక్షేమ సేవా సమితి ఆత్మీయ సమావేశం

**బిఆర్ ఆంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు పేడాడ**



విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని న్యూకాలనీలో శ్రీ గౌరిసంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు బుద్ధ శివాజీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా సంఘ నాయకులు విశాఖ ఎంపీ అభ్యర్థి డా. బొత్స ఝాన్సికి ఆడారి ఆనంద్‌కుమార్‌కి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజుకి పోటీచేస్తునందుకు వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ మద్దతును తెలియజేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు పిలా ఉపారాణి, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమా, కార్పొరేటర్లు సంఘం నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వందేభారత్‌ను పూరి వరకు పొడగించాలి

విశాఖపట్నం, మార్చి 25 ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మికంతో ఏర్పాటు చేసిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ను పూరి వరకు పొడిగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశర్ల ప్రసాద్ కోరారు. ఒకప్పుడు కళింగ రాజ్యంలో నివసించే విశాఖవాసులు పూరిజగన్నాధస్వామి దర్శనానికి వెళ్లడం ఒక యాత్రగా భావించేవారు. ఎంతో నమ్మకంతో ఉండే ఆ యాత్ర కొనసాగించడానికి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుండి పూరి వరకు నడిపితే ఇక్కడి ప్రజలందరూ ఎంతగానో సంతోషిస్తారని ఆయన తెలిపారు.

## ఘనంగా పైడి తల్లమ్మ పండుగ మహోత్సవాలు

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త



సోమవారం 56వ వార్డులోని రామ్మూర్తి పంతులపేటలో జరిగిన పైడితల్లమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స జాన్సీ, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు బాల గురువులు, వైఎస్ఆర్సిపి సీపీ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమాకుమారి, వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం కో-అబ్జర్వర్ పేడాడ రమణ కుమారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి ఘటాలను ఎత్తుకొని ఊరేగింపుగా భక్తులతో కలిసి వెళ్లారు. జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ముందుగా వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల నర్సింగరావు, వార్డ్ అధ్యక్షులు ఆడారి శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ దేవతల సాక్షిగా అండగా ఉంటా.. ఆశీర్వదించండి..

**శ్రీకృష్ణాపురంలో పక్కా గృహాల కల్పనకు కృషి చేస్తా -13వ వార్డు మా బూత్ సిద్ధం సభలో పాల్గొన్న ఎంవివి**

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త


తూర్పు నియోజకవర్గంలో మేము సిద్ధం మా బూత్లు సిద్ధం సభ కార్యక్రమం స్థానిక జీవీఎంసీ 13వ వార్డు శ్రీకృష్ణాపురంలో సోమవారం జరిగింది. ఈకార్యక్రమానికి విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ ఈసందర్భంగా సభను ఉద్దేశించి ఎంవివి మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం స్థానిక శ్రీకృష్ణపురం లోఎన్నో ఏళ్ల నుంచి ఉన్న మౌలిక సమస్యలను పక్కా గృహకల్పనకు రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మరలా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పక్క గృహ నిర్మాణానికి దోహదపడుతునన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. డ్వాక్రా రుణమాఫీ ల విషయంలో మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు అన్యాయం చేశారని కానీ ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనతికాలంలోనే డ్వాక్రా రుణమాఫీ చేశారనానరు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో వందశాతం హామీలు నెరవేర్చారన్నారు. వార్డులో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసకువస్తే తానే స్వయంగా మరలా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిష్కారిస్తానని ఎంవివి సూచించారు. తూర్పు నియోజకవర్గంలో ఏ విధమయిన అభివృద్ధి చేయలేదన్నారు. కార్యక్రమనంతరం కాలనీ వాసులు, గ్రామస్తులు ఎంవివికి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పూలమాలతో అభినందించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ అల్లంపల్లి రాజబాబు, నగర మహిళా అధ్యక్షురాలు కృప జ్యోతి ఇన్చార్జిలు డైరెక్టర్లు చైర్మన్లు మండల అధ్యక్షులు మండల ఇన్చార్జిలు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## జూ పార్కులో జిరాఫీ మృతి..

**వరుస మరణాలతో జంతు ప్రేమికులు ఆందోళన**

ఆరిలోవ, మార్చి 25, ప్రభాతవార్త



విశాఖ ఇందిరా గాంధీ జూలాజికల్ పార్కులో సోమవారం మరో జంతువు మృత్యువాత పడింది. గత కొంత కాలంగా జూలో జంతువులు మృత్యువాత పడుతున్నాయి. వీటిపై అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ జూ అధికారులు మాత్రం వాటినంటిని ఖండిస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి బేకాన్ అనే పిలువబడే 12 సంవత్సరాల వయస్సుగల మగ జిరాఫీ మరణించింది. మూడేళ్ళ క్రితం మలేషియా జూ నుండి విశాఖ జూ పార్కుకు సెంట్రల్ అథారిటీ అనుమతితో రెండు జిరాఫీలు తీసుకువచ్చారు. జూ పార్కుకు వచ్చిన సందర్శకులను ఈ జత జీరాఫీలు ఎంతగానో ఆకర్షిస్తూ ఉండేవి. గత ఏడాది 'మే' అనే ముద్దుగా పిలువబడే ఆడ జిరాఫీ గుండె సంబంధిత వ్యాధితో మృతిచెందినట్లు క్యూరేటర్ తెలిపారు. ఒంటరిగా మిగిలిన మగ జిరాఫీకి గత కొంత కాలంగా చికిత్స అందిస్తున్నామని, జిరాఫీ చికిత్స కోసం చాలా మంది జాతీయ.. అంతర్జాతీయ నిపుణులైన వైల్డ్ లైఫ్ వెటర్నరీ వైద్యులను కూడా సంప్రదించామని,ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, రెండు నెలల నుంచి జిరాఫీ శారీరక స్థితి క్షీణించడం కారణంగా మృతిచెందినట్లు క్యూరేటర్ నందనీ సలేరియా తెలిపారు. జంతు ప్రేమికులు ఆందోళన.. వరుసగా జూలో జరుగుతున్న జంతువుల మరణాలపై జంతు ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జూలో ఓ జీబ్రా, చింపాంజీలు,పెద్ద పులులు, సింహాలు, గత ఏడాది ఆడ జిరాఫీ, ఇప్పుడు మరో జిరాఫీ మృతిచెందడంతో జూ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే జూతో జంతువులు మృత్యువాత పడుతున్నట్లు జంతు ప్రేమికులు, సందర్శకులు, పర్యావరణవేత్తలు ఆరోపిస్తున్నారు. జూ అధికారులు ఇప్పటికైనా స్పందించి జంతువుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల ఆలయ ప్రారంభోత్సవం



విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం దుప్పుతూరు గ్రామంలో గ్రామ పెద్దలు నూతనంగా నిర్మించిన శ్రీ



సీతారాముల ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ(తేజ) ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే, తేజకి వేద మంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణమంతా శ్రీ రామ నామ పఠనంతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో అచ్చుతాపుంర యలమంచిలి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపైడిమాంబ అమ్మవారి నవరాత్రి మహోత్సవంలో తొలేళ్ల సంబరాలు

విశాఖపట్నం, మార్చి 25, ప్రభాతవార్త



శ్రీ గౌరీ సేవా సంఘం రామ్మూర్తి పంతులుపేట వారి ఆధ్వర్యంలో శ్రీ పైడిమాంబ అమ్మవారి నవరాత్రి మహోత్సవములు సందర్భంగా ప్రధాన పండు గను పురస్కరించుకోని సోమవారం సాయంత్రం వేలాదిమంది భక్తులతో గొల్లలపాలెం శ్రీ బంగారమ్మ గుడి వద్ద నుంచి ఉత్సవం ప్రారంభమై ఆర్ పి పేట శ్రీపైడిమాంబ అమ్మవారి ఆలయం వరకు తోళేళ్ల సంబరంలో విశాఖ పశ్చిమ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు ప్రతి సంవత్సరం లాగే అమ్మవారి ఘటాన్ని ఎత్తుకొని ప్రారంభించి భక్తులతో పాటు ప్రారంభం నుంచి చివరి వరకు నడిచారు. వారితో పాటు 56వ వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఎం ఒక్కటే

### సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్




వి.ఆర్.పురం, మార్చి 25, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల పక్షాన మొదటి నుండి పోరాడుతుంది. పోరాడేది సిపిఎం ఒక్క టేనని, ఆ పార్టీ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో, సిపిఎం నేత పులిసంతోష్‌కుమార్ అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పాల్గొని మాట్లాడారు. వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక నాలుగు ముంపు మండలల్లోని పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలనే ఆలోచన వైసిపి, టిడిపిలకు లేదన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీలకు నిర్వాసితులు ఓట్లు వేస్తే, ఆ తరువాత వారు మరొక్కసారి నిర్వాసితులను నిలువునా ముంచుతారని కిరణ్ ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల గొంతు అసెంబ్లీలో వినిపించాలంటే, సిపిఎం ప్రజా ప్రతినిధి అసెంబ్లీలో ఉండాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సిపిఎం రంప చోడవరం అసెంబ్లీ అభ్యర్థి లోతా రామారావు మాట్లాడారు. వైసిపి, టిడిపి నాయకులు డబ్బుతో గెలుస్తు, గెలిచిన తరువాత డబ్బు కోసమే పని చేస్తున్నారని విమర్శించారు. రంపచోడవరం 7మండలాల్లో జరగని అభివృద్ధి, రాష్ట్ర విభజనకు ముందు భద్రాచలం నియోజక వర్గంలో ఉన్న ముంపు మండలాల్లో జరిగింద న్నారు. ఇంతకాలం చింతూరులో ఉన్న ఆశ్రమ పాఠశాలలు రంపచోడవరం డివిజన్‌లో లేవన్న విష యాన్ని నియోజకవర్గ ప్రజలు తెలుసుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజక వర్గమైన భద్రాచలం పట్టణంలో ఉన్న బస్‌స్టాండ్‌లు, ఆసుపత్రులు, విద్యాలయాలు, అదే అసెంబ్లీ నియోజక వర్గమైన రంపచోడవరంలో ఎక్కడ ఉన్నాయని లోతా రామారావు ప్రశ్నించారు. భద్రాచలం నియోజక వర్గంలో, సిపిఎం అభ్యర్థులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యల ఏలుబడిలో చింతూరు మండలంలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వ కార్యా లయాల నిర్మాణాలు, అదే నియోజక వర్గ మైన రంపచోడవరంలో ఎక్కడ ఎక్కడన్నారు. నియోజక వర్గ ప్రజలు సిపిఎం అభ్యర్థుల గెలుపుతో జరిగే అభివృద్ధిని గుర్తించాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ మాట్లాడరు. సిపిఎం ప్రజా ప్రతినిధులు మాత్రమే ప్రజా సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తారని పునరుద్ఘటించారు. కార్యక్రమంలో ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు కుంజా నాగిరెడ్డి, వడ్లాది రమేష్, తోడం రాజు, ఖాదర్, కొండారెడ్డి, గుండిపుడి లక్ష్మణరావు, ఎటపాక మండల నాయకులు మిరప అజయ్, కాంతారావు, తాతబాబు, వాళ్ల కృష్ణారెడ్డి, సోడి మల్లయ్య, కటకాల సరోజిని, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతం గర్ల్స్ హాస్టల్లో హోలీ పండుగ వేడుకలు

మాధవధార, మార్చి 25, ప్రభాతవార్త



స్థానిక సీతం గర్ల్స్ హాస్టల్లో హోలీ పండుగ వేడుకను ఘనంగా నిర్వహించారు. హోలీ హై! రంగుల పండుగ, (హోలీ) అత్యంత శక్తివంతమైన హిందూ పండుగలలో ఒకటి, భారతదేశం అంతటా గొప్ప ఉత్సాహంతో, ఆనందంతో జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ మజ్జి శశి భూషణ్‌రావు, ప్రిన్సిపాల్ డి.వి.రామ మూర్తి, చీఫ్ వార్డెన్ కెప్టెన్ మీసాల సత్యవేణి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్య అతిథులైన శశి భూషణ్ హోలీ పండుగను ఎందుకు జరుపుకుంటారో తెలియజేస్తు ఫాల్గుణ మాసము పూర్ణిమ నాడు దేశవ్యాప్తంగా హోలీ పండుగను అత్యంత ఘనంగా పిల్లలు, పెద్దలు అందరూ కలసి జరుపుకుంటాం అంటూ, ఈ పండుగ వసంత ఋతువు ఆగమనాన్ని సంకేతిస్తుంది కావున మన తెలుగువారు దీనిని వసంతోత్సవంగా జరుపుకుంటామని హోలీ పండుగ రంగుల పండుగ ఈ రోజున కట్టెలు, పిడకలు, దుంగలను పోగు జేసి తెల్లవారు ఝామునే మంటను వేస్తారు. ఈ ఆచారికి మూలం హిరణ్యకశపుని చెల్లలైన హోళికా దహనముతో ప్రారంభమైనదని ప్రతీతి. దీనినే కాముని పూర్ణిమగా వర్ణిస్తారు. హోలీ ముందు రోజున కాముని దహనం జరిగిందనీ పూర్ణిమ నాడు రతీ దేవి ప్రార్ధనను మన్నించిన ఈశ్వరుడు, ఆమెకు మాత్రమే మన్మధుడు కనిపించునట్లు దీవించి అతనికి తిరిగి జీవితం ప్రసాదించి నట్లు ప్రమాణం. ఈ దినమునే బాలకృష్ణుని ఉయ్యాలలో వేసినారని బెంగాలి రాష్ట్రములో వారు భావిస్తారు కావున ఈ రోజుని వారు డోలికోత్సవంగా జరుపుకుంటారు అంటూ ప్రసంగించారు. ప్రిన్సిప్ డి.వి.రామమూర్తి తమదైన శైలిలో యువతకు మంచి సందేశం అందచేశారు. ఆయన నేటి యువత హోలీ సందర్భంగా మూగ జీవులపైన రంగులు వేయడం వంటి పనులు చేయకూడదు అంటూ ప్రసంగించారు. హాస్టల్ వార్డెన్ సత్యవేణి ఈ హోలీ ప్రతి ఒక్కరి జీవితంలో రంగులు తీసుకురావాలి పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థినిలు ఈ రంగుల పండుగను ఎంతో అనందంగా జరుపుకున్నారు.

## శ్రీ నూకంబికా అమ్మవారిని దర్శించుకున్న విష్ణుకుమార్ రాజు



మాధవధార, మార్చి 25, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ నూకంబికా అమ్మవారి దేవస్థానంకు 49వ వార్డు ప్రధాన కార్యదర్శి సంగు వాసు ఆహ్వానం మేరకు ఉత్తర నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెనమెత్స విష్ణుకుమార్ రాజు నూకంబికా ఆలయాన్ని దర్శించుకోడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాస్, 50వ వార్డ్ అధ్యక్షులు సనపల వరప్రసాద్, 49వ వార్డ్ అధ్యక్షులు పోతూరి మురళి శేఖర్ ఉన్నారు.


## త్యాగానికి సంకేతం మాస్టర్ ఇ.కె. జీవితం

మాధవధార, మార్చి 25, ప్రభాతవార్త



సమాజ శ్రేయస్సుకై అహోరాత్రాలు కృషి చేసిన మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె.) జీవితం విశ్వ ప్రేమకు, త్యాగానికి సంకేతమని జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ ప్రస్తుతించారు. తాటిచెట్లపాలెంలో గల మాస్టర్ ఇ.కె. సెంటర్లో సోమవారం నిర్వహించబడిన మాస్టర్ ఇ.కె. 40 వర్ధంతి సభకు ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ప్రాక్పశ్చిమ ఆధ్యాత్మిక సమన్వయానికి ఆయన కృషి సఫలీకృతమౌతుందన్నారు. మాస్టర్ ఇ.కె.పుణ్యతిథిని మాస్టర్ ఇ.కె.పూర్ణిమగా వ్యవహరిస్తున్నామని సత్యదేవ్ పేర్కొన్నారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధనిష్ఠా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కంభంపాటి పార్వతీకుమార్ తనయుడు కె.గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రయోజనాత్మకమైన జీవనాన్ని సాగించినపుడే మానవ జన్మ సార్థకమౌతుందన్నారు. జగద్గురుపీఠం, ధనిష్ఠా సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవలలో వందలాదిమంది మహిళలు లబ్ధిని పొందడం తమకు సంతృప్తి నిస్తుందన్నారు. బడుగు వర్గాల కుటుంబాలకు నిస్వార్థంగా సేవ నిండించడమే మాస్టర్ ఇ.కె సంస్మృతి సదన్ ధ్యేయమన్నారు. ప్రముఖ హోమియో వైద్యుడు డా.ఎక్కిరాల అనంత్ మాట్లాడుతూ మాస్టర్ ఇ.కె నిరాడంబరమైన జీవన విధానం, త్యాగనిరతి అనుసరణీయమన్నారు. జగద్గురుపీఠం ఆధ్వర్యంలో ఆరు నెలలు పాటు నిర్వహించబడిన కుట్టుమిషన్లు, బ్యూటీషన్ కోర్సులలో శిక్షణ పొందిన 60 మంది మహిళలకు మాస్టర్ ఇ.కె.పూర్ణిమను పురస్కరించుకొని ధృవపత్రాలను సభలో అందజేశారు. 40 మంది చిన్నారులకు దుస్తులను బహూకరించారు. ఈ సభలో సంస్థ సభ్యులు ఆర్.ఎస్. కృష్ణమూర్తి, గొల్లపూడి రవికుమార్ కూడా ప్రసంగించారు. సంస్థ నిర్వాహక సభ్యురాలు బి.ఉషారాణి, దాట్ల రాధ ఈ సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాస్టర్ ఇ.కె.ప్రార్థనతో ఈ ఉత్సవం ముగిసింది.

## ఉపమాక వెంకన్నను దర్శించుకున్న గురుకుల కన్వీనర్




నక్కపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం ఏపీ గురుకుల జిల్లా కన్వీనర్ ఎస్.వెంకటరెడ్డి దర్శించుకున్నారు. ఆయన గోత్రనామాలతో ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శేష వస్త్రంతో సత్కరించి, వేద ఆశీర్వచనం చేశారు. ఉపమాక దుర్గావాణి పీఠాన్ని ఎస్.వెంకటరెడ్డి, నర్సీపట్నం ఎంజేపీ గురుకులం టీచర్లు శ్రీదేవి, రజని, పద్మావతి, లక్ష్మి, ప్రసన్న, సిబ్బంది శివ, శ్రీరామ్ దర్శించుకున్నారు. గురుకులవాణి రాంబాబు అమ్మవారి శేషవస్త్రంతో వారిని సత్కరించారు.

## ఆకాశమే హద్దుగా హోలీ సంబరాలు

మునగపాక, మార్చి 25, ప్రభాతవార్త



మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో డావిన్సి అంతర్జాతీయ పాఠశాలనందు హోలీ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సంతోష్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ జె.రమణాజీ, ప్రధాన ఆచార్యులు మీనమిత్ర, డీన్ సూరిబాబు ముందుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, హిరణ్యకశిపుడు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తన పుత్రుడు ప్రహ్లాదుని సంహరించడానికి తన సోదరి హోలికను నియమించగా ఆమె దహించబడిపోయిన సందర్భంగా జరుపుకొనే అత్యంత గొప్ప ఉత్సవంగా ఈ వేడుకలు జరుపుకుంటామని రంగురంగుల కలర్స్ జల్లుకుంటూ ఆనందంతో జరుపుకునే హోలీ పండుగని సెలవిచ్చారు. చెడుపై మంచి సాధించిన విజయమని చిన్నారులు అత్యంత భక్తి శ్రద్ధలతో చదువుకుని ఉన్నత ఆశయాలతో, అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని కాంక్షిస్తూ డైరెక్టర్ ఉపన్యసించారు. విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది అందరూ రంగుల లోకంలో చిన్నారులుగా చిందులు వేస్తూ ఈ పండుగను జరుపుకోవడం ఓ విశేషం. ఈ హోలీ వేడుకలకు తల్లిదండ్రులు సైతం వచ్చి విద్యార్థులతో గడిపి పాఠశాల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులతో మేము సైతం ఆనందంగా గడిపామని ఇలాంటి వాతావరణం అన్నిచోట్ల కనపడవలసి సాంస్కృతిక, సాంఘిక, నైతిక విలువలు పెంపొందించే దశగా వెలుతున్న పాఠశాలలో డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల ముందుంటుందని ఇందు తమ పిల్లలు చదువుతున్నందుకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపమాక ఆలయానికి పోటెత్తిన భక్తులు



నక్కపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం పౌర్ణమి కావడంతో వేల సంఖ్యలో భక్తులు ఉపమాక ఆలయానికి తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నక్కపల్లి నుంచి ఉపమాక ఆలయం వరకూ వున్న ప్రధాన రహదారి కిటకిట లాడిపోయింది. పలుమార్లు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం లోపల, బయట వున్న క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మధ్యాహ్నం చూర్ణోత్సవం, పూర్ణాహుతి కార్యక్రమాలను ఆలయ ఆచార, వ్యవహారాల మేరకు ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణ పల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా వెంకన్న భక్తులతో కిటకిట లాడుతూ కన్పించింది.



## షుగర్ ఫ్యాక్టరీ వద్ద రైతుల నిరసన



నక్కపల్లి, మార్చి 25, ప్రభాతవార్త

ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాల ఎన్నికలలో రాజకీయ పార్టీలు తమ మ్యాన్ ఫెస్టులో చేర్చాలని కోరుతూ సోమవారం ఏటి కొప్పాక షుగర్ ఫ్యాక్టరీ వద్ద జరిగిన నిరసన లో షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాలు నాయకులు జీ.గోవిందరావు, కె.సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు క్రసింగ్ సీజన్ల నుండి ప్రభుత్వం ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీని మూసివేయడం జరిగిందని దీని కారణంగా ఫ్యాక్టరీపై ఆధారపడి జీవిస్తున్న ఐదు వందల కార్మిక కుటుంబాలు, వేల మంది రైతులు, కూలీలు ఉపాధి కోల్పోయి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కార్మికులకు చెల్లించాల్సిన తొమ్మిది కోట్ల యాభై లక్షల రూపాయలు బకాయి వేతనాలు చెల్లించలేదని దీని కారణంగా జీతాలు అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పస్తులతో జీవిస్తున్నారని తెలిపారు. కార్మికులు బకాయి వేతనాలు, పిఎఫ్ బకాయిలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని కోరారు. ఆసియా ఖండంలోనే మొట్టమొదటి సారిగా కోపరేటివ్ పద్ధతిలో 1992-1993 క్రసింగ్ సీజన్లో రోజుకు డబై టన్నులు క్రసింగ్‌తో ప్రారంభం అయిన ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ ఒకానొక సీజన్లో రోజు మూడు వేల ఐదు వందల టన్నుల క్రషింగ్ చేసి, ఆ సీజన్లో మూడు లక్షల యాభై వేల టన్నుల క్రసింగ్ చేసి పదమూడు శాతం రికవరీ సాధించి రికార్డు సాధించిందని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు భూములు కాపాడుకోవడానికి, తమ పిల్లలకు ఉన్నతమైన చదువులు చదివించుకున్నారన్నా ఈ ఫ్యాక్టరీ వలనే, ఈ ప్రాంతం అభివృద్ధిలో ఏటికొప్పాక షుగర్ చాలా కీలకమైన పాత్ర పోషించిందని తెలిపారు. అటువంటి గొప్ప చరిత్ర కలిగిన షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వ విధానాలు వలన ఈ విధంగా మూసివేయడం జరిగిందని తెలిపారు. ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ మూసివేయడం వలన రైతులు, వ్యవసాయ కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు ప్రత్యేకంగా, పరోక్షం గా లక్ష పైగా కుటుంబాలు ఉపాధి కోల్పోయారు. అంతే కాకుండా వేల ఎకరాల భూములు ఖాళీగా పడి ఉన్నాయని తెలిపారు. నేటి ముఖ్యమంత్రి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు చేసిన మహా సంకల్పం పాదయాత్ర సందర్భంగా 2018, ఆగష్టు 22వ తేదీన ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ ముందు నుంచే పాదయాత్రగా వెళ్లినప్పుడు వైఎస్సార్ సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీని ఆధునికరించీ ఆదుకుంటామని, ఫ్యాక్టరీకి పూర్వవైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారని కానీ ఆ హామీని అమలు చేయకుండా గత రెండు క్రసింగ్ సీజన్ల నుండి ఫ్యాక్టరీని మూసివేసి రైతులకు, కార్మికులకు తీవ్రంగా ద్రోహం చేశారని తెలిపారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాయకరావుపేట, యలమంచిలి, నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న వైఎస్ఆర్, తెలుగుదేశం, కాంగ్రెస్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ పార్టీల మ్యాన్ ఫెస్టులో ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీని చేర్చి, తెరిపిస్తామని హామీ ఇవ్వాలని కోరడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఈ ఏటి కొప్పాక షుగర్‌పై వినతిపత్రాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.సత్యనారాయణ, ఏ.నారాయణమూర్తి, కె.నారాయణరావు, ఏ.ఎస్.ఎన్.రాజు, కె.రమణ, కె.వెంకటేశ్వరరావు, ఎం.రాజేష్, కె.సుబ్బాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ

నక్కపల్లి, మార్చి 25, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం రాజయ్యపేట సముద్ర తీరంలో సోమవారం ఉదయం పలువురు యువకులు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. యువకులంతా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తీరం వద్ద సందడి చేశారు. ఉల్లాసంగా ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు. మండలంలోని అనేక గ్రామాలలో కూడా పిల్లలు పెద్దలు పండుగను వేడుకగా చేసుకున్నారు. ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలు హోలీ పండుగను జరుపుకోవడం విశేషం.

## గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి ఘన సత్కారం



గాజువాక, మార్చి 25,ప్రభాతవార్త

వైఎస్ఆర్‌టీయూసి ఆధ్వర్యంలో గాజువాక ఎమ్మెల్యే, ఉమ్మడి విశాఖ వైఎస్సార్సీపీ రీజనల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డికి ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి, పుష్పగుచ్ఛానిచ్చి సత్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సహకారంతో గాజువాకలో సుమారు 500కోట్లు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపాతోనే అని అన్నారు. మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి అయితే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.మస్తానప్ప, నక్క వెంకటరమణ, పిట్టా రెడ్డి, ఎన్నేటి రమణ, కర్రి దళినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎంపీ సీటు గవర్లకే కేటాయించాలి



అనకాపల్లి, మార్చి 25, ప్రభాతవార్త


అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా స్థానికుడైన మలసాల భరత్‌కుమార్‌కు ఇచ్చినందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అనకాపల్లి ఎంపీ సీటు కూడా స్థానికులైన గవర్లకు కేటాయించాలని, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు కోరారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో గవర జాతీయులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. సుమారు 28 నియోజకవర్గాల్లో పార్టీ గెలుపునకు ముఖ్య కారకులు గవర్లేనని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో గవర్లు నివసిస్తున్న అనకాపల్లి నియోజకవర్గం ఎంపీగా గవర సామాజిక వర్గానికి పార్టీ గుర్తించి సీటు యివ్వాలని రమణ అప్పారావు కోరారు. గతంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటుకు, అసెంబ్లీకి గవర్లకు సీట్లు కేటాయించారని రమణ అప్పారావు గుర్తు చేశారు.

## జిల్లా ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గనిశెట్టి ఏసుదాస్



యలమంచిలి, మార్చి 25, ప్రభాతవార్త

జిల్లా ఎఐటియుసి నూతన వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనకాపల్లి జిల్లా మహాసభలలో గనిశెట్టి ఏసుదాసు ఎన్నిక కావడంపై యలమంచిలి డివిజన్ కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. జిల్లాలో 1996 నుండి సుమారు 28సం.లు పాటు కార్మిక సంఘాల నిర్మాణం పోరాటాల్లో క్రియాశీలుగా వివరించిన ఏసుదాసుకు తగిన గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర, జిల్లా ఏఐటియుసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యలమంచిలికి చెందిన వీసం వెంకట రమణ, అడ్డరోడ్డుకి చెందిన రాజులకు జిల్లా కమిటీలో చోటు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ సమస్యలపై మరింతగా పనిచేయుటకు ఈ బాధ్యతలు అప్పచెప్పారని అన్నారు.




జిల్లా టిబి కంట్రోల్ ఆఫీస్‌లో డిఆర్టీఎస్ మెడికల్ ఆఫీసర్ డా.ఉదయశ్రీకి బెస్ట్ పెర్ఫార్మెన్స్ సర్టిఫికెట్‌ను డిఎంహెచ్ఓ డా.జగదీశ్వరరావు, డిటిసిఓ డా.పూర్ణేంద్రబాబు చేతుల మీదుగా తీసుకున్న దృశ్యం (పీఎం పాలెం -ప్రభాతవార్త)

## పారిశుద్ధ్య కార్మికులకు మెడికల్ క్యాంప్ నిర్వహించాలి



గాజువాక, మార్చి 25,ప్రభాతవార్త

పారిశుధ్య కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించాలని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ కమిటీ జనరల్ సెక్రెటరీ గొలగాని అప్పారావు డిమాండ్ చేశారు. సోమవారం అగనంపూడి 85వ వార్డు పారిశుద్ధ్యం కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ కార్మికులకు ప్రతీ నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడంతో పాటు కేన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గాజువాక బీజేపీ కార్యాలయంలో హోలీ వేడుకలు

గాజువాక, మార్చి 25, ప్రభాతవార్త




గాజువాక బీజేపీ కార్యాలయంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గం కన్వీనర్ కె.నరసింగరావు మాట్లాడుతూ దీపావళి తరువాత అత్యధికంగా జరుపుకునే పండగ హోలీ అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లోనూ వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహన ఉండాలి : డా.కుప్పిలి సురేష్‌బాబు



పీఎం పాలెం, మార్చి 25, ప్రభాతవార్త

శాస్త్ర సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినప్పటికీ మన అభివృద్ధిలోనూ, పురోగతిలోనూ ఈ టీబి నానాటికీ వెక్కిరిస్తూ ప్రధానంగా ఈ సమస్య సవాలు చేస్తుంది. ఇది ప్రాణాంతకమైన అంటువ్యాధి. కోవిడ్-19 వచ్చిన తర్వాత ఈ టీబి మరణాలు మరింత పెరిగాయి. ప్రపంచంలో రోజుకు నాలుగు వేలకు పైగా ఈ టీబి మరణాలు సంభవిస్తున్నాయి. అందువల్ల వీటిపై అవగాహన కల్పించడంతోపాటు సమూలంగా ప్రపంచ టీబి దినోత్సవం జరుపుతారు. 1882 సంవత్సరంలో రాబర్ట్ కోచ్ ఈటీవీ వ్యాధి కారక క్రిమిని మైక్రో బాక్టీరియం ట్యూబర్ క్యూలస్‌ను కనుగొన్నందుకు ప్రజలకు అవగాహన పెంచాలని ప్రతి ఏడాది, క్షయ వ్యాధి దినోత్సవం జరుపుతున్నారు. 2023వ సంవత్సరం నేపథ్యంలో క్షయవ్యాధి నివారణ అన్న లక్ష్యంతో ప్రపంచ టీబి దినం నిర్వహించాలని అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. ఈ టీబి అనేది ఒక నిశ్శబ్ద శత్రువు. ఈ క్షయ వ్యాధి ముఖ్యంగా ఊపిరితిత్తులకి వస్తుంది. మిగిలిన అవయవాలు కూడా వచ్చును. ఒకసారి మెడలోని లింఫ్ గ్రంథులకు వచ్చును. గర్భాశయనకు మూత్రపిండాలకు, వెన్నెముకకు, మెదడుకు, గుండెకు, ఇలా శరీరంలో ఏ అవయవాలు కైనా రావచ్చు. దీనికి స్త్రీ పురుష భేదంగాని వయోభేదం గాని లేదు. కారణాలు ఏమనగా మెరుగైన జీవన పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ సరిగా లేకపోవడం, పారిశుద్ధ్య లోపము, అవగాహన లేమి, ప్రధానంగా పేదరికం, టీబీ వ్యాధి ముఖ్య లక్షణాలు ఏమనగా మూడు వారాల కంటే ఎక్కువగా దగ్గు వస్తుంది దగ్గినప్పుడు కఫముతో పాటు రక్తం కూడా పడుతుంది. సాయంత్రం రాత్రి సమయంలో చలితో కూడిన జ్వరం వస్తుంది. ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, రాత్రి చెమట పట్టడం, ఛాతీ పట్టేయడం, విపరీతమైన నీరసం, సుదీర్ఘమైన కాలం కీళ్ల నొప్పులు, కడుపులో నొప్పి, మూర్ఛలు, తలనొప్పి మొదలగునవి. ఒక క్షయ వ్యాధి ఒక రోగి నుండి 15 మందికి వ్యాపించే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు తుమ్మినప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా ఎక్కువ వ్యాప్తి చెందును. కనుక దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతులు గాని రుమాలు గాని అడ్డు పెట్టుకోవాలి. విటమిన్ డి లోపం వల్ల కూడా వస్తుంది. క్షయ వ్యాధి నిర్ధారణ ఎలా - అనగా కఫాన్ని పరీక్ష చేయడం వలన, కల్చర్ చేయడం వలన, ఆధునిక సిబి నాట్ పరీక్ష, ఆర్‌టిపిసి ఆర్ పరీక్ష, ఛాతి ఎక్స్రే, హెచ్‌ఆర్ సిటీ స్కాన్ చెస్ట్, క్షయ వ్యాధి నివారణ ఎలా అనగా క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా క్షయవ్యాధి ఉన్నవారు బయట ఎక్కడ పడితే అక్కడ ఉమ్ము వేయకూడదు, సమతుల ఆహారం తీసుకోవాలి, క్రమమైన వ్యాయామం చేయడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, మద్యపానం, ధూమపానం వలన ఈ వ్యాధి వచ్చే అవకాశం నాలుగింతలు ఎక్కువ, మధుమేహం వ్యాధి ఉన్నవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం నాలుగు రెట్లు ఎక్కువ, కనుక రక్తంలోని గ్లూకోజు మోతాదులను నియంత్రణలో ఉంచుకోవాలి, క్షయ వ్యాధి ఉన్నవారికి డాట్ ప్లస్ సైట్ ద్వారా చికిత్స అందిస్తారు. ప్రారంభంలోనే ఈ క్షయవ్యాధిని గుర్తిస్తే సంబంధిత వైద్యుడిని సంప్రదిస్తే ఇది పెద్ద ప్రమాదకరం కాదు అని పై విధంగా సమాజ సేవలో భాగంగా ది పి ఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖ జిల్లా సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు క్షయవ్యాధిపై విపులంగా అవగాహన కలిగించారు.

## వైభవంగా వెంకటేశ్వరుని కళ్యాణం

ఎటపాక, మార్చి 25, ప్రభాతవార్త



అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం వైభవంగా జరిగింది. మండల పరిధిలోని వెంకట రెడ్డి పేట, గుండాల కాలనీ గ్రామాల్లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో సోమవారం అంగరంగ వైభవంగా అలివేలు మంగ, పద్మ సమేత శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీనివాసుని కళ్యాణాన్ని కనులారా చూసి భక్తులు పరవశించి పోయారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 2గం.కు ఆలయం నుంచి, అలివేలు మంగ, పద్మ సమేత వెంకటేశ్వర స్వామి వారిని పల్లకిలో ప్రత్యేకంగా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. రక్షణ కంకణం, యావోనిత దారం, చేసి బెల్లం, పెరుగు, తేనె కలిపిన నైవేద్యంతో మధుపర్కం కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణంలో ముఖ్య ఘటమైన అలివేలు మంగ, పద్మావతి వెంకటేశ్వర స్వామి వారికి జీలకర్ర, బెల్లం పెట్టి అనంతరం మాంగళ్య ధారణ జరిపించారు. నూతన వధువరులకు భక్తులు కట్న కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణ వేడుకను ప్రధాన అర్చకులు గొట్టపుల్ల శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో బృందం నిర్వహించారు. భక్తుల కొరకు వెంకటరెడ్డి పేట వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భద్రాచలం కూరగాయల మార్కెట్ ఆర్‌కే బృందం వారు వెంకట రెడ్డి పేటలో గుండాల కాలనీ ఆలయం వద్ద ఏసుపాక వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండాఎటపాక ఎస్సై పార్థసారథి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు మాదిరెడ్డి క్రిష్ణ బాబు, మాదిరెడ్డి మధు గణేష్, మాదిరెడ్డి సాయిబాబు, శ్రీనివాస్, రాంబాబు పాల్గొన్నారు.

## ఇద్దరు లారీ డ్రైవర్స్ మధ్య ఘర్షణ

### ఒకరికి కత్తి పోట్లు -పరారిలో నిందితుడు



గాజువాక, మార్చి 25,ప్రభాతవార్త

ఆఫ్టింగ్ విషయమై ఇద్దరు డ్రైవర్ల మధ్య జరిగిన వాగ్వివాదం చివరకు ఘర్షణకు దారి తీసింది. దింతో ఒకరు మరొకరిపై కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలతో గాజువాక ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా నిందుతుడు పరారీలో ఉన్నాడు. గాజువాక ఎసిపి త్రినాథ్ తెలిపిన వివరాల ప్రకారం గాజువాక పోలిస్టేషన్ పరిధి ఆటోనగర్‌లోని దక్ష షిప్పింగ్ కంపెనీలో డ్రైవర్‌గా లంకా గణపతిరావు పనిచేస్తున్నాడు. ఆయన అర్జెంట్ పనిమీద వెళ్లేందుకు అఫ్టింగ్ డ్రైవర్ రాంబాబును విధుల్లో పెట్టాడు. రెండు రోజులుఅయినా డ్రైవర్ లంకా గణపతిరావు ఇంకా రాక పోవడంతో ఆఫ్టింగ్ డ్రైవర్‌గా ఉన్న రాంబాబు ఫోన్లో గొడవ పడ్డాడు. డ్రైవర్ గణపతిరావు సోమవారం ఉదయం విదులకు రావడంతో ఇద్దరి మధ్య వివాదం తిరిగి చెలరేగి ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో రాంబాబు లంకా గణపతిరావుపై కత్తితో దాడి చేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన గణపతిరావును గాజువాకలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. గాజువాక ఎసిపి త్రినాథ్ ఆధ్వర్యంలో సిఐ శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారు. సంఘటనకు గల కారణాలు ఇంకా తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు.

## 13 క్వార్టర్ బాటిల్స్‌తో ఒక వ్యక్తి అరెస్ట్

గొలుగొండ, మార్చి 25, ప్రభాతవార్త

కృష్ణాదేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కొంగ సింగి వెళ్లే దారిలో 13 క్వార్టర్ బాటిల్స్‌తో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఉపేంద్ర తెలిపారు. సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామానికి చెందిన రాజేష్ అనే వ్యక్తి వద్ద 13 క్యాటర్ బాటిల్స్ పట్టుబడ్డాయి అన్నారు. బాటిల్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా మద్యం తరలించినా, నిల్వ ఉంచిన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు.

## ఘనంగా శ్రీ కుమారస్వామి రథోత్సవ వేడుక

మోతుగూడెం, మార్చి25, ప్రభాతవార్త



వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయితీ డొంకరాయి గ్రామంలో శ్రీ కుమార స్వామి వారి 55వ వార్షిక రథోత్సవం వేడుక కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రథోత్సవంలో పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ కుమారస్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటి ఏర్పాటు చెసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మాల ధారణ వేసిన భక్తులు శరీరంపై నాలుకపై బుగ్గలపై శూలలు గుచ్చుకొని వారి మొక్కులు చెల్లించుకున్నారు. ఎస్సై శివ కుమార్ పోలీసు సిబ్బంది సిఆర్‌పీఎఫ్ బెటాలియన్ పర్యవేక్షణలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా విధినిర్వహణ అందించామన్నారు.

# నేడు 'పది'విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

## ప్రత్యేకాకర్షణగా ఈటీవి 'పాడుతా తీయగా' విన్నర్ ధీరజ్

కొయ్యూరు, మార్చి25, ప్రభాతవార్త



ఈనెల26 మంగళవారం మండలకేంద్రంలోని సిపిహెచ్స్కూలు ఎదురుగా ఆర్ట్ఆఫ్లివింగ్ వారిచే పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కెరీర్గైడెన్స్ పై సదస్సు ఏర్పాటుచేయనున్నట్టు సంస్థ టీచర్ జెవిగిరిబాబు ఒకప్రకటనలో తెలిపారు. ఉదయం గం.11.45ని.లకు ప్రారంభం కానున్న ఈ కెరీర్గైడెన్స్ సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొననున్న ఈటీవి పాడుతాతీయగా 2018విన్నర్,మాటివి 2021ఫైనలిస్ట్ చిరంజీవి ధీరజ్ ప్రత్యేకా కర్షణగా నిలవనున్నట్టు,అతనిచే 'కలిసిపాడుదాం వందేమాతరం' సామాజికకార్యక్రమం నిర్వహించనున్నట్టు జెవిగిరిబాబు వివరించారు. ఈ కార్యక్రమాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అభ్యర్థించారు.

# ఒకవైపు అ'టెన్'షన్.. మరోవైపు ఇన్టెన్షన్..!

## 'పది' పరీక్షలు రాస్తున్న విద్యార్థికి పితృ వియోగం

కొయ్యూరు, మార్చి25, ప్రభాతవార్త



ఒకవైపు పదోతరగతి పరీక్షలతో అ'టెన్'షన్తో ఉన్న ఓ విద్యార్థి తండ్రి అకస్మాత్తుగా మృతిచెందడంతో మరోవైపు ఇన్టెన్షన్కు గురిచేసిన అరుదైన విచారకర సంఘటనిది. మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ, పలకజీడి గ్రామానికి చెందిన కడబాల సూరిబాబు గతకొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు తూ, ఎట్టకేలకు సోమవారం తెల్లవారుజామున కాకినాడ ఆసుపత్రిలో మృతిచెందాడు. అయితే మృతునికి నలుగురు పిల్లలసంతానం ఉండగా, అందులో మూడవసంతానమైన కడబాలగాంధీబాబు కొయ్యూరు సిపిహెచ్స్కూలులో పదోతరగతి విద్యార్థిఅయిఉండి, ప్రస్తుతం టెన్షన్,టెన్షన్గా పదోతరగతి పరీక్షలు రాయడంలో నిమగ్నమైఉన్నాడు. ఈ పరిస్థితిలో తనతండ్రి అనారోగ్యంతో మృతిచెందాడన్న విషాధకర వార్తతో సోమవారం స్వగ్రామంవెళ్లిన విద్యార్థి కడబాలగాంధీబాబు కడసారి తండ్రి ముఖాన్ని చూసుకుని తీవ్రంగా విలపించాడు. కాగా తండ్రి మృతిచెందాడన్న ఇన్టెన్షన్ని మనసులోనే ఉంచుకుని, ఇంకా రెండురోజులు టెన్షన్గా పరీక్షలు రాయకతప్పని అరుదైన పరిస్తితి. ఇదిలా ఉండగా పలకజీడి గ్రామస్థుడు కడబాలసూరిబాబు మృతిపట్ల సర్పంచ్ దడాలరమేష్ విచారం వ్యక్తంచేస్తూ, అతని కుమారు డు పదోతరగతి పరీక్షలు రాస్తుండగా, ఇటువంటి విషాధకరపరిస్థితి ఎదురవడంపై విస్మయంవ్యక్తపరిచారు.

# 28న బోడిదొర పెద్దఖర్మకు తరలిరండి!

## జాతీయ అల్లూరి యువజన సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు 'పడాల'

కొయ్యూరు, మార్చి25, ప్రభాతవార్త



ఈనెల28న మండలంలోని లంకవీధిలో జరగనున్న అల్లూరిసీతారామరాజు అనుచరుడైన గాంగంటందొర,మల్లుదొరల మనవడైన బోడిదొర పెద్దఖర్మకు రాజకీయాలకతీతంగా అందరూ హాజరై, సమరయోధుల కుటుంబీకులపై ఉన్న గౌరవాన్ని చాటిచెప్పాలని జాతీయ అల్లూరిసీతా రామరాజు యువజనసంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పడాలవీరభద్రరావు కోరారు. సోమవారం లంకవీధి గ్రామానికివెళ్లిన ఆయన పెద్దఖర్మ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సంధర్భంగా దివంగత బోడిదొర చిత్రపటాన్ని, పెద్దఖర్మకు సంభంధించిన బ్యానర్లను బోడిదొర కుటుంబీకులకు అందజేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ– స్వాతంత్ర్యసమరయోధుల కుటుంబీకులను కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు సరైనరీతిలో పట్టించుకోవడం లేదన్నారు. అయితే అందుకు భిన్నంగా గంటందొర, మల్లుదొర అభిమానులు, ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు అన్నివర్గాలప్రజలు ఈ పెద్దఖర్మ కార్యక్రమానికి విధిగా హాజరై, తద్వారా ప్రభుత్వాల కళ్లు తెరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజనసంఘ కార్యదర్శి అంబటి వరహాలరాజు, గంటం దొర, మల్లుదొర కుటుంబీకులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితురాలికి హెచ్డబ్ల్యుఓ వేణు సాయం

కొయ్యూరు, మార్చి25, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరులో ఈ శనివారం జరిగిన ఒకఅగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన గార సూర్యకాంతం పూరిల్లు దగ్ధమై, ఆమె నిరాశ్రయురాలుగా మారడంతో కొయ్యూరు టిడబ్ల్యుఎస్కూలు బాయ్స్2 హెచ్డబ్ల్యుఓ దుమంతివేణు సోమవారం అగ్నిబాధితురాలికి నిత్యావసరసరుకులు, దుస్తులు, కొంతనగదు సాయంగా అందించారు. ఈ సంధర్భంగా దాత హెచ్డబ్ల్యుఓ వేణు మాట్లాడుతూ– అగ్నిప్రమాద సంఘటన పత్రికల ద్వారా తెలుసుకున్నతాను బాధితురాలు కట్టుబట్టలతో మిగలడంపై తీవ్రవిచారానికి లోనయ్యానని, తనవంతుగా తోచినంత సాయంచేయాలన్న ఉద్దేశ్యంతోనే చిరుసాయం అందించినట్టు వివరించారు. కార్యక్రమంలో నర్సికిరణ్, పలువురు కొయ్యూరుగ్రామస్థులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ముద్దాయికి పదేళ్ళు జైలుశిక్ష


రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త



మహిళలు, చిన్నారులపై వేదింపులకు పాల్పడితే కఠినశిక్షలు తప్పవని అల్లూరిజిల్లా ఎస్పీ తుహిన్సిన్హా హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్స్టేషన్ పరిధిలో పోక్సో కేసులో ముద్దాయికి ఆరేళ్ళ విచారణ తదుపరి పదేళ్ళు జైలు శిక్షను విధిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ స్పెషల్ కోర్టు జడ్జి ఎల్.వెంకటేశ్వరరావు సోమవారం వాదనలు తరువాత ముద్దాయి, మారేడుబాక గ్రామానికి చెందిన చిట్టోజి లోవరాజు(26)సం. పదేళ్ళు జైలుశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చారని జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు అన్నారు. ఈకేసుపైప్రస్తుత జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మారేడుబాక గ్రామానికి చెందిన ముద్దాయి చిట్టోజి లోవరాజు (26)సం. అదే గ్రామానికి చెంది ఇంట్లో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి ప్రయత్నించగా ప్రతిఘటించడంతో కత్తితో దాడి చేసి పరారయ్యాడు. అగష్టు మూడో తేదీ 2018సం. జడ్డంగి పోలీస్స్టేషన్లో పిర్యాదు ఇవ్వడంతో అప్పటి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ క్రైమ్ నెంబరు 30/18 అండర్ సెక్షన్ 307,376 రెడ్విత్ 511, ఐపిసి అండ్ సెక్షన్ 7 రెడ్విత్ 8 ఆఫ్ పోక్సో యాక్టు 2012 ప్రకారం కేసుగా నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేసి కోర్టుకు చార్జ్ షీట్ దాఖలు చేసారు. అప్పటి నుండి విచారణ కొనసాగింది. కాకినాడ పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రోసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు బలమైన వాధనలను వినిపించగా స్పెషల్ కోర్టు జడ్జి ఎల్.వెంకటేశ్వరరావు 10 సం.శిక్ష విదిస్తూ తీర్పునిచ్చారు. కేసులో పోక్సో కోర్టు పబ్లిక్ ప్రోసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు, కేసును ఎప్పటికప్పుడు ముందుకు వెళ్ళేందుకు పనిచేసిన రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, పోక్సో హెడ్కానిస్టేబుల్ కె.కోటేశ్వరరావులకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్సిన్హా ప్రత్యేకంగా అభినందించారు.

# భక్తజనులతో ఒగిపాలెం శివాలయంలో విగ్రహాలు ప్రతిష్టలు

రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ ఒగిపాలెం గ్రామసమీపంలో గల కాలువ ప్రక్కనే కొలువుదీరిన ఓంకారేశ్వర సమేత నాగేశ్వరీదేవి ఆలయంలో ఉన్న పాత విగ్రహాలను తొలగించి సోమవారం ఉదయం జరిగిన నూతనంగా విగ్రహాల ప్రతిష్టల కార్యక్రమం భక్త జనసందోహంలో ఘనంగా జరిగింది. శివనామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. ఒగిపాలెం గ్రామస్థులు అందరూ ఈవిగ్రహాల ప్రతిష్టల కార్యక్రమాన్ని ఐక్యంగా చేసుకున్నారు. శివపార్వతులు, గణపతి, నంది విగ్రహాలు ప్రతిష్టల కార్యక్రమాల్లో ముందుగా గణపతిపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, వాస్తుపూజ, నవగ్రహపూజ, మండపారాధన పూజలను పురోహితులు ఈమని సత్యనారాయణ, ఈమని నరసింహమూర్తి, చెంబోలు రామకృష్ణలు పూజలను చేసారు. విగ్రహాలు ప్రతిష్టల కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. వాతంగి, ఒకుర్తి, ఒగిపాలెం, బట్టావారివీధి గ్రామాలకు చెందిన గ్రామస్థులు అందరూ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాకాడ వెంకటేష్, రాజులమ్మ, రాజుబాబు, సోమాలమ్మ, మామిడి చంద్రమ్మ, భీమిరెడ్డి లక్ష్మి, సాధనపల్లి సత్యవతి, మల్లేష్, ముర్ల దేవుడు, దేవుడమ్మ, గర్రి లక్ష్మయ్య, రాణి, సాదనపల్లి రమాదేవి, భీమిరెడ్డి రాజారావు ముర్ల బాలమ్మ,. సీతమ్మ, ఎల్లెం గోవింద్, ఎల్లెం బుజ్జమ్మ, పొత్తూరి చెల్లయ్యమ్మ, సాధనపల్లి గంగరాజు బారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# చింతూరు రామాలయంలో అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహప్రతిష్ట

## మహా అన్నదాన కార్యక్రమం -భక్తులతో కిటికిటిలాడిన రామాలయం

చింతూరు డిశంబర్ 25ప్రభాతవార్త



చింతూరు రామాయలం ఎదురుగా ఆంజనేయస్వామి వారి ఏకశిల విగ్రహ ప్రతిష్ట సోమవారం అంగరంగవైభవంగా జరిగింది. చింతూరుకు చెందిన ఓబిళనేని రామారావుచౌదరి దంపతులు,వారి కుటు ంబ సభ్యులు స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వామివారి విగ్రహాన్ని మార్టేరునుండి కొనుగోలు చేసి తీసుకొచ్చి స్థానిక వినాయక ఆలయంలో భద్రపర్చి సోమావారం ఉదయం వేదపండితుల మంత్రోచ్చరణల మద్య ,భక్తులతో ఊరెంగిపు నిర్వహించారు. స్వామి వారి విగ్రహానికి వాయు ప్రతిష్ట,ప్రాణప్రతిష్ట నిర్వహించి విగ్రహాన్ని వేదపండితులు ప్రతిష్టించారు.పురోహితులు కేవియస్యన్ వరప్రసాద్,కోటల చైతన్య,రవి,ఆకోజు రాకేష్,మహేష్లు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.కొందరామాలయం వద్ద ఆంజనేయస్వామి విగ్రహారం ఏర్పాటు చేయటం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.ఆలయం వద్ద మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్ని కార్యక్రమాలు పూర్తి అయిన పిమ్మటి రాత్రి సమయంలో భజన బృందంచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఓభిళనేని రామారావుచౌదరి,క్రిష్ణవేణి దంపతులు,ఆయన కుమారులు నర్సింహారావు దంపతులు,పుణ్యేశ్వరరావు దంపతులు,కుమార్తె గంగాభవాన్ని దంపతులు,చిన్నకుమారుడు రవి,వారి కుటుంబసభ్యులతో పాటు స్థానికులు,వివిధ రాజకీయ పార్టీలన నాయకులు,ఉద్యోగులు,భక్తులు భారీ ఎత్తున్న హాజరైనారు.దాంతో రామాలయం పరిసరాలు భక్తులతో కళకళలాడింది.

# పీస్ఫుల్ 'ఎలక్షన్స్'..పోలీస్' అవేర్నెస్'..!

## మారుమూల గిరిజనులకు మంప ఎస్ఐ లోకేష్ హితబోధ

కొయ్యూరు, మార్చి25, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలంటే ప్రతీ ఒక్కరూ సహకరించాలని, దీనికై ప్రతీఒక్కరూ అవగాహన కలిగియుండాలని మంపఎస్ఐ లోకేష్కుమార్ అభిప్రాయపడ్డారు. ఈమేరకు సోమవారం మండలంలోని లోయల పాలెం, నూకరాయితోట గ్రామాల్లో ఎస్ఐ లోకేష్ కుమార్ తమసిబ్బందితో పర్యటించి, గిరిజను లతో సమావేశమయ్యారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు, సంఘవిద్రోహశక్తులకు ప్రతీఒక్కరూ దూరంగా ఉండాలన్నారు. సైబర్నేరాలు,రోడ్డుప్రమాదాలపై కూడా ఎస్ఐ అవగాహన కల్పించారు. అలాగే జీవితా లను విచ్ఛిన్నంచేసే నాటుసారా, గంజాయి జోళికి ఎవరూ వెళ్లవద్దని సూచించారు. ఎవరి నడవడికపై వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుందని,మంచినడవడిక అలవర్చుకుని, మంచిజీవితాన్ని ఆస్వాదించాలని ఆయన గిరిజనులకు హితబోధ చేసారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

# అలరించిన 28 భాషల 'ఎంటిఆర్' సినీసంగీత విభావరి

జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త




విశాఖనగరంలో తొలిసారిగా అఖండ భారత్ 28 అధికారిక భాషల్లో పాటలు పాడి ఎంటిఆర్ సాంగ్స్ సాంస్కృతిక సంగీతసంస్థ నిర్వాహ కుడు, ప్రముఖ గాయకుడు ఎంటిఆర్ త్రినాధ రావు స్వరాలాపనలో సహగాయనీమణులతో కలిసి సోమవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో జరిగిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని ఆకట్టుకుంది. గాయకుడు త్రినాధరావు 500 భాషల్లో పాడే ప్రపంచగాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలోఅధికారిక భాషలైన శ్రీలంక, సింహాలభాష, మాల్దీవులు, దివేహిభాష, బంగ్లాదేశ్, బెంగాలీ, భూటాన్–జింగ్కా, పాకిస్తాన్ ఉర్దూ, ఆఫ్ఘానిస్తాన్ దరి, మియన్మార్, బర్మీస్, నేపాల్–నేపాలి,భారతదేశం హిందీ, అసస్సామీ, బోడో, బెంగాలీ, డోగ్రి,గుజరాతి, కన్నడ, కాశ్మీరి, కొంకని, మైథిలి, మలయాళం, మనిపురి, మరాఠీ,ఒడియ,పంజాబి,తమిళం, తెలుగు, ఉర్దూ తదితర భాషల్లో పాటలు ఆలపించి గాయకుడు ఎంటిఆర్ త్రినాధరావు అందరిని తన మదురగానంతో మెప్పించారు.

# 27న ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు

## 'సాంస్కృతిక రథసారథి' డిసిహెచ్ తిరపతిరాజు సంస్మరణ దినం - ప్రముఖ రంగస్థల కళాకారులకు సన్మానం

జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త

కెవి మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ సారథ్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలను ఈనెల 27వ తేదీసాయంత్రం 6.30 గంటల నుంచి ఘనంగా నిర్వహించనున్నట్టు కెవి మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, ప్రముఖ నటుడు కె.శివప్రసాద్ తెలిపారు. 'సాంస్కృతిక రథసారథి' డిసిహెచ్ తిరుపతిరాజు సంస్మరణ దినం, ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి కె.శివప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమానికి అధ్యక్షులుగా కెవి మెమోరియల్ ఆర్ట్స్ అధ్యక్షులు చౌదరి అప్పారావు వ్యవహరిస్తారని తెలిపారు. గౌరవ ముఖ్య అతిధులుగా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, పూర్వ విశాఖ నగర డిప్యూటీ మేయర్ దాడి సత్య నారాయణ, నటుడుదర్శకుడు, రచయిత న్యాయనిర్ణేతలు డ్టార్ జిఎస్.ప్రసాదరెడ్డి, చలసాని కృష్ణ ప్రసాద్, కళాపోషకులు, అకళాభిమానులు ఎ.నారాయణరావు, ఎ.బంగారయయ పాల్గొంటారని తెలిపారు. ఆరోజు సభలో నాటకరంగానికి సంబంధించిన ప్రముఖ కళాకారులను అభినందన చందనం పేరిట సన్మానిస్తామని తెలిపారురు. అసోసియేషన్ నిర్వాహక కార్యదర్శి వర్రె నాంచారయ్య, సంయుక్తకార్యదర్శి ఓలేటిశంకర్ వాక్యాతలుగా వ్యవహరిస్తారని తెలిపారు. సభానంతరం ప్రముఖ రంగస్థల కళాకారులు శివజ్యోతి, ఎంవి.సుబ్రహ్మణ్యం కళాబృందంచే లఘునాటికలు, ప్రముఖ నృత్యకారుడు అన్వేష్ బృందం ఆధ్వర్యంలో జానపద నృత్యాలు ప్రదర్శించడం జరుగుతుందని అసోసియేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి, ప్రముఖ నటుడు కె.శివప్రసాద్ తెలిపారు.

# వివేకానంద సంస్థలో ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు

జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సదవకాశాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ అధ్యక్షుడ సూరాడ అప్పారావు తెలిపా రు.ఈ సందర్భంగా విద్యార్థులకు విజయవంతంగా శిక్షణనిస్తున్న కంప్యూటర్ శిక్షకురాలు ఎన్ఎస్ రమాప్రియను వివేకానంద సంస్థ సభ్యులు అభినందించారు.

# వాటర్ బాటిల్ ఇవ్వలేదని 10వ తరగతి విద్యార్థులపై కత్తులతో దాడి

## ఒక విద్యార్థి మృతి -మరో ఇద్దరికి గాయాలు వెంకటరెడ్డిపేట జాతర వద్ద కత్తులతో తాగుబోతుల వీరంగం

చింతూరు/ఎటపాక డిశంబర్ 25ప్రభాతవార్త



ఎటపాక మండలం వెంకటరెడ్డి గ్రామములో సోమవారం జరిగిన జాతరలో అపస్రృతి చోటుచేసుకుంది. వాటర్ బాటిల్ అడితె ఇవ్వలేదని 10వ తరగతి విద్యార్థులపై తాగుబోతులు కత్తులతో దాడిచేశారు.ఈ ఘటనలో రామ గోపాలపురం గ్రామానికి చెందిన అజ్మీ రాసాయి(15) అనే యువకుడు మృతి చెందగా,వెంకటరెడ్డిపేట గ్రామానికి చెందిన కొరివి సాయి,నక్కబోయిన శ్రీను అనే ఇద్దరు యువకులకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను భద్రాచలం తరలించగా అజ్మీరాసాయి మృతిచెందగా, గాయపడ్డ ఇద్దరు యువకులు ఓ ప్రవేటు ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నా యి.వెంకట రెడ్డిపేటలో హోలివేడుకతో పాటు వెంకటేశ్వరస్వామి కాళ్యాణం కావటంతో భారీ ఎత్తున భక్తులు అక్కడకు చేరుకున్నారు. ఈ నేపధ్యంలో రామాగోపాలపురం గ్రామానికి చెందిన సాయి జాతరకు వెళ్ళి అదే గ్రామానికి చెందిన తన మిత్రడుతో కల్సి సమీపంలోని గోదావరి వైపు వాటర్ బాటిల్తో బహిర్భూకి వెళ్తుండగా, భద్రాచలం ప్రాంతానికి చెందిన కొందరు యువకులు మద్యం మత్తులో అటుగావెళ్తున యువకులను అడ్డగించి వాటర్బాటిల్ లాక్కోని కొట్టడం జరిగింది.చిన్నపిల్లలు కావటంతో గ్రామములోకి వచ్చి విషయం పెద్దలకు చెప్పటంతో మరో నలుగురు పెద్దలతో కల్సి అక్కడకు చేరుకోగానే ఆటోలో ఉన్న కత్తులతో యువకులపై దాడికి దిగారు.ఈ దాడిలో తీవ్రగాయాలు అయిన సాయి ప్రాణాలు కోల్పోగా అతని స్నేహితుడు కొరివి సాయికి,నక్కాశ్రీనుకు గాయాలు అయ్యాయి.కత్తులతో దాడిచేసిన యువకులు పారిపోగా గ్రామస్తులు ఆ యువకులు వచ్చిన ఆటోను,ఆటో డ్రైవర్ను పోలీసులకు అప్పగించినట్టు తెలిసింది.అయితే పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యప్తు చేస్తున్నారు. 10వ తరగతి విద్యార్థులపై తాగుబోతులు కత్తులతో దాడిచేసి పొడవటం తీవ్ర చర్చనీయంగా మారింది.

# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలను పాటించాలి : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, మార్చి 25, ప్రభాతవార్త

ఎండతీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపద్యంలో ప్రతీ ఒక్కరూ వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలను పాటించాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్సి డా.యామిని ప్రియ తెలిపారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగా వడదెబ్బకు గుగురైయ్యే అవకాశం ఉంటుందని, సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని జెడ్డంగి పిహెచ్సి డా.యామిని ప్రియ వివరించారు. వడదెబ్బ లక్షణాలు పై వైద్యాధికారిణి మాట్లాడుతూ చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, మగత నిద్ర, కలవరించడం, అపస్మారకస్థితిలో ఉంటారన్నారు. వడదెబ్బకు గురైనా వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలన్నారు. చల్లనినీటిలో గుడ్డకు ముంచి శరీరమంతా తుడవాలన్నారు. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థితికి వచ్చేవరకూ చేస్తుండాలన్నారు. చల్లని గాలి తగిలేలా ఉండాలన్నారు.ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్యస్ ద్రావణాన్ని త్రాగించవచ్చునని అన్నారు. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించరాదన్నారు. వడదెబ్బకు గురికాకుండా తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా తిరగరాదన్నారు. వేడిగాలికి గురికారాదని అన్నారు. కలుషిత ఆహారాన్ని తినరాదని సూచిస్తున్నారు. నలుపు దుస్తులు, మందంగా ఉన్న దుస్తులుధరించరాదని డా.యామిని ప్రియ వెల్లడించారు.

# పాడేరులో ఘనంగా హోలీ పండుగ వేడుకలు

## రంగులు పూసుకుంటూ ఎంజాయ్ చేసిన యువతీ యువకులు

పాడేరు,మార్చి25,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా యువతీ యువకులు,చిన్నారులు ఘనంగా నిర్వహించుకున్నారు.హోలీ పండుగ కావడంతో రంగురంగుల కలర్స్తో ఒకరి కొకరు చల్లుకుంటూ అలాగే రంగు నీళ్లను ఒకరి కొకరు చల్లు కుంటూ ఎంతో సరదాగా గడిపారు. అంతేకాకుండా పాటలు వేసుకుంటూ యువత నృత్యాలు చేసుకుంటూ ఎంజాయ్ చేసారు.దీంతో పాడేరు పట్టణం ఎంతో సందడిగా మారింది.చిన్నారులు సైతం రంగులు పూసుకుంటూ రంగు నీళ్లను ఒకరికొకరు చయల్లుకుంటూ ఎంతో సరదాగా గడిపారు.

# పాడేరు ఐటిడిఏ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ను, గ్యాస్ వ్యాన్ డ్రైవర్ విధుల నుంచి మార్పు


పాడేరు,మార్చి25,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఎ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ను,గ్యాస్ సిలండర్లు సరఫరా చేస్తే డ్రైవర్ను విధుల నుంచి మార్పు చేసి విచారణ చేపట్టాని పాడేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశించారు.ఐటిడిఎ ఆధ్వర్యంలో నడుపుతున్న గ్యాస్ ఏజెన్సీ నందు సిబ్బంది లబ్దిదారుల నుండి ప్రతీ సిలెండర్ పైనా వేయి రూపాయలు నుండి రెండు వేల రూపాయలు వసూళ్లు చేస్తున్నట్టుగా అలాగే రిటైర్డ్ అయిన డ్రైవర్ ఇంకా కంటిన్యూ చేస్తున్నట్టుగా సోషల్ మీడియాలో వార్తలు రావడంపైన పిఒ అబిషేక్ స్పందిస్తూ తక్షణమే గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ను గ్యాస్ వ్యాన్ డ్రైవర్ను అక్కడ నుంచి తప్పించి వేరే సిబ్బందికి బాధ్యతలు అప్పగించవలసిందిగా పిఒ ఆదేశించారు.దీనిపై విచారణ జరిపి నివేధిక ఇవ్వాలని ఎస్డిసికి ఆదేశించినట్టు పిఒ ఉత్తర్వులు పేర్కొన్నారు.అదే విధంగా ఐటిడిఎ లో మినిమం టైం స్కేల్ లో పని చేస్తూ వయస్సు 60 సంవత్సరాలు పూర్తయిన మొత్తం ముగ్గురు సిబ్బంది విషయంపైన 62 సంవత్సరాలు వరకూ కంటిన్యూ చేయాలా లేదా అనే క్లారిటీ కోసం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్కు లేఖ రాయడం జరిగిందని డైరెక్టర్ నుంచి వచ్చిన ఆదేశాలు మేరకు తగు చర్యలు తీసుకుంటామని పిఒ అభిషేక్ స్పష్టం చేసారు.

# అత్యంత వైభవంగా ప్రారంభమైన సంగోడి

## శ్రీ సిద్ధి సంగమేశ్వరస్వామి ఆలయం : విశాఖ శారదా పీఠాధిపతి స్వామి స్వరూపనంద చేతుల మీదుగా ప్రత్యేక పూజలతో ఆలయం ప్రారంభం : ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్, జిల్లా రెవెన్యూ అధికారిణి డి.పద్మావతి : వేలాది మంది భక్తులు హాజరు

పాడేరు,మార్చి25,ప్రభాతవార్త



పాడేరు మండలం సంగోడి గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు సిజిఎఫ్ నిధుల ఆర్థిక సహాయంతో ఈశ్వరీయ ఆధ్యాత్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ సిద్ది సంగమేశ్వర స్వామి వారి నూతన ఆలయం ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలతో హోమాలతో ఘనంగా ప్రారంభిం చారు.శ్రీ సిద్ది సంగమేశ్వర వారి ఆలయం ప్రారంభోత్సవానికి విశాఖపట్నం శారధాపీఠాదిపతి స్వామి స్వరూపనంద ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలునిర్వహించి ఆయన చేతుల మీదుగా శ్రీ సిద్ది సంగమేశ్వర స్వామి స్పటిక శివలింగాన్ని అవిష్కరించారు.అంతేకాకుండా ఈ ఆలయ ప్రారంభోత్సవానికి కాకినాడ,కోనసీమ,రాజమండ్రి,అల్లూరి జిల్లాలకు చెందిన సబ్ జోనల్ ఇన్చార్జి శ్రీరాజయోగిని బ్రహ్మకుమారి రజనీ దీది హాజరయ్యారు. ఆలయం ప్రారంభోత్సవం సందర్బంగా ప్రత్యేకంగా తెనిలి నుంచి శ్రీశైవాగమ పండితులు హాజరై ప్రత్యేక పూజలు,హోమాలను నిర్వహించి అంగరంగవైభవంగా ఆలయాన్ని ప్రారంభించారు.అలాగే రామేశ్వర,గోపేశ్వర, పార్వతీదేవి,గణపతి నందీశ్వరుడు,ఆలయ శిఖర కలశముల ప్రతిష్ట కార్యక్రమాలను అధిక సంఖ్యలో హాజరైన భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రారంబించారు. శ్రీ సిద్ది సంగమేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, ఎఎస్ఆర్ జిల్లా రెవెన్యూ అధికారి డి.పద్మలత,అరకు ఎమ్మెల్యేచెట్టి పాల్గుణ,మాజీ ఎమ్మెల్యేగిడ్డి ఈశ్వరి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రారంభోత్సవానికి హాజరైన వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసారు.అలాగే శ్రీ సిద్ది సంగమేశ్వర స్వామి వారి ఆలయం ప్రారంభోత్సం,అన్న ప్రసాద కార్యక్రమం హోమాలు పాడేరు బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు బికె విజయ(మున్ని),బ్రహ్మకుమారీస్ లక్ష్మి,రమ, ఈశ్వరరావు, రమాదేవి,సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు.వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమానికి రావడంతో సందడి గ్రామ ప్రాంతం అంతా సందడిగా మారింది.

# జగన్రెడ్డి నిజస్వరూపాన్ని బయటపెడుతున్న ఎన్నికలు

జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త



జగన్రెడ్డి నిజస్వరూపాన్ని బయటపెడుతున్న ఎన్నికలు,జెగ్యాంగ్ ఆధ్వర్యంలో మొన్న గంజాయి, నిన్న డ్రగ్స్, నేడు గన్లు బయట పడ్డాయని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్గోపాల్ ఎద్దేవా చేసారు. ఉత్తరారధను డ్రగ్స్తో,రాయల సీమను ఫ్యాక్షనిజంతో, కోస్తాను కబ్జాలతో త్రీ క్యాపిటల్స్ అంటూ సర్వనాశనం చేసారని, నియోజక వర్గాలకు డబ్బులు సాక్షి వాహనాల్లో వెళుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి మంత్రుల వాహనాలను ఎందుకు తనిఖీ చేయడం లేదు. డిజిపిని మారిస్తేనే రాష్ట్రంలో అరాచకాలు ఆగుతాయని, కొందరు పోలీసులు ఇప్పటికి జగన్రెడ్డి కనున్నల్లోనే పనిచేస్తున్నారని ఆరోపించారు.

# వైసీపీ హయాంలో ముస్లిం సంక్షేమం సున్నా..

## దుల్హన్ లేదు.. తోఫా లేదు.. 39వ వార్డు కార్పొరేటర్ సాధిక్ ఎద్దేవా

జగదాంబ, మార్చి 25, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వపాలనలో ముస్లిం మైనార్టీల పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యిందని జనసేన నేత సాధిక్ పేర్కొన్నారు. టౌన్కొత్తరోడ్డు దరి జనసేన కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియాసమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన ఐదేళ్ళకు రిపోర్ట్కర్డు ఇస్తున్నాం అన్నారు. ఎని కల్లో ఇచ్చిన హామీల్లో చాలా అమలుకాలేదని, వైఎస్సార్కి మైనార్టీలు అంటే ఎంతో అభిమానం ఉందేదన్నారు. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తామని హామి ఇచ్చినాఏర్పాటు చేయలేదు.ఐదు లక్షల రుణం45 ఏళ్ళకే పెన్షన్, సబ్ప్లాన్నిధులు ఇవ్వలేదని, మైనార్టీల వివాహానికి లక్ష ఇస్తామన్నారు.వధూవరులుఇద్దరు టెన్త్ పాస్ అవ్వాలన్న షరతు పెట్టారని, టిడిపి హయాంలో 40,202 మందికి ఇవ్వగా, వైసిపి హయాంలో 6,346 మందికి మాత్రమే షాధి తోఫా ఇచ్చారు.గతంలో ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చేవారని, టిడిపి హయాయంఓ 12.50,000 మందికి ఇచ్చాఉ. వైసిపి ప్రభుత్వం ఏమి ఇవ్వలేదని, వైసిపి హయాంఓ ముస్లింల పరిస్తిఇ చిరిగిన బనియన్లు వేసుకోవాల్సన దుస్తితినెలకందని, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారారుణలు ఇచ్చేవారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక నిధులువిడుదల చేయలేదు చైర్మన్కి కనీసం కుర్చీలు కూడా అందలేదు. వీరికి గతంలో రూ.20 లక్షలు ఇచేచవారు అని గుర్తుచేసారు. టాప్– 100 యూనివర్శిటిలో సీట్ వస్తే నిధులు ఇస్తామనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేసారు.రాష్ట్రంలో ఉర్దూ యూనివర్శిటి ఏర్పాటుకు టిడిపి సన్నాహాలు కింద ఉర్వకల్లు వద్ద 144 ఎకరాలు భూమి కేటాయి ంచారని గుర్తుచేసారు. ఈ భూమివైసిపి నేతలు కబ్జాకి యత్నం అని పత్రికల్లో వార్తలు వచ్చాయని గుర్తుచేసారు. ఇమాములకు ఇళ్ళస్థలాలు ఇవ్వలేదుని మండిపడ్డారు. ఐదు లక్షల భీమా లేదు, ముస్లింలకు నాలుగుశాతం రిజర్వేషన్ వఅమలు కూడా ఇవ్వలేదు. ర్ష్టాంలో ముస్లింలకు భద్రతలేదు అని విచారం వ్యక్తంచసారు. మీడియా సమావేశంలో పలువురు ముస్లిం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలకు ప్రత్యామ్నాయాలు !



ప్రత్యామ్నాయాలన్నింటిలోకెల్లా ఇందులో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయని చెబుతున్నారు నిపుణులు.

✦ బియ్యపు పాలు – మిల్లులో ఆడించిన బియ్యం, నీళ్లు.. ఈ రెండూ కలిపి ఈ పాలను తయారుచేస్తారు. ఆవు పాల కంటే పల్చగా ఉండే ఈ పాలు తియ్యటి రుచిని కలిగి ఉంటాయి. మాంగనీస్, సెలీనియం.. వంటి యాంటీ ఆక్సిడెంట్ల మిళితమైన ఈ పాలు అన్ని రకాల ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడతాయి. తద్వారా రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. అంతేకాదు.. క్యాన్సర్ల ముప్పును తగ్గించడంలోనూ ఈ పాలు శ్రేష్ఠమని నిపుణులు చెబుతున్నారు.

✦ నట్ మిల్క్–బాదం, పల్లీలు, హేజల్‌నట్స్, జీడిపప్పు.. మొదలైన గింజ ధాన్యాలతో తయారుచేసిన పాలు కూడా ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉండడంతో పాటు క్యాల్షియం, విటమిన్ 'డి', విటమిన్ 'బి 12' .. వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి గుండె సమస్యల ముప్పును తగ్గించి ఎముకల దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. ❑

✦. సోయాపాలు – సోయా బీన్స్ నుంచి తయారయ్యే ఈ పాలలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయంటున్నారు నిపుణులు. ఆవు పాలతో సమానమైన పోషకాల్ని ఈ పాల నుంచి పొందచ్చంటున్నారు.

✦ కొబ్బరి పాలు – పచ్చి కొబ్బరి నుంచి తీసిన ఈ పాలు చిక్కగా, క్రీమీగా ఉంటాయి. మంచి కొవ్వులు, విటమిన్ 'సి' పుష్కలంగా లభించే ఈ పాలలో క్యాలరీలు చాలా తక్కువ! అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కటి ఆహారం అంటున్నారు నిపుణులు.

✦. ఓట్స్‌పాలు – ముడి ఓట్స్ లేదా ఓట్‌మీల్‌ను నీటితో కలిపి వీటిని తయారుచేస్తారు. క్రీమీగా ఉండే ఈ పాలు రుచికి కాస్త తియ్యగా ఉంటాయి. ఈ పాలలో పుష్కలంగా ఉండే ఫైబర్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాదు. పాల

# అంధుల కోసం స్మార్ట్ గాగుల్స్ ..

కేరళలోని నలుగురు బాలికలు అంధులకు ఉపయోగపడే స్మార్ట్‌గాగుల్స్‌ని రూపిందించారు. వాళ్ల దాన్ని తమ పాఠశాలల్లో అంధురాలిగా ఉన్న సహ విద్యార్థిని దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు పేర్కొన్నారు. నీతి అయోగ్‌లో భాగంగా అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు వేదికగా ఏర్పాటు చేస్తున్న అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో దీన్ని ప్రదర్శించారు బాలికలు. ఈ ఆవిష్కరణ మూడోస్థానం దక్కించుకోవడమే గాక అందరీ దృష్టిని ప్రముఖంగా ఆకర్షించడం విశేషం. ఆపిల్ వంటి దిగ్గజ కంపెనీలు ఈ ఆలోచనలకు శ్రీకారం చుట్టునున్న నేపథ్యంలో పాఠశాల విద్యార్థులు ఒక అడుగు ముందేసి ఇలాంటి గాగుల్స్‌ని రూపొందించాలనుకోవడం అందర్నీ సభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. ఆ బాలికలు ఎలా రూపొందించారు? ఆ ఆలోచనకు మార్గదర్శకం చేసిందెవరూ? తదితర విశేషాల గురించి తెలుసుకుందాం..

కేరళలోని సెయింట్ మేరిస్ కాన్వెంట్ గర్ల్స్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో 9వ తరగతి చదువున్న విద్యార్థులు స్మార్ట్ గాగుల్స్‌ని రూపొందించారు. ఈ నమూనాను హన్నా రీతు సోజన్, అన్సిలా రెజి, ఆన్లిన్ బిజోయ్, అంజెలినా అనే నలుగురు బాలికలు రూపొందించారు. ఈ స్మార్ట్ గ్లాస్ నమూనాని ఎదురుగా ఉన్న అడ్డంకులను గుర్తించి బజర్ ద్వారా వారిని ముందుగా హెచ్చరిస్తుంది. ఆ బాలికలు ఈ స్మార్ట్ గ్లాస్ నమూనాని త్రిసూర్‌లోని సెయింట్ పాల్స్ హయ్యర్ సెకండరీ స్కూల్ అటల్ టింకరింగ్ లాబొరేటరీ (ఎటిఎల్) తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రదర్శించారు. ఈ ఎటిఎల్‌ని నీతి అయోగ్‌లో బాగంగా అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఉన్నత పాఠశాల్లలో ఏర్పాటు చేసింది. ఇలాంటి ల్యాబరేటరీలను దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత పాఠశాలల్లో సుమారు పదివేలకు పైగా ఏర్పాటు చేసింది. అటల్ ఇన్నోవేషన్ మిషన్. ఈ ల్యాబరేటరీలను పాఠశాల విద్యార్థుల్లోని సృజనాత్మక ఆలోచన వెలికితీసి, ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసింది. అంతేగాదు ముఖ్యంగా విద్యార్థుల్లో డిజైన్ మైండ్‌సెట్, కంప్యూటేషనల్ థింకింగ్, అడాప్టివ్ లెర్నింగ్, ఫిజికల్ కంప్యూటింగ్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ ల్యాబరేటరీలను ఏర్పాటు చేసింది.

ఈ మేరకు సదరు బాలికలు మాట్లాడుతూ.. తాము రూపొందించిన స్మార్ట్ గాగుల్ బేసిక్ మోడల్ అని, దీన్ని మరింతగా మెరుగుపర్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని వివరించారు. రేబాన్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు ఇలాంటి ఆలోచనలతో ఉన్నట్లు తెలసని అన్నారు. అయితే అవి అత్యంత ఖరీదైనవి, అందరికీ అందుబాటులో ఉండదని చెబుతున్నారు. ఆ సమస్యకు చెక్‌పెట్టేలా, చౌకగా, పర్యావరణ హితంగా రూపొందించాలనేది తమ లక్ష్యం అని ఆ బాలికలు పేర్కొన్నారు. ఇక ఈ ఎటిఎల్ ప్రోగ్రాంలో లెర్నర్ లింక్స్ ఫౌండేషన్ అనే ఎన్జీవో ద్వారా నియమించబడిన ఒక మెంటర్ ఆయా విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తాడు. ఈ ఎటిఎల్ ప్రోగ్రాంలో మొత్తం మూడు వేర్వేరు పాఠశాలకు



చెందిన విద్యార్థులు అభివృద్ధి చేసిన 20కి పైగా ప్రాజెక్టులు ప్రదర్శించగా, వాటిలో మొదటి మూడు ప్రాజెక్టులు ప్రత్యేక అవార్డులను పొందాయి. అందులో ఈ స్మార్ట్ గాగుల్స్ ప్రాజెక్ట్ మూడవ స్థానాన్ని దక్కించుకుంది. కాగా ,కేరళలోని ఎటిఎల్ ల్యాబ్ ఒప్పో ఇండియా భాగస్వామ్యంతో ఏర్పాటయింది. ఈ మేరకు ఎటిఎల్ కార్యక్రమంలో ఒప్పో ఇండియా పబ్లిక్ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ వివేక్ వశిష్ట మాట్లాడుతూ. ఆ యువ విద్యార్థుల అంకితభావం, కృషికి ముగ్ధుడినయ్యానన్నారు. వారి నుంచి ఎంతో ప్రేరణ పొందానని చెప్పారు. దృష్టిలోపం ఉన్న తమ తోటి విద్యార్థి పట్ల వారు కనబర్చిన సానుభూతి వారిలోని సృజనాత్మక శక్తిని బయటకు వచ్చేలా చేయడమేగాక ఈ ఆవిష్కరణకు నాంది పలికేలా చేయడం నిజంగా గొప్ప విషయమంటూ ఆ బాలికలను ప్రశంసించారు వివేక్ వశిష్ట. ❑



# పనిలో ప్రశాంతత కావాలా?



**ఇంట్లో కంటే ఆఫీసులోనే ఎక్కువగా గడిపే రోజులివి.. పనిచేసే వాతావరణంలోని సమస్యలనూ, ఉద్వేగాల్ని ఇంటివరకూ తీసుకెళ్లకూడదంటే కొన్ని నియామాలు పాటించాలి. అప్పుడే వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ సాధ్యమవుతుంది.**

❋ ఆఫీసులో మీది ఏ స్థాయి ఉద్యోగమైనా కానివ్వండి. ఇతరులతో మాట్లాడేటప్పుడుఅవతలివారిని నొప్పించాలనో, వ్యతిరేకించాలనో,ఎత్తిచూపాలనో ప్రయత్నించడంవల్ల సుహృద్భావ వాతావరణం దెబ్బతింటుంది. వివాదాలకు పునాది అక్కడే పడుతుంది. పని ఒత్తిడితో ఒక్కోసారి కోపం, అసహనం వచ్చేస్తాయి. అలాగని వాటిని ఇతరుల మీద చూపించడం సరికాదు. తోటి ఉద్యోగులతో సత్సంబంధాలు ఉండటం వల్ల మీ ఉత్సాదకత శక్తి పెరగడమే కాదు.. చికాకులూ, చిక్కులకు దూరంగా ఉండొచ్చు.

❋ సహచరుల వ్యక్తిత్వం ఏదైనా సరే.. మీరు మీరులానే ఉండటానికి ప్రయత్నించండి. పనిలో పోటీ.. కొన్నిసార్లు అసూయ, ద్వేషాలకు కారణం అవుతుంది. అయినంత మాత్రాన వారు మీకేం శత్రువులు కాదు. ఏదైనా ఆ పనివరకే అని అర్థం చేసుకుంటే ఈ ఇబ్బందులు ఉండవు. మీ మధ్య ఏవైనా మనస్పర్థలు వస్తే వాటిని తొలగించుకోవడానికి మొదటి అడుగు మీరే వేయండి.

❋ పని చేస్తోన్న చోట కొందరి స్నేహం, ఇతరుల మధ్య వచ్చే విభేదాలు, తోటివారి పనితీరు వంటి విషయాలు.. మీ దృష్టిని మరలుస్తూ ఉంటాయి. వాటి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి.. అనవసర సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందని మరచిపోవద్దు. ముఖ్యంగా ఇతరుల విషయాలను పదే పదే చర్చించుకోవడం, వదంతులు క్రియేట్ చేయడం, నచ్చని సహోద్యోగులను చులకన చేసి మాట్లాడటం వంటివి చేయొద్దు. ఇవన్నీ మిమ్మల్ని మీరు తక్కువ చేసుకునేలా చేస్తాయి. ఒకవేళ మీకు సంబంధం లేని విషయాలను ఇతరులు ప్రస్తావిస్తుంటే వీలైనంతవరకూ వాటిని ఇగ్నోర్ చేయండి. క్రమంగా వారే ఆ పని మానేస్తారు. ఈ అలవాటు మీ సమయాన్ని సద్వినియోగం చేయడమేకాదు. ఒత్తిడినీ దరిచేరనివ్వదు.

❋ పని ప్రదేశంలో రాజకీయ, కుల, మతాలకు సంబంధించిన విషయాల్లో వాదనల్లోకి వెల్లక పోవడమే మంచిది. ప్రతి ఒక్కరూ వారికెదురైన అనుభవాలు, పెరిగిన నేపథ్యాలకు అనుగుణంగా స్పందిస్తూ ఉంటారు. ఎవరైనా మీ అభిప్రాయాలకు అనుగుణంగా మాట్లాడితే.. వీలైనంత వరకూ స్పందించొద్దు. వీటి వల్ల గొడవలు పెరుగుతాయే తప్ప తగ్గవు. పైగా మిమ్మల్ని వర్గాలుగా విడగొట్టి పని వాతావరణాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ❑

# క్యాబేజ్ మంచి పోషకాహారం

క్యాలీఫ్లవర్ లానే క్యాబేజ్ మంచి పోషకాహారం. ఇందులో విటమిన్లు, ఫొలేట్, మాంగనీస్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, పీచు, గ్లూకోజ్, ఫ్రక్టోజ్, ఐరన్, భాస్వరం, సోడియం, జింక్, కాపర్, మాంగనీస్, ఇలా అనేక పోషకాలు ఉన్నాయి. క్యాబేజ్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు నొప్పి, వాపుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇది మంచి బ్యాక్టీరియాను వృద్ధిచేస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంతించి, కలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. రక్తం గడ్డకట్టకుండా, ఇతరత్రా గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఊబకాయం రానివ్వదు. రేడియేషన్ థెరపీ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. క్యాన్సర్‌ను సైతం నిరోధిస్తుంది. క్యాబేజ్ రుచికరమే అయినపనపటికీ.. ఒక్కో సీజన్‌లో కాసనత వెగటు వాసన వస్తుంది. అలాంటప్పుడు కూర దించే ముందు అరకప్పు పాలు పోసేనత ఆ వాసన పోవడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. కొందరు కూరల్లో గ్రేవీ కోసం ఉల్లికి బదులుగా క్యాబేజ్ వాడుతున్నారు. దీన్ని కూరగానే కాదు.. సలాడ్, సూప్ రూపాల్లోనూ తినొచ్చు. దీంతో చేసే పకోడీ సూపర్‌గా ఉంటుంది. క్యాబేజ్‌లో బ్రసెల్స్, కింగ్ క్యాబేజ్, ఆకుపచ్చ, ఎరుపు, ఊదా రంగుల క్యాబేజ్ ఇలా చాలానే రకాలున్నాయి. బలాన్నీ ఆరోగ్యాన్నీ ఇచ్చే క్యాబేజ్‌ని తరచూ

# మొక్కలకు చీమలా?

**చీమలు ఇంట్లో ఉండే ఆహారపదార్థాల చుట్టూ చేరి చిరాకు పెడుతుంటాయి. ఇంతేకాకుండా తోటలో మొక్కలపై చేరి వాటికీ హాని చేస్తాయి. వీటి బెడద తగ్గించే చిట్కాలివి...**

**బేకింగ్ సోడా...** వంటగదిలో దొరికే బేకింగ్ సోడాతో చీమలనురాకుండా చేయొచ్చు. వేపనూనెలో స్పూన్ బేకింగ్ సోడా వేసి రెండింటినీ కలిపి చీమలు ఉండే ప్రదేశంలో రాయాలి. ఇలా చేయడం వల్ల మొక్కలకు పట్టిన చీమలు పోతాయి.

2. వైట్ వెనిగర్ వైట్ వినెగర్, నీళ్ల సమాన పరిమాణంలో తీసుకుని సీసాలో పోసుకోవాలి. దీన్ని ఇంటి తోటలోని మొక్కల దగ్గర చేరిన చీమలపై పిచికారీ చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు ఈ నటిని పిచికారీ చేయం వల్ల చీమలు పోతాయి.

3. నిమ్మరసంలో.. సిట్రస్ వాసన చీమలను అరికట్టడానికి సాయపడుతుంది. లీటరు నీటిలో రెండు చుక్కల లవంగ నూనె, కాస్త నిమ్మరసం కలిపి మొక్కలపై స్ప్రే చేసేనత ఈ వాసనకు చీమలు పారిపోతాయి.



# పంచుకోవడం నేర్పుతున్నామా?

**ఎంతో ఇష్టంగా ఆడుకొనే తన బొమ్మను చింటూ మరెవ్వరికీ ఇవ్వడు. కానీ..** పక్కింటి రాహుల్ కారు కావాలని పేచీ పెడుతుంటాడు. పిల్లలు చిన్నప్పటి నుంచి తమవద్ద ఉన్నదాన్ని తోటివారితో పంచుకోవడానికి ఇష్టపడుతూన్నరా లేదా.. తల్లిదండ్రులు గుర్తిస్తుండాలి. ఎందుటివారి నుంచి తీసుకోవడమే కాకుండా తనవద్ద ఉన్న దాన్నివ్వడం కూడా నేర్పించాలి. లేదంటే ఇది భవిష్యత్తులో వారి వ్యక్తిత్వ లోపమయ్యే ప్రమాదవం ఉంది.



పిల్లలు తమ బొమ్మలతో ఇతర పిల్లలనూ ఆడుకోనివ్వాలని చెబితే ఒప్పుకోకపోవచ్చు ఈ అలవాటు రావాలంటే తగిన వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలి. నలుగురైదుగురిని బృందంగా ఒకచోట ఆడుకునేలా ప్రోత్సహించాలి. ఆ సందర్భాన్ని వేదికగా తీసుకున్న ఒకరి బొమ్మలను మరొకరు కలిసి పంచుకోవడమెలాగో నేర్పించాలి. అందరం ఒక్కటే అనే భావన వచ్చేలా చేయాలి. దీంతె తనకెంతో ఇష్టమైన బంతి లేదా కారు బొమ్మను మరొకర పిల్లాడు తీసుకెళ్లి పోతాడేమో అనే భయం నెమ్మదిగా వారిలో దూరమవుతుంది. ఆవతలివాడి వల్ల ఉన్న అందమైన బొమ్మ తన వద్ద లేదనే అసూయా తగ్గుతుంది. ఇతరుల వస్తువులను తీసుకవోడమే కాదు.. తన బొమ్మల్ని వారితో పంచుకునే అలవాటూ ఏర్పడుతుంది.

**సరదా ప్రాజెక్టులు..** ఇంట్లో లేదా మైదానంలో అందరూ కలిసి ఆడుకునేటప్పుడు బాబు చేతిలో అందరికీ సరిపడా బిస్కెట్లో, చాక్లెట్లో ఇచ్చి అందరికీ సమానంగా పంచమన్నాలి. అది వారిలో ఐకమత్య భావనను తెస్తుంది. ఎదుటివారికి ఏదైనాఇచ్చినప్పుడు కలిగే సంతోషం వారికర్థమవుతుంది. పిల్లలందరినీ ఒక చోటచేర్చి క్లే బొమ్మలు వేసిసరంగులేయడం చిత్రలేఖనాలు గీయడం వంటి ఆర్ట్ ప్రాజెక్టులను సరదాగా చేయించాలి. సమష్టిగా చేయించే తోటపని వారి మధ్య స్నేహబంధానాన్ని పెంచుతుంది.

**సాయం చేస్తూ..** స్నేహితులతో ఆటవస్తువులు పంచుకోవడమే కాదు తెలియని వారికి సాయం చేయడమెలాగో కూడా బాల్యం నుంచే నేర్పాలి. నెలకోసారైనా అనాథాశ్రమాలకు తీసుకెళ్లి ఆ పిల్లలను పరిచయం చేయాలి. ప్రత్యేక దినాల్లో వారికి కానుకలిచ్చేలా ప్రోత్సహించాలి. ఈ అలవాటు కష్టంలో ఉన్నవారికి సాయం చేయాలనే ఆలోచనలకు చిన్నవయసులోనే బీజం పడేలా చేస్తుంది. ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా దక్కే ఆనందం ఎలా ఉంటుందో కూడా తెలుసుకోగలుగుతారు. ❑

# కృష్ణతత్వం

ఆధ్యాత్మికం

కృష్ణతత్వం భక్తవేదాంత స్వామి కృష్ణ తత్త్వాన్ని బోధిస్తే ఒక కథ చెప్పారు. గోకులంలో ఓ వనిత నీళ్ల కుండను తలమీద పెట్టుకునేందుకు ఎవరైనా సాయపడ తారేమో నని చూసింది. అటుగా వెళ్తున్న శ్రీకృష్ణుణ్ణి పిలిస్తే అతడు పలకలేదు. వినిపించ లేదేమో నని మళ్లీ పిలుస్తూ 'కృష్ణా! ఈ కుండ బరువుగా ఉంది. కాస్త సాయం చేయవా? అంది కృష్ణుడు విననట్లే వెళ్లిపోయాడు. ఇతగాడికేమైంది? ఎప్పుడూ అడగకుండానే సాయం చేసేవాడు. ఈ రోజు పిలిచినా పలకలేదు అనుకుంది. అతి కష్టంమీద కుండ ఎత్తుకుని ఇల్లు చేరింది. అప్పటికే అక్కడున్న కృష్ణుడు ఆమెను చూస్తూనే 'రా! కుండ దించి పెడతాను అన్నాడు. ఆమె ఆశ్చర్యపోయి ఇందాక పిలిచినా రాలేదు. ఇప్పుడు పిలవకుండా వచ్చావు. నీ సాయం నాకేమీ అక్కర లేదులే' అందామె అలక వహించినట్టుగా, శ్రీకృష్ణుడు నవ్వి నేను భారం దించే వాడినే గానీ పెంచడం నా పని కాదని తెలిసి కూడా ఇలా అంటున్నావేంటి? సర్లే.. ఆ బరువు ఇంకా మోస్తానంటే నీ ఇష్టం అంటూ వెళ్లబోయాడు. దాంతో గోపిక కంగారుగా స్వామీ నీ తత్వం తెలిసిన నేనే మాయలో పడి ఇలా అన్నాను కదా! ఇక సంసార భారాన్ని మోస్తున్నవారి సంగతేంటి? అంది ఎవరు ఎంత భారం పెంచుకున్నా, నన్ను శరణు వేడితే దాన్ని దించేందుకు నేనెప్పుడూ సిద్ధమే అన్నాడు కన్నయ్య. ❑





# పాలక్ కట్‌లెట్ ..

**రోజూ చేసే మామూలు వంటలతో పాటు కొన్నిసార్లు వంటల** ప్రోగ్రాములు చూసి.. కొన్ని మార్పులతో ప్రయోగాలు చేస్తుంటాను. అలా పాలక్ కట్‌లెట్ ప్రయత్నించాను. మా వాళ్లందరికీ చాలా నచ్చింది. ఎలా చేయాలంటే. ముందుగా పాలకూర, కొత్తిమీర ఒక్కో కట్ట చొప్పున తీసుకుని.. కడిగి, తరగాలి. ఓ పాత్రలో కప్పున్న శనగపిండి, అర కప్పు బియ్యపినపండి, తగినంత ఉప్పువేసి.. కొద్ది కొద్దిగా నీళ్ల పోస్తూ.. ఉండలు కట్టకుండా పకోడీ పిండిలా కలపాలి. అందులో పావు చెంచి గరం మసాలా, అర చెంచా పసుపు, ఒక చెంచా కారం, ఇంకో చెంచా ధనియాల పొడి, రెండు స్పూన్ల నువ్వులు వేసి బాగా కలిపి పక్కనుంచుకోవాలి.కడాయి అయితే పిండి అడుగంటుతుంది కనుక నాన్‌స్టిక్ పాన్‌లో రెండు చెంచా లనూనె కాగనిచ్చి.. పావు చెంచా ఇంగువ, చెంచా జీలకర్ర, చెంచా పచ్చిమిర్చి ముద్ద వేసి వేయించాలి. అవి దోరగా వేగి.. కమ్మటి వాసన వస్తున్నప్పుడు పాలకూర, కొత్తిమీర తరుగు వేయాలి. వాటిలో ఉన్న చెమ్మ ఇంకిపోయి. పచ్చివాసన పోయే వరకూ వేగనివ్వాలి. అందులో శనగపిండిని జతచేసి కలియ తిప్పుతూ వేయించాలి. చక్కగా వేగిందనుకున్నాక.. దించేయాలి. ఈ మిశ్రమాన్ని నేతితో గ్రీస్ చేసిన పళ్లెంలోకి తీసి సమంగా సర్దాలి. పైన కొన్ని నువ్వులు కాసిని చిల్లీఫ్లేక్స్ చల్లి. నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కట్ చేయాలి.చల్లారిన తర్వాత తింటుంటే అద్భుతం అనకుండా ఉండలేరు. ❑



# జుట్టూడిపోతోందా?




**ఒత్తైన, నల్లని కురులు సొంతం చేసుకోవాలని ప్రతి అమ్మాయీ ఆరాటపడు తుంటుంది. అయితే మనం రోజూ చేసే కొన్ని పనుల వల్ల మనకు తెలియకుండానే కేశాలకు హాని కలుగుతుంది. ఫలితంగా జుట్టు రాలడం, చివర్లు చిట్లడం, నిర్జీవంగా మారడం. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, ఆ పొరపాట్లేంటో తెలుసుకుని సరిద్దుకుంటే కురులను చక్కగా సంరక్షించుకోవచ్చు.**

**ఇంతకీ అవేంటంటే..**

**ఆరనివ్వాలి..** కొంతమంది తలస్నానం చేసిన తర్వాత జుట్టు తడిగా ఉండగానే చిక్కు తీసుకుంటూ ఉంటారు. అయితే కేశాలు తడిగా ఉన్నప్పుడు కుదుళ్లు కాసనత బలహీనంగా ఉంటాయి. ఇలాంటి సమయంలో దువ్వుకోవడం వల్ల అవి ఊడిపోవడం లేదా మరింత బలహీనంగా మారి రాలిపోవడం జరుగుతుంటాయి. కాబట్టి తడిగా ఉన్న జుట్టుని దువ్వుకోకూడదు పొడిగా ఆరాకే ఎలాంటి హెయిర్‌స్టైల్‌నైనా ప్రయత్నించడం ఉత్తమం.

**ఇలా చేయద్దు !....**

తలస్నానం చేసిన తర్వాత చాలామంది జుట్టు త్వరగా ఆరిపోవాలనే ఉద్దేశంతో కేశాలను చేతుల మధ్య ఉంచి టవల్‌తో రుద్దుతూ ఉంటారు. అలాగే మరికొంతమంది తలకు టవల్ చుట్టుకుని కాసేపు అలాగే ఉంచేస్తారు. అయితే ఈ రెండు పద్ధతులూ కేశాలకు హాని చేయచ్చం టున్నారు సౌందర్య నిపుణులు. ఎందుకంటే తడిగా ఉన్న జుట్టుకు టవల్ చుట్టి ఉండడం వల్ల కుదుళ్ల వద్ద తేమ అలాగే ఉండిపోయి కుదుళ్ల బలహీనంగా మారడమే కాకుండా చుండ్రు సమస్య కూడా. తలెత్తే ఆస్కారం ఉంటుంది. అలాగే ఈ క్రమంలో చివర్లు చిట్లే అవకాశాలూ ఎక్కువే.



**... వాటిని అవసరమైతేనే....**

తడిగా ఉన్న జుట్టుని ఆరబెట్టుకోవడానికి డ్రయర్, కురులను ఉంగరాల్లా తిప్పడానికి ఉపయోగించే కర్లర్, స్ట్రెయిట్‌నర్.. ఇలా ఒకటేమిటి.. ప్రస్తుతం కేశాలంకరణలో భాగంగా మనం ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులెన్నో! అయితే వీటిని ఎంత తక్కువగా వాడితే జుట్టుకు అంత మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే వీటిద్వారా ఉత్పత్తయ్యే వేడి కారణంగా కురులు నిర్జీవంగా మారడం, చివర్లు చిట్లిపోవడం, పొడిబారినట్లుగా కనిపించడం.. ఇలా వివిధ రకాల సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి మరీఅవసరమైతే తప్ప వీటిని వాడకపోవడం మంచిది.

ట్రిమ్మింగ్ చేయించుకోవాలి.

నిర్ణీత వ్యవధుల్లో చిట్లిన చివర్లను ట్రిమ్మింగ్ చేసుకోవడం చాలా అవసరం. లేదంటే కేశాల ఎదుగుదల అక్కడితో ఆగిపోతుంది. అంతేకాకుండా కురులకు సరైన పోషణ కూడా అందక.. ఉన్న జుట్టు కూడా రాలిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎప్పటికప్పుడు ట్రిమ్మింగ్ చేయించుకోవడం కూడా ముఖ్యమే.

**.. ఆ హెయిర్‌స్టైల్స్ వద్దు..**

చాలామంది నచ్చిందనో లేక డ్రస్ మీదకు నప్పుతుందనో పోనీటెయిల్, బన్స్.. ఇలా రకరకాల బిగుతైన హెయిర్‌స్టైల్స్ వేసుకుంటూ ఉంటారు. అయితే ఇవి కూడా ఎంత తక్కువగా వేసుకుంటే అంత మంచిది. ఎందుకంటే కేశాలను బిగుతుగా లాగి హెయిర్‌స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సరిగ్గా జరగదు. ఫలితంగా జుట్టు రాలిపోయే అవకాశాలుంటాయి. కాబట్టి జుట్టుకు హాని కలగకుండా ఉండే హెయిర్‌స్టైల్స్ ని ప్రయత్నించడం మంచిది. ❑

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## ప్రకృతి వ్యవసాయంపై రచయితలతో వర్క్‌షాప్



గరుగుబిల్లి, మార్చి 24 ప్రభాతవార్త

పర్యావరణ, ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రకృతి వ్యవసాయం చేయాలన్న సందేశాన్ని పిల్లల ద్వారా తల్లిదండ్రులకు పంపించాలని జట్టు సంస్థ చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో డి. పారినాయుడు ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న ప్రముఖ రచయితలతో వర్క్‌షాపులను నిర్వహిస్తూ చిన్న పిల్లలు కూడా పాడుకునేలా అనేక అబినయ గీతాలను రూపొందించారు. ఇప్పటికే వీటిని వాచకాలుగా ముద్రించిన జట్టు సంస్థ ప్రస్తుతం వాటిని పాఠశాల విద్యార్థుల ద్వారా పాడించి వాటిని రికార్డింగ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఆదివారం నాడు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల కోసం సుస్వర గేయ సంపద కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డి.పారినాయుడు, కన్సలెంట్ టి.శివాజి, కవి, రచయిత పక్కి రవీంద్రనాద్ పాల్గొన్నారు. అలాగే ఈ పాటలను పాడటం కోసం కొంకడివరం మండల పరషత్ ప్రాథమిక కోన్నత పాఠశాల, పార్వతీపురం కె.పి.ఎం పాఠశాలల విద్యార్థినులు దుక్క ధనలక్ష్మి, ఉర్లాపు వర్షిత, దుప్పాడ బిందు ప్రియలను ఎంపిక చేశారు. ఈ గీతాలకు సంగీతాన్ని వి.సన్యాసిరావు సమకూర్చగా కీ బోర్డు సహకారాన్ని డి.రమేష్ నాయుడు అందించారు.

## ఎట్టకేలకు బొడ్డవర ప్రాంతంలో ఎమ్మెల్యే కడుబండి పాగా

శృంగవరపుకోట, మార్చి 25 ప్రభాతవార్త



ఎట్టకేలకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బొడ్డవర ప్రాంతంలో పాగా వేసినట్లు తెలుస్తోంది. ఎందుకంటే గత రెండేళ్ళగా ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజుల మధ్య నెలకొన్న విబేదాలు కారణంగా బొడ్డవర ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటించలేకపోయారు. అంతేకాకుండా కడుబండి గడపగడపకు కార్యక్రమాన్ని నియోజకవర్గంలో దాదాపు అన్ని గ్రామాల్లో నిర్వహించినప్పటికీ బొడ్డవర ప్రాంతంలో మాత్రం గడపగడపకు కార్యక్రమాన్ని ఒక్కరోజు కూడా చేపట్టలేకపోయారు. ఎమ్మెల్యే కడుబండి బొడ్డవర ప్రాంతం వైపు ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా బొడ్డవర ప్రాంతం పరిధిలో ఉన్న మూలబొడ్డవర పంచాయతీతో పాటు కిల్తంపాలెం, ముషిడిపల్లి, పెదఖండేపల్లి, దారపర్తి (గిరిజన) పంచాయతీలలో తరుచూ పర్యటిస్తూ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నట్టు తెలుస్తోంది. బొడ్డవర ప్రాంతంలో ప్రత్యేకంగా పాగా వేస్తున్నారంటే ఆలోచించుకోవాల్సిందే మరి.

## టీడీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి : సంధ్యారాణి



సాలూరు, మార్చి 25 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి అలాగే చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయటానికి టీడీపీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఆమె నివాసం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలతో నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాల్లో వార్డులలో కష్టపడి పని చేయాలని పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తూ ఎన్నికలకు సిద్ధమవ్వాలని దిశా,నిర్దేశం చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, పిన్నింటి ప్రసాద్, పరమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించరూ!

గుమ్మలక్ష్మీపురం, మార్చి 25 ప్రభాతవార్త



బత్తిలి నుంచి గుమ్మలక్ష్మీపురం మీదుగా మన్యం జిల్లా కేంద్రమైన పార్వతీపురానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మన్యం జిల్లాలోని పాలకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో గల కొత్తూరు, బామిని మండలాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రానికి పనులపై వెళ్ళాలంటే బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్సు సౌకర్యం లేనందువల్ల జిల్లా కేంద్రానికి వెళ్ళాలంటే పాలకొండ నుంచి పార్వతీపురానికి చుట్టూ తిరిగి వెళ్ళాల్సి వస్తుందని జిల్లాలోని బత్తిలి, సింగిడి, బల్లమెడ, పసుకుడి, బామిని తదితర గ్రామాలకు చెందిన ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి చుట్టూ తిరిగి వెళ్ళడంతో సమయంతో పాటు ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని వారంతా వాపోతున్నారు. ఇప్పటికైనా పార్వతీపురం ఆర్టీసీ డిపో అధికారులు స్పందించి బత్తిలి నుంచి మీదుగా గుమ్మలక్ష్మీపురం మీదుగా పార్వతీపురం జిల్లా కేంద్రంకు రోజుకు నాలుగు దఫాలుగా బస్సుసౌకర్యం కల్పించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## రాంబాబుని పరామర్శించిన మంత్రి బొత్స

గరివిడి, మార్చి 25 ప్రభాతవార్త :



వైకాపా నాయకులు, గరివిడి మండల మాజీ వైస్ ఎంపిపి ముల్లు రాంబాబుని సోమవారం రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ పరామర్శించారు. ఇటీవల రాంబాబు సీమణి ముల్లు సీతమ్మ మృతి చెందారు.సీతమ్మ మృతికి మంత్రి సంతాపం తెలిపారు.మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.రాంబా బు ఇంటికి వెళ్ళి ఆయన ధైర్యం చెప్పి, ఓదార్చారు, మంత్రి వెంట పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

## మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న : మంత్రి

కొత్తవలస, మార్చి 25 ప్రభాతవార్త



రానున్న ఎన్నికలో సార్వత్రిక ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా వైఎస్సార్‌పార్టీని గెలిపిం చాల్సిన బాధ్యత అందిరైె ఉందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం కొత్తవలస క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కొత్తవలస మండల విస్తృత స్థాయి కేడర్ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరు కలిసి కట్టుగా పని చేసి ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా కడుబండి శ్రీనివాసరావు గెలుపునకు కృషి చేయాలన్నారు. అలాగే బొత్స ఝాన్సీలక్ష్మి విశాఖ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే తైనాలా విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, నియోజకవర్గంలో ఉన్న వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్లు, స్టేట్ డైరెక్టర్లు, ఎంపిపిలు, జడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జిలు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, మండలంలో ఉన్న ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు, భూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉన్నవారినే ఆదరించండి డిప్యూటీ స్పీకర్ కోగట్ల

విజయనగరం అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త :



ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసిన వారిని గెలిపించండంటూ ఉత్సహంగా కోలగట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం దాసన్నపేట ప్రాంతంలో యాతవీధి, నాగవంశంవీధి ఇంటింట ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకుంటూ నిరంతరం ప్రజాసేవకు కట్టుబడి ఉన్నవాడినని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో చేసిన సేవలు మరిచిపోకుండా గుర్తించుకోవాలన్నారు. దాసన్నపేట ప్రజల తాగునీటి సమస్యను పరిష్కారం చేశానని తెలిపారు. నగరంలో అభివృద్ధి పనులను చేపట్టి మార్పునకు శ్రీకారం చుట్టానన్నారు. ప్రజాసేవకుడిగా ఐదేళ్ళపాటు కొనసాగాలంటే మరోసారి తమను శాసనసభ్యునిగా గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆల్తి సత్యకుమారి, పలువురు వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం చేపట్టిన బ్రాహ్మణ నాయకులు



విజయనగరం అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త :

పట్టణంలో 9వ డివిజన్ దాసన్నపేట రైతుబజార్, గెడ్డవీధి, సుబ్రహ్మణ్యంపేట తెలుగుదేశం బ్రాహ్మణ కమిటీ నాయకులు బాబు చెంతకు బ్రాహ్మణాస్త్రం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి జాతీయ తెలుగుదేశంపార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రజలకు కల్పించిన హామీలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు బ్రాహ్మణులపై దాడులు, హిందువు దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబునాయుడు కాలంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్‌ని ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, బ్రాహ్మణులకు న్యాయం జరగాలంటే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వారి గుర్తు సైకిల్‌పై ఓటు వేసి తెలుగుదేశం, జనసేన, బిజెపి అభ్యర్థి అదితిగజపతిరాజును గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పేరి రామయ్యపంతులు, ద్వాదశ వేణు, వడ్లమాని సుభద్ర, దవళ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి మున్సిపల్ కమిషనర్ నాయుడు

విజయనగరం అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త :



త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ సి.హెచ్.తిరుమలరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓటుపై ప్రజలందరికీ ఓటు హక్కు అవశ్యకతను, విశిష్టతపై అవగాహన కల్పించారు. నగరపాలక సంస్థ ఉద్యోగులు, సిబ్బంది మానవహారంగా ఏర్పడి ఓటుహక్కు ప్రాధాన్యతపై ప్రజలకు చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా సహయ కమిషనర్ తిరుమలరావు మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటి దన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, పారిశుద్ధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ, రామకృష్ణ, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ చైర్మన్ స్వగృహంలో హోలీ సంబరాలు



విజయనగరం అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా హోలీ పండుగను అత్యంత వైభోపేతంగా జరుపుకొన్నారు. అందులో భాగంగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఇంట హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్జిశ్రీనివాసరావు మాట్లాడుతూ విజయనగరం ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీలక్ష్మీనరిసింహ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. జిల్లా ప్రజలందరిపై హోలీ పండుగ ఉత్సహాన్ని నింపుతుందన్నారు. ఈ పండుగ అన్ని మతాలను బిన్నత్వంలో ఏకత్వం అనే సూక్తికి సరైన నిదర్శనమన్నారు. కులమతాలకు అతీతంగా జరిగే ఈ పండుగ హోలీ పండుగని ఆయన తెలిపారు.

## ఘనంగా హోలీ పండుగ

కొత్తవలస, మార్చి 25 ప్రభాతవార్త :



మండలంలోని జిందాల,శారత పరిశ్రమలో సోమవారం హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు, పిల్లలు, పురుషులు, రంగులతో విరజిల్లుతూ ఆనందంతో డ్యాన్స్ చేశారు. అలాగే నిమ్మలపాలెం గ్రామంలో అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## కులమతాల మధ్య చిచ్చుపెట్టినవారిని ఓడించాలి

సాలూరు, మార్చి 25 ప్రభాతవార్త :



రానున్న శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో అభివృద్ధి ముసుగులో ప్రజల మధ్యలో కుల, మతాల చిచ్చు పెట్టి, దిశ, రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతున్న పార్టీలను ప్రజలు ఓడించాలని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, ఎం.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం ప్టణ సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మధ్య కులాలు, మతాలు వారీగా ప్రజలను విభజించి, చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా దేశంలో జరిగిన అనేక ఘటనల్లో రుజువుగా నిలిచాయని, ఇటీవల మణిపూర్‌లో దూగతాలు జరుగుతుంటే ర్ష్టాంలో ఉన్న టీడీపీ, వైసిపి, జనసేన నోరు మెదపలేదని అనేక విషయాలు వివరించారు. ఎన్.వై నాయుడు, ఎం.శ్రీనివాసరావు, టి.ప్రభాకర్, జానకీరాం, శంకరరావు, రాయుడు, జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ రావాలమ్మ తీర్థ మహోత్సవం

వేపాడ, మార్చి 25 ప్రభాతవార్త



మండలంలోని చినగుడిపాల గ్రామ పంచాయతీ శివారు బోజంకివానిపాలెం గ్రామంలో శ్రీరావాలమ్మ తీర్థ మహోత్సవం సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. నవదుర్గాదేవి విగ్రహాల ఆవిష్కరణతో పాటు ప్రత్యేక పూజలు,హోమాలు,వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య వైభవంగా జరిగాయి. అలాగే మహిళా కోలాటంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా ఈ తీర్థ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బారీ అన్న సమారాధనలో చినగుడిపాల, నీలకంతరాజపురం, పెద్దగుడిపాల, భర్తవానిపాలెం, నల్లబిల్లి, చలుమూరి వానిపాలెం దితర గ్రామాల నుంచి సుమారు ఐదు వేల మంది భక్తులు హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకటన చినరామనాయుడు హాజరు కాగా, స్థానిక సర్పంచ్ బోజంకి రామునాయుడు ఆధ్వర్యంలో మొదటి రోజు కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

## ఆద్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఇష్టం



గరుగుబిల్లి, మార్చి 25 ప్రభాతవార్త

మనిషికి నిజమైన ఆనందం భగవంతుని వద్ద దొరుకుతుందని అదే విధంగా ఆద్మాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం తనకు ఎంతో ఇష్టమని ఈ మేరకు రావుపల్లిలో జరిగిన శ్రీ సీతారామమందిర పున: ప్రతిష్ట మహోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ మందిర పున: ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం ముగింపు సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడుతో కలిసి హాజరైన ఉపముఖ్యమంత్రి రాజన్నదొర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆద్యాత్మిక చింతనతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్‌రావు, బొబ్బిలి సివిల్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్‌నరేష్‌ల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించి రావుపల్లి గ్రామంతో పాటు మరో పరిసర గ్రామాల ప్రజలకు వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ద్వాపురెడ్డి రామ్మోహనరావు, బొబ్బిలి సివిల్ సర్జన్ డాక్టర్ గుల్ల రామ్‌నరేష్‌లు ఆరోగ్యపరంగా తగు సూచనలు, సలహాలు అందించారని ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుల్ల కాశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన తహాశీల్దార్

శృంగవరపుకోట, మార్చి 25 ప్రభాతవార్త



ఎస్.కోటలోని పలు పోలింగ్‌స్టేషన్‌లను తహాశీల్దార్ కిరణ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. బర్మా కాలనీ, శ్రీనివాస కాలనీ, రైల్వే కాలనీలలో ఉనన 13,15,20, 21,31,32,34 పోలింగ్ స్టేషన్‌లను తహాశీల్దార్ కిరణ్‌కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలలో ఎమ్మెల్యే ముమ్మర ప్రచారం

బొబ్బిలి, మార్చి 25 ప్రభాతవార్త :



బొబ్బిలి మండలం కాశిందొరవలస, పంచాయితీ పరిదిలోని పలుగ్రామాలలో ఎమ్మెల్యే సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డొంగురువలస, ఎరకందొరవలస, మోసూరువలస, చిలకమ్మవలస గ్రామాలలో పర్యటించి వైకాపాకు మరోసారి ఓటువేసి తమను గెలిపించి జగన్‌మోహనరెడ్డిని మరోకసారి సిఎంగా చేయాలని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పధకాలు అమలు చేయడంలో మా పార్టీకే చెందిందని ఎమ్మెల్యేను అన్నారు. తాగునీరు, ఉండడానికి ఇళ్ళు నిర్మించామని, పాటశాలు నిర్మించామని అన్నారు. ఇంకా ఉన్న సమస్యలను ఎన్నికలతరువాత చేస్తామని వారికి బరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో కాశిందోర సర్పంచి కె సూర్యారావు,శంబంగి వేనుగోపాలనాయుడు తదిరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం అభ్యర్ధి బేబినాయన ప్రచారం



బొబ్బిలి, మార్చి 25 ప్రభాతవార్త :

9వార్డులో తెలుగుదేశంపార్టీఅభ్యర్ధి ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన)ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తెలుగుదేశంపార్టీకు గెలిపిస్తేఅన్నివర్గాలకు సంక్షేమ పధకాలు అందింస్తామని అహామీ ఇచ్చారు. చంద్రబాబుయుడు ,రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధిచేసే గొప్పనాయుకుడు అన్నారు. 6గ్యారంటీలతో అందరికి మేలు కలిగేలా రూపొందించే విదంగా చర్యలు తీసుకొంటున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీనాయకులు గిరడ అప్పలస్వామి,అల్లాడ భాస్కరరావు, రాంబర్కిశరత్ తదితరులు పాల్గొన్నారని అన్నారు.అలజంగి గ్రామానికి చెందిన 30 ఎస్సీ మాదిగ కుటుంభాలు తెలుగుదేశంపార్టీలో సోమవారం చేరినట్లు బేబినాయన తెలియజేసారు.

## మరణించిన స్నేహితుని కుటుంబానికి ఆర్ధిక సాయం

లక్కవరపుకోట, మార్చి 25 ప్రభాతవార్త :

మండంలోని ఖాసాపేట శివారు పోతలవానిపాలెం గ్రామానికి చెందిన పోతల త్రినాద అనే వ్యక్తి ఈ నెల 11 రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ వార్త తెలుసుకున్న అతనితో కలిసి ఎల్.కోట జడ్పీ హైస్కూల్‌లో పదోతరగతి వరకు చదువుతున్న పూర్వ విద్యార్థులు మరణించిన త్రినాద కుటుంబ పరిస్థితి తెలుసుకుని వెంటనే స్పందించి అప్పటి స్కూల్ ఎస్‌పిఎల్ బండ గోవిందరావు ఆధ్వర్యంలో యాభై వేలు సేకరించి ఆదివారం మిత్రులు అందరూ కలిసి త్రినాద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం మృతిని భార్యకు నగదును అందజేసి ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సహయ సేకరణలో 96-97 బ్యాచ్ నుంచి 40 వేలు 97-98 బ్యాచ్ వాళ్ల పది వేలు మొత్తంగా యాభై వేలు కలిపి సేకరించడం జరిగిందని గోవిందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి జగదీష్ కొండేటి ఫణికుమార్, కాటపల్లి రాంప్రసాద్, కొట్యాన ఎర్నాయుడు, బోజంకి సూర్యనారాయణ, గోవిందరావు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో మిమ్స్ ఉద్యోగుల నిరసన ర్యాలీ

నెల్లిమర్ల,మార్చి 25 ప్రభాతవార్త



తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మిమ్స్ ఉద్యోగులు సోమవారం ర్యాలీ చేశారు. అనంతరం రోడ్డుపై బైఠాయింపుచేసి తమ నిరసన తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 54 రోజులుగా సమ్మె చేస్తూ నెల్లిమర్లలో నిరసన శిబిరం కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నిరసన శిబిరం నుంచి మొయిద జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. తిరుగు ముఖంలో మిమ్స్ ప్రధాన గేటుకు సమీపంలో విజయనగరం- పాలకొండ రోడ్డుపై బైఠాయింపు చేశారు. తమకు రావాల్సిన డిఎలు చెల్లించాలని, సస్పెండ్ అయిన ఉద్యోగులను బేషరతుగా విధుల్లోనికి తీసుకోవాలని తదితర పలు డిమాండ్ల పరిష్కారానికి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకుడు సురేష్ నాయకత్వం వహించారు. సిఐటియు నెల్లిమర్ల నాయకుడు కిల్లంపల్లి రామారావు, మిమ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు, మహిళలు, పలు గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## జగన్ డ్రగ్ మాఫియాతో యువత భవిష్యత్తు నాశనం

### టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి



నెల్లిమర్ల,మార్చి 25 ప్రభాతవార్త

రాష్ట్రంలోని యువత భవిష్యత్తును జగన్ డ్రగ్ మాఫియా చిదిమేస్తున్నదని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి విమర్శించారు. నెల్లిమర్లలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. టిడిపి హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో మొదటి స్థానంలో ఉన్న ఏపిని జగన్‌రెడ్డి గంజాయి,డ్రగ్ రవాణాలో మొదటి స్థానానికి చేర్చారని విశాఖను స్టేట్ క్యాపిటల్‌గా మారుస్తానని చెప్పి డ్రగ్ క్యాపిటల్‌గా మార్చారని వనజాక్షి మండిపడ్డారు. గతంలో విజయవాడలో ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎంఎల్ఎ చంద్రశేఖరరెడ్డి కీలకంగా వ్యవహరించారని ఇప్పుడు ఏకంగా డ్రై ఈస్ట్‌తో కలిపి 50వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కలన్ వంటి భయంకర డ్రగ్ ఉన్నాయని సిబిఐ తననివేదికలో పేర్కొందని ఆమె తెలిపారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఎపిలోనే దొరుకుతున్నాయని, కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్లు ప్రజల ఇళ్లు ఒళ్లు ప్రాణాలు జగన్ నాశనం చేశాడని ఇపన్పుడు గంజాయి డ్రగ్స్ కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని డ్రగ్స్ క్యాపిటల్‌గా మారుస్తున్నారని, జగన్‌రెడ్డి దోపిడీని యువత ప్రశ్నించకుండా నిలదీయకుండా ఉండడం కోసం మత్తులో దించి గేమింగ్‌న, క్యాసినోతో జాతిని నిర్వీర్యం చేస్తూ తల్లిదండ్రులకు కడుపు కోత మిగులుస్తున్నాడని భవిష్యత్తులో దీనికి తగినంత మూల్యం జగన్ రెడ్డి చెల్లించుకోకతప్పదని వనజాక్షి హెచ్చరించారు.ఈ సమావేశంలో వనజాక్షితో పాటు టిడిపి నెల్లిమర్ల నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి,జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, కార్యదర్శి బొంతు ఉమ, కౌన్సిలర్లు నరవ రామలక్ష్మి, మజ్జి అన్నపూర్ణ, మండల మహిలా అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మి, పొడుగు కృష్ణవేణి, చందక గౌరి, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జీతాల కోసం పంప్ హౌస్ కార్మికుల ఆకలి దీక్ష నేడు

నెల్లిమర్ల, మార్చి 25 ప్రభాతవార్త



పంప్ హౌస్ కార్మికుల జీతాల చెల్లింపును డిమాండ్ చేస్తూ విజయనగరం నగర పాలక సంస్థ కమీషనర్ కార్యాలయం ఎదుట ఈనెల 26 మంగళవారం ఆకలి దీక్ష చేపట్టనున్నట్లు సిఐటియు జిల్లా నాయకుడు ఎ.జగన్మోహన్ వెల్లడించారు. విజయనగరం ప్రజలకు తాగు నీరు అందిస్తున్న ముసిడిపల్లి, రామతీర్థం, నెల్లిమర్ల మాస్టర పంప్ హౌస్ కార్మికులకు గత కొన్ని నెలలుగా జీతాలు చెల్లింపు జరగకపోవడంతో వారు కొద్ది రోజుల నుంచి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అయితే సోమవారం చెల్లింపుచేస్తానని కాంట్రాక్టర్, అధికారులు ఇచ్చిన హామీ అమలు కాలేదని, పలితంగా మంగళవారం ఆకలి దీక్ష చేసేందుకు నిర్ణయించామని ఆయన తెలిపారు. అధికారులు వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంప్ హౌస్ కార్మికులుపాల్గొన్నారు

# లెజెండ్ మూవీ కలర్స్ ప్రభావం

బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీనుకలిసి మూడు బ్లాక్ బస్టర్స్ అందించారు.. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్, వారాహి చలనచిత్రంబ్యానర్లపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట , అనిల్ సుంకర ,సాయికొర్రపాటి నిర్మించిన చినరతం లెజెండ్.. వారి సెకండ్ కొలాబరేషన్‌లో మార్చి 28న విడుదలై 10 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. లెజెండ్ 10 ఇయర్స్ పురస్కరించుకుని మేకర్స్ మార్చి30న రీరిలీజ్ చేస్తున్నారు. తాజాగా రీరిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు... ఈ



బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో మరోసినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ, బోయపాటి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ లెజెండ్‌ను రీరిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించటం ద్వారా ప్రజెంట్ సర్‌ప్రైజ్ అందించారు.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.. మరో 5 రోజుల్లో థియేటర్లలో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రీరిలీజ్‌గా రాబోతోంది.

# థియేటర్లలో చూడాల్సిన సినిమా:

**నాని మూవీవర్క్స్ , రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన ఈచిత్రం కలియుగం పట్టణంలో.. కొత్తకాన్సెప్ట్‌తో రాబోతోంది. ఈమూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి నిర్వహిస్తున్నారు.. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ నిర్మించిన ఈచిత్రం మార్చి29న రాబోతోంది.. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు నరేష్ రామ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

సీనియర్ నటుడు గుమ్మడి గారికి బంధువు, గుమ్మడిగారు నరేష్ కి తాతయ్య వరుస అవుతారు.. అలా మొదట్నుంచి సినిమాల మీద ఆసక్తి ఏర్పడింది.. తెలుగువారైనా నరేష్ తల్లిదండ్రులు చెన్నైలో స్థిరపడటంతో అక్కడ తమిళ పరిశ్రమలో ప్రయత్నాలు మొదలుపెట్టారు.. పలు



యాడ్స్,సినిమాలు చేసిన నరేష్ రామ మీడియాతో మాట్లాడారు. అవకాశాల కోసం వెయిట్ చేస్తూ ఉండగా, ఈ సినిమా కోడైరెక్టర్ నన్ను పిలిచి ఈ ఆఫర్ ఇప్పించారు.. .డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి నా ప్రొఫైల్ చూసి ఒకే చేశారు.. ఆ పాత్ర బాగుంటుంది.. నాకు కథ నచ్చింది.. అందుకే ఈసినిమా చేశాను.. డైరెక్టర్ చాలా కూల్ . తనకి కావాల్సినట్టుగా నాకు చెప్పి చేయించుకున్నారు. ఆయనతో ఇంకా వర్క్ చేయాలని ఉంది.. హీరో విశ్వ కార్తికేయ బిజీగా ఉన్నారు. నిర్మాతుల బాగా క్లోజ్ అయ్యారు. బ్రదల్‌లా ఉండేవారు.. ఇది ఒక థ్రిల్లర్ మూవీ అని తెలిపారు.. అందరూ థియేటర్లలోచూసి ఎంజయ్ చేసే సినిమా అన్నారు.. మార్చి29న ఈసినిమా రాబోతోందని తెలిపారు..

# 'శ్రద్ధాకపూర్ చెప్పకనే చెప్పేసింది...

బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధాకపూర్ రచయిత రాముల్ మోడీతో ప్రేమలో ఉందంటూప్రచారం సాగుతోంది... ఈ జంట తమ బంధాన్ని అధికారికం చేసిందని భావిస్తునాననరు. శ్రద్ధా ఇటీవల సోషల్‌మీడియా పోస్ట్ అభిమానుతో ఇంటరాక్షన్ చాలా సందేహాలకు తెర దించాయి..ఇపుడామె రిలేషన్‌షిప్ ఉన్నతస్థితిలో ఉన్నట్టు తెలుసోతనంది..తొలుత ఆనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ప్రీవెడ్డింగ్ వేడుకలకు బయలుదేరినపుడు విమానాశ్రయంలో వీరిద్దరూ కలిసే ఫొటోలు దిగారు.. కొన్ని రోజుల క్రితం వారి సంబంధానికి ఇరువైపులా కుటుంబాలు ఆమోదం తెలిపాయనే ఊహాగానాలు సాగాయి.. ఇపుడు ఆశ్చర్యకంగా శ్రద్ధా స్వయంగా రాహుల్ మోడీతో అనుబంధంపై లీకులు ఇచ్చింది.



# శ్రీదేవి మూవీస్ కొత్త చిత్రం ప్రారంభం

ముచ్చటగా మూడోసారి మోహనకృష్ణ ఇంద్రగంటి, శ్రీదేవిమూవీస్ కాంబినేషన్‌లో కొత్త చిత్రం ప్రారంభమైంది.. ప్రియదర్శి ,రూప కొడువాయూర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీదేవి మూవీస్ సంస్థలో ప్రొడక్షన్ నెం.15గా రూపొందుతోంది.. ఈచిత్రం సోమవారం ఉదయం సంస్థ కార్యాలయంలో పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు దృశ్యానికి నిర్మాత శివలెంకకృష్ణ ప్రసాద్ సతీమణి అనిత క్లాప్ ఇచ్చారు.. దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ సతీమణి ఉమా మహేశ్వరి కెమెరా స్విచ్చాన్‌చేశారు.. నిర్మాత శివలెంక మాట్లాడుతూ, ప్రియదర్శికి హీరోగా యాప్ట్ సబ్జెక్ట్ ఇది అని అన్నారు. తెలుగమ్మాయి రూపకొడువాయూర్ ఇందులోహీరోయిన్‌గా నటిస్తోందనితెలిపారు. ఇదోక్యూట్‌ఫిల్మ్ అని అన్నారు.. స్వీట్ ఎంటర్‌టైనర్‌గా చక్కటి వినోదంతోపాటు మంచి భావోద్వేగాలకు అధిగ ప్రాధాన్యం ఉంటుందన్నారు..





న్యూ ఫొటో లుక్: శ్రీలీల

# 'ధూం దాం' మూవీ కొత్త పోస్టర్

చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్ జంటగా నటిస్తున్నచిత్రం ధూం దాం.. సాయికుమార్, వెన్నెల కిశోర్, పృధ్వీరాజ్, గోపరాజు నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు.. ధూం దాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయి కిశోర్ రూపొందిస్తున్నారు.. చిత్రీకరణ దశలో ఉంది.. ఈసినిమా ఈసమ్మర్‌కు విడుదల కావటానికి రెడీ



అయ్యింది., తాజాగా హోలీ పండుగ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. విదేశీ లొకేషన్స్‌లో చేతన్, హెబ్బా జంటగా నడుచుకుంటూ వస్తున్నారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది.. త్వరలోనే సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్ అనౌన్స్‌చేయనున్నారు.

# గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి.. గీతం విడుదల

విశ్వక్‌సేన్ ...సినిమాల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ,,, పలు విజయాలను సొంతం చేసుకుంటున్నారు. ఇపుడు ఆయన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే మరో వైవిధ్యమైన చిత్రంలో నటిస్తున్నారు.. ఇందులో ఆయన మాస్‌ని మెప్పించే గ్యాంగ్‌స్టర్‌పాత్రలో కన్పించనున్నారు. ఇటీవల విడుదల తేదీని ప్రకటించిన యూనిట్.. సినిమా ప్రమోషన్స్‌లో జోరుపెంచేసింది.. సంగీత దర్శకుడు యువన్ శంకర్‌రాజా ఈచిత్రానికి సంగీతం అందిసున్నారు.. ఇప్పటికే ఆయనస్వరపరిచిన ఆల్బమ్ నుంచి విడుదలైన మెలొడీ సాంగ్ విశేషంగా ఆకట్టుకుంది.. ఈ పాట యూట్యూబ్‌లో దాదాపు 50 మిలియన్ల వీక్షణలతో చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇపుడు చిత్రంయూనిట్.. ఈసినిమా



నుంచి మోత అనే మరో పాటను విడుదల చేసింది... యువన్ శంకర్ రాజా తనదైన శైలిలో మాస్‌ను మెప్పించేలా ఈ పాటను స్వరపరిచారు.. ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. హోలి రోజున మోత పాటను విడుదల చేసి, పండుగ వాతావరణానిన మరింత సందడిగా మార్చింది యూనిట్.. అందాల తార అయేషా ఖాన్ ఈ ప్రత్యేకపాట కోసం విశ్వక్‌సేన్‌తోకలిసి తెరను పంచుకోవటం అదనపు ఆకర్షణగా నిలిచింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపైసూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. ఈచిత్రానికి కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. మే 17న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకానుంది.

# ఇంతటి డైరెక్టర్‌ను నా కెరీర్‌లో చూడలేదు:...

మిల్కీ బ్యూటీ తమన్నా ... తాజాగా వరుస ప్రాజెక్టుల్లో నటిస్తూ తనసత్తా చాటుకుంటోంది. ఇండ్రస్టీలో 19ఏళ్ల కెరీర్‌ను పూర్తిచేసుకుంది.. ఇపుడు ఫుల్ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. బాలీవుడ్, టాలీవుడ్‌ల్లో సినిమాలతోపాటు వెబ్‌సిరీస్‌ల్లో నటించి ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. ఇపుడు తెలుగులో ఓ చిత్రం చేస్తోంది. 2022లో ఓటిటిలో విడుదలై సూపర్‌హిట్ అందుకున్న ఓదెల రైల్వేస్టేషన్ మూవీకి సీక్వెల్‌గా ఓదెల 2 తెరకెక్కుతోంది.. ఇందులో తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది.. మహాశివరాత్రి సందర్భంగా మేకర్స్ ఈచిత్రం నుంచి విడుదలచేసిన ఆమెలుక్‌కు అనూహ్య స్పందన వచ్చిన విషయం విదతమే. ఈసీక్వెన్స్‌కు సంపత్ నంది క్రియేటర్‌గా పనిచేస్తున్నారు.. అంతేకాకు ఒడా సహనిర్మాతగా కూడ ఉన్నారు. ఇదిలా ఉంటే తమన్నా లుక్ కోసం కాస్ట్యూమ్స్ డిజైనర్ నుంచి పోస్టర్ డిజైనింగ్ వరకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ చెబుతూ, సోషల్ మీడియాలో పోస్ట్‌పెట్టారు. ఈ పోస్ట్‌కు తమన్నా రిప్లై ఇస్తూ, సంపత్ నందిపైప్రశంసలు కురిపించారు. సినిమా తీయటం అనేది అందరూ సమన్వయంతో పనిచేయటం అని నేను గట్టిగా నమ్ముతా నని, ఒక్క విజన్‌తో మూవీ మొదలైనా టీమ్‌అంతా కలిసి పనిచేస్తే మంచి అవుట్‌పుట్ వస్తుందని తెలిపారు. సంపత్ నంది దీన్ని బాగా అర్థం చేసుకున్నారని, నా 19 ఏళ్ల కెరీర్‌లో సంపత్ నంది లాంటి డైరెక్టర్‌ను, ఇలా ప్రతి ఒక్కరి సహకారాన్ని ప్రశంసించటం ఎపుడూ చూడలేదన్నారు. అందరూ సమష్టిగా కలిసి పనిచేస్తే పోస్టర్ ఫైనల్ లుక్ వచ్చిందని, అది అందరికీ నచ్చింది .అంటూ తమన్నా పెట్టిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది.



శ్రీకాకుళం వార్త



# పేదల సంక్షేమాన్ని అభివృద్ధి కోరుకునేది జగనన్న ఒక్కరే

## వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ సాయిరాజ్



సోంపేట, మార్చి 25, ప్రభాతవార్త

పేదల గుండెచప్పుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని ఎల్లప్పుడూ కోరుకునేది ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయసాయిరాజ్ గ్రామస్తులకు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త పిరియా విజయ సాయిరాజ్ సోంపేట మండలంలో జింకిభద్ర బెంకిలి బారువ పంచాయతీ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పార్టీకి మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో భాగంగా ఉపాధి వేతన దారులకు గ్రామ ప్రజలకు పిరియా విజయ సాయిరాజ్ కోరారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది సస్యశ్యామలంగా ఉంటుందని, పేదలకు బాసట నిలిచిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమే అని అన్నారు. తదనంతరం మశాఖపురం పంచాయతీ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం వేతనదారులతో సమావేశమై పంచాయితీ గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఓటు హక్కు వినియోగించాలని, వైస్సార్సీపీ ప్రభుత్వ హయంలో పంచాయితీకి జరిగిన మేలును, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సోంపేట ఎంపీపీ డా.నిమ్మన దాసు వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు సిలగాన భాస్కరరావు అధ్యక్షుడు బారువ సర్పంచ్ ఎర్ర రజినీ తారకేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, జింకిభద్ర సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్ బెంకిలి సర్పంచ్ పిరియా దేవికా ధర్మేంద్ర, వైఎస్ఆర్సిపి ముఖ్య మధు రాజారావు, నగిరి బెనర్జీ, పొడుగు కామేశ్వరరావు, తిరుపతి రెడ్డి, ఎంపీటీసీలు, కన్వీనర్లు ఆయా పంచాయతీల స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# చక్ర తీర్థ స్నానాలకు పోటెత్తిన భక్తులు..



హిరమండలం, మార్చి 25, ప్రభాతవార్త

డోలోయాత్ర మహోత్సవంలో భాగంగా హిర మండలం సుభలయమెట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి చక్రతీర్థ స్నానాలకు సోమవారం మధ్యాహ్నం భక్తులు పాల్గొని వంశధార నదిలో స్నానం ఆచరించారు. చక్రతీర్థ స్నానాలకు విచ్చేసిన భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం కమిటీ సభ్యులు నిర్వహించారు. శుక్రవారం నుంచి మొదలై సోమవారం వరకు డోలో యాత్ర నిర్వహించారు. ప్రతి రోజు రాత్రి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో భక్తులు రాత్రి వేళల్లో భజన కార్యక్రమాలు నిర్వహించే వారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పటిష్టంగా మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమలుపై ప్రత్యేక దృష్టి

## జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలాని సమూన్

హిరమండలం, మార్చి 25, ప్రభాతవార్త



సాధారణ ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్‌ను పకడ్బందీగా, పటిష్టంగా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలానిసమూన్ అన్నారు. సోమవారం సాధారణ ఎన్నికల 2024 దృష్ట్యా కొత్తూరు, హిరమండలం, ఎల్ఎన్ పేట మండలాల్లో పర్యటించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లపై ఆరాతీశారు. పర్యటనలో భాగంగా ఆయన కొత్తూరు నియోజకవర్గం ఆర్ఓతో కలసి కొత్తూరు మండలం కేర్లెమ్మ అంతర్ జిల్లా చెక్ పోస్ట్‌ను, హిరమండలం, ఎల్ఎన్ పేటలో పోలింగ్ స్టేషన్ సందర్శించి ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. అలాగే ఆముదలవలస మండలం కృష్ణాపురం వద్ద ఎఫ్ఎస్టి బృందాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ అమల్లోకి రావడం జరిగిందని, ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుందని, అనంతరం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ అనౌన్స్మెంట్ నుంచి నోటిఫికేషన్ వరకు మధ్యనున్న సమయంలో ఎంసిసి అమలుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎంసిసి సంబంధించి ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ భవనాల్లో పోస్టర్లు, వాల్ రైటింగ్స్, బ్యానర్లు, హోర్డింగ్స్, తదితర అన్ని మొదటి 24, 48 గంటల్లోనే తొలగించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎంసిసి అమలుపై అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి చేసి సిద్ధంగా పెట్టుకోవడం జరిగిందని, ప్రతి నియోజకవర్గంలోని ఆర్ఓల హెడ్ క్వార్టర్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# 'రాజన్న'తోనే మా ప్రయాణం..

## పైల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు సమక్షంలో.. -అభివృద్ధి ప్రదాత మంత్రి డా. సీదిరి అప్పలరాజు మార్గంలో మేము సైతం అని మద్దతు తెలిపిన మున్సిపాలిటీకి చెందిన 80 కుటుంబాలు


శ్రీకాకుళం, మార్చి 25, ప్రభాతవార్త



నియోజకవర్గం అభివృద్ధిలో డా.సీదిరి పాత్ర అమోఘమైనదని భావించి నేడు మంత్రి డా.సీదిరి సమక్షంలో మద్దతు తెలిపిన పలాస మున్సిపాలిటికి చెందిన 80 కుటుంబాలు మంత్రి డా.సీదిరి అప్పలరాజు అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాల కాలంలో అందులో రెండున్నర సంవత్సరాలు కరోనా కష్టకాలం పోతే.. మిగిలిన రెండున్నర సంవత్సరాల కాలంలో పలాస నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో సంక్షేమ బాటలు వేసిన గొప్ప నాయకుడిగా పేరుగాంచారు. దశాబ్దాలుగా బాధా పడుతున్న ఉద్దానం కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతో 200 పడకల కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు రూ.700కోట్లతో ప్రతీ ఇంటికి శుద్ధజలం అందించేలా ఈ రెండు అతిపెద్ద ప్రాజెక్టులు అందించారు. అంతేకాకుండా నియోజకవర్గం మొత్తం సుమారు తొంభైశాతం మేర రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసిన ఘనత మంత్రి డా.సీదిరిది. అంతే కాకుండా పలాస మున్సిపాలిటీకి పట్టణ వాతావరణం కల్పించిన ఘనత డా.సీదిరిది. అందుకే ఈరోజు మంత్రి డా. సీదిరితో ప్రయాణం సాగించడానికి 80 కుటుంబాలకు చెందిన యువత, గృహిణులు నిర్ణయం తీసుకున్నారు. అల్లు వెంకటరమణ, యువజన నాయకులు పైల వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ ఛైర్మన్ బల్ల శ్రీనివాస్, అంకుల సారథి, మామిడి ఈశ్వర్ సురేష్, మోసిస్, డా. ప్రిన్సెస్ పట్నాయక్ పాల్గొన్నారు.

# పలాసలో చెదరని కింజరాపు పట్టు

కాశీబుగ్గ, మార్చి 25, ప్రభాతవార్త



కింజరాపు రామ్మోహన్ నాయుడు పట్టు, హవా పలాసలో తగ్గలేదని మరోసారి నిరూపితమవ్వడం విశేషం అని పలాస టీడీపీ కార్యకర్తలే అంటూ ఉండటం గమనార్హం. ఎందుకంటే కింజరాపు ఎర్రంనాయుడు వలే తనయుడు రామ్మోహన్‌కు కూడా పలాస ప్రజల ఆదరణ ఎక్కడా తగ్గలేదు అని కార్యకర్తలు అంటున్నారు.


### ఇక వివరాల్లోకి వెళితే..

పలాస నియోజకవర్గ టిడిపి శాసనసభ సభ్యులుగా టికెట్‌ను ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా గౌతు శిరీషకు, ఎంపీ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రకటించిన అనంతరం మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి వస్తున్న సందర్భంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు వేలాదిమంది వారికి ఘనస్వాగతం పలికేందుకు కొసంగిపురం జంక్షన్ వద్దకు చేరుకున్నారు. అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీగా కొసంగిపురం జంక్షన్ నుండి మూడు రోడ్ల కూడలి మీదుగా టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో జంట పట్టణాలు పసుపురంగుగా మారి జనసంద్రంగా మారాయి.

## మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన

# పలాస జనసేన పార్టీ సమన్వయకర్త నాయకులు

కాశీబుగ్గ, మార్చి 25, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంట్ ఎన్డీఏ కూటమి బిజెపి అభ్యర్థి, కాబోయే కేంద్రమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఆయన కార్యాలయంలో పలాస నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త డా.దుర్గారావు, జనసేన నాయకులు హరీష్ కుమార్ శ్రీకాంత్, దిలీప్‌కుమార్ పాణిగ్రహి, లావేట్ సురేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో హెూలీ పౌర్ణమి పూజలు



సంతబొమ్మాళి, మార్చి 25, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామంలో వేంచేసిఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ మఠం దేవాలయంలో లక్ష్మీనారాయణ స్వామికి హెూలీ పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో భాగంగా స్వామి వారికి సుప్రభాత సేవ విశేష అలంకార సేవ హెూలికా పూర్ణిమ పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు నగేష్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం విష్ణు స్తోత్ర పారాయణ సామూహిక లక్ష్మీనారాయణ పారాయణ నిర్వహించి మహా హారతులు సమర్పించారు.

# పాముకాటుతో మహిళ మృతి

కోటబొమ్మాళి, మార్చి 25, ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం పంచాయితీ చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన చింతాడ చెల్లమ్మ(46) పాముకాటుతో సోమవారం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మృతురాలు చెల్లమ్మ గత ఆదివారం కొంత మంది కూలీలతో కలిసి మినపచేను తీస్తుండగా ఒక విషసర్పం చేతిమీద కాటు వేసింది. వెంటనే ఆటోలో స్థానిక ప్రభుత్వ అసుప్రతికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యంకోసం 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందింది. ఈ మేరకు మృతురాలు కుమారుడు చింతాడ దుర్గారావు స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ షేక్ మహమ్మద్ ఆలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# హేమ్లెట్ గ్రామాలలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా పర్యటన

శ్రీకాకుళం, మార్చి 25, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా విజయసాయిరాజ్ శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం నియోజకవర్గం, కంచిలి మండలం, జలంత్రకోట పంచాయతీ, హేమ్లెట్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా విజయ సాయిరాజ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పార్టీకి మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి అక్కచెల్లమ్మలకు పిరియా విజయ సాయిరాజ్ కోరారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది సస్యశ్యామలంగా ఉంటుందని, పేదలకు బాసట నిలిచిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమే అని పిరియా విజయ సాయిరాజ్ అన్నారు. తదనంతరం మశాఖపురం పంచాయితీ గ్రామాల్లో జరుగుతున్నన ఉపాధి హామీ పథకం వేతనదారులతో సమావేశమై పంచాయితీ గ్రామాల్లో అభివృద్ధి చూసి ఓటు హక్కు వినియోగించాలని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయంలో పంచాయితీకి జరిగిన మేలును, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేస్వర రెడ్డి, మండల ఎంపీపీ పైలా దేవదాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతినిధి ప్రకాష్ చంద్రపండ, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మండల జెసిఎస్ అధ్యక్షులు కోనపల సురేష్ కుమార్, దుర్గాసి ధర్మారావు, కోయిర గౌడో, పండుబాబు, పార్టీ ముఖ్య నాయకులు, మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు తదితరులున్నారు.

# వన్నలిలో ఘనంగా ముగిసిన ఆలయ ప్రతిష్ట మహెూత్సవాలు



రేగిడి, మార్చి 25, ప్రభాతవార్త

మండలంలోని వన్నలి గ్రామంలో మూడు రోజుల పాటు శ్రీ కోదండ రామాలయ ప్రతిష్ట మహెూత్సవాలు ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండీ బిరుదాన్నికితులు శ్రీ శారద పీఠం వ్యవస్థాపకులు అంపోలు రుద్ర కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ముగిసాయి. శనివారం నుండి సోమవారం వరకు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య హెూమాలు, ప్రత్యేక పూజలు, నిర్వహిస్తూ శ్రీ కోదండ రామాలయ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అలాగే సోమవారం మధ్యాహ్నం బారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. అంగరంగ వైభవంగా శ్రీరామ కళ్యాణం నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహెూత్సవాలు ముగింపు కార్యక్రమానికి ఆనంద ఆశ్రమం శ్రీనివాసానంద స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గార రమణ, విగ్రహ దాతలు సింగం వలస ప్రసాద్ దంపతులు, స్థల దాతలు, పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి పరిసర గ్రామాల ప్రజలు రెండు వేల మంది వరకు హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# చేనేత కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలి : మాజీ మంత్రి కోండ్రు



శ్రీకాకుళం, మార్చి 25, ప్రభాతవార్త

ల్యాండ్ టైటిలింగ్ చట్టం వలన కడప జిల్లాలో చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ సోమవారం రాజాం మొండివీధిలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద చేనేత కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తూ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రాన్ని సమర్పించారు. జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం చేనేత కుటుంబం బలవన్మరణంతో మరోసారి రుజువైందన్నారు. ఇదేనా సామాజిక న్యాయం అని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత. వైసీపీ నేతల భూ కబ్జాలకు నిండు కుటుంబం.రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరం అని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. వైసీపీ నేతల వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేపోయిందన్నారు. సొంత భూమిని కోల్పోయాం. ప్రభుత్వం న్యాయం చేయదనే ఆవేదనతో పాల సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. బడుగు, బలహీన వర్గాలంటే జగన్ రెడ్డికి చిన్నచూపు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టార్గెట్ చేసి మరీ బీసీలను వేధిస్తున్నారని అన్నారు. బీసీల ఆస్తులు దిగమింగి వారిని బలితీసుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. తక్షణమే కుటుంబానికి నష్ట పరిహారంగా రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం అందజేసి తన కుటుంబానికి చెందిన భూమిని ఇవ్వాలని కోండ్రు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాశరావు, దుప్పల పూడి శ్రీను, టంకాల కన్నం నాయుడు, మోగదాల సతీష్, మాడుగుల జయరాం,వంగా వెంకటరావు, ఆసపు సత్యన్నారాయణ, కె.లక్ష్మీ, ఒళ్ళురు గణేష్,ఆశపు అబ్బులు,కొనపల కూర్మారావు, సూర్యారావు, బనిసెట్టి లక్ష్మీ, ముప్పన విజయ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి




శ్రీకాకుళం, మార్చి 25, ప్రభాతవార్త

మండలం అనకాపల్లి గ్రామంలో ఎలుగు దాడి అత్యంత విషాదకరమైన సంఘటన. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మన స్వార్థం కోసం వాటి ఆవాసాలను నాశనం చేయడం ధర్మ విరుద్ధం. బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తూ తక్షణమే ఒక్కొక్కరికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని అటవీ శాఖ అధికారులను కోరుతున్నాను. ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే వాళ్ళకి కనువిప్పు కలుగుతుందో చెబితే బావుణ్ణు. గతంలో అనుమతులు లేని అక్రమ క్వారీ తవ్వకాలు వాటి ఆవాసాల్లో జరపడమే ఈ ప్రాణ నష్టానికి ప్రధాన కారణం. ప్రకృతి సహజ వనరు అటవీ వ్యవస్థ జాతీయ సంపద. మైనింగ్ రెవిన్యూ విభాగాలు అక్రమ తవ్వకాలు సకాలంలో స్పందించి నివారించకపోవడం పరోక్షంగా ప్రోత్సహించినట్టే లెక్క. గతంలో మన ప్రాంతానికి చెందిన గ్రూప్-1 అధికారి జుత్తు తాతారావు ఫారెస్ట్ ఆఫీసర్లను కలిసి ఈ ఎలుగుదాడి ప్రమాదాల నివారణపై తగు చర్యలు తీసుకోమని కోరారు. ఆ పెద్దాయన మాటలను పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉద్దానం ప్రాంతంలో ఎలుగు రక్షణ కోసం రెండు అవుట్ పోస్టులు కూడా ఏర్పాటు చేయమని సూచన చేశారు. అది కూడా అటవీశాఖ అధికారులు విస్మరించడం అనేది వాళ్ళ నిర్లక్ష్యానికి నిదర్శనం. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఇప్పుడు ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శలు చేయదలుచుకోలేదు. కానీ జరగాల్సిన నష్టం భారీగా జరిగింది. మన ప్రాంతంలో ఉండే నాయకులు ఎన్నికల్లో ఓట్లు ఫీట్లు తప్ప ప్రజల పక్షాన నిలబడే ఆలోచన చేయడం లేదు. ప్రజల్లో కూడా తప్పు కనపడుతోంది. మీరు మీ ఓటుని అమ్ముకోకుంటే చొక్కా పట్టి నడి రోడ్డుమీద నిలదీసే అధికారం కలిగి ఉండే వాళ్ళు. ఈసారైనా ఎన్నికల్లో మీ నిజాయితీని నిరూపించుకొని మన ప్రాంతం సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేసే నాయకులను ఎన్నుకోండి. మన ప్రాంతాన్ని మనం భౌగోళికంగా సామజికంగా ఆర్థికంగా రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇలాంటి హృదయ విదారక సంఘటనలు సకాలంలో ప్రజలకు అధికారులకు మనసు చంపుకొని చేరవేస్తున్న మీడియా మిత్రులకు ఈ సందర్భంగా అభినందనలు. బాధిత పక్షాలకు న్యాయం జరిగే వరకూ మీరు మీ కలంతో పోరాటం చేయవలసిందిగా కోరుకుంటున్నానన్నారు.

# విశాఖను గంజాయి హబ్‌గా మార్చారు : తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు

రాజాం, మార్చి 25, ప్రభాతవార్త




మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ సోమవారం రాజాం తెదేపా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి విశాఖకు మకాం మారుస్తున్నానని సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పడం డ్రగ్స్, భూకబ్జా కోసమేనా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న ఏపీని జగన్ రెడ్డి, గంజాయి, డ్రగ్ రవాణాలో నెం.1 స్థానానికి చేర్చారని దుయ్యబట్టారు.విశాఖను స్టేట్ క్యాపిటల్గా మారుస్తానని చెప్పి.. డ్రగ్ క్యాపిటల్‌గా మార్చారన్నారు. వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం వైసీపీసీనియర్ నేత, ఇతనికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబందాలున్నాయన్నారు. ఈ కంటెయినర్‌లో మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర మత్తు పధార్థాలున్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొంది.గతంలో విజయవాడలోని అశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు ఏకంగా డ్రై ఈస్ట్ తో కలిపి రూ.50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందన్నారు.దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయన్నారు. బ్రెజిల్ నుంచి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారని తెలిసే జగన్ రెడ్డి తన అధికారులను పంపారా అని ప్రశ్నించారు. కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్లూ ప్రజల ఇళ్లూ, ఒళ్లూ, ప్రాణాలు నాశనం చేశారు.ఇప్పుడు గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని డ్రగ్స్ కేపిటల్గా మారుస్తున్నారు. జగన్ రెడ్డి దోపిడీని యువత ప్రశ్నించకుండా, నిలదీయకుండా ఉండడం కోసం మత్తులో దించి, గేమింగ్, క్యాసినోతో జాతిని నిర్వీర్యం చేస్తున్నాడు. తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారు. సోషల్ మీడియాలో ఉద్దేశ్యపూర్వకంగా తెలుగుదేశం పార్టీకి ఆపాదించే కుట్ర చేస్తున్నారు.కూనం వీరభద్రరావు కరోనా సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్కి రూ.50 లక్షలు విరాళం ఇచ్చారు.ఆ సమయంలో విజయసాయిరెడ్డితో కలిసి దిగిన ఫోటోలు కూడా ఉన్నాయి.డ్రగ్స్ దిగుమతి అయిన బ్రెజిల్ అధ్యక్షుడి ఎన్నిక రోజున విజయసాయి రెడ్డి ట్వీట్ చేయడం ఆశ్చర్యకరం అని అన్నారు.కూనం వీరభద్రరావు స్వగ్రామం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు వీధిమూడిలో వైసీపీ ఫ్లెక్సీలు వేశారు. డ్రగ్స్ సీజ్ చేయడానికి వెళ్లిన సమయంలో స్థానిక పోలీసులు తీవ్రంగా ప్రతిఘటించారని సీబీఐ అధికారులు తమ ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారన్నారు.తాడేపల్లి ప్రమేయం లేకుండా సీబీఐ అధికారుల్ని స్థానిక పోలీసులు అడ్డుకోగలరా అని ప్రశ్నించారు. 16వ తేదీన కంటైనర్ వస్తే, 20వ తేదీ వరకు సీబీఐ అధికారుల్ని నిలువరించారన్నారు.డ్రగ్స్ కుంభకోణం వెనుక తాడేపల్లి ప్యాలెస్ హస్తం ఉంది. అందుకే వైసీపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. జగన్ రెడ్డికి సంబంధం లేకుండా ఎవరైనా ఇంత స్థాయిలో డ్రగ్స్ వ్యాపారం చేసే అవకాశం ఉందా అని అన్నారు.విశాఖ కేంద్రంగా డ్రగ్స్ మాఫియాను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. యువతను డ్రగ్స్ మత్తులో ముంచి రాష్ట్రాన్న లూటీ చేసేందుకు జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు.కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్టుల్ని తనవారికి కట్టబెట్టి తద్వారా తమ అక్రమ వ్యాపారాల్ని చేసుకోవడానికి తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రాంతీయ పార్టీకి చెందిన ఎంపీ విజయసాయిరెడ్డి బ్రెజిల్ దేశాధ్యక్షుడికి శుభాకాంక్షలు చెప్పాల్సిన అవసరం ఏంటో నేడు బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్ కంటెయినర్‌తో బట్టబయలైందన్నారు. రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాశరావు, గురవాన నారాయణ రావు,దుప్పల పూడి శ్రీను, ఒళ్లురు గణేష్, మాడుగుల జయరాం నాయకులు పాల్గొన్నారు.

# బాలుడి హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష, జరిమానా

## రాజాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్



సంతకవిటి, మార్చి 25, ప్రభాతవార్త

మండలం కొండగూడెం గ్రామంలో తే.01-05-2021న జరిగిన రెడ్డి దుర్గాప్రసాద్ (13సం.లు) అనే బాలుడి హత్య కేసులో ప్రధాన నిందితుడు కొండ గూడెం గ్రామానికి చెందిన (ఎ-1) కొండపల్లి గోవిందరావు (50 స.లు)కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ శ్రీకాకుళం 3వ ఎడిజె ఫ్యామిలీ కోర్టు మార్చి 25న తీర్పు వెల్లడించారని రాజాం రూరల్ సిఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. రెడ్డి సూరపు నాయుడు కుటుంబం రేగిడి ఆమదాలవలస మండలం లింగాల వలస గ్రామం నుండి సంతకవిటి మండలం కొండ గూడెం గ్రామంకు వలస వచ్చి, బాగా స్థిరపడడంతో ఇరు కుటుంబాల మధ్య వివాదాలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుండి ఇరు కుటుంబాలు తరుచూ గొడవలు పడుతూ ఉండేవారు. అవకాశం కోసం వేచి ఉన్న కొండపల్లి గోవిందరావు 8వ తరగతి చదువుతున్న రెడ్డి సూరపు నాయుడు కుమారుడు అయిన రెడ్డి దుర్గాప్రసాద్ (13 సం.లు)ను తే. 01-05-2021 ది రాత్రి 8గం.ల సమయంలో కొండగూడెం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద ఇతర కుటుంబ సభ్యులు,నిందితులు అయిన కొండపల్లి సింహాచలం (ఎ-2), కొండపల్లి శంకరరావు (ఎ-3), కొండపల్లి లక్ష్మి నారాయణ(ఎ-4), కొండపల్లి అన్నపూర్ణ(ఎ-5)ల సహకారంతో హత్య చేశారు. విషయం తెలుసుకున్న అప్పటి సంతకవిటి ఎస్ఐ సిహెచ్.రామారావు కేసు నమోదు చెయ్యగా, అప్పటి రాజాం సిఐ ప్రస్తుతం పాడేరులో పని చేస్తున్న డి.నవీన్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులు 5గురిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించి, నిందితులపై కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. ఈ కేసులో ట్రయల్ ప్రారంభం నుండి ప్రస్తుత రాజాం రూరల్ సిఐ ఎస్. శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధతో సాక్ష్యులకు ఎప్పటికప్పుడు బ్రీఫ్ చేయడం, కోర్టు హెచ్.సి. ఈ.తారకేశ్వరరావు సకాలం లో సాక్ష్యాలను కోర్టులో ప్రవేశ పెట్టగా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్ పోలీసు వారి తరుపున వాదనలు వినిపించారు. ఈ కేసులో నిందితుడు కొండపల్లి గోవిందరావుపై నేరం రుజువు కావడంతో ఎడిజె ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి టి.భాస్కరరావు నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ.2వేలు జరిమానా విధిస్తూ తీర్పు మార్చి 25న వెల్లడించారని రూరల్ సిఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

# కుటుంబ పాలనను అంతమొందించండి : స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ

సరుబుజ్జిలి, మార్చి 25, ప్రభాతవార్త



నియోజకవర్గ ప్రజలు కుటుంబ పాలనను అంతమొందించాలని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. సోమవారం సరుబుజ్జిలి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఏమి అభివృద్ధి చేశారో ఇరు పార్టీలకు చెందిన మామ అల్లుళ్ళు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇద్దరు ఒక పథకం ప్రకారం అభివృద్ధిని అడ్డుకొన్నారని విమర్శించారు. మండల కేంద్రం గతంలో ఎలా ఉందో నేడు కూడా అలాగే ఉన్నదని ఇరువురు నాయకులు చేసింది ఏమి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువురు నాయకులు ఒక ఒప్పందం ప్రకారం ఎన్నికలలో గెలుపొందుతూ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజలను ఓడిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రజలందరూ వారి స్నేహ బంధాన్ని గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్నికలలో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడతానని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎండ అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ బెండి పాపారావు, ఇల్లాకుల శ్రీను, సువ్వారి అనిల్ బగాది ఈశ్వరరావు, సూర్యారావు, జగన్నాధం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజాం టౌన్‌లో డా.తలే రాజేష్ ఇంటింటి ప్రచారం



రాజాం, మార్చి 25, ప్రభాతవార్త

రాజాం టౌన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా వాసవి నగర్, బాబానగర్, గాంధీ నగర్ వీధులలో రాజాం నియోజకవర్గం ఇంఛార్జి డా.తలే రాజేష్ ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతీ ఇంటికి వెళ్ళి ఆప్యాయంగా పలకరిస్తూ మే -13న జరగబోయే ఎలక్షన్స్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యేలను భారీ మెజార్టీతో గెలిపించాలని అని ప్రతీ ఒక్కరినీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా.తలేరాజేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు పాలవలస శ్రీనివాస రావు, నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ పాలవలస రాజగోపాల్, యూత్ పార్టీ అధ్యక్షులు వంజరాపు, విజయకుమార్, పట్టణ వైఎస్సార్సీపీ నాయకులు దూబ గోపాలం, ఆశపు సూర్యం, శాశపు వేణుగోపాల్, తిరుమల మాష్టర్, పాలవలస శ్యామ్ సుందరరావు, విష్ణుపాత్రుని శంకర్ రావు, కోరాడ రామి నాయుడు, ఆర్.జయరాం, గోకవలస బాబురావు, హరి, నీలకంఠం, అల్లెన జయలక్ష్మి, పట్టణ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26-3pg10.qxd OK:26-3pg10.qxd 1/1/02 5:51 AM Page 1



# బుమ్రా, రోహిత్, హార్దిక్ మధ్య వివాదం

## ముంబయి టీమ్‌లో రోడ్డున పడ్డ విభేదాలు




**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ముంబాయి టీమ్‌లో విబేధాలు రోడ్డున పడ్డాయి. రెచ్చిపోతున్న పాండ్య, హిట్ మ్యాన్‌పై అరుపులు, బుమ్రాను పక్కన పెట్టడం చూస్తుంటే ముంబాయి జట్టులో విబేధాలు తారాస్థాయికి చేరినట్లు అర్థమవుతోంది. వీరి ముగ్గురు మధ్య అసలు ఏం జరుగుతుందనేది క్రికెట్ అభిమానుల్లో చర్చనీయాంశమైంది. ఐపిఎల్ వేదికగా ముంబాయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య, స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా మధ్య విబేధాలు ఒక్కసారిగా బయటపడ్డాయని ప్రచారం జరుగుతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024, సీజన్ 17లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ ఒకరిపై ఒకరు ఫైర్ అయినట్లు తెలుస్తోంది. ఫీల్డ్ సెటప్ విషయంలోనూ కెప్టెన్ పాండ్య సూచనలను సైతం బుమ్రమా లెక్క చేయలేదన్నట్లుగా వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఇందులో ఇద్దరి మధ్య మాటల యుద్ధం నెలకొంది. ఆ సమయంలో రోహిత్ ఎంటర్ అవ్వగా పాండ్య అక్కడి నుండి దూరంగా వెళ్లిపోయినట్లు ఉంది. మరోవైపు ఫీల్డ్ మార్పులను పట్టించుకోని రోహిత్‌పై కూడా పాండ్య గట్టిగా అరిచినట్లు తెలుస్తోంది. పాండ్య అరుపులు విన్న రోహిత్ శర్మ షాక్ అయ్యాడు. చేసేందేం లేక అక్కడి నుండి ఫీల్డ్ పొజిషన్‌కు వెళ్లాడు. ఈ వీడియో కూడా నెట్టింట్లో వైరల్ అవుతోంది. సాధారణంగా ఇప్పటి వరకూ రోహిత్ శర్మ ఫీల్డర్లపై ఎక్కువగా అరుస్తుంటాడనే టాక్ ఉంది. ఫిల్డింగ్ విషయంలో అలసత్వం వహించిన ఆటగాళ్లను రోహిత్ శర్మ గతంలో మందలించిన సంఘటనలకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయి. ఇక పాండ్య వ్యూహాలపై జట్టులోనే ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి, గుజరాత్ చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయింది. ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, దేవాల్డ్ బ్రైవిస్, తిలక్ వర్మ కీలక ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకుండా పోయింది.

దీంతో హార్దిక్ పాండ్య తీసుకున్న నిర్ణయాలు, వ్యూహాలపై తీవ్ర విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. తొలుత బౌలర్లను వినియోగించుకున్న తీరుపై మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, ఇర్ఫాన్ పఠాన్, కెవిన్ పీటర్సర్ ఒకింత అసహనం కూడా వ్యక్తం చేశారు. బుమ్రా బదులు పాండ్య తొలి ఓవర్ వేయడం సరికాదంటున్నారు. తొలి ఓవర్ స్టార్ పేసర్ బుమ్రా కాకుండా కెప్టెన్ హార్దిక్ పాండ్య వేశాడు. 8 బంతుల్లోనే గుజరాత్ ఓపెనర్లు 19 పరుగులు చేశారు. దీంతో ఇర్ఫాన్ పఠాన్ ట్విట్టర్ వేదికగా బుమ్రా ఎక్కడ అంటూ పెట్టిన పోస్టు వైరల్ అయింది. పాండ్య బ్యాటింగ్ ఆర్డ పైనా పఠాన్ విమర్శించారు. రషీద్ ఖాన్ బౌలింగ్‌ను తప్పించుకోవడానికి టీమ్ డేవిడ్‌ను ముందు పంపించాడన్న అర్థం వచ్చేలా వ్యఖ్యలు చేయడం సర్వత్రా ఇప్పుడు హాట్ హాట్ టాపిక్ అయింది. అలాగే రోహిత్ శర్మ బుమ్రాపై పాండ్య ప్రవర్తించిన తీరును మరికొందరు తప్పుపడుతున్నారు. ఏది ఏమైనా వీరి మధ్య జరుగుతున్న యుద్ధం ముంబయి జట్టుపై ఏ మేరకు ప్రభావం పడుతుందనేది ఆసక్తికరంగా మారింది.



# ఆట



## స్విస్ ఓపెన్ సెమీస్‌లో ఇంటిదారి పట్టిన శ్రీకాంత్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నీలో ఇండియా స్టార్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్ సెమీస్‌లోనే ఇంటిముఖం పట్టాడు. మెన్స్ సింగిల్స్‌లో శ్రీకాంత్ 21-15, 9-21, 18-21తో చైనీస్ తైపీ లిన్ చున్ యి చేతిలో ఓడిపోయాడు. 1 గంటా 5 నిముషాల మ్యాచ్‌లో ఇండియన్ ప్లేయర్‌కు ప్రత్యర్థి నుండి గట్టి పోటీ ఎదురైంది. తొలి గేమ్ ఈజీగా నెగ్గిన శ్రీకాంత్ రెండో గేమ్‌లోనూ 4-1 లీడ్‌లో నిలిచాడు. కానీ లిన్ కొట్టిన క్రాస్ కోర్టు విన్నర్స్ తీయలేక ఇబ్బందులు పడ్డాడు. ఇక డిసైడర్‌లో మళ్లీ రిథమ్ అందుకున్న శ్రీకాంత్ వరుసగా పాయింట్లు నెగ్గాడు. ఓ దశలో ఇద్దరు 16-16తో సమంగా నిలిచారు. కానీ నెట్ వద్ద మెరుగైన డ్రాప్స్ వేసిన ఈ మూడు పాయింట్ల ఆధిక్యంలో నిలవడంతో శ్రీకాంత్ సెమీస్‌తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

## బంగ్లాపై 328 పరుగుల తేడాతో శ్రీలంక విక్టరీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో శ్రీలంక 328 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢాకాలోని సిల్‌హెట్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో సోమవారం జరిగిన తొలి టెస్టులో శ్రీలంక ఈ విక్టరీని సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో 511 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ ఐదో రోజు 49 ఓవర్లలో 182 పరుగులకే ఆలౌటైంది. లంక బౌలర్ కసున్ రజిత రెండో ఇన్నింగ్స్‌లో 56 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో కూడా రజిత సూపర్‌గా బౌలింగ్ చేశాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అతను 56 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసుకున్నాడు. దీంతో అతను ఈ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. కాగా బంగ్లాదేశ్‌పై భారీ విజయాన్ని నమోదు చేసిన శ్రీలంక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ స్టాండింగ్స్‌లో మెరుగుపడింది. నిన్నటి వరకూ ఆ పట్టికలో సున్నా పాయింట్లతో దిగువున ఉన్న శ్రీలంక ఇప్పుడు ఆరవ స్థానంలో బంగ్లాదేశ్‌తో సంయుక్తంగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన శ్రీలంక 12 పాయింట్లు సాధించింది. ప్రస్తుతం దిగువ స్థానంలో దక్షిణాఫ్రికా ఉంది.

## మే 26న టైటిల్ పోరు

### ఐపిఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2024, సీజన్ 17 ప్రస్తుతం ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లు క్రికెట్ అభిమానులను మునివేళ్లపై నిలబెడుతున్నాయి. అన్ని జట్లు మైదానంలో నువ్వా నేనా అన్నట్లు తలపడుతూ అసలైన క్రికెట్ మజాను అందిస్తున్నాయి. ఇటువంటి సమయంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌కు సంబంధించి పూర్తి షెడ్యూల్ విడుదలైంది. టోర్నీ ఆరంభానికి ముందు తొలి విడత షెడ్యూల్ విడుదల చేసిన భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తాజాగా సోమవారం పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల నగారా మోగినప్పటికీ ఈసారి మొత్తం 74 మ్యాచ్‌లను భారత్‌లోనే నిర్వహిస్తామని స్పష్టం చేసింది. ఈ నెల 22వ తేదీ నుండి ప్రారంభమైన ఐపిఎల్ 2024, సీజన్ 17 తొలి విడత మ్యాచ్‌లు ఏప్రిల్ 7 వరకూ కొనసాగ నుండగా, ఇవి ముగిసిన మర్నాడే రెండో విడత మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 8వ తేదీన చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడనున్నాయి. మే 21వ తేదీన క్వాలిఫయర్ 1, మే 22న ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. గత ఏడాది గుజరాత్, చెన్నై జట్టు ఫైనల్ చేరినందున క్వాలిఫయర్, ఫైనల్ మ్యాచ్‌లను అహ్మదాబాద్, చెపాక్‌లో జరపాలని భారత్ క్రికెట్ కంట్రోలు బోర్డు నిర్ణయించింది. ఇందుకు గాను క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లను అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదిక కానుందని వివరించింది. ఇక ఫైనల్ ఫైట్‌ను చెన్నైలోని చెపాక్ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ టైటిల్ పోరు మే నెల 26వ తేదీన జరగనుంది.

**TATA IPL 2024 SCHEDULE**

| MATCH | DATE | DAY | TIME (PM) | VENUE |
|---|---|---|---|---|
| CSK v KKR | 8TH APR | MON | 7:30 | CHENNAI |
| PBKS v SRH | 9TH APR | TUE | 7:30 | MOHALI |
| RR v GT | 10TH APR | WED | 7:30 | JAIPUR |
| MI v RCB | 11TH APR | THU | 7:30 | MUMBAI |
| LSG v DC | 12TH APR | FRI | 7:30 | LUCKNOW |
| PBKS v RR | 13TH APR | SAT | 7:30 | MOHALI |
| KKR v LSG | 14TH APR | SUN | 3:30 | KOLKATA |
| MI v CSK | 14TH APR | SUN | 7:30 | MUMBAI |
| RCB v SRH | 15TH APR | MON | 7:30 | BENGALURU |
| GT v DC | 16TH APR | TUE | 7:30 | AHMEDABAD |
| KKR v RR | 17TH APR | WED | 7:30 | KOLKATA |
| PBKS v MI | 18TH APR | THU | 7:30 | MOHALI |
| LSG v CSK | 19TH APR | FRI | 7:30 | LUCKNOW |
| DC v SRH | 20TH APR | SAT | 7:30 | DELHI |
| KKR v RCB | 21ST APR | SUN | 3:30 | KOLKATA |
| PBKS v GT | 21ST APR | SUN | 7:30 | MOHALI |
| RR v MI | 22ND APR | MON | 7:30 | JAIPUR |
| CSK v LSG | 23RD APR | TUE | 7:30 | CHENNAI |
| DC v GT | 24TH APR | WED | 7:30 | DELHI |
| SRH v RCB | 25TH APR | THU | 7:30 | HYDERABAD |
| KKR v PBKS | 26TH APR | FRI | 7:30 | KOLKATA |

## ఐపిఎల్‌లో చెన్నై వేదికగా ధోనీ రిటైర్మెంట్ మ్యాచ్



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ ఆల్ టైమ్ గ్రేట్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సూపర్ కింగ్ మహేంద్రసింగ్ ధోనీ రిటైర్మెంట్ వేదిక ఖరారైంది. 17వ సీజన్ ఐపిఎల్ ప్లే ఆఫ్ రౌండ్ మ్యాచ్‌ల కార్యక్రమాన్ని సైతం బోర్డు ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే అత్యంత భాగవంతమైన క్రికెట్ లీగ్ ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒక్కడైన మహేంద్రసింగ్ ధోనీ రిటైర్మెంట్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు పూర్తి రిటైర్మెంట్ ప్రకటించిన ధోనీ, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు సైతం గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ప్రస్తుత 2024 ఐపిఎల్ 17వ సీజన్‌తో ధోనీ కెరియర్ ముగియనుంది. చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా మే 26వ తేదీన జరిగే ఐపిఎల్ సీజన్ ఫైనల్ మ్యాచ్‌తో ధోనీ రిటైర్మెంట్ పరిపూర్ణం కానుంది.

# వాణిజ్యం

## టిప్లస్‌ఒ సెటిల్‌మెంట్‌కు తేదీ ఖరారు

**ముంబై, మార్చి 25:** స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ చేసేవారికి ఇప్పటి వరకు టిప్లస్‌వన్ రోజు అంటే ట్రేడ్ చేసిన మరుసటి రోజున సెటిల్‌మెంట్ జరుగుతోంది. అయితే తాజాగా సెబి నిబంధనలు మారుస్తున్నట్లు ప్రకటించింది. దాంతో టిప్లస్‌ఒతో ట్రేడ్ జరిగిన రోజే షేర్ల సెటిల్‌మెంట్ పూర్తవుతుంది. ప్రస్తుతానికి సెబి ఈ సెటిల్‌మెంట్‌పై నమూనా పరీక్షలను నిర్వహించనుంది. మార్చి 28, 2024 నుంచి బీమా వర్షన్‌ను ఆవిష్కరించ నుంది. టిప్లస్‌ఒ సెటిల్ మెంట్‌ను కేవలం 25 షేర్లు, పరిమిత బ్రోకర్లకు మాత్రమే మొదలుపెట్ట నున్నారు. తద్వారా వ్యవస్థ సామర్థ్యాన్ని పరిశీలించ నున్నారు. అన్ని షేర్లకు ఒకే రోజు సెటిల్‌మెంట్‌కు అమలు చేయడానికి ముందు ఈ 25 షేర్లపై జరిపే



పరీక్షా ఫలితాలను బట్టి సమీక్ష నిర్వహించి నిర్ణయం తీసుకోనున్నారు. మూడు, ఆరు నెలల కాలంపాటు ఈ పరీక్షల ప్రగతిని సెబి పరీక్షించనుంది. అన్ని సజావుగా జరిగితే విస్తృత స్థాయిలో టిప్లస్1 అమల్లోకి వస్తుంది. బీమా వర్షన్ వినియోగదార్లతో పాటు అన్ని వర్గాలతో చర్చించిన అనంతరం పూర్తిస్థాయిలో అమలు తేదీపై సెబి ఒక నిర్ణయానికి రానుంది. టిప్లస్‌ఒ సెటిల్ మెంట్ వల్ల బ్రోకర్ల సొంత నిధులను వాడాల్సిన అవసరం పెద్దగా ఉండకపోవచ్చు. తద్వారా మొత్తం మీ వ్యాపార వ్యయాలు తగ్గుతాయి. ప్రస్తుతం ఎవరైనా క్లయింట్లు షేర్లను విక్రయిస్తే తక్షణం అందుకు సంబంధించిన మొత్తం ట్రేడింగ్ ఖాతాలో పడిపోతోంది. ఆ మొత్తంతో షేర్ల కొనుగోళ్లు చేయడానికి వీలవుతుంది. తక్షణ సెటిల్‌మెంట్ వల్ల మార్కెట్లో ద్రవ్యలభ్యత పెరుగుతుంది. గతంలో 2002 వరకు టిప్లస్5 సెటిల్‌మెంట్ విధానం అమల్లో ఉండేది. దాన్ని ఏప్రిల్ 2002లో టిప్లస్3కి సెబి మార్చింది. ఆ తర్వాత సంవత్సరమే టిప్లస్2కు సవరించింది. 2021లో టిప్లస్1ను దశలవారీగా అమలు చేయడం ప్రారంభించింది. తుది దశను జనవరి 2023కు పూర్తి చేసింది.

## మార్చిలో రూ.38వేల కోట్ల విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారతీయ ఈక్విటీల్లో విదేశీ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున పెట్టు బడులు పెడుతున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనుకూల పరిణామాలు, భారత ఆర్థికవృద్ధి బలంగా ఉండడం వంటి అంశాలు వారిని ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు ఈ నెలలో ఇప్పటి వరకు రూ.38వేల కోట్లకుపైగా నిధులను దేశీయ ఈక్విటీల్లోపెట్టారు. అంతకుముందు జనవరిలో రూ.25,743 కోట్ల భారీ పెట్టుబడుల తర్వాత గత నెల ఫిబ్రవరిలో రూ.1,539 కోట్ల తక్కువ పెట్టు బడులు వచ్చాయి. మార్చిలో మళ్లీ ఎఫ్‌పిఐలు పెట్టు బడులు పెంచడం విశేషం. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ఈ యేడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌పిఐలు రూ.13,893 కోట్లు ఈక్విటీల్లోకి, రూ.55,480 కోట్లను డెట్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేశారు. ఫిబ్రవరిలో మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకున్న ఎఫ్‌పిఐలు మార్చిలో తిరిగి కొనుగోళ్లకు సిద్ధమయ్యారు. భారత జిడిపి వృద్ధి, ఆర్‌బిఐ అంచనాలు, వచ్చే ఆర్థిక సంవత్సరం చివర్లో కీలక వడ్డీ రేట్లు 20-50 బేసిస్ పాయింట్ల మేర తగ్గవచ్చనే నిపుణుల అంచనాలతో విదేశీ ఇన్వెస్టర్లు సానుకూలంగా ఉన్నారని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్ మెంట్ రీసెర్చ్ ఇండియా మేనేజర్ రీసోర్చ్ అసోయే సియేట్ డైరెక్టర్ తెలిపారు.



## కీ చైన్‌తో పేమెంట్స్.. ఫెడరల్ బ్యాంకు నుంచి ఫ్లాష్ పే




**ముంబై, మార్చి 25:** ప్రైవేట్ రంగానికి చెందిన ఫెడరల్ బ్యాంకు ఫ్లాష్ పే పేరుతో రూపే స్మార్ట్ కీ చైన్‌ను తీసుకొచ్చింది. ఈ స్మార్ట్ కీ చైన్‌తో కాంటాక్ట్ లెస్ చెల్లింపులు చేయొచ్చు. ప్రస్తుతం క్రెడిట్/డెబిట్ కార్డుల్లో ఉన్న ట్యాప్ అండ్ పే ఫీచర్ తరహాలోనే ఇది పని చేస్తుంది. అంటే ఈ చిన్న కీ చైన్ మీ వెంట ఉంటే సులువుగా పేమెంట్స్ చేయొచ్చు. రూ.5వేల వరకు పిన్ ఎంటర్ చేయకుండానే కాంట్రాక్ట్ లెస్ పేమెంట్లు చేయొచ్చు. ఆపై మొత్తానికి పిన్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. పిఒఎస్ మెషిన్ల వద్ద ఒక రోజు గరిష్టంగా రూ.లక్ష వరకు చెల్లింపు చేయొచ్చు. ఫ్లాష్ పే రూపే స్మార్ట్ కీ చైన్ ఉంటే బయటకు వెళ్లినప్పుడు క్రెడిట్, డెబిట్ కార్డు పట్టుకెళ్లాల్సిన అవసరం ఉండదని బ్యాంకు పేర్కొంది. ఎన్‌పిసిఐతో కలిసి దీన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది. ఫెడరల్ బ్యాంకు కస్టమర్లకు దీన్ని జారీచేస్తారు. సేవింగ్స్, కరెంట్ ఖాతా ఉన్నవారు నెట్ బ్యాంకింగ్‌లోకి వెళ్లి ఈ స్మార్ట్ కీ చైన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఫెడరల్ బ్యాంకు మొబైల్ యాప్, నెట్ బ్యాంకింగ్, ఐవిఆర్ కాలింగ్ ద్వారా పిన్ సెట్ చేసుకోవచ్చు. క్రెడిట్, డెబిట్ కార్డు తరహాలోనే ఏ క్షణంలోనైనా బ్లాక్ చేసుకోవచ్చు. అన్‌బ్లాక్ చేసుకోవచ్చు. ఈ స్మార్ట్ కీ చైన్ ధరను రూ.499గా బ్యాంకు నిర్ణయించింది. ఆ తర్వాత యేడాదికి 199 రూపాయల చొప్పున ఛార్జి చేస్తారు. పన్నులు అదనం.

## ఐపిఒకు రానున్న కంపెనీలు..

**ముంబై, మార్చి 25:** కరోనా కాలం నుంచి మొదలైన ఐపిఒల కోలాహలం నిరంతరాయంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనసాగుతూనే ఉంది. దాదాపు ప్రతి నెల పదుల సంఖ్యలో కొత్త కంపెనీలు లిస్టింగ్ కోసం ఎక్ఛేంజీలకు వస్తూనే ఉన్నాయి. అయితే వీటిలో అధిక భాగం పెట్టుబడిదారులను ధనవంతులుగా మార్చడంతో బెట్టింగ్ వేసేవారి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. ఈ వారం ప్రైమరీ మార్కెట్‌లో దాదాపు 13 కంపెనీల ఐపిఒలు సబ్‌స్క్రిప్షన్ కోసం క్యూలో ఉన్నాయి. ఈ జాబితాలో ఎస్ఆర్ఎం కాంట్రాక్టర్లు, ట్రస్ట్ ఫిన్‌టెక్, బ్లూ పెబుల్, వృద్ధి ఇంజినీరింగ్ వర్క్స్ కంపెనీలు ఉన్నాయి. దీనితో చాలా మంది రిటైల్ పెట్టుబడిదారులు బెట్టింగ్ వేసేందుకు డబ్బును సిద్ధంగా ఉంచుకున్నారు. మెయిన్‌బోర్డ్ నుంచి ఎస్ఆర్ఎం కాంట్రాక్టర్స్ కంపెనీ ఐపిఒ మార్చి 26 నుంచి మార్చి 28 వరకు తెరవబడుతోంది. దీని ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధర రూ.200-210గా కంపెనీ నిర్ణయించింది. ఐపిఒలో 62 లక్షల షేర్ల తాజా ఇష్యూ ద్వారా రూ.130.2 కోట్లను సమీకరించాలని సంస్థ నిర్ణయించింది. ఇదే క్రమంలో ఎస్ఎంఇ విభాగంలో బ్లూ పెబుల్, ఆస్పైర్ అండ్ ఇన్నోవేటివ్ అడ్వర్టైజింగ్, ట్రస్ట్ ఫిన్‌టెక్, వృద్ధి ఇంజినీరింగ్ వర్క్స్, జికనెక్ట్ లాజిటెక్ అండ్ సప్లై చైన్ మార్చి 26న తెరవబడి మార్చి 28న ముగుస్తాయి. ఈ క్రమంలో మార్కెట్లోకి ప్రముఖ ఇన్వెస్టర్లు ఆశిష్ కచోలియా మద్దతుగల రేడియోవాలా నెట్‌వర్క్, విజయ్ కేడియా మద్దతుగల టిఏసి ఇన్ఫోసెక్ మార్చి 27న తెరవబడి ఏప్రిల్ 2 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉంటాయి. టిఏసి ఇన్ఫోసెక్ ఐపిఒ బుధవారం మార్చి 27న బిడ్డింగ్ కోసం తెరవబడుతుంది. కంపెనీ దానీ ప్రైస్ బ్యాండ్‌ని ఒక్కొక్కటి రూ.100-106గా నిర్ణయించింది. ఇదే సమయంలో రేడియోవాలా ఐపిఒ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.14.25 కోట్లను సేకరించాలని నిర్ణయించింది.




## మూడేళ్లలో 30 కొత్త కార్లు: నిస్సాన్

**ముంబై, మార్చి 25:** వచ్చే మూడేళ్లలో కొత్తగా 30 మోడళ్లను విడుదల చేయనున్నట్లు ప్రముఖ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ సోమవారం ప్రకటనలో వెల్లడించింది. లాభదాయకతను మెరుగు పరిచేందుకు ఖర్చులను తగ్గించుకుంటూనే నిర్దేశించిన సమయానికి 10 లక్షల వాహనాల అమ్మకాల లక్ష్యాన్ని సాధించాలని భావిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. అలాగే గతేడాది అమ్మకాల్లో 55శాతం హైబ్రిడ్ వాహనాలే ఉండాలనే లక్ష్యాన్ని 60 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. భారత మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న పోటీని తట్టుకుని నిలబడేందుకు ఇటీవల నిస్సాన్, హోండా మోటార్స్ కలిసి వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. ఈ భాగస్వామ్యం భారత్‌తో పాటు ఇతర దేశాల్లోఎగుమతులకు కూడా పనిచేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. రాబోయే మూడేళ్లలో నిస్సాన్ విడుదల చేయబోయే 30 కొత్త మోడళ్లలో 16 ఎలక్ట్రిక్ వాహనాలే ఉంటాయని నిస్సాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా నిస్సాన్ కొత్త ఎలక్ట్రిక్ వాహనాల ధరలను 30శాతం తగ్గించి 2023 నాటికి సాంప్రదాయ ఇంధన వాహనాల ధరల స్థాయికి తీసుకురానున్నట్లు వెల్లడించింది.




## ఉద్యోగులను తొలగించనున్న ఆపిల్!

**వాషింగ్టన్, మార్చి 25:** ప్రపంచ నంబర్ వన్ కంపెనీ ఆపిల్ తయారుచేస్తున్న ఐఫోన్లు, వాచ్‌లకు ఉన్న క్రేజ్ తెలిసిందే. అలాంటి విలువైన కంపెనీలో ఉద్యోగం అంటే ఇక వేరే చెప్పనక్కర్లేదు. కానీ ఆపిల్ తన ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగులను తొలగిస్తోందని వార్తలొస్తున్నాయి. ఆపిల్ సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టును మూసేయాలని నిర్ణయానికి వచ్చినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. మీడియా కథనాల ప్రకారం, ఆపిల్ స్మార్ట్ వాచ్ డిస్‌ప్లే డిజైనింగ్ అండ్ డెవలపింగ్‌ప్రాజెక్టును మూసేయనుంది. దాంతో కంపెనీ ఆ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగులకు లేఆఫ్‌లు ఇవ్వబోతుంది. కొంత కాలం క్రితమే మైక్రో ఎల్ఇడి టెక్నాలజీతో కూడిన స్క్రీన్ల తయారీని కంపెనీ నిలిపేసింది. మైక్రో ఎల్ఇడి టెక్నాలజీతో కూడిన స్క్రీన్లు, విజువల్స్ ఎంతో మెరుగ్గా ఉండడంతో అందరూ 'ఆపిల్ వాచ్' కొనుగోలు చేస్తున్నారు. అయితే డిప్‌స్లే తయారీ ఖర్చు ఎక్కువ కావడంతో ఆపిల్ తన డిస్ ప్లే ఇంజినీరింగ్ టీంలో మార్పులు చేయనుందని తెలిసింది. ఈ నేపథ్యంలో అమెరికా, ఆసియా ఖండాల్లోని ఆపిల్ యూనిట్లలో డజన్ల కొద్దీ ఉద్యోగులను తొలగించనుంది. అయితే సరిగ్గా ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తున్నారనే దాని పై కంపెనీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. డిస్‌ప్లే డెవలప్‌మెంట్ ప్రాజెక్టును మూసేయడానికి ముందే ఉద్యోగులను ఇతర ప్రాజెక్టులు, కంపెనీల్లో తమకు వీలైన కొలువు వెతుక్కునేందుకు సంస్థ అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. కానీ అందరికీ ఆ అవకాశం ఉండదు. కాబట్టి మిగతా వారిని ఇంటికి సాగనంపేందుకు కంపెనీ సిద్ధమై నట్లు తెలిసింది. ఆపిల్ తన ప్రతిష్ఠాత్మకమైన కారు ప్రాజెక్టును ఎట్టకేలకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని ఇటీవలే కథనాలు వెలువడ్డాయి. అటానమస్ డ్రైవింగ్ సామర్థ్యం కలిగిన కారు విడుదల ప్రణాళికలను ఆపిల్ పక్కన పెట్టింది. ఈ మేరకు గత దశాబ్దకాలంగా 'టైటన్' పేరిట పనిచేస్తున్న రహస్యప్రాజెక్టుకు స్వస్తి పలికినట్లైంది. గతేడాది భారీగా లేఆఫ్స్‌లు ప్రకటించిన టెక్ కంపెనీలు, 2024లో కూడా అదే పరంపర కొనసాగిస్తున్నాయి. ఈ యేడాదిలో ఇప్పటికే 50 వేల మంది ఉద్యోగులను తొలగించాయి. కంపెనీ పునర్వవస్థీకరణ, ఖర్చుల తగ్గింపు, అప్‌డేటెడ్ టెక్నాలజీ వినియోగం, కొత్త వ్యాపారంలోకి ప్రవేశించడం వంటి కారణాలతో ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్, హెల్త్ రంగంలోని కంపెనీలు ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.